8794



చెన్నపట్టణము ఆగస్టు ౧౯౨౬

సంపుటము 3 అక్షయ సంవత్సరము శ్రావణమాసము సంఖ్య ౮

ఆతిథ్యము

కొమాండూరు కృష్ణమాచార్యులుగారు (సాహితీసమితి)

౧

శ్రీమంతమగు చోళ సీమకంతకును
సీమంతరత్నమై చెన్నారుచుండు
కార్పాసికారామ గ్రామంబునందు
వరదార్యుఁ డనునొక్క వైష్ణవోత్తముఁడు
సాంగవేదార్ణవసాంయాత్రికుండు
శ్రీనివాస పదాబ్జ సేవాపరుండు
ద్వయసద్మవదనుఁ డద్వంద్వుఁ డనఘుఁడు
నిజకుటీరంబున నివసించుచుండు
ఆవైష్ణవాగ్రణి యర్ధాంగలక్ష్మి
లక్ష్మిసమాఖ్యచే రాజిల్లుభామ
పదునెన్మిదేడుల ప్రాయంపులేమ
ఆమె సౌందర్యంబు నభినుతింపంగ
సర్పాధిపునకైన శక్యంబుగాదు
పసిఁడికి నెత్తావి ప్రాపించినట్లు
రూపంబునకు ననురూపంబులైన
గుణసంపదలచేత కోమలియొప్పు
సద్వైష్ణవాచార సంప్రదాయమున
వర్ధిల్లి ద్రవిడప్రబంధంబులెల్ల
నర్థయుక్తంబుగ నాచార్యునొద్ద
కరతలామలకంబుగా గ్రహియించె

పతియె దైవంబుగా పడఁతి భావించి
భాగవతాచార్యబహుపూజనములు
పరమభక్తిని సల్పుఁ బద్మాయతాక్షి
అమ్మహాసాధ్వియు నవైష్ణవుండు
వసియింతు రొకపర్ణవాసంబునందు
స్వాధ్యాయపరుఁడయి సద్బ్రాహ్మణుండు
ఉంఛవృత్తియె జీవనోపాధిగాఁగ
విష్ణుపూజావిధుల్ విడువక సలుపు.

౨

ఆగ్రామముననుండు నర్థసముఁడు
మన్మథాకారుండు మదనాతురుండు
వైశ్యకుమారుండు వనితాప్రియుండు
ఫాలాక్షునైనను బంటుగాఁ జేయు
తరుణీరూపమునకు దాసుఁడై యతఁడు
లక్ష్మీకటాక్షలాలసుఁడై మెలంగు
అష్టమీచంద్రఖండాయితంబైన
ఫాలభాగంబునఁ బద్మాయతాక్షి
తీర్చినసిందూరతిలక మాతనికి
భ్రూచాపనిహితమౌ పుష్పసాయకుని
విరహిశోణితసిక్తవిషమాస్త్రమయ్యె
దక్షిణానిలబాలుదౌష్ట్యంబుచేత
వనితాముఖంబుపై వ్రాలుముంగురులు
వానిపాలికి మోహపాశంబులయ్యె
చైత్రవేళల సాంధ్యసమయంబులందు
గంధమాల్యంబులఁ గైసేసి యతఁడు
సితదుకూలంబులు చింగులుజార
వింతగా ధరియించి వెడఁదఫాలమున
సిందూరతిలకంబు చిరుతగాదిద్ది
మృగనాభిగంధముల్ మేనిపై నొలయ
తాంబూలవాసనల్ తనరాకఁ దెలుప
వేత్రలతాహస్తవిన్యాసమొప్ప
తరుణీకుటీరంబు దాపుననున్న
రథ్యపై విహరించు. రమణీకటాక్ష
మొకనాఁడుగాకున్న నొకనాఁటికైన
తనమీఁదఁ బ్రసరించు తలపుసిద్ధించు
నని యడియాసల నాకాంక్షకుండు.

వనితాలలామంబు వానిచేష్టితము
పలుమారు వీక్షించి పతిరక్తగాన
వర్జించుచుండును వానిదర్శనము.

వనితామతల్లిని వంచింపఁగోరి
చతురదూతీవాక్యసరసబోధనల
వివిధభూషణముల వివిధాంబరముల
వివిధమార్గంబుల వెంఁదికై యతఁడు
పడరానిపాట్లఁబడి పాటుగామి
గ్రుక్కిళ్లుమ్రింగుచుఁ గుసుమసాయకుని
చేతికీల్బొమ్మయై చింతతో నెపుడు
నిట్టూర్పుపొగలచే నిజముఖాబ్జంబు
వాడిపోవఁగ దేహ పాండిమం బమర
తనకపోలము హస్తతలమున నూది
మదనజ్వరంబుచే మఱిమఱి క్రాఁగి
కార్శ్యవైవర్ణ్యముల్ కాయంబుగప్ప
క్షీణచంద్రునిపోల్కిఁ జిక్కుచునుండె.

౩

శాంభవఫాలాగ్ని సదృశతీక్ష్ణంబు
పరిపక్వశాల్మలీ ఫలవిదారకము
మృగతృష్ణికాముగ్ధ మృగసమూహంబు
దావపావకదగ్ధ ధరణీరుహంబు
బకజానుదఘ్నంబు బహుతటాకంబు
గ్రీష్మోష్మపరిశుష్క కేదారచయము

పశ్చిమానిలభిన్న బహుపాంథజనము
ఉడుటుతోఁ బొడసూపె నుష్ణాగమంబు
అట్టినిదాఘంబు నం దొక్కనాఁడు
వైష్ణవాగ్రణియైన వరదదేశికుఁడు
కాల్యకృత్యములు సక్రమముగాఁదీర్చి
ఉంఛవృత్తియె జీవనోపాధిగాన
అరిగె భిక్షార్థియై యచటి పల్లెలకు
అతిసాధ్వియగు వరదాచార్యగృహిణి
అన్నవస్త్రములకు నైన లేనట్టి
సంసారమగుట నాచ్ఛాదనంబునకు
వస్త్రమొక్కటెయగుట వనజాయతాక్షి
మడి కారవైచి తా మందిరంబందు
గృహకవాటముమూసి గేహకార్యముల
సవరించుకొనుచుండె సాధ్వీమతల్లి.

౪

దారుణపాషండ దావపావకుఁడు
చార్వాకజైనాది శైలదంభోళి
బౌద్ధమత్తేభేంద్ర పంచాననంబు
మాయామతధ్వాంత మహితభాస్కరుఁడు
పాశుపతాహీన వైనతేయుండు
కాణాదకదళికాగంధగజంబు
కపిలచాపలలతాఖరలవిత్రంబు
కౌమారిలకుతంత్రగాఢ కాంతార
ఖండన చణతర్కకర్కశహేతి
మథితత్రయ్యంతాబ్ధి మంథాచలంబు
శ్రీ విశిష్టాద్వైత సిద్ధాంతకర్త
శ్రీ భాష్యనిర్మాణ శేముషీధనుఁడు
కాషాయకైతక కాంచనాంబరుఁడు
దండత్రయోజ్జ్వల దక్షిణకరుఁడు
ఊర్ధ్వపుండ్ర విభూషితోరుదేహుండు
బ్రహ్మసూత్ర పవిత్ర వక్షస్స్థలుండు
జలజపత్రాయతచారులోచనుఁడు
ఆజానుదీర్ఘ బాహార్గళద్వయుఁడు
తప్తకాంచన వర్ణతనుసుందరుండు
ద్రావిడామ్నాయార్థ తత్త్వవిదుండు
త్రయ్యంతవాక్యసంరక్షణార్థంబు
క్షితిపైని వెలసిన శ్రీనివాసుండు
రామానుజుఁడు యతిరాజశేఖరుఁడు
కతిపయశిష్య సంఘంబుతో వచ్చి
వరదార్యగృహ బహిర్ద్వారంబుఁదట్టి
ఉచ్చైస్స్వరంబున నొగిఁ బిల్చుటయును
అమ్మహాసాధ్వి యిట్లాత్మఁ జింతించె:
“మట్టమధ్యాహ్నమై మటమటఁగాలు
సమయంబునందు నాచార్యుండు వచ్చె
జీర్ణవస్త్రంబుతో శ్రీవారి నెట్లు
సేవించుదాన నే సేవింపకున్న
నరుగు హతాశుఁడై యాచార్యుఁడిపుడు
బహుజన్మకృతపుణ్య పరిపాకముననో
రంగనాయకకృపాలవలేశముననో
భగవానుఁడైన శ్రీభాష్యకారుండు
దాసవర్గముపైని దాక్షిణ్యమొప్ప
విచ్చేసె నిప్పుడు విఖ్యాతయశుఁడు.”
అనికరతాళంబు లతివ సల్పుటయు
ఆచార్యపాదు లాధ్వని యాలకించి
తనపూళిపై శాటి తక్షణంబూడ్చి
ఇంటిలోనికివైచె నింగితం బెఱిఁగి
అమ్మహాసాధ్వియు నతిభక్తితోడ
స్వామిశరీరసంసర్గంబువలన
అతిపవిత్రంబైన యంబర మపుడు
పలుమారు కన్నుల భక్తి నద్దికొని

ఆనందబాష్పలోలాంబక యగుచు
నర్ఘ్యాని ధరియించి యర్ఘ్యపాద్యాది
సత్క్రియావిధులచే సపరివారముగ
నాచార్యుఁ బూజించి యాతిథ్యమీయ
మనసైన నిట్లని మానిని తలఁచె:
"పంగువుపై గంగ వారినయట్లు
నిరుపేదకు వరాలనిధి చిక్కినట్లు
పటుక్షుధాతురునకుఁ బరమాన్నమట్లు
యతిశేఖరుండు మాయతిథియై వచ్చె
పైని వెలసిన శ్రీమహావిష్ణు
వని చెప్పుదురు బుధులాచార్యు నెపుడు
ఆచార్యుఁడే దైవమనిచెప్పు శ్రుతులు
అర్థంబు ప్రాణంబు నాచార్యుకొఱకె
ధరియించు వాఁడెపో తగినశిష్యుండు
సంసారవారాశి సంతరింపంగ
నావయై కడతేర్చునరుఁడ గురుండు
శాశ్వతసుఖమిచ్చు సద్గురుఋణము
శతజన్మములనైన శక్యమే తీర్ప ?
పిడికెడు గింజ లీ పేదయిల్లాలి
ఇంటిలో లేవయ్యొ నెట్లు సిద్ధించు
నాతిథ్యసత్కార మక్కటా! విభుఁడు
చెంతపల్లెలకేగె శిలమొనరింప.
అర్థ్య లేతెంచిన నాయనదెచ్చు
నల్పధాన్యంబుతో నాతిథ్యమగునె ?
కూడని పనియైన గురునికై యిపుడు
గావించి సంతృప్తుఁ గావింపవలయుఁ
గానిచో వ్యర్థంబుగాదె జన్మంబు
కలివైరి పరకాలకవిపుంగవుండు
వైష్ణవార్చనలకై బహుధనంబులను
చౌర్యవృత్తి వహించి సంగ్రహింపఁడె ?
కాంచనబౌద్ధ విగ్రహము హరించి
రంగమందిరగోపురములు నిర్మించె
అతనిస్వర్ణస్తేయుఁ డనుటచితంబె
శ్రీవైష్ణవాతిథ్యసిద్ధికై యతఁడు
ప్రచ్ఛన్నరూపుఁడౌ పరమపూరుషుని
అంగుళీయక శేషమైన లేకుండ
సకలధనంబులు సంగ్రహింపఁడె?
అయ్యాళువారున కఘము నేకురెనె
ప్రజలునాకై సేయు పాపకార్యములు
పుణ్యంబులగును నన్నోబనాడిసేయు
పుణ్యమైనను బాపభూయిష్ఠమగును
అనిభగవానుఁడె యానతీయఁడె
ప్రత్యక్షదైవంబు పరమగురుండు
మలపూరితంబైన మానవదేహ
మవసినశాశ్వతంబగుట తథ్యంబు
కావున గురునికై కాయంబు నమ్మి
ఆతిథ్యకైంకర్య మాచరించుటయె
సద్ధర్మమగును నిస్సంశయంబింత.
కలఁడు గ్రామంబునఁ గామాతురుండు
తరుణుండు వైశ్యుండు ధనమదాంధుండు
అతనికి నీకాయ మమ్మియాచార్యుఁ
బూజింతు నరకమో పుణ్యలోకంబొ
దాన నయ్యెదియైన ధన్యనేయగుదు!"
అని నిశ్చయించి యయ్యకలంకచరిత
ఆచార్యుతోడ నిట్టతిభక్తిఁ బలికె
"ఆతపాహతిచేత నాయాసపడితి
రార్యులు స్వాములు నతికాలమయ్యె
దాసురాలి కుటీరతలము మీపాద
పాంసులేశముచేత పావనంబయ్యె
విశ్రమింపుఁడు దేవ, వివిధవస్తువులు

ఆచార్యకృపచేత నచిరకాలమున
శ్రీ వారిసన్నిధిఁజేర్చు నీదాసి"
అని యనుజ్ఞాతయై యమ్మహాసాధ్వి
ఆ వైశ్యగృహమున కాక్షణం బరిగి
మందస్మితముఖాబ్జమాధుర్యమునకు
ముగ్ధుఁడై దిగ్భ్రాంతి మోముపై దృష్టి
మరలింపలేక తన్మయత వీక్షించు
నాతనిజూచి యత్యాదరంబొప్ప
కలకంఠకోమల కాకలీఫణితి
పలికె నిట్లని సిగ్గు పాయంగఁ ద్రోచి:

"వైశ్యావతంస, నీవాంఛితం బిపుడు
సిద్ధించు; నర్థినై చేరవచ్చితిని
మద్గురుపాదులు మాగృహంబునకు
కతిపయశిష్యసంఘంబుతో నిపుడు
విచ్చేసియున్నారు వివిధవస్తువులు
పాత్రసామగ్రియుఁ బంపవేఁడెదను
నేఁడు పున్నమరేయి నీ హర్మ్యమునకు
స్వయముగావత్తు నాచార్యులయాన!"
అనఁగడు విస్మితుండై వైశ్యసుతుఁడు
చిత్తమం దిట్లని చింతించె నపుడు:

"ఏమి నోముఫలంబొ యిన్నాళ్లకిపుడు
మనసిచ్చి నాతోడ మాటాడె మగువ
కన్నెత్తి చూడని కమలాయతాక్షి
మరుని తూపులమాపు మధురంపుఁజూపు
పరపె నాపై భామ పలుమారు నేఁడు
మొగమైనఁ జూపని ముద్దరా లిపుడు
బింబాధరోష్ఠంబు విచ్చి నాతోడ
చిరునవ్వువెన్నెలల్ చిప్పిలుచుండ
నభిసరించెద నంచు నాడిన దహహా!
నిక్కంబగునొకో నేవిన్న దిపుడు
వనితకంఠరవంబొ వల్లకీరవమొ
కాదు నిక్కమ్మ వదె కాంతకట్టెదుట
భాగ్యలక్ష్మియపోలెఁ బల్కరించె...
పరిణతచంద్రికా ప్రాసాదపృష్ఠ...
నీమల నీరాత్రి చెలితోడఁ గూ...
మంతనంబులు సల్పి మన్మనోరథము
లీడేర్చుకొనుటకు నిదియె నాకదను"
అని చిత్తమున నెంచి యతివ వెన్వెంట
శాకతండులసూప సకలపదార్థ
తతులు ఘృతంబులు దధిభాండములును
పరిచారకులచేతఁ బంపె నాక్షణమ
ఆమహాసాధ్వియు నాపదార్థముల
నాచార్యసన్నిధి నర్పించిభక్తి
ప్రాంజలియై తాను పజ్జనిల్చుటయు
అతివసాహసమును నమితధైర్యంబు
భక్తియు జ్ఞానంబుఁ బ్రజ్ఞావిశేష
మఖిలపదార్థంబు లపుడ కూర్చుటయు
వీక్షించి యతిరాజవిబుధుఁ డాశ్చర్య
మగ్నుఁడై వచియించె మగువతో నపుడు
"అమ్మ! విష్ణ్వారాధనార్థంబు! నీవె
పాకంబు లొనరింపు పచనకార్యమున
సాయంబుసేయు మచ్ఛాత్రవర్గంబు"
అని యానతిచ్చి మాధ్యాహ్నికవిధులు
సక్రమంబుగఁ దీర్చి ఛాత్రులతోడ
పరమపతివ్రత భక్తితో నిడిన
అమృతోపమంబగు నాతిథ్య మపుడు
యతిరాజ శేఖరుం డత్యాదరమున
గ్రహియించి శిష్యసంఘంబును దాను
అధ్వఖేదమువాయ నటవిశ్రమించె.

౫

ఉంఛవృత్తికి నేగి యూరూరుదిరిగి
శ్రాంతుఁడై యపరాహ్ణ సమయంబునందు
వరదార్యుఁ డాత్మ నివాసంబుఁ జేరె
చేరి యతీశ్వరు శిష్యాళితోడఁ
గనుఁగొని విస్మయా క్రాంతచిత్తమున
భార్యఁ గన్గొన నామె పతితోడ నపుడు
ఏకాంతమున వృత్తమెల్లను దెల్ప
పరమహర్షంబునఁ బల్కె నాతండు:

"దేవి, పత్నివిగావు దేవతా సతివి
భాగ్యవశంబున భార్యవైనావు.

ఈదృశంబగు జ్ఞాన మీగాఢభక్తి
కన్నది విన్నది గాదు మున్నెపుడు
నీకతంబున దేవి, నేఁడు నాకులము
పరమ పావనమయ్యె భాష్యకారుండు
పరమ దరిద్రుని పంచలో నేఁడు
షడ్రసోపేతమౌ సరసాన్నములను
భుజియించునటు పూర్వపుణ్య మెట్టిదియో!
సార్థకమయ్యె నాజన్మ మీనాఁడు
పూజ్యురాలవు నీవు పూఁబోణి, నాకు.

విష్ణుసాయుజ్యంబు వెలఁది, నాకింక
నీపతిత్వముచేత నిర్ణీతమయ్యె,
పరమపదాధీశు పాదాబ్జసేవ
కలదు దాసున కింక కాంత, నీవలన
సార్థకమయ్యె నాచదువు లీనాఁడు!"
అనుచు మహానంద మంతరంగమున
నిలువక బాష్పాంబు నిధులు రూపమున
నేత్రాంచలంబుల నిండి స్రవింప
తరుణిని నిజభుజాంతరమునఁ జేర్చె
భార్య నీరీతి సంభావనఁ జేసి
భాష్యకారుని దివ్యపాదద్వయంబు
శిరమునధరియించి శ్రీపాదతీర్థ
మాచార్య భుక్తశేషాన్నంబుఁగొనుచు
వ్యాఖ్యాన మొనరించు నర్థంబులెల్ల
శ్రద్ధతో వినుచుండె చాల సేపతఁడు

౬

అపరాంబునిధిఁగ్రుంకె నాదిత్యుఁడంత
సంజకెంజాయలు చదలరంజిల్లె
ఆవాసవృక్షంబు లాశ్రయింపంగ
ఖగకులంబులు వారె గగనంబునందు
ఉడుగణంబులు దోఁచె నొక్కొక్కటిగ
ప్రాచీముఖంబునఁ బాపటబొట్టు
ఆకాశవారాశి యమృతంపుఘుటిక
రాజమార్గంబుల రత్నదీపంబు
అభిసారికలపాలి యగ్నిగోళంబు
దేవతాలోకైక దివ్యభక్ష్యంబు
ఉడురాజబింబ మయ్యుదయాద్రిఁదోఁచె
ఆచంద్రికాధౌత హర్మ్యాగ్రసీమ
పూవులసెజ్జపై పూఁబోణిరాక
కెదురుచూచుచు వైశ్యుఁ డేశబ్దమైన
వనితాగమనమంచు వాకిలిఁజూచు
ప్రళయార్కునిగ నెంచుఁ బ్రాలేయకిరణు
దక్షిణానిలుఁ జూచు దావాగ్ని పగిది.

ప్రసవ తల్పముఁజూచు వహ్నికల్పముగ
క్షణమొక్క యుగముగ సతికయి వేచి
వైశ్యుండు గాటంపు వలపుతో నుండె.

౭

వరదార్యగృహిణి యవ్వాసరాంతమున
చల్లని నీట మజ్జన మాచరించి

మిసిమిదువ్వలువలు మేన ధరించి
అతఁడు పంపిన భూషణావళు ల్దాల్చి
అంగంబు మాటుగా నవగుంఠనముగ
ధవళోత్తరీయంబు ధరియించి యబల
సహజసుందరముఖచంద్రబింబమున
ఖేదకళంక మొక్కింతి గాన్పింప
సతి వెనువెంటరా ధర్మపాత్రమున
యతిరాజరాజభుక్తాన్న శేషంబు
శ్రీపాద తీర్థంబు చెలువొప్పఁగొనుచు
అభ్రంకషంబైన యా యైశ్వర్యగృహము
అల్లనఁజొచ్చి బాహ్యాంగణవేది
భర్త నిల్వఁగ బంచి పద్మాయతాక్షి
కక్ష్యాంతరంబులు గడచని వేగ
హర్మ్యసోపానంబు లలసతి నెక్కి
చంద్రాతపమనోజ్ఞ సౌధాగ్రసీమ
విరుల పానుపుపైన విరహార్తిదూలి
ప్రాచీదిశామూల పర్యంకమందు
ఏకకళావశిష్టేందునిపోల్కి
నున్న కాముకుఁజూచె నుత్పలనేత్ర.

౮

పెన్నిధిఁగన్నట్టి పేదచందాన
సాత్త్వికభావముల్ సందడిగొనఁగ
నతఁడు ప్రత్యుత్థాన మాచరించుటయు
లలితకోకిలకలాలాపానుకారి;
మధురకంఠంబున మానినిపల్కె
"క్షణకాలమిప్పుడు శాంతింపుమయ్య!
నీయధీనంబయ్యె నిజమునామేను
మూఁడుయామంబులు ముందున్నవింక
ఓర్చితివిన్నాళ్లు లొక్కక్షణంబు
సైరింపు మింద్రియచాపలం బిపుడు
భాష్యకారుల దివ్యపాదతోయంబు
తత్ప్రసాదంబును ధన్యాత్మ, నీకు
గొనివచ్చితిని వానిఁ గొనుము సద్భక్తి
భగవత్ప్రసాదంబు బహుదుర్లభంబు
గురుపాదు లింక నీకు గ్రామమునకు
విజయంబు సేయుట వీక్షింపఁగలమె ?
బహుజన్మకృతపుణ్య పరిపాకముననో,
విష్ణుదేవునికృపావీక్షణంబుననో,
శ్రీపాదతీర్థంబు సేవింపనయ్యె
సోమరసంబును సుధయునుగూడ
ఆచార్యపాదతోయంబులసరియె ?
అఘమర్షణస్నాన మవభృథస్నాన
మాచార్యపదధూళి కవిసాటియగునె?
ఆజ్యసంస్కృతమైన యలపురోడాశ
మాచార్యభుక్తశేషాన్నతుల్యంబె ?
పరమపవిత్ర మీభగవత్ప్రసాద
మనితరలభ్యమై యనఘ, లభించె
శ్రీనివాసకృపావిశేషంబుచేత
సేవింపు మిదియ నిశ్శ్రేయసం బొసఁగు
సంసారవారాశి సంతరింపంగ
లేదు సుఖోపాయలేశంబు నీకు
తుచ్ఛేంద్రియసుఖంబు తుదకున్న యదియె.
చంద్రికాధవళ మీచైత్రరాత్రంబు
ప్రాకృతకాయంబు భవదధీనంబు
నవయావనము మహోన్మాదకారణము
జగదేకధన్వి యాశంబరవైరి
శమనుండు చండశాసనుఁడు కుమార,
నిరయంబె కోరెదో నిశ్శ్రేయసంబొ
వదలితి నీకింక వాంఛింపుమొకటి!"
అనుటయు నాతఁ డాయమవాక్కు లనకు

సమ్మోహనాస్త్రమై స్తంభింపఁజేయ
తద్భుక్తశేషంబు తద్దయు భక్తి
భక్షింపఁ దత్ప్రభావమున నాక్షణమ
ఉదయించె నతనికి నుత్తమజ్ఞాన
మపుడు పశ్చాత్తప్తుఁ డైనణిజుండు
అమ్మహాదేవి పాదాబ్జయుగ్మంబు
ఫాలంబు సోకంగఁ బలుమారు మ్రొక్కి
గాత్రము సర్వ మాకంపంబు నొంద
గద్గదకంఠుఁడై కన్నులనీరు
గ్రమ్మ నిట్లనిపల్కె కాంతతో నతఁడు
"అమ్మ సైరింపు నా యపరాధశతము
బాలిశత్వముచేతఁ బాపంపుతలఁపు
తలఁచితి నీయందుఁ దల్లివి నీవు
తండ్రి నీపతి నాకుఁ దనయుని తప్పు
తల్లిదండ్రులు గాక తక్కినవారు
సైరింపఁగలరమ్మ, సాధ్వీమతల్లి!
భాష్యకారుల దివ్యపాదపద్మముల
దాసునిగా నన్నుఁ దల్లి, యర్పించి
ఘోరసంసారాంధకూపంబునందు
ప్రాణావశిష్టమై పడిన యీపశువు
నుద్ధరింపుము మ్రొక్కుచుంటి నోయమ్మ,
ఎంతకాలంబైన నింద్రియతృష్ణ
శమియింపదాయె నీచండాలునకును
ఆజ్యధారాహుతి, నగ్నికైవడిని
దినదినంబును భోగతృష్ణ దీపించె
యతిరాజపదసేవ యను సుధదక్క
దేవి, దాసుని బ్రోచు దివ్యౌషధంబు
అన్యమెద్దియు భువి నరసిన లేదు
తల్లి నీకరుణచే దరియించువాడ!"

అనిపాదముల వ్రాలి యతఁడు ప్రార్థింప
విస్మితయై యామె విభునకంతయును
వినిపింప నాతండు విస్మయంబొంది
'ఆచార్యపాదతోయ ప్రభావంబు
అస్మదాదులకు శక్యంబె, యూహింప'
అని చిత్తమున నెంచి యమ్మహాద్విజుఁడు
దయతోడ వానిప్రార్థనము గైకొనుచు
అభయప్రదానంబు నాతని కొసఁగి
ఆమరునాఁడె రామానుజాచార్య
పదసన్నిధికిఁ జేర్చి వాగ్దత్త మొసఁగి
కరుణతో వాని యక్రమము సైరించి
భార్యనుగూడి యావాసంబుఁ జేరె.

౬

అరుణోదయంబున నావైశ్యసుతుఁడు
స్నాతుఁడై ధౌతవస్త్రంబులుదాల్చి
అఖిలధనంబులు యతిశేఖరునకు
గురుదక్షిణగ సేవకులు గొనిపోవ
ప్రాపకుఁడై ముందు వరదుండు నడువ
పరమపావనమైన వైష్ణవగృహము
తాను బదాతియై తద్దయుభక్తి
చేరంగఁ జని గేహసీమ నూరుజుఁడు
ఉదయాచలంబుపై నుష్ణాంశుపోల్కి
రత్నపీఠంబున రాజిల్లువాని
హవ్యవాహనుఁడు దేహముదాల్చినట్లు
బ్రహ్మతేజంబున భాసిల్లువాని
పంచాస్యపన్నగ ప్రతిభటంబులును
శంఖచక్రాంకిత చారుమూలములు
ఆజానుదీర్ఘంబులైన బాహువుల
దివ్యసుందరుఁడయి దీపించువాని
శ్రీనివాసుని దివ్యసింహపీఠంబు

కరణి విశాలమై కన్పట్టుచున్న
విపులవక్షముతోడ విలసిల్లువాని
పద్మాక్షమాలికా బంధురంబయిన
దివ్యకంధరముతో దీపించువాని
సకలలోకత్రాణ శక్తంబులైన
పద్మపత్త్రాయతాంబకములవాని
విమలవైద్యుతలతా విశదప్రదీప్త
యజ్ఞసూత్త్రపవిత్త్రితాంగంబువాని
ధవళోర్ధ్వపుండ్ర విస్తారమైయొప్పు
విశదఫాలముతోడ విలసిల్లువాని
జ్ఞానపావకధూమ జాలంబురీతి
శిరమునసన్నని శిఖగల్గువాని
అఖిలవేదాంతవిద్యారహస్యములు
ఆత్మశిష్యుల కుపన్యాసించు వాని
ఛాత్త్రాళి సేవింపఁబాగు పీఠమున
నిత్యసూరులతోడ నింపు గొల్వ్వాఁడు
శ్రీనివాసునిలీలఁ జెన్నొందువాని
వాత్సల్యవారాశివలె నొప్పువాని
శాంతిరూపంబైన చందంబు వాని
పుణ్యవిగ్రహము నాఁ బొలుపొందు వాని
విష్ణుభక్తికి రూపు వెట్టినరీతి
విమలతేజముతోడ విలసిల్లువాని
వజ్రహస్తుండైన వాసవులీల
దండత్రఁగునదాథ దక్షిణకరుని
జరతారుణాతపచ్ఛాయల నొప్పు
కాషాయచేలంబుఁగటిఁదాల్చు వాని
పద్మాసనస్థుఁడౌ బ్రహ్మవిధాన
పద్మాసనస్థుఁడై భాసిల్లువాని
అఖిలకల్యాణగుణాకరుం డయిన
శ్రీభాష్యకారుని సేవించిభక్తి
శుద్ధాత్మ నిట్లని స్తుతియించె నతఁడు
“దేవ! నాయజ్ఞానతిమిరంబు వాప
ధరణికి దిగిన మార్తాండుఁడ వీవు,
మహితవేదాంతాబ్ధి మథియించి విబుధ
జీవాతువైనట్టి శ్రీభాష్యసుధను
భువి వెలయించిన పుణ్యుండ వీవు
సకలాగమనిధాన సంరక్షణంబు
సేయంగ వైకుంఠసీమ వోనాడి
దండత్రయముఁదాల్చి ధరణికి దిగిన
నారాయణునిసైన్యనాథుండ వీవు
తాథాగతకథావిధాన జీమూత
పటలిఁ దోలిన మహాబలుఁడవు నీవు
దయతోడఁ జేతనోద్ధరణంబు సేయ
తిరుమంత్ర మొసఁగిన ధీరుండ వీవు
శ్రీనివాసుని యాజ్ఞ శిరసావహించి
ఉభయవిభూతుల నురుకృపాదృష్టిఁ
బాలింప నేకాతపత్త్రసామ్రాజ్య
సింహాసనము నధిష్ఠించితి వీవు.

వృత్తిచేఁ బశువునై వేషంబుచేత
నరుఁడనై చేసితి నానావిధముల
అపరాధములు భూసురావలికెల్ల
లేదు శ్రీహరిభక్తి లేశంబు నాకు
మూర్తిఁదాల్చిన పాపపుంజ మీజనుఁడు
ఆర్తశరణ్యుండ వనఘ, రక్షింపు.

భోగేచ్ఛ యనుదినంబును వృద్ధిఁగాంచె
త్రికరణంబులచేత దినదినమేను
అఘపర్వతంబుల నార్జించుచుంటి
లేదు పశ్చాత్తాపలేశంబు నాకు
కలిగిన తత్పాపకార్యంబు మరలఁ
గావించునే లజ్జగల మానవుండు

మూర్తిఁ దాల్చినపాప పుంజమీజనుఁడు
ఆర్తశరణ్యుండ వనఘ, రక్షింపు.

దేహాభిమానినై దేశికచంద్ర,
మోహాంబునిధిలోన మున్గుచునుంటి
త్వద్దాసదాసుల దాస్యంబునందు
దాసుని నియమింపు ధన్యుండనగుదు
పద్మాసహాయుండు వశ్యుండు నీకు
కావున స్వజనుల కలుషంబులెల్ల
హరియింప శక్తుండ వాచార్యచంద్ర!

మూర్తిఁ దాల్చినపాప పుంజ మీజనుఁడు
ఆర్తశరణ్యుండ వనఘ, రక్షింపు"

అని యిట్లు నుతియించు నావైశ్యు నపుడు
సాంద్రదయాపూర్ణ శాంతేక్షణముల
వీక్షించి మధురగంభీరవాక్యముల
యతిసార్వభౌముఁ డిట్లానతియిచ్చె
"వత్స, నిర్వేదంబు వలదు! శాంతింపు
నిఖిలహేయప్రత్యనీక విగ్రహుఁడు
జ్ఞానబలైశ్వర్య చాతుర్యవీర్య
మార్దవార్జవధైర్యమాధుర్యశౌర్య
సౌందర్యసౌగన్ధ్య సౌశీల్యనిత్య
నిరతిశయౌజ్జ్వల్య నిత్యలావణ్య
సత్యపరాక్రమ సత్యసంకల్ప
సత్యకామత్వాద్యసంఖ్యేయదివ్య
కల్యాణగుణరత్న గంభీరజలధి
ప్రత్యగ్రవికసిత పద్మాంబకుండు
జలదనీల స్వచ్ఛచారుదేహుండు
కాంచనకటిచేల కమనీయమూర్తి
ఆజానులంబితాయతచతుర్భుజుఁడు
వికచపంకజనిభ విమలపాదుండు
మకరకుండలదివ్యమణిహారకటక
కౌస్తుభ శ్రీవత్స కాంచీకలాప
గ్రైవేయకాద్యసంఖ్యాకభూషణుఁడు
శార్ఙ్గకౌమోదకీ శంఖచక్రాది
నిరతిశయోజ్జ్వల నిత్యాయుధుండు
శేష శేషాశన శ్రీసైన్యనాథ
పరిజన సేవిత పాదపద్ముండు
శ్రీభూమినీళల చిత్తానువర్తి
పరమయోగులకైన భావింపరాని
అఖిలైకమంగళాయతనవిగ్రహుఁడు
శరణాగతత్రాణశాశ్వతవ్రతుఁడు
ప్రణతార్తిహరుఁడు ప్రపన్నరక్షకుఁడు
అఖిలజగద్విభుం డస్మద్విభుండు
శ్రీనివాసుఁడు భువి చేతనకోటి
గావంగ బద్ధకంకణుఁడయి యుండ
భవభీతి నీకేల వైశ్యకుమార!"

అనుచుఁ బ్రత్యగ్రరక్తాంబురుహంబుఁ
బురుడించు నిజపాణిపుటమున వాని
శిరమును స్పృశియించి శిష్యవర్గమున
నాతనినొకనిగా నంగీకరించి
అవ్యాజరక్షకుం డాయూరుజునకు
కరుణతోఁ బంచ సంస్కారంబు లొసఁగె.

వైష్ణవత్వము గాంచి వైశ్యోత్తముండు
జితకాముఁడై భక్తి శ్రీభాష్యకార
చరణంబులే నిత్యశరణంబు లనుచు
భావించి యాచార్య పారతంత్ర్యమున
పరమప్రసన్నుఁడై భాగవతాగ్ర
గణ్యుఁడై సుఖముండెఁ గలకాల మతఁడు.

అలంకారగ్రంథతత్త్వము

విద్వాన్ డి. రామమూర్తి శాస్త్రి గారు

చమత్కార మనునది మనుజుని మనోవికాసమునకుఁ గారణము. కవి ప్రతిభా కల్పితములగు కావ్యములం దిట్టి చమత్కారము లనేకములు గానవచ్చుచున్నవి. తాదృశవివిధకావ్యచమత్కారములను యథావస్థితముగ నిరూపించునది యలంకారశాస్త్రము. కావున వ్యాకరణాదిశాస్త్రములవలె నియ్యదియుఁ గవిప్రయోగానుసారముగనే రచింపఁబడిన దనుటకు సందియము లేదు.

"పూర్వశాస్త్రాణి సంహృత్య
ప్రయోగా నుపలభ్యచ,
యథాసామర్థ్య మస్మాభిః
క్రియతే కావ్యలక్షణమ్."

అనుదండ్యాచార్యవాక్యము లే యుపరి నిరూపితాంశమునకుఁ బ్రబలప్రమాణములు.

ఋగ్వేదాది వైదికవాఙ్మయ గ్రంథభాగములం దచ్చటచ్చట నగపడు సాలంకారరచనావిశేషములను బట్టి తత్పూర్వమునఁగూడ నలంకారవిషయములను బ్రతిపాదించు నలంకారగ్రంథము లుండియుండు ననియు, బుద్ధచరిత్ర (అశ్వఘోష కృతము), రామాయణాదు లతిరమ్యముగా ననేక చమత్కారములతోడను, ననేకరచనావిశేషములతోడను నలరారుచుండుటంజేసి యంతకుమున్నుగూడఁ గావ్యరచనామార్గములను విశదీకరించు నలంకారగ్రంథము లుండియుండవచ్చు ననియుఁ, గాన నలంకారగ్రంథరచన యతిప్రాచీనకాలము నుండియు నారంభింపఁబడి యుత్తరోత్తరాభివృద్ధి నొందుచున్న దనియుఁ బాశ్చాత్య విమర్శకు లూహించియున్నారు.

కాని కావ్యరచనామార్గములనుగాని, కావ్యచమత్కారములనుగాని ప్రతిపాదించు నలంకారగ్రంథము లక్కాలమున రచియింపఁబడినవి కానరామి నాయూహ లెంతవఱకు సత్యములో నిర్ణయింప వలనుపడకున్నది.

మఱియుఁ గాంత స్వాభిలషితమును ప్రకాశముగ భర్తకుఁ బ్రకటింపక తనహావభావవిలాసములచే నద్దానినెట్లు వ్యంగ్యరూపముగఁ బ్రకటించునో యట్లే కావ్యకాంతయుఁ బాఠకునకుఁ బ్రవృత్తినివృత్తిరూపములగు ననేకచమత్కారములను వ్యంగ్యరూపముగా బోధించును. అట్టికావ్యములే యలంకారగ్రంథరచనకు ముఖ్యాధారము లగుటచేతను గాంతాసమ్మితముగాఁ బ్రవృత్తినివృత్త్యాది చమత్కారవిషయముల నుపదేశించుటయే కావ్యముల ముఖ్యోద్దేశ మగుటచేతను, గాంతాసమ్మితముగ నట్టిప్రవృత్తినివృత్తిరూపోపదేశము చమత్కారయుతసరసశబ్దార్థరచనవలననే సిద్ధించుచుండుటచేతను గావ్యములన్నియు సాలంకారరచనలతోడనే యలరారుచుండును. ఉన్నదున్నట్లుల వర్ణించిన నక్కావ్యము చమత్కారాధాయకమును, గాంతాసమ్మితమును, బ్రవృత్తినివృత్త్యాదిచమత్కార విషయోపదేశసమర్థమును, విద్వజ్జనమనోరంజకమును గానేరదని తలంచి కవులు వక్రోక్తి నాశ్రయించి యద్భుతకల్పనాది చమత్కారముల నెన్నెన్నో నెలకొల్పి గావ్యములను జిత్రించియున్నారు.

మఱియు మీఁదవ్రాసినప్రకార మలంకారగ్రంథరచనకు వాఙ్మయమే ముఖ్యాధార మగుటచేతను, వాఙ్మయవైచిత్ర్యప్రతిపాదకాలంకారగ్రంథములు వాఙ్మయానంతరమునఁ బుట్టినవే యనుట కడ్డంకి లేకుండుటచేతను గావ్యములలోనుండు చమత్కారములనుబట్టి వాఙ్మయానంతరమునఁ బుట్టఁదగిన యలంకారగ్రంథములు తత్పూర్వమునఁగూడ నుండెడివని చెప్పుటకు వలనుపడదు గదా! మఱియుఁ బాణిన్యాదులకువలె నలంకార గ్రంథ

కర్తలకు దివ్యజ్ఞానమును మనము ప్రసాదించి యుండ లేదుకదా! వాఙ్మయ మెప్పటినుండి యభివృద్ధిలోనికి వచ్చెనో యప్పటినుండి యలంకారగ్రంథరచన యారంభించియుండును గాన నెప్పటినుండి యలంకార గ్రంథ రచన యారంభించియుండుననియు, నాదిగ్రంథములెవ్వి యనియు శంకించుటకుఁగాని, నిశ్చయించుటకుఁ గాని యవకాశము గానరాదు.

ఇట్టి ప్రకృతమున నగపడు నలంకారగ్రంథములలోఁ బ్రాచీనము లెవ్వి? నవీనము లెవ్వి? ప్రాచీన గ్రంథములలనఁ దెలియుఁ బ్రాచీనాలంకారికు లెవ్వరు? ప్రాచీననవీనగ్రంథములకు విషయనిరూపణానసరమునఁ గల తారతమ్యమేమి? అను నంశములుమాత్రమే విమర్శ సహములై యుండును.

ప్రకృతమున విమర్శకసిద్ధాంతపూర్వములగు కాలములను బట్టి యలంకారశాస్త్రమున భరత భామహ దండి వామనులగ్రంథములే ప్రాచీనతమములని నిశ్చితమగుచున్నది. కాని, 'రామశర్మ, మేధావి, అచ్యుతోత్తరుఁడు, శాఖవర్ధనుఁడు, రాజమిత్రుఁడు' మున్నగు నాలంకారికులు భామహునికన్నఁ బూర్వమున నుండెడివారని భామహుఁడు తద్గ్రంథశేషముల క్రిందఁ బ్రత్యేకసందర్భములం దుదాహరించిన యీక్రింది శ్లోకములవలన స్పష్టముగాఁ దెలియుచున్నది.

"నానాధాత్వర్థగంభీరా
యమకవ్యపదేశినీ;
ప్రహేలికా సా హ్యుదితా
రామశర్మాచ్యుతోత్తరే"

"త ఏత ఉపమాదోషా
స్సప్తమేధావినోదితాః;
సంఖ్యాన మితి మేధావి
నోత్ప్రేక్షాభిహితా క్వచిత్."

శాఖవర్ధనస్య:

"సమాహితం రాజమిత్రే
యథాక్షత్రియయోషితామ్;
దృష్టం వా సర్వసారూప్యం
రాజమిత్రే యథోదితమ్."

మఱియు,

"పూర్వశాస్త్రాణి సంహృత్య
ప్రయోగా నుపలభ్య చ;
యథాసామర్థ్య మస్మాభిః
క్రియతే కావ్యలక్షణమ్.

కావ్యశోభాకరా న్ధర్మా
నలంకారా న్ప్రచక్షతే;
తే చాద్యాపి వికల్ప్యంతే
కస్తా న్కార్త్స్న్యేన వక్ష్యతి.

కింతు బీజం వికల్పానాం
పూర్వాచార్యైః ప్రదర్శితమ్.
తదేవ పరిసంస్కర్తు
మయ మస్మత్పరిశ్రమః."

అను దండ్యాచార్యుని యభిప్రాయముబట్టియు, నాలోచింపఁ దత్పూర్వమునఁగూడ నలంకార విషయములను ప్రతిపాదించు నలంకారగ్రంథము లుండెడివని ధ్వనితమగుచున్నది.

"పూర్వశాస్త్రాణి=కాశ్యపవరరుచి ప్రభృతీనామాచార్యాణాం లక్షణశాస్త్రాణి; పూర్వాచార్యైః కాశ్యపవరరుచి ప్రభృతిభిః; మాత్రాభి ర్గణనా యత్ర సాజాతిరితి కాశ్యపః."

అని వ్యాఖ్యాతలవ్రాసి యుండుటచేతను, కాశ్యపవరరుచులనునలంకారగ్రంథకర్తలు దండికంటెఁ బూర్వముండెడివారనియు ధ్వనితమగుచున్నది. సంస్కృతాలంకారవాఙ్మయమున భరతముని ప్రణీతనాట్యశాస్త్రమే సర్వాలంకారగ్రంథములలోఁ బ్రాచీనమని విమర్శకులు కొంద ఱభిప్రాయపడియుండుటం జేసి,

పూర్వాశాస్త్రాణి భరతాదిప్రణీత శాస్త్రాణి;
పూర్వాచార్యైః.

అని మఱికొంద ఱర్థమును జేసియున్నారు. హిందూదేశమున నంతరించిన గ్రంథసమూహములో నాగ్రంథములు గూడఁ జేరెనో లేక మతగ్రంథసంరక్షణమందే బహుకంటకులగు ప్రాచీనులచే నుపేక్షింపఁబడి క్రిమికీటాదుల వలన నశించెనో కాని యుపరి నిరూపితకాశ్యపవరరుచి రామశర్మరాజమిత్రాదికవికృతాలంకార గ్రంథములు దురదృష్టవశమున దృగ్గోచరములు గాకున్నవి.

భరతనాట్యశాస్త్ర ప్రాచీనత

ఇఁక నాట్యశాస్త్ర మలంకారగ్రంథములలో నెల్లఁ బ్రాచీనమను వారి యుక్తులను గొంచెము వివరింతును.

నాట్యశాస్త్రమున నలంకారము లతిస్వల్పముగాఁ బ్రతిపాదింపఁబడెననియు, వృత్తిరీత్యాది కావ్యసామగ్రియు నతిసూక్ష్మమార్గము నాశ్రయించి నిరూపింపఁబడెననియు నానంతరాలంకారగ్రంథములు విపులముగా నలంకారాదివిషయములఁ బ్రవర్తించుచున్నవనియుఁ గాన నలంకారవిషయములను సూక్ష్మమార్గమున విశదీకరించు నీనాట్యశాస్త్ర మలంకారగ్రంథములలోఁ బ్రాచీన మగుననియు సిద్ధాంతీకరించి యున్నారు. కాని నాట్యాంగనిరూపక మగు నాట్యశాస్త్రమున నలంకారాది కావ్యచమత్కారములను నిరూపింప నవసరమే లేదు. ఐనను నాట్యము నాటకాది దృశ్యకావ్యనిష్ఠమును నగుటం జేసి ప్రస్తావవశమున వృత్తిరీతి రసాలంకారాదికావ్యసామగ్రి యతిసూక్ష్మమార్గమునఁ బ్రవర్తింపఁబడియుండును. మఱియు నిందు నాట్యమునందు నవయవవిన్యాస పద్ధతియుఁ దత్తత్సమయోచితావయవవిక్షేపపద్ధతియు మున్నగు నాట్యసంబంధివిషయములే సామాన్యముగాఁ బ్రతిపాదింపఁబడినవి. కాన, నియ్యది కావ్యస్థ వైచిత్ర్యములను విశదీకరించు నలంకారగ్రంథము గాదని తోఁచుచున్నది. నాట్యనిష్ఠ చమత్కారములను నిరూపించుటయే నాట్యశాస్త్రముఖ్యోద్దేశ మగుటచేతను, కవ్యంకిత నాట్యశాస్త్రనామమే యియ్యది యలంకారాదికావ్యచమత్కారనిరూపకాలంకారగ్రంథము గాదని సాక్ష్యమిచ్చుచుండుటచేతను ప్రాచీనాలంకారగ్రంథములన్నియు కావ్యాలంకారము, కావ్యమాల, కావ్యానుశాసనము, కావ్యాదర్శము, అని యిట్లు కావ్యాదిపదనామములతో నలరారుచుండుటచేతను, వృత్తిరీత్యాది కావ్యసామగ్రియు దండ్యాది ప్రాచీనాలంకారిక గ్రంథముల ననుసరింపక నవీనాలంకారగ్రంథమార్గమునే యనుసరించుచుండుటచేతను, నియ్యది కావ్యసామగ్రినిగాని కావ్యచమత్కారములను గాని నిరూపించుటకు రచింపఁబడిన యలంకారగ్రంథము గాదనియు, నలంకారగ్రంథములకు మార్గదర్శకమును గాఁజాలదనియుఁ దోఁచుచున్నది. ఇందుల కనుగుణముగా భరతుఁడు రసస్వరూపప్రతిపాదకాలంకారగ్రంథ మొకటి రచించెననియు, నక్కారణమున నాతనికిఁ బ్రసిద్ధి గలిగెననియు నొక్క 'విభావానుభావ' అనుసూత్రమే మిగిలి యాగ్రంథము నశించెననియు నొక ప్రతీతిగలదు. మఱియుఁ గొందఱు విమర్శకు లలంకారగ్రంథములలో నగ్నిపురాణ మతిప్రాచీనమనియు, నలంకారగ్రంథరచనకు మార్గదర్శకమనియు, నభిప్రాయపడియున్నారు. ఇందు "కావ్యాదిలక్షణము, నాటకనిరూపణము, శృంగారాది రసనిరూపణము, రీతినిరూపణము, నృత్యాద్యాంగికకర్మనిరూపణము, అభినయాదినిరూపణము, శబ్దాలంకారములు, అర్థాలంకారములు, శబ్దార్థాలంకారములు, కావ్యగుణవివేకము, కావ్యదోషవివేకము," అను నామములుగల పదునొకొండధ్యాయము లలంకారవిషయములను బ్రతిపాదించుచున్నవి. సామాన్యముగా నలంకారగ్రంథములందు నిరూపింపఁబడు విషయములన్నియు నిందుఁ బ్రతిపాదింపఁబడుటయే కాక నాట్యశాస్త్రవిషయములును నిందలంకారవిషయములతోపాటు జోడింపఁబడియున్నవి. ఇందుఁ బ్రతిపాదింపఁబడిన యలంకారవిషయములలోఁ గొన్ని ప్రాచీనాలంకారగ్రంథములనుండియుఁ గొన్ని నవీనాలంకారగ్రంథములనుండియు నుద్ధృతములైనట్లు కానవచ్చుచున్నవి. కావున నలంకారశాస్త్రసంపూర్ణతా సంపాదనమునకై యిందుఁ బ్రాచీననవీనాలంకారగ్రంథవిషయములను సందర్భానుసారముగా సంగ్రహించి నిరూపించి యుండునని తోఁచుచున్నది.

ఇఁకఁ జరిత్రాత్మకమగు నీపురాణమున నలంకారశాస్త్రవిషయకానమునకుఁ బ్రసక్తియేమని యాలోచింపవలసి యున్నది. అగ్నిపురాణమున నలంకారశాస్త్రవిషయములేకాక ఛందోవ్యాకరణవైద్య జ్యోతిషకామరత్నాదిశాస్త్రవిషయములును, దాయభాగాది ధర్మశాస్త్ర విషయములును, బ్రతిపాదింపఁ బడియున్నవి. మఱియు నిందు నిఘంటువు సంపూర్ణముగా ననువదింపఁబడినది. అమరమందువలెనే యిందును సప్తవర్గములు తత్సమాననామములతోడనే నిర్దేశింపఁబడినవి. విషయమునందుఁగూడ నంతగా భేదములేదు.

పురాణములు ముఖ్యముగా దేశచరిత్రను దెలియఁజేయుటకొఱకు రచియింపఁబడినవి. కావున రాజవంశ రాజపరిపాలనాది విషయములు పురాణములలో నధికభాగమును వ్యాపించియుండెను.

హిందూదేశమునఁ బ్రాచీనకాలమున దేశచరిత్రను ప్రధానముగఁ దెలియఁజేయు గ్రంథములు లేవు. కాని యరుదుగాఁ గొందఱుకవులు తాము మెఱిఁగిన దేశచరిత్రను సంక్షేపముగా వ్రాయుచుండిరి. వానినే మనమిపుడు పురాణములని వ్యవహరించుచున్నాము. రానురాను హిందూ మహాజనులకుఁ బ్రకృతిశాస్త్రములందును దేశచరిత్రయందునుగల స్వల్పరుచియు నంతర్ధానమయ్యెను. మతవిషయములం దధికరుచి యెక్కువయయ్యెను. అక్కాలముననే పురాణాదులు దైవప్రోక్తములయ్యెను. అక్కాలముననే కవులు, ఋషులును దేవతలును నైరి. దివ్యజ్ఞానసంపన్నత, సర్వజ్ఞత మున్నగు నసాధారణధర్మము లక్కాలముననే వారికిఁ బ్రసాదింపఁబడినవి. అయ్యుగముననే పురాణాదులు మతగ్రంథములుగా మారినవి. భారతరామాయణాదు లీతెగలోఁ జేరఁదగినవే! పురాణములందుఁ బెద్దలు ఋషిప్రోక్తములనియు వేదతుల్యములనియు నధికగౌరవముంచుటేకాక దైవసమములుగా వానిని భావించి యారాధించుటయు నారంభించిరి. కావునఁ జరిత్రాత్మకములగు భారతరామాయణాదులం దితరవేదాంతవిషయములవలె నిట్టివిషయముల నివేశవృద్ధులు "పురాణములందు సర్వవిషయములును గలవు. పురాణములందుఁ బ్రపంచమంతయు నిమిడియున్నది. పురాణములనుండియే యన్నివిషయములను శాస్త్రకర్తలు సంగ్రహించి వివరించిరి." అనుగౌరవమును వానికీయఁదలంచి తత్తచ్ఛాస్త్రములనుండి తత్తద్విషయముల సంగ్రహించి యచ్చటచ్చటఁ గలిపి యుందురు. మఱియు నిట్లు తరువాతి వారలు గ్రంథములు విద్వజ్జన మనోరంజకము లగుటకొఱకుఁ దత్తద్విషయములఁ బ్రసక్తి లేకున్నను మూలగ్రంథములందుఁ జొనుపుట సంప్రదాయసిద్ధమై యున్నది. కావున, నగ్నిపురాణమునందలి యలంకారాదివిషయములు మూలగ్రంథస్థములు గావనియు, నక్కారణమున నగ్నిపురాణ మలంకారగ్రంథములలోఁ బ్రాచీనము గానేరదనియు నాకుఁ దోఁచుచున్నది. మఱియు నలంకారవిషయము లిందుఁ గొన్నిస్థలముల నతిసంక్షేపముగాఁ బ్రసక్తింపఁబడి యుండుటచేతను, స్ఫుటము లగు నలంకారభేదములే యిందు సూక్ష్మమార్గమున విశదీకరింపఁబడి యుండుటచేతను, స్థూలదృష్టి నీగ్రంథమును బరిశీలించువారలకు మాత్రమియ్యది యలంకారగ్రంథములలోఁ బ్రాచీనమను భ్రాంతిని బుట్టింపకపోదు.

దండిభామహులు

ఇఁకఁ భామహదండి వామనుల గ్రంథములే యలంకారవాఙ్మయమున నతిప్రాచీనము లనియు, నలంకారగ్రంథములకు మార్గదర్శకము లనియుఁ దేలుచున్నది. వామనకాలము పాశ్చాత్యాద్యనేకవిమర్శకనిర్ణీత పూర్వక మగుటంజేసి యాతనింగూర్చి వ్రాయుట యనావశ్యకము. ఇఁకఁ భామహదండ్యాచార్యులలో నెవ్వరు ప్రాచీను లెవ్వరు నవీను లనునంశమును గొంచెము విమర్శింపవలసి యున్నది.

ప్రాచీనాలంకారికులెల్లరు భామహుని గ్రంథమునుండి తత్తద్విషయములను, స్వగ్రంథములలో నుదాహరించుచుండుటచేతను నాఖ్యాయికాది విషయనిరూపణావసరమున దండి, భామహోక్తవిషయములను విమర్శించుచుండుటచేతను, బ్రతాపరుద్రీయకర్త విద్యానాథుఁడు 'తదుక్తం దండినా, తదుక్తం ప్రాచా భామహేన, పూర్వేభ్యో భామహాదిభ్యః', అని భామహుని దండికంటెఁ బ్రాచీనునిగా భావించియుండుటచేతను నలంకారవిషయము భామహుని గ్రంథమునకంటె నధిక

ముగా దండిగ్రంథమునఁ బ్రతిపాదింపఁబడియుండుట చేతను భామహుఁడు దండికంటెఁ బ్రాచీనుఁడు కానోపునని విమర్శకు లభిప్రాయపడుట కవకాశముగలదు.

కాని కొన్నికొన్ని స్థలములందు దండ్యుక్త విషయములను భామహుఁడుగూడ విమర్శించినట్లు గానవచ్చుచుండుటం జేసియు, నలంకారవిషయనిరూపణావసరమున భామహుఁడు దండ్యుక్తాలంకారములను 'కేచిత్' పక్షముగానిరూపించుచు నచ్చటచ్చట దండ్యుక్తాలంకారముల కలంకారత్వము లేదని ఖండించుచున్నట్లు గానవచ్చుచుండుటంజేసియు, రామశర్మ మేధావి మున్నగు నాలంకారికుల మతభేదములక్రింప దండ్యుక్తాలంకారములకన్న నాలుగైదలంకారములను భామహుఁ డధికముగాఁ బ్రతిపాదించియుండుటం జేసియుఁ, బ్రతిజ్ఞాహేతుదృష్టాంతహీనాదులు దోషములా, కావా, యని విచారించుట కర్కశప్రాయమన్న దండిని భామహుఁ డాక్షేపించినట్లు స్పష్టపడుచుండుటంజేసియు, భామహదండులకుఁ జాలకాలమంతరముండెడనియు, సమకాలికులుగూడనై యుండిన నుండవచ్చుననియుఁ దోఁచుచున్నది. సమకాలికులగు విద్వాంసులకు మత్సరము సాధకముగా నుండుట సుప్రసిద్ధము. మఱియు నొకరినామముల నొకరు నిరూపించికొనక 'కేచి' త్పక్షముగా నిపుణముగాఁ దమ తమ గ్రంథములందుఁ బరస్పరమతములను దూషించుకొనుచుండుటయు సుప్రసిద్ధము. ఇట్లు పూర్వ పూర్వులనానంతరులుగూడదూషించుటకలదుగాని పైనివ్రాసిన ప్రకారముదండివిషయములనుగూడ భామహుఁడు విమర్శించుచున్నట్లగపడుచుండుటంజేసి సమకాలికులేమో యను సందేహముగూడఁ గల్గుచున్నది. కాని యెవరిగ్రంథములు ముందులోకమున వెలువడినవో యనునంశముమాత్రమునిర్ధారణసేయ శక్యముగాదు. కాని కవీశ్వరులందఱు భామహునిఁ బ్రాచీనునిగాను, భామహుని గ్రంథములను బ్రాచీనతమములనుగాను భావించియుండుటంజేసి భామహదండులు సమకాలికులైనను భారవి బ్రతికియున్నంతవఱకు మాఘునకు లోకమునఁ బ్రసిద్ధిలేనట్లు దండికి భామహుని కాలమునఁ బ్రసిద్ధిలేకుండుటంజేసి భామహునిగ్రంథములే లోకమునందు వెలువడియుండుననియు, విద్వజ్జన హృదయంగమములై యుండెడివనియు, నూహింపవచ్చును.

ఇఁక భామహదండులు సమకాలికులే యగునపుడు భామహు నాలంకారికులు ప్రాచీనునిగాను భామహుని గ్రంథమును బ్రాచీనతమముగాను భావించుటకుఁ గారణమేమని శంకింపవచ్చును.

విద్య, లోకవ్యవహారము, వాక్చాతుర్యము మున్నగువిషయములసమానమగు తెలివితేటలుగలయిరువురుపండితులులోకముననుండిరనుకొండము. అందొకనికి నదృష్టవశమున లోకమున నధిక ప్రఖ్యాతి గల్గును. దాననాతఁడువేనోళ్లఁగీర్తింపఁ బడుచుండును. మిగిలినవానికి వాని దురదృష్టవశమున మొదటివాని యంతటిఖ్యాతి లోకమునఁ గల్గకుండును. దాన నాతనికి లోకమున నంతప్రసిద్ధి లేకుండును. కొంతకాలమునకు వీరిర్వురును మృతులగుదురు. పిదప లోకులు వీరిర్వురును సమకాలికులను నంశమునుఁ గొలఁదికాలమునకు మఱచెదరు. లోకప్రసిద్ధి ననుసరించి యందధికప్రసిద్ధపురుషుఁడే ప్రాచీనుఁడనియు దాతిమత్తాకల మాటలనుబట్టియు వారివారి ప్రామాణ్యవాదములను బట్టియు నాతని గ్రంథములే ప్రాచీనతమములనియు నిశ్చయింపఁబడును. కావున నిట్లే భామహదండులు సమకాలికులైనను దండికంటె భామహుఁ డధిక ప్రసిద్ధిగలవాఁడగుటంజేసి భామహుఁడు ప్రాచీనుఁడనియు నాతని గ్రంథములను బ్రాచీన తమములనియుఁ గవులు భావించియుండవచ్చును.

మఱియుఁ గొందఱు

"నాసిక్యమధ్యా పరిత
శ్చాతుర్వర్ణ్య విభూషితా,
అస్తి కాచి త్పురీ యస్యా
మష్టవర్ణాహ్వయా నృపాః."

అను శ్లోకమునఁ గాంచీపట్టణమునఁ బల్లవరాజులు గలరని ప్రతిపాదించుటంబట్టి దండి క్రీ. వెనుక 8-వ శతాబ్ది నుండియుండునని తరుణవాచస్పతి వ్యాఖ్యానము ననుసరించి వ్రాసియున్నారు. కాని, పల్లవరాజులు కృష్ణాకావేరీ నదుల మధ్యమందుఁ గల కాంచీపట్టణమును రాజధానిగాఁ జేసికొని క్రీ. వెనుక 150 నుండి 10-వ శతాబ్దమువఱకు రాజ్యమును జేయుచుండి రనియు, క్రీ. వె. 10-వ శతాబ్దమునఁ జోళులు వారిరాజ్యము నాక్రమించి

రనియు, శివస్కందవర్మ అనురాజు క్రీ. శ. 150-వ శతాబ్దిని ప్రబలుఁడై యుండెడివాఁ డనియు, క్రీ. శ. 4-వ శతాబ్దమున నార్యులు దక్షిణహిందూస్థానమునకు వచ్చుసరికి వీరు ప్రబలులై యుండిరనియుఁ గొందఱు చరిత్రకారులు వ్రాసియుండుటంజేసి దండి 4-వ శతాబ్దముననో, 2-వ శతాబ్దముననో యుండి యుండు ననుట యుచితము. భామహుని దండికంటెఁ బ్రాచీనునిగాఁ జేయుటకొఱకై దండి నెనిమిదవ శతాబ్దికిఁ ద్రోయుట కన్న రెండవశతాబ్దినో, నాల్గవశతాబ్దినో యుండెననుట యే యుచితము. కావ్యాదర్శ ప్రణాళినిబట్టి చూడ నయ్యదియలంకారగ్రంథములలోఁ బ్రాచీనతమమనియే నిశ్చిత మగుచున్నది. మఱియు ధనభూతిగ్రంథము నుండి 'దోర్దండాంచిత' అను శ్లోకమును దనగ్రంథములో నుదాహరించిన యేడవశతాబ్దమునకంటెఁ బ్రాచీనుఁడు కాని వామనుఁడు దండి నవలంబించియే రీతి లక్షణము నుదాహరించెనని సర్వవిమర్శకాభిప్రాయ మగుటం జేసి దండి రెండవశతాబ్దమువాఁడో నాల్గవశతాబ్దమువాఁడో యైయుండనోపును. కావున సంస్కృతాలంకార వాఙ్మయమునఁ గావ్యాదర్శమే ప్రాచీనమేమో యని తోఁచుచున్నది.

దండికావ్యాదర్శము, భామహాలంకారము

సంస్కృతవాఙ్మయమున రానురాను వేనవేలలంకారగ్రంథములు ప్రబలియుండుటం జేసియు వానిని గూర్చి విమర్శకు లనేకులు సమీచీనముగ విమర్శించి యుండుటంజేసియు వానినిఁగూర్చిముచ్చటించుట యనావశ్యకము. కాన నిటఁ బ్రాచీన నవీనాలంకారగ్రంథములకు విషయనిరూపణావసరమునఁ గల తారతమ్యమును దండిభామహగ్రంథములకుఁగల పరస్పరసంబంధమును దిఙ్మాత్రముగాఁ జూపుచున్నాను:

"ప్రకృతానాకులశ్రవ్య
　　శబ్దార్థపదవృత్తినా,
గద్యేన యుక్తోదాత్తార్థా
　　సోచ్ఛ్వాసాఖ్యాయికా మతా"
వృత్త మాఖ్యాయతే తస్యాం
　　నాయకేన స్వచేష్టితమ్,
వక్త్రంవా పరవక్త్రంచ
　　కాలే భావ్యర్థశంసిచ.
కవే రభిప్రాయకృతైః
　　కథానైః కైశ్చి దంకితా,
కన్యాహరణసంగ్రామ
　　విప్రలంభోదయాన్వితా.
నవక్త్రాపరవక్త్రాభ్యాం
　　యుక్తా నోచ్ఛ్వాసవ త్యపి,
సంస్కృతం సంస్కృతా చేష్టా
　　కథాపభ్రంశభాక్ తథా.
అన్యైః స్వచరితం తస్యాం
　　నాయకేనతు నోచ్యతే,
స్వగుణావిష్కృతా కుర్యా
　　దభిజాతః కథంజనః.
అని బంధం పునర్గాథా
　　శ్లోక మాత్రాది తత్పునః
యుక్తం వక్త్ర స్వభావోక్త్యా
　　సర్వమేవైత దిష్యతే".

భా. ౧॥, ౩౦, ౧.

ఇట్లు భామహుఁడు కథాఖ్యాయికలకు భేదమును వర్ణించియున్నాఁడు.

అపాదః పదసంతానో
　　గద్య మాఖ్యాయికా కథా,
ఇతి తస్య ప్రభేదా ద్వా
　　తయో రాఖ్యాయికాకిల.
నాయకేనైవ వాచ్యాన్యా
　　నాయకే నేతరేణవా,
స్వగుణావిష్క్రియా దోషో
　　నాత్ర భూతార్థశంసినః.

అపి త్వనియమో దృష్ట
స్తత్రా ప్యన్యై రుదీరణాత్,
అన్యో వక్తా స్వయం వేతి
కీదృగ్వా భేదలక్షణమ్.

వక్త్రం చాపరవక్త్రంచ
సోచ్ఛ్వాసత్వంచ భేదకమ్,
చిహ్న మాఖ్యాయికాయా శ్చేత్
ప్రసంగేనకథాస్వపి.

ఆర్యాదివత్ప్రవేశః కిం
నవక్త్రాపరవక్త్రయోః,
భేదస్తు దృష్టో లంభాద
రుచ్ఛ్వాసో వాస్తు కిం తతః.

తత్కథాఖ్యాయికే త్యేకా
జాతి స్సంజ్ఞాద్వయాంకితా,
అత్రైవాంత ర్భవిష్యంతి
శేషా శ్చాఖ్యానజాతయః.

కన్యాహరణసంగ్రామ
విప్రలంభోదయాదయః,
సర్గబంధసమా ఏవ
నైతే వైశేషికాగుణాః.

కవిభావకృతం చిహ్న
మన్యత్రాపి నదుష్యతి,
ముఖ మిష్టార్థసంసిద్ధ్యై
కింవా నస్యాత్ కృతాత్మనామ్".

౨౩-౩౦. కావ్యాదర్శ. ౧.

అని దండ్యాచార్యు లుపరినిరూపితభామహోక్త కథాఖ్యాయికాలక్షణములను విమర్శించి కథాఖ్యాయికలకు భేదములేదని ఖండించియున్నారు.

2 8- 8

"నాయకం ప్రా గుపన్యస్య
వంశవీర్యశ్రుతాదిభిః,
న తస్యైవ వధం బ్రూయా
దన్యోత్కర్షాభిధిత్సయా.

యది కావ్యశరీరస్య
నసవ్యాపి త యేష్యతే,
న చాభ్యుదయభాక్ తస్య
ముధాదౌ గ్రహణం భవేత్".

భా. ౧. ౧౨.

అని భామహుండు వర్ణించిన నాయకవర్ణనరీతినిదండి యిట్లు విమర్శించియున్నాడు:

"గుణతః ప్రాగుపన్యస్య
నాయకం తేన విద్విషామ్,
నిరాకరణ మిత్యేష
మార్గః ప్రకృతిసుందరః.

వంశవీర్యశ్రుతాదీని
వర్ణయిత్వా రిపో రపి,
తజ్జయా న్నాయకోత్కర్ష
వర్ణనంచ ధినోతి నః.

భా. ౨.

"గతో౽స్త మర్కో భాతీందు
ర్యాంతి వాసాయ పక్షిణః,
ఇత్యేవ మాది కింకావ్యం
వార్తా మేనాం ప్రచక్షతే".

అని దుష్టమని భామహుడు నిరూపించిన పైశ్లోకమును దండి

"గతో౽స్తమర్కో భాతీందు
ర్యాంతి వాసాయ పక్షిణః,
ఇ తీదమపి సాధ్వేవ
కాలావస్థానివేదనే".

అని సాధువుగా నిరూపించియున్నాఁడు. ఇఁక నీ క్రింద నుదాహరింపఁబడిన దండ్యుక్త విషయములను భామహుఁ డిట్లు విమర్శించియున్నాఁడు.

"వామాంషహా మిత్రధరై
ర్వ్యాప్తం వ్యోమాభి నందతి"

అని దండి 'పరిహారికా'అను ప్రహేళికాభేదమునకు లక్ష్యముగా నుదాహరించిన శ్లోకపాదమును,

'వామాంషహా మిత్రధరై
ర్వ్యాప్తం వ్యోమేత్యవాచకమ్,
సాధు దరూఢం వాచ్యేఽర్థే
నాభిధానం ప్రతీయతే".

అని భామహుఁడు వాచకమను దోషమునకు లక్ష్యముగా నుదాహరించెను.

భామహుఁడు దండ్యుక్తాలంకారముల నన్నిటిని తత్తన్మతభేదముల క్రింద నుదాహరించుచు వానిలోఁ గొన్నిటికిమాత్ర మలంకారత లేదని ఖండించి యున్నాఁడు.

"హేతుశ్చ సూక్ష్మో లేశశ్చ
వాచా ముత్తమభూషణమ్"

అను దండిచెప్పిన శ్లోకపాదమునే గ్రహించి

"హేతుశ్చ సూక్ష్మో లేశశ్చ
నాలంకారతయా మతః,
సముదాయా భిధానస్య
వక్రోక్త్యనభిధానతః".

అని ఖండించెను. ఇట్లే

"ప్రతిజ్ఞాహేతుదృష్టాంత
హాని ర్దోషో నవే త్యసౌ,
విచారః కర్కశప్రాయ
స్తే నాలీఢేనకింఫలమ్."

అని ప్రతిజ్ఞాహేతుదృష్టాంతాదిదోషముల విచారణవిషయమున నుపేక్షించినదండిని

"ప్రతిజ్ఞాహేతుదృష్టాంత
హీనం దుష్టంచ వర్ణ్యతే,
ప్రాయేణ దుర్బోధతయా
శాస్త్రాద్విభ్య త్యమేధసః.
తదుపచ్ఛందనాయైవ
హేతున్యాయలవోచ్చయః,
ప్రథమాలీఢమధవః,
పిబన్తి కటు భేషజమ్.
స్వాదు కావ్యరసోన్మిశ్రం
శాస్త్ర మప్యుపయుంజతే.
న సశబ్దో న తద్వాచ్యం
న స న్యాయో నసాకలా,
జాయతే యన్న కావ్యాంగ
మహో భారో మహాన్ కవేః".

అని భామహుఁ డాక్షేపించియున్నాఁడు. ఇట్లే దండి ప్రతిపాదింపని వ్యాకరణవిషయములను తాను బ్రతిపాదించుచు భామహుఁడు దండిని

'ధీరై రాలోకితప్రాంత
మమేధోభి రసూయితమ్'

అని నిందించియున్నాఁడు. మఱియు దండి నిరూపించినయుపమాప్రపంచమును

"మాలోపమాది స్సర్వోఽపి
నజ్యాయూన్ విస్తరో ముధా."

అని యాక్షేపించియున్నాఁడు.

"అవృత్తిమేవ సంఘాత
గోచరాం యమకం విదుః;
తత్తు నైకాంతమధుర
మతః పశ్చా ద్విధాస్యతే."

అని యమకలక్షణనిరూపణావసరమున

"తత్తునైకాంతమధురం"

అన్నదండిని భామహుఁడు

"కావ్యాన్యపి యదీమాని
　　వ్యాఖ్యాగమ్యాని శాస్త్రవత్,
ఉత్సవ స్సుధియా మేవ
　　హంత దుర్మేధసో హతాః"

అని నిందించియున్నాఁడు.

"అవిశేషేణ పూర్వోక్తం
　　యది భూయోఽపి కీర్త్యతే,
అర్థత శ్శబ్దతో వాపి
　　తదేకార్థం మతం యథా.
అనుకంపాద్యతిశయో
　　యది కశ్చిద్వివక్ష్యతే,
న దోషః పునరుక్తోఽపి
　　ప్రత్యుతేయ మలంక్రియా."

అని యేకార్థమునకు "పునరుక్తి"యను దానిని పర్యాయ పదముగా దండి వాడియున్నాఁడు. ఈ యర్థమునే భామహుఁడును నిట్లనువదించియున్నాఁడు.

"యదభిన్నార్థ మన్యోన్యం
　　తదేకార్థం ప్రచక్షతే,
పునరుక్తమిదం ప్రాహు
　　రన్యే శబ్దార్థభేదతః.
నశబ్దపునరుక్తంతు స్థాల్యా
　　దత్రోపవర్ణ్యతే."

ఇట్లే భామహుఁడు దండిచెప్పిన యలంకారములను గేచిత్పక్షముగా నీక్రిందివిధమున నుదాహరించియున్నాఁడు.

"స్వభావోక్తిరలంకార
　　ఇతి కేచి త్ప్రచక్షతే,
ఆశీరపిచ కేషాంచి
　　దలంకారతయా మతః.

భావికత్వంచ నిజగు
　　రలంకారం సుమేధసః,
భావికత్వ మితి ప్రాహుః
　　ప్రబంధవిషయం గుణమ్,
ప్రత్యక్షా ఇవ దృశ్యంతే
　　యత్రార్థా భూతభావినః."

ఇట్లు భావికమును ప్రబంధవిషయ గుణముగా దండియే చెప్పియున్నాఁడు.

కావున నిట్టిసందర్భములనుబట్టి భామహుని కాలమునకే యలంకారములు దండికాలమునకన్న నెక్కుడు పెరిగినవని చెప్పనచ్చును గాన భామహగ్రంథమునన్నై పలంకారములే;

"అనుప్రాస స్స యమకో
　　రూపకం దీపకోపమే
ఇతివాచా మలంకారాః
　　పంచైవాన్యైరుదాహృతా"

అని చెప్పఁబడినవి. దండిగ్రంథమున ముప్పదియాఱు లున్నవి. కాన నలంకారవిస్తృతి నాశ్రయించి భామహుఁడు దండికన్నఁ బూర్వుఁడను సిద్ధాంతము సముచితముగా లేదని చెప్పనచ్చునుగదా! మఱియు,

"తత్ర వైదర్భగౌడీయౌ
　　వర్ణ్యేతే ప్రస్ఫుటాంతరౌ"

అని దండిచెప్పిన రీతిద్వయమును భామహుఁడుగూడ;

"వైదర్భ మన్య దస్తీతి
　　మన్యంతే సుధియో పరే,
తదేవచ కిల జ్యాయ
　　స్సదర్థమపి నాపరమ్.
గౌడీయ మిద మేతత్తు
　　వైదర్భ మితి కిం పృథక్,
గతానుగతికన్యాయా
　　న్నానాఖ్యేయ మమేధసామ్.

అలంకారవదగ్రామ్య
మర్థం న్యాయ్య మనాకులమ్,
గౌడీయమపి సాధీయో
వైదర్భమితి నాన్యథా".

అని విమర్శించినట్లుపపడుచున్నది. ఉపరినిరూపిత ప్రమాణములనుబట్టియు, భామహుఁడు దండిగ్రంథమును జూచినట్లు స్పష్టపడుచున్నది. దండియు నచ్చటచ్చట భామహగ్రంథమును విమర్శించినట్లు స్పష్టమగుచున్నది. కావుననే దండిభామహులు సమకాలికులని చెప్పవలసివచ్చినది. మఱియు నలంకారములు భామహగ్రంథమునందు సుమారు నలువది యగపడుచున్నవి. మఱియు వ్యాకరణాదివిషయములను దండికంటె భామహుఁడధికముగా నిరూపించియున్నాఁడు. కావున దండిభామహులు సమకాలికులైనను దండియే భామహుని కన్నఁ గొంచెముపూర్వుఁడై యుండునేమోయని తోఁచుచున్నది. ఇట్టిసందేహగర్భితప్రమాణములనుబట్టి భామహుఁడు దండికన్నఁ బూర్వుఁడను జనశ్రుతిని నిరాకరించి సమకాలికులని యంగీకరించుటుచితమా యని యొకవేళ యెవ్వరైన శంకింపవచ్చును. కాన భామహుఁడు దండికంటెఁ బూర్వుఁ డనుటకుఁగూడ నిట్టిప్రమాణములే యాధారములై యుండుటంజేసి యుభయపక్షములును సమీచీనములేయని సమ్మతింపవచ్చును.

సంపూర్ణము

వలపు సందడి

పూడిపెద్ది వెంకటరమణయ్య గారు

నిన్న దూరానఁ గని పిల్వ నీసహస్ర
నామముల నుత్తమంబైన నామమేర్చి
అర్ఘ్యపాద్యాదివిధుల నిన్నాదరింపఁ
దలఁచి పన్నీరు స్వర్ణపాత్రమునఁ దెచ్చి.
కెరలి మధుపర్క మిడఁ గేతకీ ప్రసూన
దళములను జీరి నూత్నవస్త్రంబు నేసి,
గోవు నిడ నింటఁబుట్టి నేకూర్మితోడఁ
బెంచు నావున కిందిర పేరుపెట్టి,
నీకు నాపైనిగల ప్రేమ నిర్ణయింపఁ
గట్టిదిట్టములైన వాక్యములఁ బేర్చి,
ద్వారమున నిల్చి నీవచ్చుదారిఁ జూచి
లలితమైనట్టి నీలోత్పలంబుమాడ్కి
తొలకరిందోఁచు మేఘంపుఁ దునుకవోలె
నీలమాణిక్యరచిత పాంచాలికగతి
శ్యామలాకృతిగల పంచశరునియట్లు
అల్లనల్లనఁ దోతెంచినట్టి నిన్నుఁ
గాంచినంతనె నామతి గలఁగిపోయె!
తావులేదయ్యె నన్యచింతనములకును!
చేయవలసినవెల్ల విస్మృతములయ్యె!
చేయఁగూడదని పను లెన్ని చేసినానొ!
కోరి భవదీయపూజకై కూర్చికొనిన
వస్తుజాలంబు సర్వంబు వన్నెఁదఱుగు
తెలిసి తోడుత నింక వర్తింపఁగలను
నన్ను మన్నించి రాఁగదే! నందతనయ!

(రాధిక)

భారత ప్రయోగములు

అవ్వారి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు

౧

కలుగు ధాతువు

కర్ణపర్వము—

సీ. శ్రమమునకై నేను సకలాంబకంబు లె, క్కుడు వెస నేయ నయ్యెడకునొక్క
యూఁబెయ్య యుక్తికి నాయజ్ఞానమున నంప, తాఁకునఁ గూలిన దానిగలుగు
బ్రాహ్మణుం డధికకోపంబున నిది హోమ, ధేనువత్సం బిట్లు దీని శల్య
నిహతంబుఁ జేసితి నీవు నావచన శ, ల్యంబున నిహతుండ వగుము నీకు
సమర మేకాగ్ర నిర్భరోత్సాహవృత్తి, నడువ నరదంబు చక్రంబు పుడమిఁ గ్రుంగ
వలయు నెవ్వీరుమార్కొని గెలువఁగోరి, శ్రమముచేసెద వతనిచేఁ జావు మీవు.

కర్ణపర్వము-మూఁడవ ఆశ్వాసము—

క. బలమును శౌర్యము తేజము, గలఁడని కౌరవులు నమ్మి కర్ణుని నీతోఁ
దలపెట్టిరి నీ బాణం,బులఁ గూలెడు నతఁడు గీర్తి వొందెడు నిన్నున్.

ద్రోణపర్వము—

చ. అనిలతనూజు లావుగలఁడందురు సాత్యకి శౌర్యశాలినాఁ
జను ద్రుపదుండు సంగర విశారదభావము పూనియుండు మా
త్స్యనిఁ బటువిక్రమాఢ్యుఁడని చూతురు పాండవు లింద ఱుండి యొ
క్కనికిఁ గడంగ లేర నినుఁ గావఁగ నేమన నేర్తుఁ బుత్రకా!

భీష్మపర్వము—

ఉ. పాడియు సత్యముంగలరు పాండుతనూజులు, నీదుపుత్రు ల
ప్పాడికి నోడ, రత్తెఱఁగు పాపము సేయఁగఁ జూచి తీవు న
క్కీడిటు సేయ కేలుడుగు? గెల్వదె ధర్మువు? వారిగెల్పు మీ
యోడుటయున్ ధ్రువంబు విదురోక్తులు వింటిమి కాదె యిమ్మెయిన్.

భీష్మపర్వము—

ఉ. నెవ్వగ యింతయేల? విను నీ కెదురెవ్వరు? నీదుతమ్ములం
దెవ్వరు చూచినన్ జగము లన్నియుఁ గెల్వఁగలారు లావునన్
గ్రొవ్విన భీష్ము నోర్చు రణకోవిదుఁడైన శిఖండి యేను నీ
కొవ్వనివారి నెల్లఁ గ్రమయుక్తి లయంబొనరింతు నెమ్మియిన్.

౨

షష్ఠ్యంతవిశేష్యమునకుఁ బ్రథమాంతము విశేషణమగుటకు లక్ష్యము

కర్ణపర్వము—

ఉ. మేరువుపోలె నొప్పిన సమీరణపుత్రుని పేర్మియున్ మహో
దారుఁడు ధర్మనందను నుదాత్తతయున్ విజయానుజన్ము లే
పారఁగ నున్న సొంపును నహంకృతి యేర్పడఁ ద్రౌపదీసుతుల్
వీరులమీఱి పొల్పెసఁగు లీలయుఁ జూడుము సూతనందనా!

౩

గుఱిచి—గుఱించి

శల్యపర్వము—

ఆ. నేలఁ గూలి మ్రానువోలె నిట్లున్న య, ప్పాపకర్ముఁ గుఱిచి పాడితెఱఁగు
తేటపడఁగ నేల మాటలాడెదరు మీ, రెక్కుఁ డరదముల మహీశులార!

చ. అనవిని యన్నరేశ్వరుఁడు హాసముతో నతనిం గుఱించి యి
ట్లనుఁ దనుజానుజన్మసుహృదాప్త సహాయులు నన్నఁగాదె శ
ల్యునిగొని మమ్ముఁ గెల్చి సకలోర్వియు నేలుట కుత్సహించి తీ
పనుపుట లేల మాను మిదిపాటిగఁ బట్టుము రమ్ము పోరికిన్

౪

అకారసంధి

శల్యపర్వము—

గీ. శంకలేక కడఁగి సభకట్లు పాంచాలి, నంటరానిదాని నొంటిచీర
నోసయున్న సాధ్వి వేనలిపట్టి యీ, డ్పించినతనిఁ జూడుఁడంచుఁ బాదలి.

౫

స్ఫురణ, స్ఫురణము, చరిత్రాదులలోనిది

కర్ణపర్వము—

క. హరిమేని కాంతియును నరు, కిరీట రత్నాంశువులును గిరికొన, రథర
థ్యరుచులు బెరసి విచిత్ర, స్ఫురణంబునఁ దేజరిల్లెఁ జూడు కుమారా!

చ. వరుణుఁడు నీళ్ల చేఁ జెడునె? వాయుసఖుండు మహేంధనోత్కర
స్ఫురణ నడంగునే? నరుఁడు పోరుల నేసఁటులకల్గు నె
వ్వరికిని వానిఁ గీడ్పఱుపవచ్చునె? గాలిఁ బరాభవింపఁగా
దొరకొనినన్ జలంబుమెయి దోయధియంతయుఁ ద్రోవ వచ్చినన్.

౬

గర్వగరిష్ఠుండగు నన్ను ఇత్యాదులు ప్రాయికగ్రహణముచే రక్షితంబులయ్యె నను బాలవ్యాకరణమునకు లక్ష్యము

కర్ణపర్వము—

గీ. అకుటిలుండఁగు నాకు నత్యంతకుటిల, వృత్తి సహితంబు సేసెద వితెఱంగు
మిత్రవంచన మా రయ మైత్రి సప్త, పదకృతోద్భూతి యనియెడి పలుకు వినవె?

శల్యపర్వము—

సీ. నీయూగి యేను భూనాయకుఁ డగుటొప్ప, రాజకోటికిఁ బరిగ్రహమునను నె
నిను నన్ దెగటార్చి నేలఁ బాలించెద, నను నోర్చితేనిఁ బెంపున సుఖంపు
మేమిటివాఁడవై యిచ్చితిఁ బుడమినీ, కనియెడుమాట యిట్లాడి తీవు
నీవు ధరిత్రి యీ నేర్చినఁ గురుకులం, బునకు నిట్లాడఁ బొందనేల?
శాంతినొందుటకై ధర్మసంవిధాన, కరణ మొనరింపవచ్చిన కమలనాభు
వాక్యవృత్తిఁ బాటింపక వాడిసూది, మోపినంతైనయుర్వి యీనోప నంటి.

కర్ణుఁడు శల్యునితో

కర్ణపర్వము కర్ణుఁడు శల్యునితో—

క. జనులెట్టిది శత్రువిధం, బనిచెప్పుదు రట్టి చంద మారయఁగా దు
ర్జనితుఁడగు నీకు నాయెడ, వినుము కలిగె దీనమనసు విచ్చం గుటిలా!

సాహిత్యము - శాస్త్రము

చర్ల నారాయణ శాస్త్రి గారు

ప్రపంచమునఁ బ్రతి భాషయు, నొకప్పుడు వ్యావహారిక భాషగా నుండియుండును. ఇది యెవరును గాదనఁజాలరు; ఈసిద్ధాంతము ననుసరించి యొకప్పుడు సంస్కృతభాష కూడ వ్యావహారిక భాషగా నుండెననుట నిర్వివాదము. భారతకాలము యొక్క ప్రారంభమున భారతీయులైన యార్యులు సంస్కృతభాషతో మాట్లాడుచుండిరనియు, వ్యాసమహర్షియొక్క మూలగ్రంథము ప్రత్యక్షమైన వ్యావహారికభాషయందు వ్రాయఁబడియుండెననియుఁ జెప్పుటకుఁగూడ నేవిధమైన సంశయమును లేదు. మహాభారత కాలమున సంస్కృతభాష వ్యవహారమున నుండెనా? లేదా? యనునదిమాత్రము గొప్పప్రశ్నము. నిస్సందేహముగా భగవద్గీతవంటి కొన్ని భాగములు ప్రాచీనమైన మూలభారతమునందలివే యని స్థిరపఱుపఁబడియున్నవి. అందలిభాష సరళము, ప్రవాహతుల్యము గూడ నై యున్నది. ఆభాషయందు నేబంధనములును లేవు. అందు దీర్ఘములు దుర్బోధములునగు సమాసములు లేవు. కనుక అయ్యది ప్రత్యక్షముగా మాట్లాడువారి యొక్క భాషయని మన హృదయమునకుఁ దోఁచును. సమస్తమైన మహాభారతముయొక్క (సౌతికృతభాగముయొక్క) భాషకూడ వ్యావహారికభాష వలెఁ గనుపట్టుచున్నది. భారతకాలమున (వ్యాసవైశంపాయనుల కాలమున) సంస్కృతభాషను మాట్లాడుచుండెడివారు. పంజాబ (పాంచాలము)నందలి స్త్రీలయొక్క పాటలయందు గ్రామ్యభాషలోని కొన్ని నింద్యభేదము లున్నవి. ఆభేదములకుఁ గొన్ని యుదాహరణములు కర్ణుఁ డిచ్చియుండెను. ఆభేదములవలనఁ బై యనుమానము బయలుదేఱుచున్నది.

ఆహూ రన్యోన్యసూక్తాని
ప్రబ్రువాణా మదోత్కటాః,
హేహతే హేహతే త్యేవం
స్వామిభర్తృహతేతి చ. (కర్ణప.)

సంస్కృతభాషయందు 'హేహతే, హే హతే,' అను నివి సరియైనవి కావు. వీటియొక్క యుపయోగము స్త్రీలముఖమునుండి యగుచుండెడిది దీనివలన సంస్కృతభాషయొక్క యుపయోగమును స్త్రీలుకూడఁ జేయుచుండెడివారని తెలియుచున్నది.

సంస్కృతభాష

మహాభారతకాలముకంటెఁ బూర్వము అనఁగా గ్రీసుదేశస్థు లాక్రమింపక మునుపు, హిందూస్థానమున నిమ్నజాతులలోని జనులయందు సంస్కృతభాష ప్రచారములో లేదు. ఈభాషయొక్క ప్రచారము విద్వాంసులైన బ్రాహ్మణులు విద్వాంసులైన క్షత్రియులు మొదలైన యున్నతజాతులయందే యుండెను. ఇట్లు కాని యెడల బుద్ధుఁడు తన నవీనధర్మముయొక్క యుపదేశమును మాగధభాషయందుఁ జేయఁడు. అనార్యులును, నసంస్కారులును నగు లోకులకారణమున సంస్కృతశబ్దము లపభ్రంశములై వేఱువేఱు ప్రాంతములయందు వేఱువేఱురీతులఁ బ్రాకృతభాషలు పుట్టినవి. అనార్యులైన జనులకు సంస్కృతభాషయొక్క కఠినమైనయుచ్చారణవచ్చుట సంభవముకాకుండెను. ఈప్రకారముగా సంస్కృతభాషయొక్క కఠినరూపములు తద్విశేషములు వైశ్యులయొక్కయు శూద్రులయొక్కయు భాషణములయందు నష్టమైనవి. సులభములైన రూపములయొక్క

ప్రచారము కా నారంభమయ్యెను. సరళమైన యుచ్చారణవల్లను ప్రసన్నములైన రూపములవల్లను ప్రాకృత భాషలు బయలువెడలినవని సారాంశము. ఇవి గాక యనార్యులయొక్క మ్లేచ్ఛభాషలుకూడ నచ్చటచ్చట వ్యవహరింపఁబడుచుండెడివి. కాబట్టి రూపపదములుకూడ సంస్కృతభాషయందుఁ బ్రవేశించుచుండెను.

"నార్యా మ్లేచ్ఛంతి భాషాభి ర్మాయయా న చరంత్యుత" (ఆదిపర్వము). ఈవచనములవలన "ఆర్యులు మ్లేచ్ఛశబ్దములను వ్యవహరించువారు కారు" అని యర్థము నున్నది. టీకాకారుఁడు మ్లేచ్ఛశబ్దమున కర్థము 'అపశబ్దము' అని వ్రాసియుండెను. అదియు సమీచీనముగా నున్నది. అనార్యులు లేక మ్లేచ్ఛులు సంస్కృతమును మాటలాడుటలోఁ బొరపడుచుండిరి; లేక అనార్యులు సంస్కృతములోని కఠినమైన యుచ్చారణములను గొంచెము గొంచెముగాఁ జేయుచుండి రనుటయే సంభవము. ఇందుచేత మ్లేచ్ఛులవలె మాట్లాడరాదని యనుమంపుట యార్యులకు వాడుకయైనది. ఏదో యొకటి కానిమ్ము. మెల్లమెల్లగా మహాభారతకాల పర్యంతమున ననార్యులును వారియొక్క సాంకర్యమునఁ బుట్టినవారును సమాజమున మిగుల వృద్ధినొందిరి. అట్టివారియొక్క ప్రాకృత భాషలే మహత్త్వమును జెందినవి. సంస్కృతము కేవలము విద్యాపీఠములయందును, యజ్ఞశాలలయందును నుండెను. మహాభారతమునందలి ఉన్నతవర్ణముల స్త్రీలు, సంస్కృతమును మాట్లాడుచున్నారు; కాని 'సుబంధువు, కాళిదాసు' మొదలగువారి నాటకములయందు నుచ్చవర్ణములందలి స్త్రీలుకూడఁ బ్రాకృతమును మాట్లాడుచున్నారు. దీనివలన "మహాభారతకాలమునఁ బ్రాకృత భాష యుచ్చవర్ణస్త్రీలయందుఁ బ్రవేశించి యుండలేదు" అని యనుమానము చేయవలసియున్నది.

"దేశాంతరములనున్న మ్లేచ్ఛులతోఁగూడ వ్యవహారమును జేయునిమిత్తము భారతీయులైన యార్యులకు బొత్తిగా భిన్నమైన మ్లేచ్ఛభాషను మాట్లాడుకొనుటకు నభ్యాసము చేయవలసెఁగాఁబోలు" నని యూహింపవలసియున్నది. పంజాబునందు సికిందరుయొక్క యాక్రమణమైన తరువాత నీవిషయ మింకను నావశ్యకమై యుండును. ఆదిపర్వమున విదురుఁడు యుధిష్ఠిరుని గజాగూఢునిగా నొనర్చుటకై వారణావతమున "తుమ్ జిస్ ఘర్మే గహ్నేకేలియే జా రహే హో, ఉస్ ఘర్మే లాఖ్ ఆది జ్వాలాగ్రాహీపదార్థ భరే హుయే హై." (నీవు నివసింపఁబోవు నింటిలో లక్క మొదలైనవి మండునట్టి పదార్థములు నిండియున్నవి) అని యొకఁడు మ్లేచ్ఛభాషయందు మాట్లాడెను. ఆభాష నితరులు తెలిసికొనలేకపోయిరి. ఇప్పుడిది మనకుఁ గోయభాషగా నుండవచ్చును. ఎవరైన మనుష్యులు మాట్లాడునప్పుడు సంతయో కొంతయో తెలియకున్నచో దానిని గోయభాష యని చెప్పెడు వాడుక కలదు. అదియట్లుండనిండు. భారతీయార్యులు సంస్కృతభాషయందు మాట్లాడునప్పుడు ప్రసంగవశమున నితరభాషాపదములుకూడ వచ్చుట సంభవించెను. దానిననుసరించి మహాభారతమున సురంగశబ్దము యూనానీ (గ్రీసు) భాషనుండి వచ్చినది. అయినప్పటికి నిట్టిశబ్దముల సంఖ్య మిక్కిలి తక్కువగానుండెను. కేవలము ప్రాకృత భాషాశబ్దములు అనగా దేశభాషయందుఁ బ్రచలితములైన శబ్దములుకూడ మహాభారతమందుఁ గొలఁదిగానేయున్నవి. ఏనాక శబ్దము ఇట్టి శబ్దములలోనిదే. ఋగ్వేదమందుఁ గూడఁ గొన్నిచోట్ల ననార్యభాషలోని శబ్దములుకలవు. ఈవిషయమును వేదము నభ్యసించువారు గౌరవింతురు. సంపూర్ణదృష్టితోఁ జూచినయెడల "మహాభారతమున (ప్రాకృతము) దేశ్యము, లేక యనార్యుల మ్లేచ్ఛశబ్దములు, యూనానీభాషలోని శబ్దములును మిక్కిలి తక్కువగా నున్నవి.—వ్రేళ్లమీఁద లెక్క పెట్టఁ దగినన్ని మాత్రము కలవు.

ప్రాకృతముయొక్క చర్చ లేదు.

మహాభారతకాలమునఁ బ్రాకృతభాషలు వ్యాపకముగా నుండెను. కాని, మహాభారతమునం దెక్కడను వానియొక్క చర్చ యగుపడదు. ఇది యాశ్చర్యముగా నున్నది. బహుశః ఇట్టిచర్చ గావించుటకు సమయమే రాకపోయియుండును. మహాభారతముయొక్క చాండాలురుకూడ సంస్కృతమును మాట్లాడుచున్నారు. ఇందు నాశ్చర్యమేమియు లేదు. వ్యాసమహర్షియొక్క మూలగ్రంథము సంస్కృతమునందే వ్రాయఁబడి యుండెను. అప్పటి కింకను బ్రాకృతభాషలయొక్క పుట్టుకకూడఁ గాలేదనుట నిశ్చయము. శాలి క్రీస్తునకు నించుమించుగా

250 సంవత్సరములకంటెం బూర్వము మహాభారతమునకు వర్తమానస్వరూపము నిచ్చియుండెను. అప్పుడు, ప్రాకృతభాషలు పుట్టినవి. నేయియేల! ఆభాషలను జనసామాన్యము మాటలాడ నారంభించి రనుట కూడ సత్యము. కాని, మూలగ్రంథము సంస్కృతములో నుండిన కారణమున దానికాయ యభివృద్ధినొందిన గ్రంథము నందుం బడినది. అసలు బౌద్ధధర్మమునకును విరోధము వలన నీమహాభారతగ్రంథము తయారైనది. బౌద్ధధర్మము ప్రాకృతమాగధిని చేపట్టియుండెను. దానియందలి పగవలన నాతి సనాతనధార్మికులయొక్క ప్రాచీనమైన సంస్కృతభాషనే తమగ్రంథమందు నెలకొల్పెను. భారతీయార్యులయొక్క సనాతనశాస్త్రగ్రంథములగు వేదము, వేదాంగములు మొదలైనవి సంస్కృతమునందే యుండెను. అదిగాక, బౌద్ధధర్మముతోడి విరోధకారణమున నాతికి సంస్కృతమన్న నభిమానము మెండయ్యెను. ఈప్రకారముగా, మహాభారతకాలమునం బ్రాకృతభాషలు పుట్టియున్నప్పటికిని మహాభారతమునందు సంస్కృతమే యుపయోగింపంబడెను. ఇంతియే కాదు, ఆ సమయమున విద్వాంసులయొక్క భాష సంస్కృతమే. బౌద్ధసాహిత్య మింకను స్థిరపడియుండలేదు. అనంగా, మహాభారతకాలమున భిన్నభిన్న (శాస్త్రములయందున్న సాహిత్యమంతయు సంస్కృతములోనే యుండెను. ఆసాహిత్య మేమోయిపుడు చూడవలసియున్నది.

వైదికసాహిత్యము

మొదట వైదికసాహిత్యమే విచారింపవలయును. మహాభారతమునాంటికి వైదికసాహిత్యము దాదాపుగా నంతయుం దయారై యుండెను. అన్ని వేదములయొక్క సంహితలు తయారైనవి. వాటియొక్క బ్రాహ్మణములు కూడం దయారయ్యెను. అనుశాసనపర్వముయొక్క యీ వాక్యమందు *ఋగ్వేదమునం బదివేల ఋక్కులున్నవని స్పష్టముగాం జెప్పంబడెను.

> "దశేదం ఋక్సహస్రాణి
> నిర్మథ్యామృత ముద్ధృతమ్"
> (శాంతిపర్వము, 1. అ. 246.)

వేదములయొక్క రచన అపాంతరతముం డను ఋషి కావించెనని మహాభారతమునం దున్నది; వేదములయొక్క విభిన్నభాగములను స్వయముగా వ్యాసమహర్షి రచియించి యుండెనని మహాభారతమునకు మొదటనే చెప్పంబడినది.

> "వివ్యాస వేదాన్ యస్మాత్స
> తేనవ్యాస ఇత్యుచ్యతే."

అపాంతరతమునికిం బ్రాచీనగర్భుండని యింకొక పేరుగలదు. తనియొక్క యవతారమును వ్యాస మహర్షి మహాభారతమున (శాం. అ. 346) లోం జెప్పెను. వేదములయొక్క వ్యవస్థను గావించిన యపాంతరతముండు పురాణఋషియనుట ప్రసిద్ధము. శౌనకుండు ఋగ్వేదమునకుం బూర్ణమాయిన యనుక్రమణికను జేసెను. శౌనకుండు వ్యాసునికంటెం బూర్వుండని కాండని నిశ్చయముగాం జెప్పుటకు శక్యముగానున్నది; అయినను ఋగ్వేదసంబంధమున శౌనకునికి విశేషమాహాత్మ్యము కలదు. ఎందుకనంగా వారు ఋగ్వేదములోని మంత్రముల నెక్కడ నేవిధముగా నుపయోగింపవలసినదియు నియమము గావించియుండిరి అనుశాసనపర్వమున 30 వ యధ్యాయమునందు శౌనకునియొక్క వంశావళియున్నది. ఈ యధ్యాయమున నీకథ కలదు. పూర్వము వీతహవ్యుండని పేరుగల యొకక్షత్రియుండుండెను. అతండు భృగుమహర్షి యొక్క వాక్యమాత్రమున బ్రహ్మఋషియయ్యెను. ఈ రాజునకుం గృత్సమదుం డను పేర నొకపుత్రుండుకలండు. ఋగ్వేదముయొక్క మొదటిమంత్రమునకు ఋషియితండే. ఇతనికొమారుండు సుచేతుండు. సుచేతునికొడుకు వర్చుండు. ఆతనివంశమున 'రురు' పుదయించెను. శునకుండు ఈరురువునకే పుత్రుండయ్యెను శునకునకుం బుత్రుండు శౌనకుండు; సౌతి యీశౌనకునికి మహాభారతమును వినిచెను. ఈశౌనకుండు మహాభారతకాలము (క్రీస్తునకుం బూర్వము రమారమి 300 సం.) కంటె మునుపటివాండని తలంచినయెడలం బూర్వోక్తమైన శౌనకునివంశమందు నితండు మఱియొకశౌనకుండు కావలయును. లేదా, ఏవిధముగా భారతప్రణేతయగు వ్యాసుండు వేద

---

*. వాస్తవమునం గొన్ని ఋక్కులు లెక్కువయున్నవని టీకాకారుండు చెప్పెను.

"ఋచాం దశసహస్రాణి ఋచాం పంచశతానిచ, ఋచా మశీతిః పాదాశ్చైతత్పారాయణ ముచ్యతే."

ములయొక్క వ్యవస్థను జేసియుండెనో అవిగముగానే మహాభారతముయొక్క ప్రథమశ్రోతయగు శౌనకమహాఋషికూడ వేదములయొక్క సర్వానుక్రమణికను రచియించెనని సరిపుచ్చవచ్చును.

వేదములు మూఁడున్నవి. మఱియు నచ్చటచ్చట నాల్గవ యథర్వణవేదముయొక్కయుఁ జర్చయున్నది. ప్రతివేదమునకు బ్రాహ్మణభాగము వేఱుగా నున్నది. తండి ఋషి యజుర్వేదముయొక్క తాండ్య మహాబ్రాహ్మణమును శివానుగ్రహమువలనఁ జేసియుండెనని యనుశాసనపర్వమునఁ జెప్పఁబడినది. ఈతండి శివసహస్రనామములను జేసెననికూడ వ్రాయఁబడెను. మహాబ్రాహ్మణకర్తయగు తండియే యీశివసహస్రనామమును జేసినట్లు లంగీకరింపనియెడల దాని 'నుపమన్యువు' చేసియుండునను సంభవము. అనుశాసనపర్వముయొక్క 17-వ యధ్యాయమునందు నిట్లు నుడువఁబడినది. అనుశాసనపర్వముయొక్క 16-వ యధ్యాయమందు 'తండి' యొక్క వృత్తాంతము కలదు. శుక్ల యజుర్వేదమునందలి 'శతపథము' యొక్క కథ మహాభారతములో శాంతిపర్వముయొక్క 418-వ యధ్యాయమందుఁ గలదు. ఈరెండిటికిని కర్త యాజ్ఞవల్క్యుఁడు ఆతఁడు మొదటఁ దన మేనమామయగు వైశంపాయనునితో యజుర్వేదమును బఠించెను; కాని మామతోఁగూడఁ గొంచెము జగడమునచ్చి యావేదము నుమిసి సూర్యుని యారాధనమున నతఁడు శ్రోత్రియజుర్వేదమును నిర్మించెను. ఆఖ్యాయిక ననుసరించి యీశుక్ల యజుర్వేదమున్నది. సూర్యుఁ డతనికిట్లు వరదానమును గావించెను. "ఇతరశాఖలనుండి గ్రహింపఁబడిన ప్రకరణములను, నుపనిషత్తులను గలిగియున్న సాంగయజుర్వేదము నీయందు స్థిరముగా నుండఁగలదు." దీనికి ననుసరణముగా యాజ్ఞవల్క్యుఁ డింటికివచ్చి సరస్వతిని ధ్యానించెను. అంతట సరస్వతి ప్రత్యక్షమగుటయు నామెను, ప్రకాశదాతయగు సూర్యుని, నిద్దఱిను బూజించి యాతఁడు ధ్యానముచేసెను. అపుడు కథయొక్క వర్ణన ననుసరించి, యాజ్ఞవల్క్యుఁడు తనవిషయమున జనకునితో నిట్లు చెప్పుచున్నాఁడు. "సంపూర్ణమైన శతపథము, రహస్యము, ఇంక నితరములు, అన్యశాఖలనుండి తీసికొనిరాఁబడిన భాగములును నావలన నావిర్భవించినవి. ఆపిదప నామామకుఁ గ్లేశమును గలిగించుకొనుచు నూఱుగురిని శిష్యులుగాఁ జేసికొంటిని. తిరుగ నెప్పుడు నీ (జనకునియొక్క) తండ్రి యజ్ఞము చేసెనో, అప్పుడు యజ్ఞముయొక్క సంపూర్ణాధికారమును నాచేతిలోఁ బెట్టుకొంటిని. మఱియు వేదపాఠముయొక్క దక్షిణకై వైశంపాయనునితో జగడమాడి దేవతలయెదుట సగము దక్షిణను దీసికొంటిని. సుమంతుఁడు, జైమిని, పైలుఁడు, నీతండ్రి, ఇతర ఋషులు వీరందఱకు నీవ్యవస్థ సమ్మతమయ్యెను. సూర్యుని వలన నాకు 15 యజుర్మంత్రములు ప్రాప్తించినవి. రోమహర్షణునితోఁ బురాణములయధ్యయనముకూడ నొనర్చితిని." ఈవర్ణనచేతఁ గొన్ని మహత్త్వపూర్ణములైన యనుమానములు లభించుచున్నవి. అందు మొదటిది యిది. యజుశ్శాఖీయులగు వైశంపాయన యాజ్ఞవల్క్యుల జగడము వలన శుక్లయజుర్వేదము పుట్టినది. యాజ్ఞవల్క్యుఁడు దానిని సూర్యునుండి సంపాదించెను. దానిలోఁ బదునైదుమంత్రములను సూర్యుఁడు ప్రత్యేకముగా నిచ్చెను. మిగిలినవి ప్రాచీనశాఖలలోనివే (వీనిని జదివెడుపద్ధతి యొక్కటియే; కృష్ణయజుర్వేదముకంటె వేఱుగా నున్నది.) ఈవేదముయొక్క ప్రసిద్ధమైన శతపథబ్రాహ్మణమును యాజ్ఞవల్క్యుఁడే యొనర్చెను. ఈబ్రాహ్మణమందుమాత్రము స్వరమున్నది. (ఇతరమైన వేదములయొక్క బ్రాహ్మణములయందు స్వరములేదు. వాటియందు స్వరహీనమైన గద్యముకలదు) దీనినిఁబట్టి యీబ్రాహ్మణము అన్నిటికంటెఁ బ్రాచీనమై యుండునని తోఁచుచున్నది. ఈకథవలన దీనియొక్క రచనాకాలముకూడఁ బరికింపఁబడుచున్నది; అనగా నీ బ్రాహ్మణము భారతయుద్ధమునకుఁ దరువాత రచింపఁబడినది. ఎందుచేతననఁగా: వ్యాసశిష్యులగు సుమంతుఁడు, జైమిని, పైలుఁడు, వైశంపాయనుఁడు వీరికి నీయాజ్ఞవల్క్యుఁడు సమకాలికుఁడు. వేయియేల! యాజ్ఞవల్క్యుఁడాతని శిష్యవర్గములోనివాఁడే. భారతయుద్ధము తరువాత శతపథబ్రాహ్మణము నిర్మితమయ్యెనని పూర్వమే నిర్ణయింపఁబడినది. మఱియు దానివల్లనే భారతయుద్ధముయొక్క కాలముకూడ నిశ్చయింపఁబడెను. వ్రాయఁబడిన కథవల్ల మహాభారతకాలము ఈపుక్కిటి పురాణములయొక్క పరంపరలవలనఁ దెలియఁదగియున్నట్లు కనుపడుచున్నది.

యాజ్ఞవల్క్యుఁడు శుక్లయజుర్వేద మొకటి యెక్కువ చేసినంతమాత్రమున నూరుకొనలేదు. ప్రాచీనయజుర్వేదముతోఁగూడ స్మరించి యజ్ఞమున నావేదమునకు వన్నెపెట్టి దక్షిణయందు వైశంపాయనునితోపాటు సగము భాగమునుగూడఁ బుచ్చుకొనెను. ఈ విషయముగా నీకథ మిక్కిలి మనోరంజకముగను వినోదాత్మకముగ సమాప్తముతోఁ గూడినదిగను నున్నది.

ఇదిగాక సభాపర్వమునందు 138-వ యధ్యాయమందు 'అర్యావసువు' రహస్యసౌరవేదమును రచించెనని వర్ణింపఁబడినది. (ప్రతిష్ఠాంచాపివేదస్య సౌరస్య ద్విజసత్తమః) సౌరవేదము సూక్తవేదమునందు నున్నట్లు తెలియుచున్నది. కాఠకబ్రాహ్మణమున నీలకంఠునిచేత వర్ణితమైన యొక యాదిత్యాత్మకనీమంత్రము దీనియందు ముఖ్యముగానుద్దేశింపఁబడినది. ముఖ్యముగామంత్రములను, బ్రాహ్మణములను, వేదము లనుచున్నారు. బ్రాహ్మణములయందే యుపనిషత్తులుకూడ సంతర్భవించియున్నవి. అయినప్పటికి నొక్కొక్కచోట నవి వేఱుగా నిర్దేశింపఁబడినవి. సభాపర్వములో 5-వ యధ్యాయమునకుఁ బ్రారంభమున నారదుఁ డీవిధముగా స్తుతింపఁబడెను.

"వేదోపనిషదాం వేత్తా
ఋషిః సురగణార్చితః"

మహాభారతకాలమున నేయేయుపనిషత్తులు ప్రసిద్ధముగా నుండెనో చెప్పఁజాలము. దశోపనిషత్తులు బహుశః మహాభారతమునకంటె మునుపటివే యైయుండును. వేదములలోని దశోపనిషత్తులకంటె నతిరిక్తముగా ననేకోపనిషత్తు లీకాలమునఁ బ్రసిద్ధములై యుండెను. శాంతిపర్వములో 342-వ యధ్యాయమున ఋగ్వేదమందు 21000 శాఖ లున్నట్లు వర్ణింపఁబడినది; ఇంకను సామవేదమున 1000 శాఖలు, అట్లే యజుర్వేదమునందు 56 + 8 + 37 = 101 శాఖలు నున్నట్లు చెప్పఁబడెను. కాని యిప్పుడు వేదములయందు నిన్ని శాఖలు కనుపడుట లేదు. ఈకారణముచేత, భిన్నభిన్నములైన యుపనిషత్తులను దమమనసువచ్చినట్లుగా నేదో యొకవేదమునకు నుపనిషత్తులని చెప్పఁదొడఁగిరి.

నారదునియొక్క వర్ణనలో ముందుగా "ఇతిహాస పురాణజ్ఞః పురాకల్పవిశేషవిత్" అని చెప్పఁబడెను. ఈ పురాకల్పములకు సంబంధము వేదములతోడనే యున్నది. ఈపురాకల్పములు మనకేమియుఁ దెలిసి రావు. వేదములయందుఁ జెప్పఁబడిన వేఱు వేఱు మాటలే. ఈకాలమునఁ బురాకల్పములమాట యెచ్చటను లేదు; అయినను బ్రాచీనకాలమునందుఁ బురాకల్పములని పేరుగల వేఱ్వేఱు చిన్నగ్రంథము లుండియుండును. ఉపనిషత్తులవలె నవికూడ వేదముల యొక్క భాగములుగా నెంచఁబడియుండును. కాని, యీకాలమున వానియొక్క యంతర్భావము పురాణములయందుఁ, బ్రధానముగ బ్రాహ్మణములయందు వర్ణితమైన కథలలో నగుచున్నది.

వేదాంగవ్యాకరణము

వేదాంగముల విషయమున నిప్పుడు విచారము గావింపఁబడుచున్నది. మహాభారతమున షడంగముల మాట మాటిమాటికి వచ్చియున్నది. నారదుని "న్యాయవిద్ధర్మతత్త్వజ్ఞః షడంగవిద్ వేదవిత్తమః" అని వర్ణించియుండెను. మహాభారతములో నీషడంగములు చెప్పఁబడినవి. ఈక్రిందిశ్లోకమున షడంగముల వర్ణన యున్నది.

"ఋక్సామాంగాంశ్చ యజూంషి చాపి
ఛందాంసి నక్షత్రగతిం నిరుక్తమ్,
అధీతెంచ వ్యాకరణం సకల్పం
శిక్షాంచ భూతప్రకృతిం న వేద్మి.
(ఆదిపర్వము, అ. 170.)

ఈశ్లోకమునఁ జెప్పఁబడిన షడంగములు ఛందస్సు, నిరుక్తము, శిక్ష, కల్పము, వ్యాకరణము, జ్యోతిషమును ఈశాస్త్రములన్నియు మహాభారతకాలమునఁ బూర్తి సంపూర్ణముగా నభ్యసింపఁ బడుచుండెడివి. ఆవిషయముల యందు భారతీయార్యులకు జ్ఞానమధికముగా నుండెను. అందు విశేషముగా వ్యాకరణాభ్యాసము జరిగె నీకాలమునఁ బాణినియొక్క వ్యాకరణము పుట్టినది. పాణినివ్యాకరణము ప్రపంచములోని వ్యాకరణములన్నిటికన్న మిన్నయైనది. పాణిని తనవ్యాకరణమునకు ఏనియమములను బాటించెనో ఆనియములే భిన్నభిన్నములైన వ్యాకరణములందుఁగూడ గ్రహింపఁబడినవి. పాశ్చాత్యపండితులు గావించిన వ్యాకరణ

మటువంటిదే. నిశ్చయముగా నిటేవలఁ గావింపఁబడిన తుల నాత్మకములైన వ్యాకరణములకెల్లఁ బునాదివైచినది పాణినీయమే. ఈవ్యాకరణము ప్రపంచమందలి భాషా పండితు లందఱకును సమాదరణీయముగా నుండెను. పాణిని యాద్యవ్యాకరణకర్త కాఁడన్నమాట స్పష్టము. అతఁడు గావించిన యద్వితీయవ్యాకరణము కేవలము పాణినియొక్క బుద్ధిబలమునకుఁ బరిణామముకాదు. వాని కంటెఁ బూర్వముకూడ వ్యాకరణశాస్త్రమునుయొక్క యభ్యాసము విశేషించి జరుగుచుండెను. పాణినికంటెఁ బూర్వము శాస్త్రకారు లీవిషయముమీఁద ననేకగ్రంథ ములను రచియించియుండిరి. తాత్పర్యమిది: వ్యాకరణము వేదాంగము, కాఁబట్టి దానియొక్క యభ్యాసము భారతీయయుద్ధకాలము మొదలుకొని మహాభారతకాలము వఱకు ముఖ్యముగా జరిగియుండెను. కాని మహాభారత మున ఏవ్యాకరణశాస్త్రకారునియొక్కయుఁ బేరు రాలేదు. ఇంతియఱకునున్న మహాభారతమునఁ బాణిని యొక్క పేరుకూడ లేదు. అయినను పాణిని మహాభా రతకాలమునకు ఇటీవలివాఁడని చెప్పుటకు వీలుకాదు. వర్ణింపఁబడకుండుట యొక ముఖ్యప్రమాణము కా రదు. "మహాభారత కాలమునకంటెఁ బూర్వమే పాణిని యున్నాఁడనుటకుఁ గారణమున్నది. మహాభారతమున భాష్యము మాటయున్నది. (పాణిని వ్యాకరణము వేదాంగ ముగా నెంచఁబడుచున్నది.) వైదికులుకూడ దానినిఁ బఠిం చుచున్నారు. ఈవ్యాకరణముమీఁదఁ గాత్యాయన వార్తికములు, పతంజలి మహాభాష్యముకూడ నున్నది. అనుశాసనపర్వముయొక్క 80-వ యధ్యాయమున ఈ శ్లోకమున్నది:

"యేన భాష్యవిదః కేచిత్
యేచ వ్యాకరణే రతాః,
అధీయంతే పురాణంచ
ధర్మశాస్త్రాణ్యథాపి తే."

ఇందు భాష్యపదము వ్యాకరణము యొక్క యుద్దేశముతో నున్నదనియు నియ్యది పతంజలికృతి మహాభాష్యము నుద్దేశించి ప్రయోగింపఁబడిన దనియు మొట్టమొదటఁ దోఁపవచ్చును. కాని యట్లనుకొనుటకు వీలులేకున్నది. ఏమనఁగాఁ బతంజలి మహాభారతకాల మునకుఁ దరువాతవాఁడని నిశ్చయింపఁబడియెను అపుడు వానియొక్క మహాభాష్యమునకు మహాభారతమున వర్ణ నము సంభవింపదు. ఇచ్చటి భాష్యశబ్దమునకు వ్యాకరణ ముతో విరోధము స్పష్టముగాఁ జూపట్టుచున్నది. ఈ కారణములచేత నీభాష్యము వేదమునకో, లేదా మఱి యొకశాస్త్రమునకో కావలయును. పతంజలియొక్క మహాభాష్య మిచ్చట నుద్దేశింపఁబడ లేదని చెప్పుటకు నేవిధమైన యాటంకమును లేదు. ఇక్కడ భాష్యపదము నిరుపపదముగాఁ గూడ నున్నది. ఇదిగాక యనుశాసన పర్వమున 14 వ యధ్యాయములో నిద్దఱు గ్రంథకర్తల యొక్క నామము లున్నవి.

"శాకల్యః సంహితాం తాత్వైతే నవ వర్షశతాన్యపి;
ఆరాధయామాస భవం మనోయజ్ఞేన కేశవ!
భవిష్యతి ద్విజశ్రేష్ఠః సూత్రకర్తా సుత స్తవ;
సావర్ణిశ్చాపి విఖ్యాత ఋషి రాసీత్కృతేయుగే;
గ్రంథకృల్లోకవిఖ్యాతో భవితా హ్యజరామరః."

(అను. 14. శ్లోక. 100-104)

ఈశ్లోకములయందు నొకసూత్రకారుఁడు శాక ల్యుఁడు, రెండవవాఁడు సావర్ణి అని యిద్దఱు గ్రంథకా రుల వర్ణనకలదు. శాకల్యుఁ డేశాస్త్రమున సూత్రములు రచించెనో, యిదిమాత్ర మిచ్చటఁ జెప్పఁబడలేదు. సావ ర్ణి యీ (ఫలాని) శాస్త్రమునందు గ్రంథమును వ్రాసె ననికూడఁ జెప్పఁబడలేదు. కాని శాకల్యుని పేరుపాణిని సూత్రముల (లోప శ్శాకల్యస్య మొదలైనవాని) యందు వచ్చుచున్నది. దీనిఁబట్టి యీశాకల్యుఁడను సూత్రకా రుఁడు పాణినికన్నఁ బ్రాచీనసూత్రకర్త కావచ్చునని తెలియుచున్నది. కనుక నిది యనుమానింపఁ దగి యున్నది.

సంపాదకుడు

కృతి నామకరణము

అనంతవంతుల రామలింగస్వామి గారు

భావకవిత్వ సంపద లపారముగాఁ గల ఖండకావ్యముల్
నే విరచించి యన్నిటిని నీటగు పాత్రముగా ఘటించి సం
భావనఁ జేయుచుంటిని విభావరి నాకృతినామ మేమనం
గావలె నంచుఁ గొంతదనుకన్ వెనుకన్ గొనినాఁడ నిద్దురన్.

ఉ. అద్దమరేయి నొక్క పురుషాకృతి దోఁచెను స్వప్నమందు నా
కద్దిర! పంగనామముల నాస్యమునన్, రుదురాక పేరులున్
పెద్దవి కంఠసీమమునఁ, బిల్లిని జంకను, దాటియాకులన్
కొద్దిగ నొక్కచేత, నొకకుంచెను రెండవచేతఁ బూనుచున్.

గీ "వీథినాటకమున హాస్యవేషధారుఁ, డటులవచ్చితి వెవ్వఁడవయ్య! నిన్ను
నెప్పుడో చూచియుండిన చొప్పు దోఁచు,ననుము భవదీయవృత్తాంత" మనఁగ నంత.

గీ. "పరిచితుఁడ నేను నీకు నస్మఱచినావు, నిదురమత్తునఁ బోనిమ్ము నేను గినియ
రామలింగకవియగు నానామ మోయి! నాదునావాసము తెనాలినగర మందు."

క. అను చాతఁ డనిననుడులను, విని భక్తి నమస్కరించి ప్రీతి నడిగితిన్
"విను కవిశేఖర! యిట కే,పనిమీఁదను వచ్చినావొ పలుకు" మనంగాన్.

క. "నాపేరఁ బరగువాఁడవు, నాపద్యము లరసి ప్రీతి నను మెచ్చుచు నే
రేపును మాపును నాకృతు,లే పఠియించెదవు కాన నెలమిన్ గొంటిన్.

క. నిను నా శిష్యునిఁగాఁ గై,కొనినాఁడను గవిత నీవు గూర్చిన పాత్రం
బున కేది తగినపేరని, యనుతాప మిఁకేల విను మదశ్వచరితమున్.

సీ. తపనీయ మణిమయోద్దామ ప్రభాభాసి, తోత్తుంగసింహాసనోజ్జ్వలంబు
కవిగాయకవితానగంభీర గీతాసు, ధారసధారా ప్రపూరితంబు
సకలశాస్త్రేతిహాసార్థవిత్పండిత, పాండిత్యచర్చాతి మండితంబు

గాంగేయపార్థ విక్రమకళా కవితాంధ్ర, వీరసింహాసమూహా విలసితంబు
నవ్యనాట్యకళాసమున్నతవధూను,షంగవారాంగనాపాంగ మంగళంబు
వ్యజనయుగ్యంత్రపుత్రికాభ్యంచితంబు, నాతతం బాంధ్రరాయసభాంగణంబు
కొలువుదీరిచి రాయలు గూరుచుండె, సింహపీఠిక నా సభాసీమయందు
విజయఘంటిక మ్రోయఁగఁ బ్రజలు నలర, వందిమాగధు లాతని బ్రతిభఁ జాట.

గీ. అంత నొక చిత్రలేఖకుఁ డటకువచ్చి, యశ్వ చిత్రపటముఁ దెచ్చి యవనిధవున
కిచ్చె నద్దాని రాయలు మెచ్చికొంచుఁ, జూపి సభ్యుల కిట్లు సంస్తుతులు సల్పె.

ఉ. 'ఎంతమనోజ్ఞమై తనరు నీజవనాశ్వ విచిత్ర లేఖనం
బింతయు లోటుపా టెచట నెంచఁగరాదు సజీవఘోటి న
త్యంతముఁ జూచినట్లగు దాఁటెడుగుఱ్ఱము దాఁటుచున్నటే
వింతచెలంగ వ్రాయఁబడె వేలకుమించినమూల్య మీఁదగున్.'

గీ. అనుచుఁ గొనియాడి చిత్రలేఖనముఁ జిత్ర,కారునకు వేనవేలు రూకలు నొసంగి
'కలఁడె యొకఁడైన నీచిత్రకారు మించఁ, జాలెడునతండు నాదు నాస్థానమందు.'

గీ. అనుచు భూజాని యాతని వినుతిచేయఁ, గుపితమతి నౌచు నేనంటి 'గుతలనాథ!
పఱుగు నీతేజి యాచిత్రపటము వదల, దిందుఁగలచిత్ర మేమొకో సందియంబు.

చ. తగులదు మొత్తగాఁ బరిసి తాఁకిన, భీతిఁ గలంగఁ జేయఁగాఁ
నెగురదు, కొంచెమైన సకిలించదు, వాలము ద్రిప్ప, దిట్టి ద
శ్వగణమునందు నున్న సగబాలుఁ గనంబడ పెట్టిచిత్ర మీ
పగిది విచిత్రచిత్రములు వందలు వేలు రచింపకుందునా!'

గీ. అనఁగ వసుధేశుఁ డాడె నా కంత నిటుల, 'భావనముఁ జేయవలెఁ జిత్రపటముఁ దెలియ
భావశూన్యున కది కుడ్యభావ మొసఁగు, నీకళారహస్యం బిదే లోకమందు.

ఉ. వందలు వేలు వ్రాయఁగలవాఁడవు నీవు సెబాసు! సత్కవీ!
ముందుగ నొక్కచిత్రపటమున్ రచియించుము దానితోడ నీ
యందునఁ గల్గుప్రజ్ఞ తెలియం దగు'నంచు క్షితీశుఁ డాడె నే
నందున కొప్పికొంటి సభయందున నందఱు నబ్రమొందఁగన్.

గీ. కొలువుఁ జాలించి భూమీశతిలకుఁ డేగె, తేపకడ లేచి మఱునాఁడు తేనిదైన
యాసభాభవనాంతరమందుఁ గుడ్య,సీమ నొకచోట వ్రాసితిఁ జిత్తరువును

ఉ. రాయలు వచ్చి యంత నపరాహ్ణమునందున నాంధ్రరాజనై
జాయతవైభవంబున సభాంగణసీమకుఁ బల్కె నిట్టులన్

‘హేయవిధానఁ గుడ్యతల మీఁగతిఁ బాడొనరించె నెవ్వఁడో
రా’ యను నంతనే నలధరాధిపుఁ గాంచుచు మాఱువల్కితిన్.

ఆ. ‘గోడఁ బాడుచేయుజాడ కా దది నేను, గోడమీఁదఁ గడఁకఁ గూర్చినట్టి
చిత్తరువది కాని క్షితినాథ! వేఱొండు, కాదు దానిఁగాంచ నాదుమనవి!’

శా. ‘ఔరా! చిత్తరువేది? కుడ్యమున హేయంబౌ మసిన్ బూసి యా
మోరన్ గుంచెను వెల్లఁ గొట్టి యిటు హాస్యోక్తిప్రసంగం బాడుదే?
పారంబన్నది లేదె యొంతకుఁ ద్వదభ్యస్తాతిహాస్యోక్తిక
య్యారే! యియ్యది సూచిదంబరరహస్యప్రాయ మౌనేమొకో?’

గీ. అనుచు భూనాథుఁ డించుక యలిగిపలుక ‘భావనముఁ జేయవలెఁ జిత్రపటముఁ దెలియ
భావశూన్యమ కది కుడ్యభావ మొసఁగు, నీకళారహస్యం బిదే లోకమందు.’

మ. అని నేనాడినమాటలన్ గినుకఁ దా నాలించి ‘నీచిత్రలే
ఖనమం దొప్పెడు భావమున్ దెలుపు ప్రఖ్యాతంబుగాఁ నద్ది నేన్
వినెదన్, నా కది నచ్చకుండునెడ నీనేరంబు సైఁపన్ జుమా’
యనె ధాత్రీశుఁడు, ‘వల్లె’ యంచతనికే నావెన్క నిట్లాడితిన్.

చ. ‘అడిగిన భావమున్ దెలుప నౌ,నటు లెందఱి కంట వీలగున్,
బుడమిని సాధ్య మద్దియగుఁ బో, కృతికర్త గతించువెన్క నే
వడువున నద్ది బోధనము, పాఠకు లెందును స్వీయశక్తిచేఁ
దొడరి గ్రహింపఁగావలె గృతుల్, కృతిపాఠకధర్మ మెంచ నే!

చ. కవులును జిత్రకారకు లఖండగభీరవినూత్న భావముల్
ప్రవిమల దివ్యసత్కృతుల రాశులఁ జేతురుగాని, తత్కృతి
ప్రవరరహస్యభావవిభవప్రతిబింబితపూర్ణతత్త్వమున్
వివిధజనాళి నేర్వఁగ వివేకము బుద్ధియు నీయనేర్తురే?

గీ. ఆత్మరూపము దేహమై యలరునట్టులు, భావరూపము చిత్రమై బరగు, భావ
రహితచిత్రము జడ మాత్మరహితదేహ, మట్టులు భావము జీవన మఖిలమునకు.

ఉ. రంగులు రేఖలే నయనరమ్యవిచిత్రపటంబునందు ము
ఖ్యాంగము లంచు భ్రాంతివడు నాతఁ డెఱుంగఁడు దాని తత్త్వమా
రంగులవెన్క గుప్తమగుఁ బ్రాంచిత భావవిశేష మెంచు తె
ల్వింగలవానికే తెలియవీలగుఁ జిత్రకళారహస్యముల్.

ఉ. ఉన్నది యున్న దంచనుచు నుండెడువాఁ డధముండు, తెల్వియై
నున్నది లేదటం చనుచునుండెడు నాతఁడు మధ్యముండు, లే
కున్నది యున్నదం చనుచు నుండెడువాఁ డిల నుత్తముండయా
నెన్నఁగ ముత్తెఱంగులు మహిన్ గలయట్టి విమర్శకుల్ నృపా!

మ. కచపాశచ్యుత కేశలేశ మొకఁడో కన్పట్టెఁ దన్నైల్యాస
ద్రుచులన్ దత్పరిమాణ మెంచి యది యేలోలాక్షిదో, యామె నే
రుచు విద్యావిభవంబు లెట్టివో, వయోరూపంబు లేపాటివో
వచనం బెట్టిదొ, పోల్చునాతఁడె కళావైదగ్ధ్య సంపూర్ణుఁడౌ.

చ. ఒకపరమాణువున్ గను చయోమయమై మును పొల్చు నీప్రపం
చగపరిణామతత్త్వమును సాంతముగా మది నూహసేయుటే
ప్రకటవిమర్శకప్రథితలక్షణ మియ్యది నిక్కమో ప్రభూ!
వికటకవీశువాక్కుని యుపేక్షసహించి హసించఁ బోకుఁడీ!

చ. అటుల నుపేక్షఁజేయునెడ నక్కట సత్కళలెల్ల గొడ్డుబో
వుటయె ఘటిల్లు నంతఁ బరిపోషిత భావకవిత్వజీవమున్
బటుతరచిత్రలేఖన మభావతమస్థితిఁ గాంచుఁ గాన నిం
తటను మదీయచిత్రరచనాప్రతిభోన్నతి సన్నుతింపుఁడీ!

సీ. గండుమొగఱులెత్తి కొండ లుద్దండత, నెగురుచున్నటుల భావించుకొనుఁడి
బ్రహ్మాండచండార్తిఁ బాపనిర్జరు లింద్రు, వేఁడుచున్నటుల భావించుకొనుఁడి,
ఇంద్రుఁ డుచ్చైశ్శ్రవం బెక్కి వజ్రాయుధం, బెత్తిపోవునటు భావించుకొనుఁడి
చిత్రంబునందు విచిత్రంపు మసిపూఁత, యే మబ్బులంచు భావించుకొనుఁడి,
అట్టిమబ్బులఁజొచ్చిన యాసురేంద్రు, వాజివాలాగ్ర మీకనఁబడెడుఁ దెలుప
టంచుభావించుకొనుఁ డింక నగును దీని, పేరు భావతురంగంబు ధారుణీశ!'

క. అనునాడు నుపన్యాసం, బును విని పార్థివుఁడు నవ్వి, మోమెత్తి యనెన్,
'ఘనచిత్రకళానిధి! నీ,యనుపమ చిత్రకళ సార్థకాఖ్యం బయ్యెన్.

క. అనుపమ సత్కృతికిఁ బ్రయో,జన మానందంబు, మాకు సంధిలె నది నీ
వినుతవిచిత్రము కతనన్, గననల్పమె నీదు చిత్రగతకౌశలమున్

మ. భళిరా! యింతటిదాఁక నీకుఁ గవితాప్రావీణ్యమే కల్గుటన్
దలఁతున్ జిత్రకళాధిదేవతయు, నిన్నామించుటల్ నేఁడుగాఁ,

గలిగెన్ భావతటాక నిమ్నతమపంకస్థానమై, తావకో
జ్జ్వలచిత్ర ప్రతిమావిలాసకలనా సౌకర్య మొప్పారెడున్.

ఉ. భావతురంగమంచుఁ బరిపాటిగ నియ్యది పేరుఁగాంచి యిం
దే విలసిల్లుఁగాక!' యనికృష్ణవిభుండు నచించి, దానిపై
నావిమలాక్షరంబులు రయాన లిఖింపఁగఁజేసి, యంత నా
కావిభుఁ డిచ్చెఁ గాన్కలపు డచ్చటిసభ్యులు మచ్చరింపఁగన్.

శా. ఆనాఁడాదిగఁ బెక్కువత్సరము లావాసస్థానమందుండె వి
న్నాణంబై తగునాదుచిత్తరువు, వెన్కన్ శత్రు లయ్యాంధ్రసం
స్థానంబెల్ల జయించి దుర్గమును బ్రాసాదంబులన్ గొట్టి! వి
ఓ నాభావతురంగముల్ గలిసె నాఁడే మంటిలో నక్కటా;

చ. మఱచిరి లోకులందఱును మామకభావతురంగనామ మా
తరుణమునుండి, దానిచరితంబును గ్రమ్మఱ నేఁడుచాటి, త
త్పరమవిచిత్రనామము సదా భువి నిల్చెడునట్లు చేయ నీ
గురుని మహాజ్ఞ యైనదనుకొంచుఁ గఁ దద్వరకార్యమూనుమా!

ఉ. మామకభావనాశ్వమగు మాతృక తావకభావగీతికా
దామనియుక్త సత్కృతికిఁ దానిఁ దలంచుచు నుంచుమోయి! నీ
వీమహి నీదుపాత్రమున కింతట భావతురంగనామ, మా
నామమె బాటు నీదురచనాగతభావగభీరతత్త్వమున్."

మ. అతఁ డీరీతిని బల్కి తత్క్షణమె మాయంబయ్యె, నా కంతలో
స్మృతిగల్గెన్, గనువిచ్చిచూచుటనె నాచెంతన్గనన్ దోఁచె మ
త్కృతభావోన్నత ఖండకావ్య విలసద్విఖ్యాత సద్గ్రంథ, మా
కృతికిన్ "భావతురంగ" నామమిడి తత్కీర్తిన్ ప్రతిష్ఠించితిన్.

శా. ప్రాచుర్యోజ్జ్వలకీర్తి రూపలలనారక్తుండునై, హాస్యవా
చాచాతుర్యగుఁడై, విమర్శనకళాచంద్రుండునై కాకవి
ప్రాచీనాహిమయూరుఁడై, కవిజన ప్రాలంబుఁడై యస్మదీ
యాచార్యుండగు "రామలింగకవి" నే నర్థించి కీర్తించెదన్.

చిత్రం

శ్రీ వాసుదేవరావు

(ఏకాంక నాటిక)

ఈనాటికలో వచ్చేపాత్రలు:-—

దేవి

కమల—లక్ష్మీదేవి కూతురు

సుభద్ర— ,, కోడలు

జానకమ్మ } పొరుగింటి
రత్తమ్మ } స్త్రీలు

వసంతరావు—లక్ష్మీదేవికి అల్లుడు, బి. ఏ.,

కేశవరావు— ,, కొడుకు, బి.ఏ.,బి.యల్.

౧

[స్థలం: మైలాపూరు: మేడయింటి క్రింద భాగంలో కచేరిసావిడి. గోడలకు ర, వి రవివర్మ చిత్రపటాలు, కొన్ని ఫొటోలు; సావిడి కిరుప్రక్కలా గదులు; ముందరిభాగంలో ముంగిలికి దగ్గరగా కూచుని సుభద్ర రాత్రి వంటకు బియ్యం ఏరుతున్నది. ఇంకోప్రక్కన కమల గోడఆనుకొని 'వుల్లు' పనిచేస్తున్నది. పగలు 3 గంటలవేళ. సుభద్రకు ౧౫ యేండ్లుంటాయి. పసిమివన్నె మేను. మధురకలం కారీచీర కట్టుకున్నది. కమలకు ౧౬, ౧౭ యేండ్లుంటవి. కొంచెమించుమించుగా సుభద్ర మేనిచాయవంటిదే. ఆకుపచ్చని బనారసుచీర కట్టుకొన్నది. గావయల్స్ జాకెట్టు. వేరువేరు పనుల్లో వీరు ఏకాగ్రచిత్తంతోటి వుండగా బయటనుంచి లక్ష్మీదేవి ప్రవేశిస్తున్నది.]

లక్ష్మీదేవి

ఏమే—పిల్లా? బియ్య మెంతేరావు? (అని సమీపించి కోపంతో) ఇదేనా-ఇంతేనా నేవేరింది? నాలుగు శేరులైన లేవే? పొద్దుటి నుంచీ చేస్తూ చేస్తూన్నావు. చూడబోతేయింత. చూచేవాళ్లకేమి—అమ్మయ్యో! ఇంట్లో పనులన్నీ తానే చేస్తూన్నట్లుండవద్దూ. ఆకొంచెం కూడా యిప్పటికి కాకపోతే యింకెట్లా? ఇంట్లో వేరేపనులేమైనా వున్నవా? నడిరేయి వరకూ ఈవక్కపనేనా? అయ్యో! దిక్కుమాలిన దానా! నాకెక్కడ దాపరించావే!

[సుభద్ర మారుపలక్కుండా బియ్యమేరుతున్నది. కండ్లు నిండుకడవలైనవి. ఒక్క చుక్కైనా కిందపడకుండా జాగ్రత చేసింది.]

కమల (వుల్లు కుట్టుతూనే)

అమ్మా! ఈమధ్య వదినకు చూపు కూడ తగ్గినట్లుంది. మధ్యాన్నం పప్పులో ఎన్ని రాళ్లున్నాయనుకున్నావు. నోట్లో పెట్టుకో లేకపోయాను.

లక్ష్మీదేవి

మరేముంది? అదొక్కటే తక్కువనుకున్నాను. అన్ని అవలక్షణాలూ వున్న వన్న

మాటే! దృష్టి తక్కువే? ఇంకకంట్లకు అద్దాలు తగిలించుకుని కులకవద్దూ? అందుకే? కానీ యెవరు వద్దన్నారూ? అద్దాలు తగిలించుకుని మొగుడిచేయిపట్టుకుని 'యస్-ప్లీస్' అని మాట్లాడుకుంటూ తిరుగుతుండ కాంగోలు! కానీ, అయ్యేవన్నీ కానీ; ఇంట్లోపనిపాట లంటే—నా కెందుకమ్మా? ఏమైనా అన్నానా, నా పేరుచాటిస్తారు! నేనే చెడ్డదాన్ని, రాక్షసిని, వేపుకో తింటాను. పనిపాటలు చేస్తే చేతులు అరిగిపోవూ? నేనింతగా అరుస్తూవున్నా యెట్లుందో చూడు! సిగ్గా, అభిమానమా! బెల్లం కొట్టిన రాయి! నంగనాచి! ఇంట్లో మే మంటే లెక్కా? అయ్యోయమ్మో! పాడుచదువు! అందులోను రెండు ముక్కలు ఇంగ్లీసు చదివితే భూమీ ఆకాశాలు కనబడవు! ఇల్లూవద్దు, కాపరంవద్దు, పనిపాటలూవద్దు, మరేమీవద్దు. మొగుడియెదుట కాళ్లు చాపుకుని కూచోని చదువుకో మంటే వళ్లు కాటిచదువు! —నా కెందుకమ్మా! దిక్కుమాలిన సావాసం, పెద్దా, చిన్నా, మట్టూ, మర్యాదా లెంచుతారా? పగటివేళ మొగుడితో గుసగుసలు ముచ్చట్లు; అందరి యెదటే, పకపక నవ్వులూ! ఛీ జన్మం తగలబడా! సిగ్గుమాలిన—

కమల

అమ్మా, నేను మాత్ర మింగ్లీషు చదువుకో లేదా! నేనంత సిగ్గుమాలిన దాన్నైనానా?

[అంతలో హ్యాట్, బూట్, సూట్, నెక్‌టై, కాలర్ తగిలించుకుని వసంతరావు ప్రవేశించును.]

వసంతరావు

ఓ, మై డియర్, హౌ డూ యూ డూ? (ఓహో! నా ప్రియురాలా నీవు ఎట్లా ఉన్నావు?)

కమల

ఎప్పు డీరావడం?

వసంతరావు

ఇప్పుడే. (అని ఆమె చేయిపట్టుకొని) నాకేమీ తోచటం లేదు. నీ విక్కడికివచ్చి నాలుగు రోజులైనవి కదా! ఒక్క జాబు రాయరాదా? నీవు దగ్గర లేకుంటే నిమిషంకూడా నాకు ఏమీ తోచదని నీకు తెలిసిందేకదా? పుట్టింటికి వెళితే మేము జ్ఞాపకంలో వుండమని నేనంటూనే ఉంటాను. నీవు దగ్గర లేకపోవడం చేత నాకేమీ తోచకపోయె. పోనీ, జాబైనా వచ్చివుంటే కొంత నయంగా వుండేది. అదీ లేదు.

కమల, (సిగ్గుతో)

ఊళ్లోనే ఉత్తరా లేమిటి? అయిందంతా యెన్నాళ్లు?

వసంతరావు

ఔను నీ కట్లనే వుంటుంది. ఎన్నాళ్లా? నాలుగు సంవత్సరాలు కాలేదు? ఊళ్లోనే వుత్తర మెందుకంట! అత్తగారూ, మీరే చెప్పండి; ఒక్కకార్డు రాస్తే తప్పా? మైలాపూరులో కమల. రాయపురంలో నేను. ఒక్క ఉత్తరం రాయకూడదా? న్యాయం మీరే చెప్పండి.

లక్ష్మీదేవి

అవునే అమ్మాయీ; వ్రాసి ఉండరాదే? వీరికేమి తోచలేదట కాదా? రెండు ముక్కలు రాస్తే తప్పా? పోనీ నాకైనా తోచింది కాదు; రాయమనే ఉందును.

వసంతరావు

ఆతీర్పు నాపక్షమేఅయింది. నీవు ఓడిపోయినావు. ఒప్పుకొంటావా?

కమల (మరింతసిగ్గుతో)

ఇదేమిటేఅమ్మా? నీవూ అట్లాగే అంటావేమమ్మా? సరిగ్గా కోస్తైనాలేదు. వచ్చేపోయ్యే, ట్రాంలు, మోటార్లు, బస్సులు తలుచుకొన్నప్పుడల్లా రావచ్చునుగదా.?

లక్ష్మీదేవి

ఔనులే రాయకపోవడంకూడా ఒక్కందుకు మంచిదే. అమ్మాయి ఉత్తరం రాసి ఉంటే ఇప్పుడు ఇక్కడికి వచ్చిఉండేవారేనా? రాయకపోబట్టే ఎట్లాగోవచ్చారు. ఆఁ! ఇదేమిటి,నిలబడే! అమ్మాయీ! కూర్చోమనవేమే పిల్లా సుభద్రా, లోపల ఏమిచేస్తున్నావు? రాక రాక అల్లుడుగారు ఇంటికి వచ్చారుగదా! కుర్చీ తెచ్చిపెట్టాలని నీకు తోచలేదే! ఇంట్లో వాళ్లంటే నీకళ్లకు ఆగముగదా! వచ్చిన పెద్ద మనుషులు ఎక్కడ కూర్చుంటారు అనుకొన్నావు? అంత లక్ష్యంలేదేమే? ఎల్లకాలము ఒక్కటే దున్నపోతు స్వరూపమేనా? అయ్యో ఖర్మమా!

వసంతరావు

ఎందుకు? వద్దులేండి అత్తగారూ!

[సుభద్ర కుర్చీతెచ్చిపెట్టి వెళ్లిపోవును.]

కమల

కూర్చుందురు (అనిచెయ్యిపట్టుకొని చిరునవ్వుతో కూర్చోపెట్టును.)

వసంతరావు

వద్దు; కూర్చోటానికి నాకు తీరికలేదు త్వరగా వెళ్లాలె.

లక్ష్మీదేవి

అంత తొందరఎందుకు? రాత్రికిక్కడ——

వసంతరావు

లేదు,అత్తగారూ——లేదు. చాలా తొందరపనిఉంది తప్పకుండా వెళ్లాలె. క్షమించండి మరొకప్పుడు——

కమల

వినకపోతే ఏంచేదాం? కప్పు టీఅయినా——

లక్ష్మీదేవి

(బిగ్గరగాఁ) సుభద్రా! ఏంచేస్తునావు? పొయ్యిఅయినా రాజేశావా? ఎందుకుచేస్తావు? తిండికి——(అనుకొంటూ వెళ్లిపోవును.)

వసంతరావు

(కమలను చెంతకు లాక్కొని బుజ్జగిస్తూ) నీవు ఎప్పుడు వస్తావు కమలా? ఈ నాలుగురోజులు నాలుగు యుగాలవలె తోచింది. కోర్టులోనుంచి యింటికి పోవడంతోటే ఏమో ఇల్లంతా బావురు మంటుంటుంది. బీచ్ కుపోదామంటే రాణీగారులేనిదే పోవడానికి బుద్ధిపుట్టదు. ఏదైనా చదువుతుందామంటే

తోచదు. ఆc! చెప్ప మర్చాను; విల్‌సన్ దొర గారు ఇంగ్లండు వెళ్లుతున్నాడు. మోటారు సైకిలు అమ్ముతాడట; దానికి సైడ్ కారు ఉంది; కొనుక్కుందా మనుకొన్నాను. ఇష్ట మేనా? నేను సైకిల్ మీదా, రాణీగారు సయిడ్ కారులో! రోజూ బీచికి, ఇష్టంవచ్చినచోట్లకి రాణీ సాహేబాగారు షికార్లు చేస్తుంటారు కాబోలు! (బిగ్గరగా నవ్వుతాడు)

[వారిద్దరు భావి సుఖానందంలో మునిగి ఉంటారు. కమల ముసిముసినవ్వుతో మొగుడిపక్కన నిలిచివుంటుంది.]

[సుభద్రఫలాహారంపళ్లెం ఒకచేత, టీకప్పు రెండోచేత పట్టుకొనివచ్చి వీళ్లదగ్గర బల్ల మీదపెట్టి వెళ్లిపోవును.]

వసంతరావు. (ఫలాహారం పుచ్చుకుంటూ)

ఊc, కానీ, కమలా, నీవుకూడా కానీ, సిగ్గెందుకూ?

కమల

కానీండి, నేను తర్వాత పుచ్చుకుంటాను.

వసంతరావు

ఇంక తర్వాత యేమిటి? ఇంతెవరు తినాలెనని! కానీ, కానీ, ఇదుగో!

(అంటూ ఆమెను దగ్గరికి లాక్కొని ఒక్కముక్క నోట్లో తురుముతాడు.)

[కమల సిగ్గుపడుతుంది.]

లక్ష్మీదేవి

(తనలోనే నవ్వుకొంటూ) తీసుకోరాదే అమ్మాయీ; అంతప్రేమతో ఇస్తూవుంటే వద్దనడ మేమిటి?

కమల (సిగ్గుతో చిరునవ్వు నవ్వుతూ)

నీకూం తగిందానవే నమ్మా! ఎక్కడెట్లా వుండాలెనో—

వసంతరావు (నవ్వుతూ)

నాకు తెలీదు కాదూ? నీపుట్టిల్లేగా; ఎదట ఉన్నది మీ అమ్మేగా! మరి—

లక్ష్మీదేవి

అవును, తప్పేముంది? సంతోషించే వాళ్ళమేకాని, దుఃఖపడేవాళ్ళం కాము కదా!

కమల

అయితే మాత్రం? నీవూ వీరికి తగినట్టే మాట్లాడితే—

వసంతరావు

నిజం పలకడానికెవరైతే నేమి? అత్తగారు నిజమే పలికారు గాని, నీకింత—

లక్ష్మీదేవి

పిల్లా, సుభద్రా—అబ్బా! పిలిచిపిలిచి నానోరు నొప్పెత్తడమేకాని, మరేమీ లాభం లేదు. ఎక్కడుంటుందో?—సుభద్రా

[సుభద్రవచ్చి, తలవాల్చుకుని నిలబడుతుంది]

లక్ష్మీదేవి (కోపంతో)

తలవంచుకుని నిలబడ్డానికి కాదు నిన్ను నేనుపిలిచింది. చేతులు కడుక్కోవడానికినీళ్లూ, తుడుచుకోవడానికి తువాలూ, తెచ్చిపెట్టు. ముద్దుస్వరూపమా!

[సుభద్ర లోపలికి పోయి నీళ్లూ తువాలా తెచ్చిపెట్టి వెళ్లబోతూన్నది.]

కమలవదినా, తాంబూలం తయారైందా?

వసంతరావు

వదినకు చెప్పక పోతే నీవే తయారు చేయరాదూ?

లక్ష్మీదేవి

అక్కర లేదు. ఆకులకు సున్నం రాచి పెట్టింది.

[సుభద్ర తాంబూలపుపళ్లెం తెచ్చి పెట్టి వెళ్లును]

[కమల ఆకులుచుట్టి 'కిళ్లీ' కట్టి వసంతరావు నోట్లో పెట్టును.]

వసంతరావు: (లేచి)

ఇంక శలవండీ, కమలాబాయి రాణీసాహేబా, జ్ఞాపకంవుంచండి; దయవుంచండి. త్వరలోనే యింటికి వస్తారు కాదూ? అత్తగారూ, నాలుగైదు రోజుల్లో కమలను పంపించండి. అవిడ యింట్లో లేకపోతే నాకొక్క గడియ కూడా వెల్లాగో వుంటుంది.

లక్ష్మీదేవి

పంపడ మేమిటి? వచ్చి, యిక్కడ రెండు రోజులుండి, తీసికెళ్ళండి. ఔను, లేండి. మేము పిలవడమే కాని, బీదవాళ్ళింటికి వస్తారా?

వసంతరావు

అత్తగారూ, అట్లాంటా రేమిటి? రాక పోవడ మేమిా? రాలేదా?

లక్ష్మీదేవి

దానికేమి లేండి. వచ్చి నిలబడ్డట్టే వెళ్ళి పోవడమేగా?

వసంతరావు

ఈమారు తప్పక రెండు రోజులే కాదు; పదిరోజులుంటా లేండి. మైడియర్, కమల్, గుడ్ నైట్!

(నిష్క్రమించును)

[మా వాత్సల్యంతో మా ఆనందంతో బిడ్డను కౌగిలించి, ముఖంనిమిరి, చుబుకం ఒత్తుతూ]

లక్ష్మీదేవి

మా అమ్మకు దిష్టితీయాలె! భార్యాభర్తలు ప్రేమలంటే ఇదే! అదృష్టమంటే మాచిట్టితల్లిదే! కాకుంటే—వుందిగా, అన్నిటికీ దిక్కుమాలింది!

[అని, ఆనందబాష్పాలతో బిడ్డను ముద్దుకుని, దృష్టితీసును; కమల సిగ్గుతో, పట్టరాని ఆనందంతో తల్లికౌగిట్లో అణిగివుంటుంది.]

(తెరపడుతుంది)

౨

[స్థలం మైలాపూరు; లక్ష్మీదేవమ్మగారి యిల్లు; వంటయింటిదగ్గర పంచపాళి; నాలుగు గంటలవేళ; ఇరుగూపొరుగిండ్లస్త్రీలు రత్తమ్మా, జానకమ్మా కూచునుందురు. కమలా లక్ష్మీదేవమ్మలూ మాట్లాతూ వుంటారు. ఆదగ్గరగానే సుభద్ర నూతిదగ్గర బట్టలుతికి ఆరవేస్తూ వుంటుంది.]

లక్ష్మీదేవి

రత్తమ్మ వదినే, నిజం చెప్పతున్నాను. గర్వంఅనుకో, మరేమైనా, అనుకో, మన కమలా అంటే ప్రాణమిస్తాడు వసంతరావు. ఒక్క నిమిషం కనబడకపోతే యేమో లోకమంతా

పాడుపడ్డట్లే వుంటుందట; ఔను, ఎందుకుండ దంటా! నాతల్లి అటువంటిదే! బుద్ధిమంతు రాలే! అంత ప్రేమకూ తగ్గదే!

రత్తమ్మ

నిజమే; మీకమల మంచి చక్కంది కూడాను; సుకుమారి, మల్లెమొగ్గ! ఇదుగో, జానకక్కా,కమలకు ఇంగ్రీసూ వస్తుందంటా! మరి బడాయి వుందనుకున్నావా? ఏమాత్ర మైన అహంభావంవుందా! చూడు, యిప్పటి ఇతరపిల్లలను; మొగుడూపెళ్ళాం 'యిస్సూ, ఫస్సూ' అనుకుంటూ ఎరికలభాషవలె మాట్లా డుతుంటే మా కేంతెలుస్తుంది?

కమల (మిక్కిలి సిగ్గుతో) ఇదేమత్తా, యిట్లాంటావు?

జానకమ్మ

నీవు ఇంగ్రీసు మాట్లాడవూ?

లక్ష్మీదేవి

మాట్లాడకేమీ? అన్నీ ఇంగ్రీసే! మొ న్ననే బలేతమాషాగావుంది. అల్లుడుగారు ఇంటికివచ్చారు. రావడంతోటే 'మైడియర్ కమల్! డియర్ కమల్' అంటూనేవచ్చాడు. వచ్చాడు; దొరలూ దొరసాలూ చేస్తారు— ఆవిధంగా చేతులూ చేతులూకలుపుకున్నారు. దానికేమంటారమ్మాయీ? ఆఁ, 'షేక్యాండ్' కాదూ!

ఆహాహా!ఏమో, ఆతెల్లవాళ్లు మాట్లాడి నట్లే గుసగుసలు సాగించారు. చూడగా నా కెంతో కౌతుకంగా వుంది.

కమల (సిగ్గుతో) ఏమిటమ్మా!

రత్తమ్మ

ఓసిపిల్లా, నీమాటేనా? నీవొక్కదానవే అయితే అబ్బురం. లోకమంతా యిట్లాగే వుంది. మాలలిత వుందిగా, అదీ యింతే; మొగుడూ పెళ్లాం కలిసి చేతుల్లో చేతులువేసు కుని సాయంత్రంపూట షికార్లు వెడుతారు. రోడ్డులో యెందరో వస్తూ పోతూ వుంటారు కదా! ఆచేయీచేయీకలుపుకోకపోతేయేం?

జానకమ్మ

అయ్యో! దానికేమిలే. మీ లలిత కేమి? చాల మంచిసంబంధమే దొరికింది. మొగుడు చక్కనివాడూ, చదువ్రకొన్న వాడూ, కల వాడూ; పెళ్లాన్ని మల్లెమొగ్గలాగ చూసు కుంటూ వుంటాడు.

లక్ష్మీదేవి

అట్లాగా? మాకమలకూ యెందులోనూ లోటులేదు. సుమండీ? ఎవరోదొరమోటార్ సైకిల్ కొనమన్నాడట. రేపోమాపో కొంటా డు. ఇప్పటికి కొనేవున్నాడేమో?అదితెలీలేదు. అల్లుడు సైకిల్మీదా ఆయనదొరసానిగారూ మరిచా-రాణీ సాహేబాగారు—మాఅల్లుడు అమ్మాయిని అట్లనే పిలుస్తాడు సుమండీ—! పక్కన కుర్చీమీదా! మరేం? రోజుకు ఒక్క సారైనా యిక్కడికి వస్తూవుంటారు. కాదే,

~ల

జానకమ్మ

ఏమోనమ్మా, ఈషికార్లపిచ్చి అందరికీ బాగానే పట్టింది. మాసరస్వతీ రోజూ షికా ర్లు తప్పదుకదా. ఇంకో విశేషం.. స్వాంతంగా

బగ్గీబండి వుందికదా! మొగుడుపక్కనతమాషా చూస్తూ కూర్చొని వుంటాడాయె. మన సరస్వతీ గుర్రాన్ని లగాంలుపట్టి తోల్తుంది. బహు బాగా బండితోల్తుంది.

కమల

నేనూ తోలగలను. అందులోనేముంది? బ్రహ్మవిద్యా?

లక్ష్మీదేవి

ఔను. రెండురోజుల అలవాటు!

[జానకమ్మా, రత్తమ్మా లేతురు]

లక్ష్మీదేవి

పిల్లా, మహాలక్ష్మి, (ఎగతాళిగా) కుంకం బరిణె తీసుకరా.

[సుభద్ర కుంకుమపు బరిణెతెచ్చి అందరి నోస్టా పెట్టితానూ పెట్టుకుంటుంది.]

[అందరు సుభద్రనుచూచి పరిహాసంగా నవ్వుకుంటూ వెళ్లిపోతారు.]

సుభద్ర (తనలో)

ఎవ్వ రెంతచేస్తేమాత్రమేమి? నాఆరాధ్యదేవత ప్రసన్న ముఖంతో వుంటే అదే నాకు పదివేలు. ఇటువంటి కష్టా లెన్నైనా భరించగలను.

(తెరపడుతుంది)

3

[స్థలం, మైలాపూరు, లక్ష్మీదేవమ్మ యిల్లు. చావడి; లక్ష్మీదేవమ్మ దీపారాధనకు వత్తులు చేస్తూన్నది. కమలదగ్గరనే కూచోని వుల్లు పని చేస్తూవుంటుంది. సుభద్ర గోదుమలు విసురుతూ వుంటుంది. సాయంత్రం ౬ గంటలు.

లక్ష్మీదేవి (కమలతో)

నీవ్రుచూడబోతే లలితను మొగుడు కొట్టి కొట్టి చంపుతున్నాడంటావు ఆతల్లి చూడబోతే 'మాతల్లికి చాలామంచిచోటు దొరికిం' దని ఉబ్బుతూవున్నది. కొంచెముంటె కొండంతలుచేయడం ఆమె కలవాటే. నాచిట్టితల్లిని గురించి నేను మాట్లాడటంతోటే తానూ తనబిడ్డను నాబిడ్డతోపోల్చింది.నాతల్లినిగురించి నేనన్నమాటలువిని ఓర్చలేకపోయింది పాపం.

కమల

అంతేనా? మన జానకమ్మగారి సరస్వతి నంటా, ఆవిడ ఆడబిడ్డా, అత్తా, కలిసి బాగా తన్నారట. కొరివితో కాలుస్తామని కొరివి తెచ్చారట.

లక్ష్మీదేవి

చచ్చినవాళ్ళ చేతులైనా పడిపోవూ? కోడలిని కొట్టడానికి వాళ్ళకు చేతు లెట్లా వస్తాయో! వాళ్ళు నరజన్మమెత్తలేదూ? ఛీఛీ! నాకవన్నీ లేవమ్మ! కోడలిని కన్నబిడ్డకంటే ఘనంగా చూచుకోవడమే నాకిష్టం. అందుకే నీఅత్త నామనసుకెక్కింది. ఆహా ఏమాప్రేమ? కొడుకేమి చేసినాసరే! ఆమెకు సంతోషమే; సమ్మతమే.

అత్త సరస్వతిని కొట్టిందిగా? కొట్టివుంటుంది. ఏంచేసిందో ఆపిల్ల. వద్దన్న పనిచేస్తే పెద్దవాళ్లు కొట్టారా, పూడ్చిపెడ్తారా? పోనీలే మనకెందుకు? ఒకళ్లనొకరు వృథాగాకొట్టరు. అయినా ఆజానకమ్మ చెడ్డబడాయిఖోరులెద్దు! నాబిడ్డ మంచినిగూర్చి చెప్పినప్పుడు వాళ్లచె

వులు తూట్లుపడతాయేమో! అనుకోవద్దు మరి మనమంతా తనబిడ్డకూడా చాలమంచిదని!

(సుభద్రనుచూచి, కోపంతో)

ఏమేపిల్లా! ఈరోజంతా విసరుతూ వుంటావా? ఛీఛీ! నీబతుకు తగలబడా! ఏపనిచెప్పినా ఇంతేనా! ఏమావిసరడం?- నాపాలిందె నీతల! చేతకాకపోతే చేతకాదని యేడవరాదూ? చేసుకుంటానుగా నేనే! ఇంక నా కీరాత్రి ఫలారం లేదన్నమాటే! పెళ్ళివిందు తద్దినం నాటికైనా అయ్యేటట్లులేదే!

సుభద్ర

అయింది.

లక్ష్మిదేవి

అయింది! ఏమయింది? నడిరేయి! నా తలకాయి, నీబొంద! మాట కింద బడనీయవు కదా! నేను నోరెత్తితే వెంటనే మారు పలికావె! ఊరుకుంటే నీముల్లె పాడై పోదూ! మాట మాటకూ బదులు చెప్పితేనేకాని స్వారస్యంగా వుండదు. మరి జాణతనమంతా మాటకుమాట జబాబిస్తూ అత్తగారి కన్ను పొడవ్వద్దూ మరి?

(ఇంతలో కేశవరావు కోర్టులో నుంచి యింటికి వచ్చి డ్రస్సు తీస్తూ వున్నాడు)

కేశవరావు

అమ్మా, యివ్వేళ చెడ్డ దాహమేస్తూ వున్నది. టీచేస్తావా?

లక్ష్మిదేవి

నన్నెందు కడుగుతావు,నాయనా! ఉన్నదిగా నీపట్టపురాణి—మాప్రేమతో టీకాచి పెట్టేది? ఆవిడకు టీచేయాలెనని తెలీదా? మేము చేస్తే నీకు రుచికరంగా ఉండదేమో!

కేశవరావు

ఎవ్వరైనా చేయండి. చెడ్డ దాహంవేస్తూ వున్నది.

[సుభద్ర లేచి వంట యింట్లోకిపోయి టీ కాచుతూ వున్నది.]

లక్ష్మిదేవి (వెంటనేపోయి)

(బిగ్గరగా) ఆహాహా! ఎంత ప్రేమగల భార్యవే! మొగుడంటే యెంతప్రేమా? యెంత శ్రద్ధా? ఇంక వాడనుకోవద్దూ-ఇంట్లో నాభార్యకంటే నాకెవరు దిక్కులేదని! మాకూ నీయంత కాకపోయినా కొంచెమైనా శ్రద్ధవుందిలే. వగలమారిని బయలుదేరావు మొగుడి యెదుట టీ చేయడానికి—

కేశవరావు

నీవే కాదామ్మ, చేయమన్నావు! మళ్ళీ పూరికే కోప్పడతా వెందుకూ?

లక్ష్మిబాయి

ఓ నయ్యా, అవును; నేనే పూరికే వృథాగా కోప్పడతాను;పీడిస్తాను; తిండి పెట్టడం లేదు; ఏమీ లేదు. అది గాలితినే జీవిస్తూ వుంది. ఇంతగా బలుస్తూ వున్నది. ఇంక తల్లి యెందుకు నాయనా, నీకు? తల్లి అంటే నీకిప్పుడు గిట్ట కొచ్చింది ఇంట్లో దాసీదానై వున్నాను. పెళ్ళామే—

కేశవరావు

అమ్మా, నిన్నిప్పుడేమన్నానని యింత కోపం?

లక్ష్మీదేవి

ఔను, మళ్ళీ ఆమాటే! ఊరికూరికే కోప్పడతాను. నాకు ప్రేమా లేదు. నాకు మద మెక్కింది. ఏం చేస్తాము నాయనా! నీకు తల్లి అంటే గిట్టక పోయింది. పెళ్ళాన్ని వెంట వేసుకొని అనరాని మాటలన్నీ అంటు న్నావు. దానికి అలుసిచ్చావు! ఇంకా నయం! నన్ను నీవు కొట్టడంమాత్రం లేదు. ఇంక రెణ్ణాళ్లుపోతే అంతా అవుతుంది. తల్లి చస్తే మేలనిపిస్తూన్నది నీకు. నీకు పెళ్లామే యెక్కు వయింది! దానిబోధనలే నిన్నింత చేసింది. మరి చిన్నప్పటినుంచీ నిన్ను పెంచకపోయిందీ? నీ కష్టసుఖాలకూ పనికిరాకపోయిందీ? ఔను; మరి నీకదే స్వర్గమయింది! అదే వైకుం ఠమయింది! ఇంక మేమెందుకు? కూలికి పొట్ట పోసుకొనేవాళ్ళం; ఇంట్లో చాకిరిచేస్తామేమో! కూడు తింటామేమో!

[సుభద్ర టీ, ఫలాహారం తెచ్చి కింద బెట్ట డానికి వంగుతుంది. చేతిలోనిది కేశవరావు అందుకుని ఆమెనుచూచి చిరునవ్వు నవ్వు తాడు. ఆమె అట్లనే చిరునవ్వునవ్వి వెళ్ళిపో తుంది. అదిచూచి]

లక్ష్మీదేవి

నవ్వండి నవ్వండి ఆనవ్వేమిటో బాగా నవ్వరాదూ? అణచడమెందుకు? ఈపిచ్చి దానివాగుడు మీకు నవ్వుపుట్టించదూ? మరీ లజ్జా, అభిమానమా, సిగ్గా, భయమా? ఏముంది మరీ? ఇంట్లో పెద్దా పిన్నా, భయమా భక్త్యా? ఉన్నామాత్రం, జమా, ఖర్చా? పెద్దల కళ్లు పోయినవి. మరీ! ఛీఛీ! సిగ్గుమాలిన బతుకు; దానికి లేకపోయినా నీకైనావుండవద్దూ లోకం యేమనుకుంటారోఅని! నీకుమాత్రమెందుకుం టుంది? దానిచేతిలోని తోలుబొమ్మ! ఇంత భ్రష్టమా! భగవంతుడా, ఇంతకంటే భ్రష్టం నేను చూడకముందే నన్నెత్తుకో పోరాదా! వీళ్ళని-సిగ్గూ ఎగ్గూలేని వీళ్ళనిద్దర్నీ-వదలిపో దునే! నేను చూడలేను, నాయనా, ఈఅనా చారం, నేను చూడలేను తండ్రీ!

(అని యేడుస్తుంది)

కమల

ఎందుకమ్మా! నీవేడవడం? నీకింత కష్టంగా, దుఃఖంగా వుందిగాని, అన్నయ్య కేమాత్రమైనా.

కేశవరావు

కమలా, నీనాలుకకూడా చురచుర లాడు తోన్నట్లుందే.

(అని 'టీ' తాగి వెళ్ళిపోతాడు)

లక్ష్మీదేవి

అవునమ్మా! అవును, నేను నాబిడ్డ దుర్మా ర్గులం! రాక్షసులం; పెళ్ళాంమాత్రం దేవత! అయ్యో! ఏమ్మందుపెట్టిందో; తలకేమి నూ రిందో? అయ్యో! నాబిడ్డడు మునుపిట్లా వుండ లేదే! నాకన్నతండ్రి మాయలమారి చేతులో చిక్కిపోయినాడే! మందులమారి వలలో పడి పోయినాడే? అయ్యో! కర్మమా! ఇంకేమి అవుతుందోకదా! ఇంతకూ మనకర్మం; ఇటు వంటిది ఎవరేమిచేస్తారు?

కమల

నిజమేనమ్మా, నిజమే.

[లక్ష్మీదేవి, కమల సుభద్రను తిట్టుతూ వుంటారు. తెరపడుతుంది.]

౪

[స్థలం లక్ష్మీదేవమ్మగారి యిల్లు. వంటయింటి ముంగిట పంచపాళి. ప్రవేశం: లక్ష్మీదేవమ్మా రత్తమ్మా, జానకమ్మా; లోకాభిరామాయణంతో కాలక్షేపం చేస్తూవుంటారు. కమల కొత్తగావచ్చిన 'భారతి' చదువుతూవుంటుంది. సుభద్ర అంట్లతప్పేలాలూ, గిన్నెలూ తోలుస్తూ వుంటుంది. సాయంత్రం ౪ గంటలవేళ)

లక్ష్మీదేవి (విసుక్కుంటుంది)

అబ్బబ్బబ్బా! ఏమికాలమోగాని వదినా, యిప్పటివాళ్లు సిగ్గూ బిడియమూ వదిలేశారు కదా! ఏకోశానైనా పెద్దా చిన్నా అన్న పరువూ మర్యాదా వున్నదా! ఇదితగును, ఇది తగదు. అన్నజ్ఞానం వున్నదా! ఛీ ఛీ! ఏం పాపకర్మమో!

రత్తమ్మ

ఇంతగా విసుక్కోవడాని కేమయింది వదినా?

లక్ష్మీదేవి

అయిందేముందీ? నాతలకాయ! నాబొంద! సిగ్గులచేటు! మావాడికోసం చిన్నప్పటినుంచీ నేనెన్నిపాట్లుపడ్డానో నీకూ తెలుసును. కాని వాడి కెందుకుంటుంది ఆమాత్రం జ్ఞానం? పెళ్లామే పెద్దదేవత అయింది నేనంటే గిట్ట కొచ్చిందమ్మా! దాసీదాన్ని చూచినట్లే! ఇన్నాళ్లూ యింటికి రావడంతోటే అమ్మా, అమ్మా, అమ్మా అంటూనేవచ్చేవాడా! ఇప్పుడమ్మాయేమయిందో? నోటినిండా అమ్మా అని పిలవనేపిలవడాయె; కోర్టునుంచి రావడం ఆలస్యం. పెదవులమీదే చిరునవ్వు-ఓరచూపులు-ఏంకావాలె నన్నా తానే ముందుగా పోతుంది. ఆహాస్యాలూ, ఆనవ్వులూ, అయ్యో ఆ అనాచారం - ఆసిగ్గుమాలినతనం - నేను చూడలేనమ్మా! ఏమని చెప్పుకో మన్నావు? సిగ్గుమాలిన బ్రతుకు? (అని యేడుస్తుంది.)

రత్తమ్మ

వదినా, యేడిస్తే యేంవొచ్చింది? నీకోడలైనా అంత దుర్మార్గురాలు కాదే; ఎంతో సాధువుగా వుంటుందే. లక్ష్మీదేవి

(విసుగుతో - కోపంతో నెటికెలు విరుస్తూ) చచ్చినపీనుగు! సాధువుతనం కాలిపోనూ! గోముఖవ్యాఘ్రం అంటారే-ఆమాట దీనికే సరిపోతుంది! వాడు మొదటినుంచీ యీ మోస్తరుగానే వుంటే నాకింత విచారం వుండేదకాదు. ఈమధ్యనే వచ్చింది వాడికీ చేటుకాలం! ఏమని పెద్దమ్మ యింట్లో కాలుపెట్టిందో అప్పటినుంచే పుట్టింద వీంకి! అమ్మా వద్దూ, తోడూవద్దూ, ఎవరూవద్దు. పెళ్లామో పరబ్రహ్మమో అనుకున్నాడు; స్వర్గలోకమో యింద్రలోకమో అనుకున్నాడు. పోనీ, తల్లీ వద్దూ-తోడూవద్దూ-లోకానికైనా వెరవ్వలెనా? అదీలేదు. నేను చూడలేనమ్మా! నా కండ్లయెదటనే వాళ్ల గుసగుసలూ, నవ్వులూ పకపకలూ! ఛీ!—— నేను కండ్లుమూసుకున్న తరువాత యింకేముంది? వాళ్లయిష్టమే ఇష్టం.

జానకమ్మ

అయ్యో! ఇది కాలమహిమ కలికాలం ఒక్క మీవాడే అనుకొని తపిస్తున్నావు,

కాని, యెక్కడ చూడబోయినా యిదే గతి. ఎవరింట్లోనూ నింతే. మావాడు చూడరాదూ? ఏ మాభోజనానికి కాస్తసేపు వంటింట్లోకి రానిస్తాడో తక్కిన వేళంతా గదిలోనే! ఏమాలోచనలో; ఏ ముచ్చట్లో ఏమో! వాళ్ళకే తెలియాలె; భగవంతుడికే తెలియాలె! ఇంట్లో పనిపాటలు ముట్టుకోడు కదా! ఇక్కడి చెంబు తీసి అక్కడ పెట్టడు కదా! ఎప్పుడు చూసినా చేతిలో పుస్తకం! ఆ పుస్తకాలు కాలిపోనూ! నేనేమైనా అన్నానా 'మా సుఖం నీవు చూడలేవా, ఓర్చలేవా, కళ్లు కుట్టినాయనూ' అంటాడు. 'నీ కూతురు ఏం చేసినా నీకు బాగా వుంటుంది. మేము మాట్లాడినా చురచురలాడుతూంటావు' అంటాడు. ఏం చేదును? నోరు మూసుకుని కళ్లు విప్పుకొని అన్నీ చూస్తూ వుంటాను.

రత్తమ్మ

అయ్యో! నే నేమని చెప్పుకోనూ? మా వాడో? మీవాళ్లింకా నయం. మావాడు సదా సర్వదా ముచ్చట్లు, పైగా అదురూ బెదురూ, లోకలజ్జా పెద్దాపిన్నా వరుసా మరి యేదా యేముందీ! 'మణీ మణీ' అంటూ వెంట వెంటనే వుంటాడు. ఈకాలం వాళ్ళకు ఇదో పెద్దరోగం; పెళ్లాన్ని పేరుతో పిలవడమే! మే మెరుగ మమ్మా! ఇంకా కొన్నాళ్లు గడిస్తే పెళ్లాలూ మొగుళ్ళను పేర్లతోనే పిలుస్తారేమో! మన కాలంలో మంచికి తలుపుదగ్గర పేరు చెప్పమంటే సిగ్గుతో చచ్చి సున్నమయ్యే వాళ్లం. ఇప్పుడదంతా యేమీ లేదు. ఏమైనా నేనంటే 'మనిషికి పేరెందుకు పెట్టాలె? అందరూ పిలిస్తే తప్పులేదు. నేను పిలిస్తే మాత్రం తప్పు! కట్టుబెట్టు పూర్వాచారం, నీచాదస్తం నీసణుగులు' అంటాడు. ఇంకా నేను నోరు తెరవడమే! దుఃఖించి యేం లాభం? అనుభవించాలె తప్పదు.

లక్ష్మిదేవి

అదుగో, చూడు అన్ని పనులూ తానే చేస్తున్నది. పాపం అని మీరనుకోవద్దూ! నంగనాచిలాగ అంట్లు తోలుస్తూవుంది. వగలమారి! ఏమీ యెరగదు. మొగుణ్ణి వేలికొన మీద ఆడిస్తుంది! పూర్వం మా నాయన ఇట్ల వుండేవాడే కాడు. మీ రెరుగరూ? ఇప్పుడు బొత్తిగ మారిపోయినాడు. తలకు ఏం పోసినారిందో? చెవుల్లో యేమేమి బోధిస్తూ వున్నదో! దృష్టి తీయాలె మొహానికి! ఎంతైనా ఆడదానికింత బడాయి తగదు. మాట్లాడదు, ముచ్చు! మూగి—

కమల

నిన్న చూడలేదు అమ్మా. అన్నయ్య రావడంతోటే ఫలాహారపళ్లెం చేతపట్టుకుని మొదట దైవమని నిలబడ్డది? నేనున్నాను కదా, యివ్వనూ? తానే యియ్యాలె కాబోలు! నాకెందుకమ్మా! ఏమైన అన్నానా! 'నాలుక చురచుర లాడసాగిందే' అంటాడు. రెణ్ణాళ్లుండి పోయేదాన్ని. అమ్మ వున్నంతవరకే నాకు పుట్టిల్లు. (కంట నీరు విడుస్తుంది)

లక్ష్మిదేవి

నా చిట్టితల్లీ, నా అమ్మా, బెంగ పెట్టుకోకే తల్లీ! వాడి నాలుక చీలిపోనూ! నిన్నంత మాటన్నాడమ్మా! పోనీలే, అంటే అన్నాడులే!

నన్నే లెక్కచేయనివాడు, నిన్ను లెక్కపెడ్తాడా? పోసిందిబలంగా! బాగావాడికితల కెక్కింది! నాకర్మం; ఎవరేంచేస్తారు? నేనున్నంతవరకూనీకేమీతక్కువ కానీనులేఅమ్మా! బంగారంవంటి మొగుడు చిక్కాడునీకు; అరచేత పెట్టకున్నాడు; మల్లెమొగ్గలాగి చూస్తున్నాడునిన్ను; అదేచాలును. వీళ్ళయిల్లుకాలా! వీళ్ళయింటికి నీవు రాకపోతే మాత్ర మేమి? అన్నవాళ్లు అనుభవిస్తున్నారులే! వీడితప్పు కాదు. అంతా యీపెద్దమ్మ చేస్తూవుంది.

జానకమ్మ

అయ్యో! వదినా వగచియేంలాభం? అందరి యిండ్లలోనూ ఇంతే; ఇది కలికాలం. మన కాలం అయిపోయింది! చెప్పుకోబోతే ఎన్నో వున్నవి. ఎందుకు? కడుపు చీల్చుకుంటే కాళ్ల మీద పడుతుంది. ఇంక మనంఅన్నీ—యింటి పెత్తనాలన్నీ—వాళ్ళకేవదలేసి, రామాకృష్ణా గోవిందా అనుకుంటూ ఏదో, చేతనైనంత దానధర్మాలుచేస్తూ భగవంతుణ్ణిసేవిస్తూ వుండవలసిందే. కాలం మారిపోయింది. కలికాలం!

రత్తమ్మ

అంతే అట్లాగని కళ్ళుమూసికుని వుండవలసిందే. అనీ లాభంలేదు.

చాలాపొద్దుపోయింది ఇండ్లకు వెళదాం.

[సుభద్ర కుంకుమతెచ్చి వీళ్ళనొస్ట బొట్టు పెడుతుంది.]

జానకమ్మా, రత్తమ్మా

(సుభద్రను) సెలవండీ దొరసానిగారూ!

(అనివెళ్ళిపోతారు)

సుభద్ర (తనలో)

ఎవరెంతతిట్టితే నేమి? ఎన్నికష్టాలు పెడితేమాత్ర మేమి? ఒక్కటిమాత్రం నావంక చిన్నచూపు చూడకుండా వుంటేచాలు; ఆ నక్క చిరునవ్వులోనే నాకు పరమానందం కలుగుతుంది. ఇంకా యిలాంటి చిత్రాలు వందలుజరిగినా చూస్తూ వోరుస్తాను.

భగవంతుడా! నీవే నాకు దిక్కు.

(నమస్కరిస్తుంది)

[తెరపడుతుంది]

పండితపుత్త్రుఁడు

వారణాసి వెంకట నరసింహ శాస్త్రి గారు

పండితపుత్త్రుఁ డంచు ననుఁ బల్కుదు రందఱు విద్య నాకు రా
కుండినమాత్ర మేమి? యశమున్నది పొమ్మనరో? నీవు నీ
పిండము నీకుఁ దత్పదవివేకము చాలదు చాలెనేని యి
ట్లుండుదువో? ఉండఁగాఁ గలవొకో? తుదకిట్టిఁడ వైతి వేమనన్?

ఉ. పండితుఁ డన్న నేమొ? మఱి పండితపుత్త్రుఁ డటన్న నేమొ?
యీ రెండింటికిం బ్రభేదము నెఱింగెడి నంతటిశక్తి కూడ నీ
కుండమి సంభవించె నోహోహో! గ్రహచార మభాగ్యదేవతా
తాండవభూమి యయ్యెనుగదా! భవదీయ శిరంబు డింభకా!

ఉ. పండితపుత్త్రుఁ డంచనెడివారలు నీకడఁ బెద్దపాండితీ
శౌండిమ మున్నదంచు భ్రమసంపదఁ బల్చెద రంచు జిత్తమం
దుండిన దేమొ! కాని వెడయూహసుమీ యది సత్యమంచు నీ
వుండకు నిన్ను వారు మదిలో గ్రహియించిరి వెఱ్ఱిపప్పగాన్.

ఉ. శ్రీవరుపాదపంకరుహసేవ నశేషవిశేషహృద్యవిద్యావ్ర
తులైన యాధునికులందఱికుం గురువర్యులైనవా
రో వెడగా! త్వదుత్తమకులోద్భవులే, మఱి వారు శారదా
దేవికి నాదపీఠమను తేకువ దెచ్చిరి సూ కులానకున్.

శా. సాక్షాద్వ్యాసుఁడు నీపితామహుఁడు శశ్వత్కీర్తియుక్తుండు మున్
ప్రేక్షాశాలురు మెచ్చ గ్రంథచయముల్ నిర్మించియున్నాఁడు నీ
వీక్షింపఁగలవాఁడవంచు మదిలో నెంతేని మోదించి త
ద్వీక్షాభారము పూనవేమి, రుచిలేదే గ్రంథముల్ చూడఁగాన్?

ఆ, తాత యెంతవాఁడొ? తండ్రి యెంతటివాఁడొ? నీదుకులమునందు నెగడు పూర్వ
పురుషు లెంతవారొ? బుత్తిగాఁ బరికింప, వైతి వెంతవాఁడ వైతి వహహా!

ఉ. ఆతతకీర్తిశాలి గదరా! భవదీయ పితృవ్యుఁ డల్లవి
ద్యాతరుణీస్వతంత్రుఁడు గదా! తలపోయఁగ నీదుతండ్రి వి
ఖ్యాతిసమగ్రు లందఱుగదా! వచియింపఁగ నేల పెక్కు ము
త్తాతలనాటినుండి విబుధప్రవరుల్ భవదీయవంశజుల్.

ఆ. నిన్నుఁ జూచి నేఁటికెన్నేఁడులో యయ్యె; కాని మీఁదఁ గుశల మేమదెలుపుము,
తెలిసికొనుచునుంటిఁ దెలుపఁగల్గినవారు, తారసించినపుడు తప్పకుండ.

గీ. మహితమాణిక్యములవంటి మంచిపుస్తకంబులెన్నెన్నొ మీయింటఁ గాంవు గనవె?
చెదపురుంగులుకొన్నింటిఁ జెఱిచెననుచు, వింటి నీమగ్న గుండెలు వ్రీలి పడఁగ.

గీ. ఎండ తెండఱో వచ్చి నీయింటఁ జదివి, విద్యలను దేఱి చక్కఁగా వెలుఁగుచుండ
అక్కటా! తుద కొక్కముక్కైన లేక, కూరుచుంటివె? యిటు వెఱ్ఱిగోడ వగుచు.

ఆ. ఎంతవారియింట నెంతవాఁడవు నీవు, కలిగినావు నేటికాలమునకు;
చెట్టుచెడెడివేళఁ బుట్టు నందురు కుక్క, మూతిపించె దానిఁ బోలి తయ్యొ!

ఆ. చదువు వద్దు వద్దు సంఖ్యయుఁ బోనిమ్ము, రానిదానికొఱకు రభసమేల?
ఉన్న దేదొ! పోవనున్నదియును యేదొ! చూచుకొనవు యెంతసుంతవో కద?

గీ. సరససాహిత్యగ్రంథాలు చదువువారు, దఱుచుశాస్త్రార్థములు సేయఁదలఁచువారు
నగుచు శిష్యులు దన్నెపు డనుసరింపఁ, జూడ మనసాయె మీతండ్రినాఁడు చెల్లె.

గీ. ఆలకించితిఁ బరిణయమయ్యె ననుచు, సంతసించితి; నీకిల్లు చక్కదిద్దు
కొనఁగలంతటి నేర్పైన కుదురదయ్యె, ననుచు విని చాలవగచితి నాత్మలోన.

గీ. అయినవంశంబు మీయది యడుగువట్టె, నామరూపాలు లేవివీనాఁడు ఘనత
కెక్క నీవంకఁ గనుగొని వెక్కిరింపు, చుండె, యభిమాన మనునది యొదవదు కద!

ఆ. నవ్వఁ జూచెడివారికి నవ్వసందు, దెప్పఁ జూచెడివారికి దెప్పసందు
యిట్టి యవకాశముల నెందు కీయవలయు, నీవు పరులకు సుంతవై పోవుటఁగద!

ఆ. భూమి, బుట్ర, నీదు పూర్వోద్భవులు చాల, కూర్చిరిల్లు నీదు కొఱకుఁగాదె
ఆలివంకవారి కందిచ్చి దానిని, గిక్కురనవు గోళ్లు గిల్లికొనుచు.

గీ. వారు మాత్రము నిన్నెంతవఱకుఁ జూడఁ, గలరు నీత్రోవలను నీవ కాంచవలయు
చెట్టుపయికెక్క వానినిఁ జిగురుదాఁక, పట్టి త్రోయంగ నెంతటివానికగును?

ఆ. ధర్మపిండ మొరులు తగువేళఁ బడవేయ, మెక్కి దాని వీథు లెక్కఁబోదె
ఒరులచేతిక్రింద నొదిగియుండెడిపాట్లు, లేవు నీకుఁ దెలివిలేదుగాని.

ఆ. చేతులందుఁ బెట్టి శిరము నాఘ్రాణించి, నిన్నుఁ గాంచి మెచ్చి నీదుతాత
బ్రతికి బట్టకట్టువాఁడైన వీడను, మేటియనియెఁ దుదకు మేటివైతి.

గీ. అవుర! నీతండ్రికడ శుభమస్తటన్న, వారు విద్యలలోఁ జాలఁ దేఱినారు
తప్పిపోలేదు డింభ! నీతండ్రి చదువు, నీకుమాత్రము ప్రాప్తము లేకపోయె.

ఆ. వెడలుచున్న ముందు వెనుకతాటాకులు, కట్టుచున్నవారు కాంచలేవు
నీవు వినుము నేను నిజమాడుచుంటిని, నిన్నుఁ జూచి జాలినగడు కతన.

గురుభక్తకొండ దుర్గగొండలు

చిత్రము ౨



చైత్యాలయము 1. వాయువ్యము నుండి కనబడుచుండె

చైత్యాలయము 1. ఆగ్నేయమునుండి కనబడుచుండె



చైత్యాలయము 1, యొక్క సంపాదనము: ఆగ్నేయము నుండి కనబడుచుండె.



చైత్యాలయము 1.కి తూర్పున నుండు విహారము.

చిత్రము 3



రామతీర్థమునందు దొరకిన శిలావిగ్రహములు, ఛత్రములు, శిల్పనిధానములు

ఉ. చెప్పెడిమాటలం జెవులు చేరిచి మక్కువ నాదరింపఁగా
నొప్పవదేమి? యెంతటియయోగ్యుఁడవైతివి మీదువంశమం
దెప్పుడు నిట్టివారు జనియింపరు దిక్కుల నైజకీర్తిచేఁ
గప్పిరి నీదుపూర్వు లనఁగా మఱి యేమనుకొంటివో జడా!

గీ. నీదు వెఱ్ఱితనము నిఖిలంబుఁ గనుగొని, ఆడి యుప్పఁ జప్పనైనమాట
లైన గ్రంథసమితి నపహరింపఁగ వారు, వీరు నిట్టు లీవు వినవె మాట?

ఆ. గొడ్డుగోతవడిన బెడ్డవిసరువారె, కాని లేవదీయఁ బూనువారు
చాలతక్కువయ్య! ఆలింపునామాట, వృద్ధినొందెదీవు వింటివేని.

గీ. తాతతండ్రులపోలిక తగులువడదు, లేనిమాటలు మనకేల మేనమామ
యైన కాఁడిట్లు మెక్కుడిదయ్య, యింతెఁ దిక్కుమాలినపోలిక దగెను నీకు.

గీ. లోకువై పోక యాలికి లోకమునకు, నేను జెప్పెడిమాటల నిజముఁ దెలిసి
పండితతనూజ! నీవు మీవారివోలె, నడచుకొనునట్టి యత్నంబు నడుపుమయ్య!

చ. అరయఁగ నేఁడు మూఁడుపురుషాంతరగాథలు నేను జెప్పఁగా
నెఱుఁగుదు నాఁటనుండి మఱి యిచ్చిన నెందును బుచ్చుకొన్నఁదా
మఱుగరు క్రొత్తచోటులకు నర్భక! మీ మొదలింటివార ల
క్కఱణికి మార్చె నఘ్నుటనకారుఁడు దీనికిఁ బైనఁ దోసమౌ.

గీ. మాటగాని పరాయ సంబంధమనుచు, వారుఁ గూడను గడుమంచివారల యట
మనకుఁ గల్గిన బంగారుమంచివన్నె, దైన కమసాలి యేమిచేయంగఁ గలఁడు?

చ. మును పౌకనాఁడు మీదుకులముఖ్యుల నెవ్వని కొక్కకాని యొ
క్కనికిఁ దటస్థమయ్యె ననగా విని యుంటి పరాయబాంధవం
బనుకొనరాదుగాని మఱి యామహనీయులు వట్టిమ్లేచ్ఛులం
చనెదరు వారిమూలమున నాపద కూరెనటండ్రు పూర్వులన్.

ఆ. ఎంతవఱకు నిజమొ యెఱుఁగరాదది నాకుఁ, గథకుఁ గలవె కాళ్లు పృథివిఁ గిట్ట
నట్టివారు లేరె యామాట లటులుంచి, నేఁటిబెడఁద దాటు నేర్పు గనుము.

గీ. పెద్దలున్నారు వారలయొద్దఁ జేరి, చెప్పుమాటలువిని మేలు చెందుమయ్య!
డిల్లపడి యిచ్చటచ్చట జేకులాడఁ, నేటికిటు మీనమేషంబు లెన్నికొనుచు.

గీ. శైవ మనుకూలుఁడైన సత్వరముగాను, నీకుఁ గలిగిన లోపముల్ నిలుపఁబోవు
పడినగోడలు పడినట్టు లెప్పటికిని, ఉంపఁ జూచినవార లీ యుర్విఁ గలరె?

ఉ. అంతయొ, యింతయో! దంపః! నర్భక! బాంధవముంటఁ జేసి
నేనింతగఁ ద్రవ్వి చెప్పితి మఱేమియుఁ జిత్తములోఁ దలంప క
త్యంత ప్రయత్నమూని యొకయింత వివేకముఁ గాంచెదేని నా
స్వాంతము చల్లనౌను వినియందఱు మెచ్చెద రయ్య! ఆత్మలన్.

3· 8- 7

ఓట్లదయ్యము

(ఒక కల్పిత కథ)

రాజా వాసిరెడ్డి శ్రీ దుర్గా సదాశివేశ్వర ప్రసాద బహద్దరు గారు

ఒకనాడు ఉదయాన వేకారులో ఇద్దరు పురుషులు మద్రాసంతా కలియ తిరుగుచుండిరి. వారిలో ఒకడు ఒడ్డూపొడుగూ గలిగి ఎర్రగాబుర్రగా కొంచెము వర్చస్విగా నున్నాడు. అతడువేసిన సూటు, హేటు, బూటు, లక్షణాలు చూస్తే ఆయనొక దొరగారి లాగుంటాడు. మాటలో నడకలో కూడా దొరల్ని అనుకరించాలనని చూస్తాడు. కాని అది పట్టుపడుతుందీ, శతప్రయత్నాలు పెట్టినా స్వభావం మారుతుందా; పైగా ఆయన మాటలు వింటే ఎక్కువ ఆంగ్లభాషా జ్ఞానం ఉన్నట్టూ కనుపడదు. ఎందుకో యింతశ్రమ; ఈవికారపు అనుకరణము; వింత విన్యాసము. ఇన్ని తంటాలు పడ్డా ఆ తెల్లతోలుమాత్రం లభించలేదు. ఆయిద్దరిలో ప్రధానుడీయనేలాగుంది. అయినా రెండవవాడప్పుడప్పుడు యీయనమీద విసుక్కొంటుండేవాడు. వాడు "ఏం సామి! ఎండమాద్రవీడు మీకు పుడికాదు." అని వచ్చీరాని అరవతెనుగులో సణుగుతూ ఉండే మాటల వల్ల వాడొక బ్రోకరని మొదటివానికి యింటికొరకు తిరుగుతూ ఉన్నారని మన మూహింపవచ్చును.

బ్రోకరిల్లు త్రిప్పిత్రిప్పి విసిగి లోలోపల గొణుగుకొంటూ మైలాపురంలో ఒకబంగాళాకు తీసుకొనివెళ్లినాడు. ఆబంగాళా చాలపెద్దది. వెలుతురూ గాలీ బాగా వస్తున్నవి. ఎండిపోతూపోతూ ఉన్న పూలచెట్లు, క్రోటన్లు ఉన్నవి. ఆపైన తోటగూడా ఉన్నది. కుళాయిలున్నవి. అంతా బాగానే ఉన్నది. అయితే యెందువల్లనో కాని యింటినిండా గబ్బిళా లున్నవి. ఎక్కడజూచినా పెంటే. ఎవరూ ఊడుస్తున్నట్టూ లేదు. ఆబంగాళాను చూచేచూడడంతోనే మన నల్లదొరగారికేమి తోచినదోగాని ఇది యిట్లాయెందుకున్నదా అని యేమాత్రం ఆలోచించలేదు. అత్రముతో 'అద్దె యెంత' అద్దె యెంత? అన్నాడు. "ఇంత మాద్రి పిశాచి వీడునా యీ కానాటికి రొంబ యిష్టమైందని." అనుకొని "ఏమండి అద్దె నెలకు ఏబత్తు రూపాయి దా జాను" అన్నాడు. దొరగారు "చేషు మన అదృష్టం యింత చౌకలో యింత సౌకర్యమైన యిల్లు యెవరికి చిక్కుతుంది" అని సంతోషిస్తూ "ఇంకొక మాటేమైనా ఉన్నదా?" అన్నాడు. "మాట గీట ఏం లేదు దొర! ఏం సామీ; యింటి పెద్ద నీకుండే; ఏబత్తు రూపాయి నెలక్కు వంటారే" అన్నాడు బ్రోకరు. దొరగారు సరే అని ఒప్పుకొని యింటివాండ్లకు 3 ఏండ్లకు అద్దెకరారు వ్రాసి యిచ్చినాడు. బ్రోకరు కేరో చేతిలో పెట్టినాడు. వాడది చాలదంటాడు తానిస్తానన్నదే అంతంటాడు దొర. చివరకు పెద్దమనుష్యులు చెప్పినట్లు విని బ్రోకరును బలవంతంమీద తృప్తిపరచి పంపినాడు. దొర ఆ యింటి తాళపుచెవి తీసుకున్నాడు. తెల్లవారి సామానులతో గూడ వచ్చి ఆ యింటిలో ప్రవేశించినాడు.

"పాప మీయ నెవరో మోసపోయి వచ్చి యీ దయ్యాలకొంపలో కాపురం పెట్టినాడు. ఎలా నెగ్గతాడో యేమో" అని వీధివారు గుసగుస లాడుతూ ఉండేవారు. కాని యెవరూ ఆయనతో చెప్పలేదు. ఆయనతో ఎవరికీ పరిచయం ఉన్నట్టు కనుపడదు ఆయన ఆవీధికే కాకుండా ఆయూరికే క్రొత్తవాడు లాగుంది. లేకపోతే ఆయన యింటికి స్నేహితులెవరైనా రారా? ఆయ నేస్నేహితునైనా చూడబోడా? ఆయన పుట్టూ పూర్వోత్తరము లెవరికీ తెలియవు. ఉద్యోగం సద్యోగం ఏమీ ఉన్నట్టూ కనపడదు. ఏదీ లేకపోయినా చేతిలో డబ్బుమాత్రం మెదులుతూనే

ఉండేది. అది చూచి తేరసంపాదనగాళ్లు, కబుర్లరాయుళ్లు, బడాయికోర్లు, బడితెపూజగాళ్లు, ఆయనచుట్టూ చేరినారు. ఆయననూరకే పొగడుతూ ఉండేవాండ్లు. స్తోత్రపాఠాలు వినడమంటే ఆయనకు సర్దా.

అయితే వారీ సభ్యులకొంపకు రావడానికి కొంచెం జంకుతూనే ఉండేవారు. ఒకనాడు దొర గారితో ఆకాస్తా పల్లబాడినారు. ఆయనా ఆమాట వినడంతోనే కొంచెం గాభరా పడ్డాడు. కాని ఆత్మ సందేశాలు గ్రహించే రాయబారుల ఉపన్యాసాలు విన్నప్పటినుండి సభ్యులతో మాట్లాడాలెనని ఆయన ఉత్సాహాలపడుతూ ఉండేవాడు. ఆ సంగతులన్నీ తన స్నేహితులకు చెప్పి కార్యాలేదులెమ్మన్నాడు. ఆ సమాధానాలతో వారికి సందేహమేదైనా తీరుతుందీ? అయినా డబ్బుమీద తీపుచేత రావడం మానలేకపోయినారు. ఈ సందిట్లో దొరగారిచరిత్ర యేమిటో మెల్లగా లాగినారు. ఈయన గోదావరిజిల్లా వాడట. రెండో మూడో బేవారసు ఆస్తులు యీయనకు సంక్రమించినవట. అది చేతిలో పెట్టుకొని పట్టణాలలో సజ్జగా కాలంగడుపుటకు చేరినాడట. పేరు రాజారావట. మనకు కావలసిన సంతవరకే. ఇక మనము రాజారావందాము.

ఇంట్లో నౌకర్లు చాకర్లను బలంచేసినాడు. ఆయన యిల్లు యెప్పుడూ సుగ్రప్రదానసమయంలో ఆదిన్యప్రదేశములాగున గడబిడగా ఉంటున్నది. ఎప్పుడూ విందులే ఎప్పుడూ డేన్సు వినోదాలే; ఇన్ని ఉన్నా, ఆయనకు ఇంట్లో స్వీయులైన ఆడువాళ్లెవరూ లేరు. 'పాపమేలా అవస్థపడుతూ ఉన్నాడా' అని ఆలోచిస్తారేమో? బోలెడు డబ్బుపెట్టి రాగిబొమ్మ రామామణులను, పిల్లిబొమ్మ ప్రియురాండ్రను, తెల్లమొగపు దివ్యకాంతలను చేరదీసినాడు. క్రొత్త పావాసగాండ్రనూ, తానూ అవ్యమైన ఆసీనుసరుకుతో ఆనందిస్తూ ఉండేవాడు: వీటితో పాటు ఉండదగిన ఫేషన్లు అన్నీ అలవాటైనవి. అసల్ రకపు చించిద్రీ స్నేహితులు దొరికినారు. చేతిలో ధనం పుష్కలంగా ఉన్నది. భూమి ఆకాశాలు ఏకశాళం వేయవచ్చు ననుకొంటుండేవాడు రాజారావు. ఆయనకు ఏదైనా అధికారం సంపాదించాలె నని బుద్ధి పుట్టింది. అది తనస్నేహితులతో చెప్పినాడు. వారు కూడ సెబాసన్నారు. అందుకు పెద్దపెద్దవాళ్ల స్నేహం చేయవలెనని అందరూ తీర్మానించినారు. దానికి మార్గమేమిటా అని ఆలోచించినారు. స్పెన్సర్ డి. ఏంజిలీస్ వగైరా హోటళ్లకు, యూరోపియన్ క్లబ్బులకు, అలవాటైనారు. బీచివెంట షికార్లు సాగించినారు. మెసానిక్ లాడ్జిలో మెంబర్లైనారు. రాజారావు విప్పటీకొక స్నేహితుని సంపాదించినాడు. ఆయన ఒక పెద్ద ఉద్యోగిఅల్లుడు. అల్లుడంటే అంకుశమేకదా! ఆయనద్వారా ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నాడు రాజారావు. ఆ ఉద్యోగిఅల్లుడు అదిగో యిదిగోఅని ఊరిస్తూ డబ్బు వసూలేస్తున్నాడు.

ఇంతలోనే ఆపీక్షిన పంచాయితీకోర్టు ఎన్నికలు వచ్చినవి. అందులో మెంబరైతే బాగా ఉంటుదని స్నేహితులంతా రాజారావుకు సలహా యిచ్చినారు. అసలే ఉద్యోగపు పిచ్చిలోఉన్న రాజారావుకు అది దివ్యమైన సలహాగా తోచింది. ఎన్నికల సన్నాహం సాగించినాడు. ఈ ఎన్నికలకు ఓటర్లకొస్తు అర్హతల నియోజనం మొదలైన చిల్లర కర్మకాండ యేమీ లేదు గదా! తలగలవాడెల్ల తగినవాడే. మొలత్రాడు కట్టినవాడెల్ల మొనగాడే. ఇవంతా ఎందుకు? మూతిమీద మీసముండేసరి మొగసిరివాడే. ఓటేయటానికి యోగ్యతాడట నాకిబ్రలోనిని బుగదైనాసరే.

ఎన్నికరోజు వచ్చినది. ఆనాడు రాజారావు తన సహచరులను ఊరుమీద విడిచినాడు. వారు విజృంభించి అదిరించి బెదిరించి అంపిరి నోకదొడ్డిన తోలినారు. రాజారావు వారికి సంతర్పణముచేసి, సోడాపానీయముతో "తృప్తాస్మః" అనిపించి తమలపాకు బీడాలతో భూరిదక్షిణలు సమర్పించుకొని ఎన్నికలమహాయజ్ఞము జరిపించినాడు. రాజారావు కంతటితో తృప్తి గాలేదు. ఎందుకంటే కొంచెం ఊహాపోహలుగలవాళ్లు తనవద్దర తల లెగురవేసి తనప్రతిపక్షికే ఓటిస్తారేమోనని ఆయన కనుమానం. అందుచేత ఆగమతంతుగూడా ఆచరించవలెననుకొన్నాడు. తన శ్రీరామసేనకు చెవిలో ఏమో ఊదినాడు. ఈసారు వారు ఏలుకలసంపు, ఏనాదిసంపు, కత్తెరసంపు, కసాయిసంపు, దోసంగిసంపులనుగూడా పెట్టి,

తాగించి, తలకు క్రాఫు పెక్కించి, తంబనాలుపాడించి లాగు కొనివచ్చినారు. ఈవిధంగా వారిచేత ఎన్నికల వరిడీ మహాలక్ష్మన్నకొలువు కొలిపించినాడు. దానితో తనకు ఓట్లు వెల్లకొల్లలుగా వచ్చినవి. రాజారావు నెగ్గినాడని ఎన్నికల అధికారి ప్రమరించినాడు.

రాజారావుకు ఆశ అంతతో ఆగలేదు. ఆపంచాయితీకోర్టుకు ప్రెసిడెంటు కావలెననుకొన్నాడు. అయితే మైసూరుపురం పెద్దపెద్దలాయర్లకు ఉనికిపట్టే. సాధారణంగా వాళ్లంతా స్వరాజ్యపక్షంవారై ఉంటారే. తన కక్కడ స్థానముంటుందా అని దిగులుపడ్డాడు. భయం లేదులెమ్మని స్నేహితులు ధైర్యంచెప్పి ఆయనను లాయర్ల వద్దకు తీసికొనివెళ్లినారు. రాజారావు లాయర్లతో తనస్థితి నిట్లు చెప్పుకొన్నాడు:— “అయ్యలారా, నేను కాలానికి కట్టుబడి యిట్లా ఉన్నాను. మహాత్ముడంటే నాకూ భక్తిఉన్నది. గవర్నమెంటులో ప్రస్తుతం నాకొక పనిఉన్నది. అందుకని యీపాడుగుడ్డలు వేసుకో వలసివచ్చింది. అయినా ఇవన్నీ పాతగుడ్డలే. ఇప్పుడు క్రొత్తగా విదేశీగుడ్డలు కొనడంలేదు. ఇవి చిరిగిపోతే ఖద్దరేకదుటయ్యా. ఖద్దరంటే నాకూ అభిమానమే. ఇంట్లో ఖద్దరే వేస్తానండి. ఇప్పుడేమిటి? మావాళ్లంతా తాత తరాలనుంచి ఖద్దరే కట్టేవాళ్లు. ఇప్పుడుగూడా మా యింట్లో పరుపులకంతా ఖద్దరే. మావాళ్లకు నే నిచ్చే దంతా ఖద్దరే. నేనూ ఏదో ఒకటి ఖద్దరుగుడ్డ వాడు తున్నాను. ఈ తువాలుచూడండి. అస్పృశ్యత నరక ద్రోకాలె నని ఎన్నాళ్లనుంచో అనుకుంటూనే ఉన్నాను. త్రాగుబోతుతనాన్ని తరిమి వేయవలెనని గూడా అనుకొనేవాడినే. యాతావాతా ఇప్పుడు మీదయవల్ల పంచాయితీకోర్టు ప్రెసిడెంటు కావలెనని ఉన్నది. నాకు అడ్డుతగలకండేం. మీరేమిచెప్పితే అది చేస్తా. మీకు పరమభక్తుడను. నేనిప్పుడేమి చెప్పితే నేమి లాభం! మీరు నా స్వభావం చూడకపోతారా? ఇంతకూ నన్నే నేను పొగుడుకోవలసి వచ్చిందే అని చింత” అని కాంగ్రెసువాలాలతో కల్లిబొల్లి మాటలు చెప్పినాడు. ఈతని దైన్యము, ఉద్యోగపుపిచ్చ చూచి కాంగ్రెసువాలాలు నవ్వుకొన్నారు. ఈ ప్రభుత్వపు పంచాయితీకోర్టుగొడవ కాంగ్రెసువాలాలకు అక్కరలేదని పాప మామూనవుడు అనుకోలేక పోయినాడు. ఒక జస్టిస్‌పార్టీ అభ్యర్థి రాజారావుకు పోటీగా నిలిచినాడు. జస్టిసువారి కాస్థానం దక్కనీయకపోతే నిరంకుశం నిర్మూలమైపోతుంది. పాపమితనుంటే ఏదో ఉపాయంగా నడుచుకొంటాడనుకొన్నారు కాంగ్రెసు వారు. రాజారావుకు కొంతవరకు సహాయంచేసినారు.

రాజారా వీవిధంగా బ్రతిమాలుకోవలసిన వారిని బ్రతిమాలి, లాలించవలసిన వారిని లాలించి, బెదిరించవలసిన వారిని బెదిరించి, ఎట్లాగైతే నేమి తనకార్యం ఒడ్డెక్కించుకొన్నాడు. ఆ పంచాయితీ కోర్టుకు ప్రెసిడెంటైనాడు. అప్పుడాయనకు సంతోషం పొంగి పొర్లి పోయినది. తన స్నేహితులతో చెప్పి తనకు ప్రశంసక సభ చేయించుకొన్నాడు. అయితే దాని ఖర్చులకు తానే డబ్బు యిచ్చుకొన్నాడు లెండి. ఆ సభలో కార్యక్రమమేమిటంటారా? ఫలహారాలు, ఉపహారాలు, యిష్టాగోష్ఠులు. ఎక్కడచూచినా ఆయన శూరుడు, వీరుడు, కార్యదక్షుడు, దేశాభిమాని అనుమాట స్తుతే. అంతటితో తన స్వాభావ్యపు తూకము మారిచి పోయినాడు. రాజారావు ఉబ్బి తబ్బిబ్బగుచున్నాడు. ఎప్పుడు తెల్లవారుతుందా ఎప్పుడు వెళ్లి తాను ఆ అధికారపు కుర్చీలో కూర్చుంటానా అని ఆ రాత్రిఅంతా బులపాటం పడుతున్నాడు. నిద్రపట్టలేదు. ఎట్లా పడుతుంది? ఊహాల తరంగాలు పొర్లి పొర్లి వస్తూ ఉండినవి. తెల్లవారినది.

రాజారావు కాలకృత్యాలు తీర్చుకొని దుస్తులు తగిలించుకొని తనమిత్రులు యింకా రాలేదేమా అని విసుగుకొంటున్నాడు. అయనకేమి పనిఉన్నది. “పాటి మీద దేవరకు కూటిమీదనే ధ్యానముగదా!” ఇంతలో స్నేహితులు వచ్చినారు. అంతా కలిసి గ్రామ చావడికి వెళ్లినారు. అక్కడ పంచాయితీదార్లందరూ సభతీరినారు. ఏవో కేసులు విచారణకు వచ్చినవి. రాజారావు కుర్చీలో దర్జాగా కూర్చున్నాడు. రికార్డు కట్టలు విప్పినాడు. సీలు చేత దీసుకొన్నాడు. ఎర్రసిరాకలం పట్టుకొన్నాడు. ఇంతవరకు అంతా దర్జాగానే గడచిపోయినది. కాగితాలు తేరిపార చూచినాడు. పాప మామూనవుడికి అన్నికాగితాలు ఒక్కటీరుగానే కనిపించినవి.

దేనిమీద ఏమి చర్య జరుపవలెనో, ఏమి వ్రాయవలెనో, ఎక్కడ సంతకం చేయవలెనో, ఎవరికి యేస్పాటు పంపవలెనో తెలియలేదు. తికమకపడుచున్నాడు. ఆ అవస్థ చూచి మెల్లగా ఒక స్నేహితు డాయన దగ్గరకు చేరినాడు. ఆయన మాత్ర మింతకంటే తక్కువ వాడా? ఆయనకూ తెలియలేదు. అయితే ఆయనొక నియోగం చేసినాడు. "ప్రెసిడెంటుగారికి సుస్తీగా ఉన్నది. డాక్టర్ గారు బుద్ధితో విశేషం పనిచేయ వద్దన్నారు. కనుక యీనాటికి సభ చాలిస్తే బాగన్నాడు." సందుకోరికినది. బ్రతుకుజీవుడా అని కేసులను వాయిదా గూడ చెప్పకుండానే గబుక్కున లేచి సరాసరి యింటికి వెళ్లినాడు. కాని అక్కడతనకూడా యిదేచింత. "ఈపాడు ఉద్యోగమెందుకు వచ్చిందిరా దేవుడా! ఈపని యిల్లా నిర్వహిస్తానా" అని అదే దీనితో పగలంతా గడిపినది. ఆరోజు సరిగా భోజనంకూడా చేయలేదు. నడిరేయికూడా అయినది. అంతా గాఢనిద్రలోనున్నారు. రాజారావుకు నిద్రపట్టలేదు ఈసమస్య తేలనూలేదు. శ్లేష్మంలోపడ్డ యీగవలె తన్నుకొంటున్నాడు. ఆసమయానతనయెదుట నొకవ్యక్తి సాక్షాత్కరించినది. ఆవ్యక్తి మెల్లగా యిట్లన్నది: "తమ్ముడా! చింతపడకు నీకు ఫర్వాలేదు. నేనున్నానుగా. నిన్నిప్పటినుండీ నే నావేశిస్తున్నాను. పనులన్నీ నేనుచేస్తాను. అయితే నీవు నాకొకఉపకారం చేయాలి" అని. రాజారావుగుండె ఝల్లుమన్నది. నిబ్బరించుకొన్నాడు. "ఎవరునీ" వన్నాడు. "నాయనా! నాకథ చాలాఉన్నది; సంగ్రహంగా చెప్పుతాను విను. నేనీ యింటి ఖావందును. నాపేరు బాలయ్య; వకీలుని; కార్పొరేషన్ మెంబరు కావలెనని యెన్నోపాట్లు పడ్డవాడిని. ఒకమారు జస్టిసుపార్టీవాడినిగా ప్రయత్నించి ఓడిపోయినాను. రెండోమారు ఏపార్టీవాడినంటే బాగా అని ఆలోచించినాను. ఇండిపెండెంటుపార్టీ వాటంపార్టీగా ఉందిరా అని దానిలో దిగినాను. కాంగ్రెసువాలాల నాశ్రయించినాను; ఎన్నోతంటాలు పడ్డాను. కాని చివరకు గరికి బెత్తెడువారలో ఎగిరిపోయినాను. ఈమారైనా ప్రయత్నించి గెలుద్దామనుకొన్నాను. మాయదారి మృత్యువు నన్ను మ్రింగివేసినది. ఈఎలక్షన్లు అయ్యేవరకైనా నన్నుంచండయ్యా అని ఆమృత్యుభటులను బ్రతిమాలినాను. భంగపడినాను. నామీద ఆఖండ గుండెమొండి ముండకొడుకులకు దయరాలేదు. అప్పటినుండి నేను దయ్యానైనా తగినవాడెవడు తటస్థపడుతాడా అని యిట్లా తిరుగుతున్నాను. నాఅదృష్టంవల్ల యిప్పటికి నీవు చిక్కినావు. నాయనా! అయినవాళ్లెవరూ నాజోలి అంటించుకోనటమే లేదు. నీధైర్యసాహసాలుచూస్తే నీవే నాకు తగినవాడవని తోచినది. ఈయింట్లో నీవున్నప్పటినుండీ నీకూనాకూ బాదరాయణసంబంధం కలిసినది. నీద్వారా నేను ముక్తిపొందాలి. తండ్రీ! కార్పొరేషన్ ఎలక్షన్లు వస్తున్నవి. దానిలో నీవీవార్డుకు మెంబరు కావాలి. నిన్ను నేనావేశించుకొని ఉండి ఆకార్యాలలో పాల్గొని సంతోషిస్తాను. మెంబరుకాగలనా అని సందేహించకు. నేను నిన్నావేశించి నాపలుకుబడి ఉపయోగించి గెలిపిస్తాను. ఇదే నీవుచేయవలసిన ఉపకారం." అన్నది ఆవ్యక్తి.

రాజారావు మరీంత దిగులుపడ్డాడు. నోట మాటరాలేదు "అయ్యబాబో! దయ్యము నన్నావేశిస్తానంటుందే. ఇదేమి గోలరా దేవుడా! నేను మళ్లీ మనుష్యులలో కలుస్తానా" అని ఆలోచిస్తూ ఉన్నాడు.

"పిచ్చిపిచ్చి ఆలోచనలు చేయకు. నేనునీమంచికే చెపుతున్నాను. వినకపోతే చెడుతావు" అన్నదిదయ్యము. అప్పుడు "దయ్యాలలో మేలుచేసేవి కూడా ఉంట"వని సైకాలజీవారు చెప్పినమాటలు రాజారావుకు చటుక్కున జ్ఞాపకమునకు వచ్చినవి. ఏమైనా కానీ అని మొండిధైర్యం తెచ్చుకొని సరే అట్లాగే చేస్తానన్నాడు రాజారావు. దయ్యమతనిని ఆవేశించినది.

అప్పటికి తెల్లవారవచ్చినది. రాజారావిప్పుడు మామూలు రాజారావుగాడు. బాల రాజారావు అయినాడు. అతని ఉత్సాహం ద్విగుణమైనది. పిమ్మట స్నేహితులను లేపినాడు. ఈసంగతి చెప్పుదామా, చెప్పితే వాండ్లు భయపడుతారేమో అని ఆలోచించి యిప్పుడే చెప్పవద్దనుకొన్నాడు. తర్వాత కోర్టుకు వెళ్లినాడు. ఎన్నాళ్ళనుంచో ఉన్న నిల్వకాగితాలన్నీ బయటకు తీసినాడు. వాటిమీద అడ్డదిడ్డంగా చకచకా బరికినాడు. ఆకోర్టులో తనతీర్పుకు ముగ్గురు అడ్డుతగులుతుండేవారు.

వారిలో ఇద్దరకేవో ఆశలుగొల్పి వశపరుచుకొన్నాడు. ఇక నొకరున్నారు. పెద్ద ఉద్యోగిఅల్లుడు. తన స్నేహితుడుగదా! అప్పీలు చేసినా ఫర్వాలేదు. తెమ్మను కొన్నాడు. 5 మీటింగులకు హాజరు కాలేదని జబర్దస్తీ సెక్షన్‌తో ఆ ఒక మెంబరును తొలగించినాడు. ఇక తనయిష్టం నిరాఘాటంగా సాగుతూ ఉన్నది. కేసులు టపాకాయలవలె ప్రేలగొట్టుతూ ఉన్నాడు. స్నేహితులు వీడికీ శక్తి యెక్కడ వచ్చినదిరా అని ముక్కుమీద వ్రేలువేసుకొనుచున్నారు. కాంగ్రెసువారినిచూచినప్పుడు వంకవంక పన్నాలు పెట్టి చిరునవ్వుతో వెళ్ళగా తప్పించుకొని తిరుగుతూ ఉండేవాడు.

ఇంతలో కార్పొరేషన్ ఎలక్షన్‌లు సమీపించినవి. అభ్యర్థిగా నిల్వమని రాజారావును మిత్రులు తొందరించుచున్నారు. అతనికీ దానిమీద ఆశపుట్టినది. అయితే ఏపార్టీతాఫున నిల్చి తాను గెలుస్తానా అని ఆలోచిస్తూ ఉండగా దయ్యము ప్రత్యక్షమైనది. "నాలుగు ప్లాటుఫారం లెక్చర్లిస్తూ పత్రికలలో హడావిడిగా పేర్లు వేయించుకొంటూ దేశసేవకులమని పేర్లు పెట్టుకొని వీలుచిక్కినప్పుడేదో ఉద్యోగం లటుక్కున నోటవేసుకొనే మనబోటివాళ్లకి గాంధీ సన్యాసి యముడులాగా దాపురించినాడు. అన్నిపనికి తెచ్చి పెట్టినాడు. మెదిలితే స్వార్థత్యాగమంటాడు. ఏదో పదిడబ్బులు మూటగట్టాలని గదా మనం ముందుకు దిగడం; స్వార్థత్యాగంచేసి నోట మట్టిగొట్టుకొంటామా! అయితే ఏమిచేస్తాము? కానికాలం వచ్చినది. ఆయన మహిమ కడ్డులేకుండా ఉన్నది. దేశమంతా ఆ గోచిపాతరాయుడి మాటఅంటే తలమీద పెట్టుకొంటున్నది. కాంగ్రెసుముద్ర నిరాఘాటంగా చెల్లిపోతూ ఉన్నది. లేకపోతే మొన్న మొన్న తలవెళ్లపెట్టిన కుర్రకుంకచేత సురేంద్రనాథబెనర్జి అంతవాడు అమాంతంగా ఓడిపోవలసిన గ్రహచారమా? కాబట్టి ఎలక్షనులు కాస్తా అయ్యే వరకూ మనం కాంగ్రెసులో చేరవలసినదే. అందుకు కావలసిన వేషాలు నేను వేయిస్తూ ఉంటానులే అట్లా నడుచుకో. తర్వాతసంగతి చూతాము" అని చెప్పి రాజారావులో దయ్యము లీనమైనది. అంతటినుండి బాలరాజారావు కాంగ్రెసు నాయకులచుట్టూ రోజుకు పదిమార్లు తిరుగసాగినాడు. అధికార్లదగ్గరకు పళ్లబుట్టలు, సిల్కులు, గ్లాస్కోలువేస్తూ ఉన్నా కాంగ్రెసువారిదగ్గరకు ఒకటోనంబరు ఖద్దరువేసుకొనే వచ్చేవాడు. ఈగబ్బిలపు వేషమేమిట్రా అంటే "అదీ ఖద్దరేనోయ్! ఖద్దరుఖద్దరని నాప్రాణం తీస్తారేంరా. మీకంతాలోకానుభవం లేనిపిల్లకాయలురా. నాత్యాగం, నాపెంకితనం; నాజబర్దస్తీ, నాదేశం చూడండి." అని గబగబా నాలుగూ అరచి బూకరిస్తూ ఉండేవాడు. నాజీవితకాలానికి సరిపోయేటంత ఇప్పుడే యిస్తా; నన్ను కాంగ్రెసువాలాగా నమ్మండి. అధ్యక్షస్థానం యిప్పించండి." అని కాంగ్రెసువారి నాశ్రయిస్తూ ఉండేవాడు. ఇన్నీ నిష్కామ్యంగా చేస్తున్నాడా అంటారేమో! చివరకు ఆ కాంగ్రెసు తరఫున అభ్యర్థిగా నిలువబడేటందుకు అంతులో అసలు ఉన్నదిలెండి. చివరకు మనసులోమాట బయట పెట్టినాడు. పక్కా కాంగ్రెసువాడు ఉండగా యీ గోడమీద పిల్లినిలుపును చూచి సణుకొన్నారు. కాంగ్రెసుసభవారు "నీవు ఇకనే కాంగ్రెసు మెంబరుగా చేరి ఉండండి; ఈసారికి నిన్ను కార్పొరేషనుకు పంపుటకు వీలుగాదు. కాంగ్రెసు మెంబర్లకు కార్పొరేషనుకు వెళ్లాలంటే అట్టిడి స్థానాలుండునా! ఉద్యోగస్వీకారమే యీపార్టీకి పరమ ధ్యేయముగాదు" అని వారు బాలరాజారావుతో చెప్పినారు. దయ్యము కంటకితో ఆశ చావలేదు. "అయ్యలారా! మీరు త్రాలనిట్లు అనుకుంటూ ఉన్నది కేవలము రాజారావే అనుకోకండి; ఇదివరకు మీవల్ల సహాయం పొందినవాడిని; మీకు కాన్స్టిట్యూషను పరిచితుడను; వకీలును; నేనాయన నావేశించిఉన్నాను; బాలయ్యను. నన్నైనా మీరు చేర్చుకోరా? ఎట్లాగైనా నన్ను మీరు కార్పొరేషనులోకి పంపించరా? నామిత్రులంతా నాకే సహాయం చేస్తానంటున్నారు. నేను తప్పక గెలుస్తాను. నన్నే మీతరఫు కేండిడేటుగా పెట్టుకొంటే కాంగ్రెసుగౌరవం దక్కుతుంది. మావంటివాళ్లువస్తేనే మీ కాంగ్రెసుకైనా గౌరవం. నాలాగా దిట్టంగా బూకరించేవాడు లేకపోతే కార్పొరేషన్ అంతా నిద్రపోతూ ఉండదా? నావిగ్రహం చూచైనా ప్రతిపక్షులు హడలిపోతారే. ఇంకొకమారు నే నీలోకంలోనైనా ఉంటానో లేదో. నాయనలారా! కార్పొరేషనువాళ్లులా

ఎలక్ట్రిక్ పంకాలు పట్టుకొని నా పితృదేవతలెట్లు త్రొక్కిందుగా వ్రేలాడుతూ ఉన్నారో చూడండి. నేను కార్పొరేషన్ మెంబరుని కాకపోయేసరికి పుణ్యలోకాలు లేవట. పితృలోకంలో వారు సుఖంగానుండకపోయిందట! వారిని చెరవిడిపించుటకైనా నన్ను పంపరా? ఈ మాత్రం పుణ్యం కట్టుకోరా? నన్నొక నాయకుడిని చేయరా? పగరిలో తలవంపు చేస్తారా, బాబూ! కాంగ్రెసుని వెళ్ళి అభిమానంతో పిల్లవాడను మాటవిని నా పంటి వాడిని, ద్రోహిరా జంపారా? ఇది న్యాయమేనా?" అని తన పేరుగూడా బయటపెట్టుకొని మొరపెట్టినది దయ్యము. ఇట్టి అధికారపు కోసవెళ్ళువానికి కాంగ్రెసు పక్షమున నిలుపుట సుతరాం పనికిరాదని కాంగ్రెసువారు నచ్చితే గట్టి చేసకొన్నారు; ససేమిరా అన్నారు. ఇక కాంగ్రెసువారి నాశ్రయించి ఫలము లేదనుకొన్నాడు బాలరాజారావు. ఇక కిక తోడేదిరా అని చింతించినాడు. ఎందుకైనా మంచిదని మెల్లగా తన మిత్రుడు ఉద్యోగి అల్లుని ద్వారా ఉద్యోగినాశ్రయించినాడు. ఆయన పక్షములో చేరినాడు. ఉద్యోగి సగ్గరమాత్రం ఆయన దయ్యము మున్నట్టు చేసేడు. ఆయన నెదురుకొనలేడేమో నని ఆయుద్యోగి ప్రజల కియిష్టుడుగా ఉన్నాడు. కాన ఉద్యోగికి దినకూ సంబంధ మున్నట్టు ఇతరు లెవరితోనూ చెప్పలేదు.

తర్వాత తనకు ఓట్లకొరకు ప్రచారం ప్రారంభించినాడు. "కాంగ్రెసువాళ్లంతా దొంగలు, పిచ్చివాళ్లు, ద్రోహులు, స్వార్థపరులు. అది బ్రాహ్మల పక్షము" అని యేమేమో కాంగ్రెసు వారలను తెగించి బజారునపడి తిట్టి దిగపోయసాగినాడు. తాను చెప్పే మాటలలో యేమైనా సత్యమున్నదా! ప్రజలు విశ్వసిస్తారా? అని సందేహింపలేదు. తెగించినవానికి సముద్రము మోకాలిబంటి అన్నారుకాదా! అబద్ధాల పెండ్లికి నావి వరుస లెందుకు? ఒకనాడు తనకు ఓట్లివ్వని చెప్పుటకు మీటింగు పెట్టినాడు. దానిలో తనశక్తి సామర్థ్యములగూర్చి, కాంగ్రెసువారి అసమర్థతనుగూర్చి ఉపన్యసింప సాగినాడు. తన ఒడ్డూ పొడుగూ చూడమన్నాడు. ధైర్యంగాపోట్లాడుతానన్నాడు. అవసరమైతె కుస్తీపేచీలుగూడా ప్రదర్శిస్తానన్నాడు. ఊరోడ్లు యీలాగా ఉద్ఘాతుగా ఉన్నవే. నేను వచ్చి వీనినిండా పంగాణీపరిపిస్తానన్నాడు. గట్టర్లలోనుంచిమంచిగంధపు వాసనలువిసరిస్తానన్నాడు. వంతెనలువేయిస్తానన్నాడు. ఏమేమో చెప్పుతున్నాడు. ప్రజలుమాత్ర మూరుకోలేదు. "అయ్యా నీవేమి త్యాగంచేసినావు? ఎన్ని మార్లు జైలుకు వెళ్ళినావు? సర్వదా ఖద్దరే కట్టుతున్నావా? నీవు యిప్పుడు తిట్టుతూ ఉన్న కాంగ్రెసు నేయిదివర కెందుకు ఆశ్రయించినావు? ఇది నియమభంగముకాదా? నీతిలేని పనికాదా?" అని ప్రశ్నపరంపరలు కురిపించి నోరు మూయించినారు. "ఈకాలంలో త్యాగమే కొలత బాబ్రయ్యా! వట్టిదే పనికిరావు పోపోవయ్యా" అన్నారు. అంతటితో సభ చాలించి వెళ్ళిపోయినాడు బాలరాజారావు. ఇదంతా దయ్యపుశక్తివల్లనే జరుగుతూ ఉన్నా 'ఆ దయ్యము తన పేరు చెప్పితే ప్రజలు చెదురుతారేమో' నని తన పేరు చెప్పుకోలేదు. ఆ దయ్యము తన స్నేహితులయొద్దకు రాజారావును తీసికొనిపోయి అక్కడమాత్రం తన పేరు చెప్పి రాజారావుద్వారా తనకు ఓట్లు పిండప్రదానం చేయమని దైన్యంగా చెప్పుకొన్నది. ఆ పెద్దమనుష్యులకుగూడా భయంవేసినది. అప్పటికాకేదో ఎట్లాగైనా తప్పించుకొనుటకు తలలూగుర చేసినారు. నా రీవిషయము తమతమ మిత్రులతో వింతగా చెప్పినారు. ఆనోట ఆనోట యీవార్త ప్రజలలో ప్రాకినది. 'దయ్యము ఓటుకోసం తిరుగుతూ ఉన్నదట. అది రాజారావును పూని ప్రతివారిని వచ్చి ఓటివ్వుని అడుగుతుందట.' అని గుసగుసలు బయలుదేరినవి. రాజారావునుచూస్తే ప్రతివాడూ భయపడేవాడు. ఏదో వంకతో మొగం తప్పించేవాడు. రాజారావుముపలకరిస్తే ఏమికొంపముణుగుతుందోఅనిభయమే. స్నేహితులుగూడా రావడంమానినారు. పరివారమంతా పలుచబడినది. ఇద్దరువస్తూఉండేవారు. వారు యిదివరకు కొంతకాలం కాంగ్రెసులో పనిచేసినవారు లెండి. ఇట్టి భయాలన్నిటికీ గడితేరినారు.

ఎలెక్షన్ రోజు రానే వచ్చినది. ఉదయం 9 గంటలకు ఎన్నిక జరుగనున్నది. ఆ ఉదయాన్నే బాల రాజారావు లేచినాడు; క్షౌరము చేయించుకొనవలెననుకొన్నాడు. మంగలిని పిలువమనుట కెవరూ లేదు. తానే బయలుదేరి వీథిలోకి వెళ్ళి అటూ యిటూ చూచి

నాడు. ఇంటిప్రక్క అరుగుమీద అయ్యంగారు పని చేయించుకొనుచుండగా చూచినాడు. ఆ మంగలిని పని చేయుటకు రమ్మని పిలుచుటకు దగ్గరకు పోయినాడు. "మంగలీ! పనిచేయుటకు రా," అని పిలువబోయి "మంగలీ! ఓటేయవా?" అన్నాడు. ఆమాట చెవిన బడగానే మంగలి "వచ్చాను బాబో! ఓట్లసయ్యాం" అని కెవ్వున కేకపెట్టి రోడ్డుమీదకు దుమికి పరుగెత్త సాగినాడు. ఆ అదరిపాటులో కత్తి తెగిలి అయ్యంగారి ముక్కు మొరికిపడినది. "అహాఅహా. ఓట్లపిశాచి నంబ మూకు సాపదే" అని అరచుచు అయ్యంగారు వీధిలో వీరంగ మేయుచుండిరి. అయ్యంగారి అకాండ తాండవం చూచి పాలుయిస్తూఉన్న ఆవు బెదరి చిందులు త్రొక్కుచుండెను. దాని కాళ్లకి కట్టిన గడ్డి మూడ గలగలలాడినకొలదీ ఆవు మరింత బెదరి పాలు తీయు వానిని పెటిల్లున తన్నినది. పాలొలికిపోయినవి. పాలవాడి మోకాలు తొలగినది "ఓట్లసయ్యాం నా మోకాలు విరిచిందె సామీ!" అని వాడు గొల్లున యేడ్వ సాగెను. మంగలి పరిగెత్తుకొని పోవుచుండగా మొగము నిండా పసుపు పూసుకొని స్నానానికి పోవుచున్న మళయాళస్త్రీ చేతిలోని బిందెకు వాడితల పెటిల్లున తగిలినది. "ఓ దేవుడా! ఓట్లసయ్యాం నావెంటబడి నాతల పగలగొట్టిన" దని అరచి మరింత వేగముగా పరుగెత్తినాడు. ఆబిందె జారి మళయాళస్త్రీ కాలిమీద పడినది. ఆమె చిటికినవ్రేలు చితికినది. ఆ రిమ్మలో ఏమీ తెలియక బిందె విసరివేసి జుట్టుముడి వీడగా చిందులు వేయుచుండెను. బిందె ప్రక్కనున్న ముసలమ్మ మూపు మీద పడినది. "ఆమె ఓట్లసయ్యాం నామూపు విరిచిన" దని మొత్తుకొనుచుండెను. మళయాళస్త్రీ చిందులు చూచి ఒక గొల్లవాడామెకు శివశక్తి పూనిన దనుకొని పంబలజోళ్లు వాయించుచు వారపోసి, ధూపమువేసి శివమెత్తి కేకలువేయుచూ "తల్లీ! శాంతించు, శాంతించు" అని అట్టహాసం చేసినాడు. ఆమె యేగణాచారియో నని జనము చుట్టూమూగినారు. ఇంతలో ఆమె తిమ్మిరి అణిగినది. "శాంతింపు చట్టుబండలుగానూ ఓట్లసయ్యాం నా వ్రేలుకొరికి"నదని వెక్కి వెక్కి ఏడ్చుచుండెను. ఆమాట వినగానే "చచ్చితిమి బాబో! దయ్యము దయ్యా" మని అరచుచూ ఎక్కడివారక్కడ పారిపోయిరి. రాజారావును ఓట్లసయ్యాం పట్టినదని యీవిధంగా అందరకూ తెలిసిపోయినది. అతని పేరుచెప్పితే హడలిపోతున్నారు. బాలరాజారావు "నీగంధరగోళమంతా చూచి నా గ్రహచార మిట్లావచ్చినదే" అని విచారపడినాడు. తన స్నేహితులైనా తనకు సహాయం చేయరా అని ఒక్కమారు కారులో వారందరియిండ్లకు తిరిగినాడు. "వర్యానికి నీకు ఓటిచ్చి లద్దినంతెమ్ము కొనేనా బ్రతుకుటారా? నీ కిపిచ్చి మొందుకు పో పొమ్మని నిర్మొగమాటంగా తిట్లు పెట్టినారుకొందరు. కొందరు "చూతాములె" మన్నారు. కాని బాలరాజారావుకు ఆశ తీరలేదు. పోలింగుస్టేషను దగ్గర నిల్చబడి తాను తన శక్తిసామర్థ్యములను గురించి ఉపన్యసిస్తే ఓట్లన్నీ గల్లున తనకే రాలుతావని పిచ్చినమ్మకం.

మిత్రులతో పోలింగు స్టేషనుకు పోయినాడు. తాను, తనతో ఉన్న మిత్రులు తమ శక్తిసామర్థ్యములను గురించి దీర్ఘోపన్యాస మిచ్చినారు. ఓటర్లను దీనంగా యాచించినారు. కాంగ్రెసువారి లాలనన్నీ ముక్కముక్కలుగా ఖండించినారు. వాటికిన్నీ జవాబు చెప్పువాడులేక బుర్రలో సరుకు సట్టిపోయినది. "వర్యానికి నీకు ఓటేమిటి? ఇందరిని ముక్కలుకొరికినావు, కాళ్లువిరిచినావు, మూపులు విరిచినావు, ఊరంతా అల్లకల్లోలం చేసినావు. నిన్నే కార్పొరేషనులోకి పంపితే మమ్ములను పీక్కొని తినవా?" అని ఓటర్లు తిరుగబడి కాంగ్రెసు అభ్యర్థికే ఓట్లిచ్చినారు. ఓటీయకపోతే పట్టి పీకుకొని తింటుందేమోనని భయపడి కొద్దిమంది మాత్రం బాలరాజారావుకు ఓట్లిచ్చినారు. తెల్లవారి బాలెట్పెట్టె తెరచినారు. ఓట్లు లెక్కించినారు. రాజారావుకు 40 ఓట్లు; 400 ఓట్లు కాంగ్రెసు అభ్యర్థికి వచ్చినవి. కాంగ్రెసుఅభ్యర్థియే జయించినాడని ప్రకటించబడినది.

రాజారావుగుండె బండబారినది. దేహముకంపించినది. అట్టె పావుగంట ఆలోచించినాడు. "నాకొక ఓటియ్యవా?" అని పెద్ద కేకవేసినాడు. అప్పటినుండి దొరటోపీ పుచ్చుకొని ప్రతివారి యొద్దకు పోయి "నాకొక ఓటియ్యవా" అని ఊపిరితిరుగకుండా అడుగుతాడు. ఇట్లా ఊరంతా తిరుగుచున్నాడు. వానిని జూచి ఓట్లసయ్యాము పట్టిఉన్నదని ప్రజలంతా విరుగ త్రొక్కుకొంటూఉండేవారు. కొందరతనికి పిచ్చెక్కినదన్నారు. పిచ్చాసుపత్రికి పంపినారు.

ఒకనాడు డాక్టరు ఆఫీసుగదిలో ప్రవేశించినాడు. డాక్టరు కుర్చీలో కూర్చున్నాడు. బల్లమీదనున్న సిరాబుడ్డి తీసి 'యిదిగో నా కిరీటం' అని నెత్తిన పెట్టుకొన్నాడు. ఆ సిరా ఒంటికి నెత్తిన కారినది. "బలే నాకు పన్నీరుతో అభిషేకం చేస్తున్నారా దేవతలూ! నే నిప్పుడీ ప్రపంచానికంతా రాజుగా ఎన్నుకోబడ్డాను. మీరంతా నా నౌకర్లు. నేను చెప్పినట్టు మీరంతా వినుకోవాలి. నాకు ఓట్లీయని వాళ్లు అందరూ దేశద్రోహులే. వాండ్లని నరకండి, నరికివేయండి, నుజ్జు నుజ్జు చేయండి. అందరూ నన్ను పిచ్చివాడంటారు. అయితే నా పిచ్చి నాకు కనపడదేం? కాదు; వాళ్లే పిచ్చివాళ్లు. కాంగ్రెసువాళ్లే అసలు పిచ్చివాళ్లు. వాళ్లకు స్వరాజ్యం యిస్తానిస్తానూ? నేనేగా యిప్పుడు రాజుని. రాజేమిటి! మంత్రి, సేనాపతి, కోశాధిపతి, అంతా నేనే. నా యిష్టమే యిష్టం. అదే శాసనం. కాదనేవాడెవడు? కాంగ్రెసువాళ్లని నల్లనీళ్లమీద పెట్టిస్తా. జైళ్లలో వేయించి కూడు లేకుండా మాడుస్తూ కొరడాలతో కొట్టిస్తా. వాళ్ల నసలు నా రాజ్యంలో — రాజ్యంలో ఏమిటి? యీలోకంలోనే ఉండనీయను. ఉప్పు పాత్రల్లో ఊరవేయిస్తా. అసలు యిదంతా బ్రాహ్మల తంత్రం. వాళ్ల విభూతిపెండికట్లు చూస్తే నా ఒళ్లు మండుతుంది. వాటిమీద తారు పూయించాలి. బ్రాహ్మలకందరికీ తలపన్ను వేయండి; నా ఉత్తర్వు అయినది. వాళ్ల జంధ్యాలతో నా గుర్రాలకు త్రాళ్లు పేనించండి. వాళ్లు నా దేశంలో ఎందుకు ఉండాలి? పొమ్మనండి; పొమ్మనండి; ఇది వాళ్ల తాత సొమ్మా? సంస్కృతం వాళ్ల చదువు; అది ఎవరూ చదువకూడదు. ఆపుస్తకాలన్నీ తగలపెట్టాలి. అని నా ఆజ్ఞ. ఓ.యీ నౌకర్లూ, వింటున్నారా? జాగ్రత్త, ఈగుళ్లుగోపురాలన్నీ వాళ్లవి. అవన్నీ పడగొట్టండి. ఈరోడ్లు, కాల్వలు, ఆనకట్టలు, ఆస్పత్రులు వాళ్లకోసమే కట్టుకొన్నారు. అన్నీ ధ్వంసం చేయండి. ధ్వంసం చేయరేం" అని పేపరువెయిట్లు సిరాబుడ్లు కర్రా గాజు సామానులన్నీ పగలగొట్టుచుండెను. ఏమేమో వాగుచుండెను. ఎవరు అడ్డుపోయినా అగనట్లులేదు. డాక్టరుగూడ వచ్చినాడు. బయటికి రమ్మన్నాడు. "డాక్టర్! నేను రాజును; నాకు సలాంచెయ్యవేం? ఇదిగో ఆశిలువుకుడెబ్బ తగిలింది. పాప మేడుస్తూ ఉన్నది. దానికి కట్టుకట్టు" అని అద్దాల బీర్వాను గురిచూచి ఒక్క గ్రుద్దు గ్రుద్దినాడు. గాజుపెంకులు గ్రుచ్చుకొని చేతికి రక్తము కారుచుండినది. డాక్టరు మంచిమాటలతో మెల్లగా వానిదగ్గరకు చేరి గట్టిగా పట్టుకొని చేతికి కట్టుకట్టి వానిని ఒకగదిలో పడవేసినాడు.

ఆరోజు రాత్రి అక్కడనుండి ఎట్లాగో తప్పించుకొన్నాడు రాజారావు. అందరూ నిద్రపోయేవేళ యగుటవల్ల యేమీ గోలజరుగలేదు. మెల్లగా పార్థసారథి గుడియొద్దకు చేరినాడు. కోనేటియొడ్డున పండుకొని వాగివాగి సొక్కి నిద్రపోయినాడు. తెల తెలవారుచుండగా పార్థసారథిఆలయములో మంగళ వాద్యములు మ్రోయుచుండెను. అది తన విజయ ధ్వానము లనుకొన్నాడు. రాజారావు చప్పున లేచి కూర్చున్నాడు. ముందుకు పారజూచినాడు. కోనేటిలో కనుపడుచున్న తన పాపను చూచినాడు. "నేను గెల్చినాను కాదా? ఇక నేను కార్పొరేషన్ మెంబరునేగా?" అని ఆ పాప నడిగినాడు. "పేం మాట్లాడవే" మన్నాడు. అది పలుకలేదని కోపము వచ్చినది. ఎగిరి దానినొక్క తన్ను తన్నినాడు. ఆ తన్నుతో తానే తల్లక్రిందైనాడు.

ఇహాలోకం

మిత్రహితోపదేశము

మంగిపూడి వేంకటశర్మ గారు

చదువుల్ నేరిచినావు పండితులలో సత్కీర్తి గన్నావు సం
పదలన్ గూరిచినావు గొప్పపదవుల్ మాకెల్ల జేకూర్చినా
వదిరా వారవధూటిమందిరము బాయన్‌జాల వేమందురా
చదువుల్ నేర్చిన లాభమా యిదివయస్యా, పండితగ్రామణీ!

మ. చదువుల్ నేర్చిన బుద్ధిమంతు లిటు నీచాచారలోలాత్ములై
మదికిన్ దోచినలీల వర్తిలినచో మౌఢ్యంబునన్ బామరుల్
సదసజ్జ్ఞాన వివేకశూన్యమతులై స్వచ్ఛందసంచారులై
తుదముట్టింపరె నీతిగౌరవము నెందున్ బండితగ్రామణీ!

మ. చదువుల్ సంధ్యలులేని పామరులె దుస్సాంగత్యము ల్లేక దు
ష్పథముల్ ద్రొక్కక తల్లిదండ్రులకు హర్షంబొప్ప వర్తింపగా
చదువుల్ సంధ్యలు నేర్చి పాడయిన నీచందం బెదన్ రోసి యీ
చదువుల్ నింద్యములంచు వీడరె వయస్యా, ధీమణీగ్రామణీ!

చ. చదివినవానికంటె మరి చాకలి మేలనుమాట నిక్కమై
నదిగదరన్న, నీమొదల నన్నియెరింగి యధోగతిన్ బడన్
మది యెటులొప్పె నీకుఁ గొరమాలిన వారవధూపిశాచి యే
విధమున దాపరించె నిటు వెంగలివైతి వయో సుధీమణీ!

మ. నిను మించన్‌గల బుద్ధిశాలిగలడా నీవిట్లు మోహాంపువా
హినిలోనంబడి కొట్టుకొందు విక నిన్నేమందురా మందు రా
చినదేమోగద మాయలాడి ధనరాజీవాక్షి యీ ఁంత మొం
తని సైరింతు హరింతు నేగతిని మిత్రా, ధీమణీగ్రామణీ!

చ. కులసతి నేడిపించు టిది కూడదు చిల్కలకొల్కికంటి నీ
రొలికిన యింటియందు సిరి యుండగనొల్లదటంచు నీదృశుల్
పలుకుదు రట్టి నానుడిన పాటియొనర్పక మింపగీడవై
వెలయుచు నాలి నిట్లుసురువెట్టుట మేలగునే సుధీనిధీ!

‘గరిబేద్’ యనుచు ముసలివాడు అటునిటు చూచెను.....అందరూ నేలపై చదికిలబడిరి.

అవి యుద్ధపురోజులు

చింతలపాటి వెంకట (శ్రీ)రాములు, బి. ఎ., యల్. టి.

అవి యుద్ధపురోజులు. యెక్కడలేనిజనము నశింపు. ఒకప్రక్కను యుద్ధము; అది ఆగిందోలేదో కాటకం. యుద్ధముమనము ప్రత్యక్షంగా చూళ్లేదుగాని సీమసరుకులధరలు మండిపోయినాయి. ఆరురూపాయలు, యేడురూపాయాలు అమ్మిన 1702 మల్లు, తాను యిరవై, యిరవైరెండు అమ్మింది. పెట్టెలనిండా గుడ్డలుంచుకుంటూ, అయిదేసిజోళ్లు, ఆరేసిజోళ్లు, మల్లులు, డజనుకు తక్కువలేకుండా ట్విల్లు షర్టులు వుండేవాళ్లకుకూడా యేజోటితోనో సరిపుచ్చుకోవలసి వచ్చినది. పూటకు మూడు చీరెలువిడిచే పువ్వుబోణులు యేమూడింటితోనో కాలక్షేపముచేసిన పాపిష్ఠికాలమది. మగవాడు యెంత గుడ్డతోనైనా మానుషము కాపాడుకుంటాడుగాని స్త్రీలు సిగ్గు దాచుకోవలెనంటే కనీసం ఆరుమూళ్లగుడ్డయినా కావాలె. ఆరోజుల్లో పాటకజనంలో ఆడవాళ్లను చూడలేక సిగ్గయ్యేది. జనము మానుషానికి మగ్గిపోయినారు. ఆకాటకంమాటలు తలుచుకుంటే గర్భనిర్భేద మవుతుంది. శ్రీమంతుల మనుకునేవాళ్లు డబ్బుకు కిటకిటలాడారు. బీదవాళ్లు అంభోఅని అడలిపోయినారు. మధ్యరకం పడ్డపాట్లేనా! అసలే మంచి రోజుల్లోనే ఒక్కపూటకైనా కడుపునిండా గంజితాగడానికి నోచుకోక, చావుకు మొగము వాచి, ఆరుకోట్లమంది అల్లాడేదేశము. ఇట్లాంటిపాడుకాలములో వాళ్లమాటయేమిటి? ఏనుగులవంటివాళ్లు పీనుగులైపోయినారు. ఆలికి మొగుడులేదు; తల్లికి పిల్లలేదు; ఒక్కపూట కడుపునిండా భోజనంబెట్టి కట్టుకొనుట కొక

కోకయిచ్చిన, కడుపారగని చేతులార నైదేండ్లు ఆరేండ్లు పెంచిన ముద్దుబిడ్డలను కడుపుతీపు కడకుత్రోసి పరులపాల్చేసిన తల్లులను ప్రత్యక్షముగా యెరుగుదుము. ఇట్టిస్థితిలో కంట్రోలు పద్ధతి యేర్పాటు చేసి ప్రభుత్వము వారు కొంత సహాయపడ్డారు. దానివల్ల ప్రజలకు ధాన్యము దొరకడమునకు సౌకర్యము యేర్పడ్డది. ఉద్యోగస్థులకు సంపాదించు కోటానికి మార్గము కనపడ్డది. యెన్ని వసతులు చేసినా డబ్బు మెదులుతుంటే గాదూ! కలవాళ్లగా వెలు తీసేసరికి బీదవాళ్లు ప్రాంపరి పోతుంది. 'ఎల్లకాలము యిలా వుండబోదు. కరువుపోయి కాలము కాగానే, రెక్కల కష్టముమీద మీఋణము తీర్చుకుంటాము బాబయ్యా' అంటె నమ్మి యిచ్చువాడెవ్వడు? దోపిళ్లు జరిగినవని, జరుగనున్నవని పోలీసు ఠాణాలకు ఒకటే రిపోర్టు.

వడ్డెర వెంకడిది మంచి మర్యాదగల కుటుంబము. వాడితాత మూర్తిగాడి కాలములో వాళ్లకు రెండువందల యెకరం మెరక వుండేది. అయిదు గాండ్ల యెద్దులు, ఒకవంద పశువు, ఒకవెయ్యి జీవం (మేకలు, గొర్లు); యింటిముందర పాతరలు, పాడిగొడ్లు, యింట్లో పసిపిల్లలు, పాడికుండలు. వెంకడితండ్రులు ఆరుగురు అన్నదమ్ములు. వెంకడి తండ్రికి నలుగురు. వెంకడి పెళ్లాము కంటూ పెంచుతూ వున్నది. దుర్యోధనసంపత్తి; కుటుంబము భారమైనది. భాగాలు యెక్కువైనాయి. అతివృష్టి అనావృష్టి పంటలు తిన్నగా పండటం లేదు. పశువులజాడ్యాలు ప్రబలినాయి. కాని కాలములు దాపరించాయి. సంసారము ఋణముల పాలయింది. అప్పు ఆస్తికి మించిపోయింది. బాకీదార్లు గాయకుంటారా? అప్పులవాళ్లకు అంతా కట్టిపెట్టి ఆ గ్రామంలోనే కాపురం చేయడమా! పగాలమ్మిన వీథినే పుల్లలమ్మడమా! ఆహాహా! రోజులమహిమ వెంకడిక హనుమంతుపాలెంలో వుండలేకపోయినాడు. నలుగురిలో తలయెత్తుకోని తిరుగడం యెలాగా? యెన్ని తరాలనుండి తమపూర్వులు అక్కడ కాపరం చేశారో, యే యింట్లో తాము, పిల్లలు యింత కాలము సుఖముగా నుండిరో, ఆయిండ్లు, స్థలాలు అప్పులాక్రంద వప్పగించి, ఒకనాటి తెల్లవారుజామున బయలుదేరి, వెంకడు పెళ్లాము పిల్లలతో బండీపాలెము ప్రవేశించాడు.

యుద్ధము జయప్రదముగా ముగిసిందన్నారు. విన్ననును— చేశారు. సంధి షరతులు బంధించారు. ఉత్సవాలు సాగించారు. కాని మన వెంకడి సంతోషము? ఒకపక్కని క్షామదేవత బలులుగోరుతున్నది. ఒకపక్క యిన్ఫ్లుయెంజా పీల్చి పిప్పిచేస్తున్నది.

కాలవిక్రాంతుల తల దాచుకోవలెనని వెంకడు బండిపాలెము వచ్చాడేకాని వానికి జీవనోపాధి? యేమిపాళ్లు? రేగి కాయకొంపలు! అయిదు మానికల జొన్నబియ్యము వుడకపోస్తే అందరికి అంతంత మాత్రముగా సరిపోయ్యే యిల్లు. వెంకడు యేమి చేస్తాడు? కొడుకులు యెదిగి చేతికివచ్చారు. కూలి నాలి చేసుకుందామంటే పిలిచేదిక్కు కనపడదు. మడతకుడుములు దిని, కడుపులోకి కాళ్లు ముడు

చుక్కోని పడుకోవడం వెంకడు వాడిపిల్లలు యింతవరకు యెరగరు. వెంకడిపెళ్లాము అచ్చికి కుచేలుని భార్య వామాక్షికి వచ్చిన పాట్లు వచ్చాయి. పిల్లలగోడు చూడలేకపోయినాడు వెంకడు. కొడుకులు తాను కష్టము చేసుకొని జీవనం చేతామంటే మార్గం కనబడలేదు. యెక్కడో మునగాలపరగణాలో కరువుపనులు ప్రభుత్వమువారు ప్రారంభించారు అన్నారు. యెక్కడి కెక్కడ? అలాంటి పనులు యెంత కొనసాగించినా తీరదు గోడు. యిక వెంకడు వాడి కొడుకులు దారిదోపుడుగాండ్రగా మారవలసినదే! బందిపోటుదొంగలుగా ప్రబలవలసినదే! కన్నపుకత్తి కరమునందు ధరించవలసినదే!

మనకు తలనొప్పులు, మన ప్రభుత్వమునకు ఇబ్బందులు తప్పకుండా, దయామయులు మన దేశీయుల గొందరిని నేరములు చేయుజాతుల (Criminal Tribes) క్రిందజారవేసి, క్రైస్తవ మతసంఘాలకు వప్పగించారు. వెంకడు వడ్డెర కులములోనే పుట్టాడుగాని తరతరములనుండి వ్యవసాయము చేసుకొని మర్యాదగా కాలక్షేపము చేసినవాడు. ఆ నేరములు చేయు నేర్పు, ఆ కన్నములవేయు కౌశల్యము, ఆ మొదల లోవి తెంచుకునే మెలుకువ, గొంతులుగోయు క్రౌర్యం యీ వాడున యెట్లలవడుతాయి?

బండిపాలెము కురవలో (కొండకనుమ) బందిపోటుమూక వున్నదన్నారు. యెవరో పెండ్లివాండ్లకు తగిలారనుకున్నారు. పోలీసు స్టేషనుకు రిపోర్టు రానేవచ్చాయి. ఒకబ్రాహ్మణుడు అవతలివూళ్లో సత్యనారాయణ వ్రతముచేయించి వస్తూ విఘ్నేశ్వరపూజ మంటపారాధన బియ్యము, దక్షిణలు, స్వామి వారి ప్రసాదము మూటగట్టుకున్న గావంచా (కొల్లాయి) దార్లోబెట్టి, లఘుశంకానివృత్తి చేసికొని తరువాత దిగుడుబావి రెండువందల మెట్లుదిగి, పాదప్రక్షాళనానంతరం, ఆచమనం చేసి, తిరిగి పైకివచ్చి చూచుకుంటే ప్రాణప్రదమైన గావంచా పొడగానరాకుండాపోయింది. బ్రాహ్మడు కుప్పవలె కూలిపోయినాడు. సర్కిల్ యినస్పెక్టరుగారు బ్రాహ్మణప్రభువు. శాస్త్రుల్లు వారికి వార్షికంగూడా వున్నది. వెళ్లి చెవిని వేయనేవేశాడు.

వెంటనే సబ్‌యినస్పెక్టరు నాయుడుగారు, పదమంది పోలీసులు చుట్టుప్రక్కల గ్రామాదులు యెరుకలయానాదిజనము, అట్టహాసముగా వెళ్లి స్వారిమీదబడ్డారు. ఎలాగో తప్పకోవలె గ్రామస్థులు; అందుకని సక్రమముగా వేటపోతులు, కోళ్లు, సారాబుడ్లు మొక్కుబళ్లు (నైవేద్యం) చెల్లిన తరువాత, కొన్నివాండ్లు-వడ్డెరకులము-నిరాధారులు-యేనుగులవంటివాళ్లు! బాగున్నది- వెంకణ్ణీ వాడికొడుకుల నిద్దరిని వాడి అల్లుణ్ణి పట్టమన్నారు. తహసీల్‌దారు-మేజస్ట్రేటు (ఒకటే వ్యక్తి) కేసు సెషన్సుకు కమిట్ చేశాడు.

విచారణలో హనుమంతుపాలెం, సోమేశ్వరపురం గ్రామోద్యోగస్థులు, మోతుబరి రైతులు, సర్కారుకు యిజా కంటాక్టు కట్టే షాహుకార్లు, వెళ్లారు, సాక్ష్యాలు చెప్పారు వెంకడి తరఫున; మర్యాదస్థుడన్నారు. మొన్న

టివరకు పెద్దరైతన్నారు. జడ్జీగారికి అవన్ని అక్కరలేదు. వాళ్లది వడ్డెరకులం. మనుష్యులు మాగధమహిషముల లాగున్నారు. వీళ్లను విడిచిపెడితే అందరికి అలుసు అవుతుంది. అల్లరి మూకలకు హడలుపుట్టదు అన్నారు. ఆరేసి సంవత్సరములు వేశారు. వెంకడికి వెంకట్రాయుడుగారిని శామ్యూలుగారిని బెట్టుకోవడానికి శక్తి లేకపోయింది.

యీ కేసు వచ్చినప్పటినుంచి వెంకడు ప్రజలలో లేడు. వయసులో వెంకడు చెవికి జంపు, మెళ్లో వెండివెళ్లల మొలతాడు, శేరుశేరు వెండిమురుగులు చేతులకు బెట్టుకోని, కట్టమీద వెళ్లుతుంటే కాలితగరపు కుచ్చుంజోడు కిర్రు చెవ్లోకి వినవస్తుండేది. ఏమైన దాసామంతము? రోజులమహిమ! కొయ్యయిపోయినాడు. వానిదృష్టికి ఆవిచారణస్థలము, అందలి విచారణకర్త, ఆపటివాదులు, మరియితరులూ యెవ్వరూ కనిపించడం లేదు.

కోర్టును న్యాయస్థలములనటం, జడ్జిలను న్యాయమూర్తులనటం. మీదు మిక్కిలి ప్లీడర్లను న్యాయవాదులనడం-ఆస్థలములకు ఆవ్యక్తులకు అపచారం చెయ్యడం-వృత్తిని మూలచ్ఛేదముచేయడం. నిజానికి యింగ్లీషుముక్కలే బాగున్నవి. వానిలో యీన్యాయం అన్యాయం గొడవ లేనేలేదు.

అందుకనే "జడ్జీగారు ధర్మప్రభువులు జాలిగుండె చెప్పకో" అని పక్కవాళ్లన్నప్పుడుగాని 'నిన్నెందుకు కఠినముగా శిక్షించగూడ'దని శ్రీవారు గద్దించినప్పుడుగాని వెంకడు దారువు వలె నిలవబడ్డాడు. వానిధ్యానంతా యెక్కడనో పన్నెండామడ దూరాన చుట్టు గుడిసెలో వున్న వాడి ముసలిదానిమీద పిల్లలమీద వున్నది. కడగొట్టుపిల్ల గుడివి. మూడోయేడు ముండకు. తండ్రి మాలిమి. బుజము దిగేదిగాదు. వాండ్లకు దిక్కెవరు? ఆమాట తలపుకు వచ్చినప్పుడు వెంకడు నీరయిపోయినాడు. 'యేజన్మలో తండ్రికి పిల్లలను యెడబాపానో!'

భగవంతునికి దయాదాక్షిణ్యములు గొడవ వున్నదా? వానిసృష్టిలో చిన్నజంతువును పెద్దజంతువు; వాటినన్నింటినిగాకుండా మనుష్యులు ఒకరినొకరు పీక్కుతినడం గనపడుతుంది. అందుకనే మన వేదాంతులలో పైమెట్టెక్కినవారు యీశ్వరుణ్ణి నిర్గుణుడన్నారు. మరి యీచిత్రక్షోభంతా యెందుకు? యీ నాటకానికి చముకుఖుప్పు యెవరిది? కాలచక్రము మట్టుకు విసుగు విరామము లేకుండా గిరగిర తిరిగిపోతున్నది. అదృష్టవంతులు ఆ చక్రనేమిపై నిలుచబడి సర్కస్‌లో ఫీటు చేసి సట్టుగా కేరింతలు గొట్టుచున్నారు. అదృష్టహీనులు అధోభాగమునబడి వ్యసనాలపాలగుచున్నారు. ఆయానందమునకు యీవనటకు యోగ్యతాయోగ్యతలు కారణములుగా గనపడవు. యిక కర్మము-ప్రారబ్ధము- పూర్వజన్మసంచితం-దీనికి మొదలూ తుదా యేమిటి? పరమావధి యేదో-సారూప్యమో, సాయుజ్యమో, యేమేమో- చెప్పేవాళ్లకు కొంత తేలికేగాని, పునాదిలోనే వున్నది బాధంతా. ప్రారంభం యెక్కడ? విత్తు ముందా చెట్టు

ముందా? సరియైన సమాధానం చెప్పాలంటే చావు దగ్గరకు వస్తుంది.

డబ్బయి రెండు నెలలూ యెలాగో గడిచి పోయినాయి. దానికేమిటి? యుగములు గడిచి పోయినయి. కష్టములు కలకాలము మండవు. ఆపదలు కాపరాలు చెయ్యవు. అమావాస్య నాడు కటిక చీకటి; పౌర్ణమినాడు పండు వెన్నెల. వెంకడు, వాడి కొడుకులు, అల్లుడు విడుదల అయినారు-పాపము యీ ఆరు సంవత్సరములలో అంతా ఒకచోట వుండి ఒకరి కొకరు ధైర్యము చెప్పుకు నేందుకైనా లేకుండా దేశానికొకరై పోయియుండిరి.

కాలుచేతులనుండి సంకెళ్లు పడిపోవడంతోటే వెంకడి హృదయములో నిక నిస్పృహ, నిరాశయను పెనుభూతములకు చోటు లేదు. ఒక్కసారిగ జాలి, అనురాగము వాని శూన్య హృదయమును జొచ్చి నిండి వెల్లి విరియబారెను. వెంకడు అట్టె పెళ్లాముపిల్లల దలచుకొని అడుగు వేయలేకపోయినాడు. గురివి, తన ముద్దులగురివి. వకాలమూట, మూడేళ్లదాన్ని విధిలేక విడిచిపెట్టిపోయినాడు.

అచ్చి, పిల్లలు యిప్పుడు బండిపాలెము లో లేరు. జగ్గయ్యపేటనుండి కృష్ణాతీరమున నున్న వేదాద్రిక్షేత్రమునకు రోడ్డువేయడం కరువుపనులలో ఒకటి. తాను, కూతురూ చెరి రెండణాలు తెచ్చుకొని కరువు గడుపుతూ, అమాసాలు పున్నాలు లెక్కపెట్టుకుంటూ, అమ్మవారికి వెర్రి మొక్కులు మొక్కుతూ వున్నారు. యింతలో కాటకం పోయింది. కాలమయింది. కోతవేత, కూలినాలి దొరుకు తున్నది. నవాబుపేటలో బతుకుతున్నారు.

కాముడిపున్నమి ముందు ఒకనాడు వుదయం గ్రామప్రొద్దెక్కింది. అచ్చి గంజి దాగి కాళ్లకు పసుపురాచుకొని, మొగాన డబ్బు వెడల్పున కుంకుమబొట్టుపెట్టుకొని మెడకుముంజేతులకుగంధముబూసుకొని-అచ్చి కాపరానికి వచ్చింది మొదలు దరిద్రములోనైనా యివి యెన్నడూ మానియెరుగదు- గుడ్డ, కొడవలి తీసికొని గుమ్మములోకి వచ్చింది. కరణముగారికి దినం గడ్డిమూటవేస్తే నెలకు రెండురూపాయీలు యిస్తారు. ఒకముసలివాడు యేమో పెదాక్కుంటూ ముందు, వెనుక తలవంచుకొని ముగ్గురుపడుచు వాళ్లు మొత్తలోకివచ్చి నిలువబడ్డారు. అట్టేచూచి ముసలివాడు గద్గద స్వరముతో నేమోగొణిగికొన్నాడు. అచ్చి వచ్చిన వాళ్లనుచూస్తూ నిలువబడి పోయింది. గుడ్డ, కొడవలి తమంతటజారి పడిపోయినవి. కన్నుల వెంట నీరు కాల్వలు గట్టుచుండెను. యింతలో కొడుకులు తల్లిదగ్గరకు వచ్చిరి. 'గురివేదీ'యనుచుముసలివాడు అటునిటుచూచెను. అచ్చిగుండె వ్రక్కలయిపోయెను. అందరూ నేలపై చదికిలబడిరి. తండ్రి బెంగతో, తిన్నగా కారం మెతుకులైనా, ఒక్కొక్కనాడుగంజిగుటకైనా, లేకపోవడంతో గుమ్మటమువలెనున్న గురివి చిక్కిశల్యమయి యెన్నడో దాటిపోయింది కష్టసుఖాలు యెరక్కుండా. ముసలివాడు తనలోతాను గొణుక్కుంటాడు. తల ఆడిస్తాడప్పుడప్పుడు. కూతురు దగ్గరవచ్చి కూర్చున్నది. ఒకపాటికి ప్రజల ధోరణిలోకి వచ్చాడు.

కళ్లచూసుకునే రోజులు వస్తున్నవిగదా యని బానలో దాచుకున్న కూలిగింజలు దీసి దంచి పుడకవేసి అమ్మవారికి పసుపుకుంకుమ నైవేద్యము బెట్టి, అందరు ఒక్కమారుగా సానికలలో బెట్టకొని కష్టసుఖాలు చెప్పుకొంటూ అన్నాలుదిన్నారు. కమ్మవారి కాంతమ్మగారు ముంతెడు చిక్కనిమజ్జిగ, కొట్టిన వుల్లిపాయ వేసినూరిన గోంగూర పచ్చడి పెట్టింది. వెంకడుమటుకు ఎక్కువగా తేసుకున్నాడు. గుడిసేది, వానిపాస్తిలో నూచునేది? కులపువాళ్లు వచ్చారు, ఇరుగుపొరుగు వచ్చారు. వెంకణ్ణిఓదార్చడానికి.

ఆనాటి మొదలు ప్రతిరాత్రి బీటు పోలీసు రావడం కేకవెయ్యడం. వెంకడు 'హాజరయ్యా' అనడం; గ్రుడ్లనీళ్లు గ్రుక్కుకోవడం. కొడుకులు రెక్కలమీద జీవనం చేస్తున్నారు. పెండిండ్లు అయినాయి. ఒకజత దున్నపోతులను సంపాదించుకున్నారు. బ్రాహ్మలు ఇనాములు మక్తాలకు తీసికొని వ్యవసాయం చేస్తున్నారు. వెంకడికి, అచ్చికి కష్టాలు గడిచిపోయినవి. కాని వెంకడికి మాత్రము నాచ నిద్యాను దూరమున్నా, రోసకాయ తినకున్నా, గుడిపిస్తాకము రాకమానదు. ఉత్తరియ్యాము (పైబట్ట) చెంగుతో కన్నీళ్లు దుడుచుకోకమానడు.

సంప్రార్థము

ప్రతీక్ష

"విద్యార్థి"

శ్రవణములఁ జేరవచ్చు నీ శ్రావ్యలోక
మోహకర వేణునిక్వణముగ్ధగీతి
మానసము పుల్కరింప ననూనవాంఛ
శ్రవణమాయఁగ నిశ్శబ్ద సరణిఁ దోఁచు.

ఘ్రాణమునఁ జేరినట్లౌ నవీనవికచ
దామనిర్యాత పరిమళోద్దామమనఘ
అల్లిబిల్లిగ భావము లల్లుకొనఁగఁ
బూని యుచ్ఛ్వాసమొనరింపఁ బొల్పెలేదు.

కంటఁ బడినటులౌను నీకామనీయ
మేదురోజ్జ్వల సుస్నిగ్ధ మృదులమూర్తి
కోర్కె లీరికలెత్తఁగాఁ గోరి కన్ను
దోయి తెఱచినతోడనే మాయ యౌదు.

దేహమున సోకినటులైన దివ్యమాత్మ
మృదుల నీరేజనేత్ర సమ్మృష్టకరము
పల్లవింపఁగఁ దలఁపులు బాహుయుగముఁ
సాచి వెదకి బయళ్లని సంభ్రమింతు.

నమ్మి నిర్మల ప్రేమపూరమ్ము దలఁచి
నవ్యభావోదయమ్ము లనంతములుగ
నెమ్మితో భవదాగమనమ్ముకొఱకు
గాంచితిని కృష్ణ, నీదయఁ గాంచనైతి.

ప్రభావతి

ఆ. భాస్కరమ్మ గారు

సాయంకాలము నాలుగుగంటలయినది. అది చైత్ర మాసమగుటచే నెండ యింకను తీక్ష్ణముగానుండెను. కాకినాడ పురవీధులు విశాలములగుటచే నంగడివీథియైన జనసమ్మర్దమంత యెక్కువగా గాన్పించుటలేదు. అది సాయంకాలమగుటచేతను, వసంతఋతు వగుటచేతను, బాట కిరుప్రక్కలఁ దీర్చి కట్టబడియున్న యంగళ్లు చూచుట కెంతయో మనోహరముగానుండెను. సర్వసాధారణముగానుండు బట్టలదుకాణములు, మిఠాయిదుకాణములు మొదలగునవిమాత్రమేకాక నూతనముగావచ్చిన వసంతకుమారుఁడా పురియంగళ్ల జూడవేడ్క బాటయందు సంచరింపుచుండెనాయని చూపరులకు భ్రాంతికలిగించునట్లుండెను. మల్లె, గులాబి, సన్నజాజి మొదలగు పూలయంగళ్లు కూడ నొప్పారుచుండెను. ప్రతిదుకాణమునందును మల్లెపూసరులు వ్రేలాడుచుండెను. పువ్వులావికలు తమహస్తములందు మల్లె, విరజాజి, సొగడె మొదలగు పువ్వుమాలలవేసికొని యటునిటు దిరుగుచు కేకలువేసి యమ్ముచుండిరి. అది పట్టణవాసమైనను, నందును నంగడివీథియయినను నీపువ్వసరులును, రాసులును, పూలయంగళ్లును వసంతఋతు సౌభాగ్యమును కొంతవరకు వెలిపుచ్చుచుండెను.

ఆసమయమున నొక యెంటెద్దుబండిలో తొమ్మిదివత్సరముల యీడుగల యొకబాలికయు, నేబది వత్సరముల వయస్సుగల యొకవృద్ధస్త్రీయు నెక్కిపోవుచుండిరి. ఆబాలిక బక్కపలుచగ నుండెను. ఆమె దేహచ్ఛాయ పసిమితోఁగూడిన తెలుపువర్ణము గలిగి తేజోవంతముగానుండెను. విశాలమగు ఫాలమును, చురుకుమాపులుగల తేజోవంతములై సోగలు దేరియున్న నేత్రములును నామెముఖమున కొకవింతకాంతి నొసఁగుచుండెను. శిరోజాగ్రము ఒత్తుగ, ఒత్తునకుఁదగిన నిడుపును గలిగి నల్లత్రాచువలె మోకాళ్లవరకు వ్రేలుచున్న నాలుజడ యామె సొగసుంపనమునకు మరింత వన్నెపెట్టుచుండెను. ఆమెను దేనితోఁ బోల్పవలయునో నాకుఁ దెలియదు గాని యామెను జూచువారందఱు బంగారు బొమ్మయనియు, మతాబుతీగయనియు వర్ణిం



ముమండిరి. ఆమె ధరించిన వస్త్రములును, వస్తువులును నంత విలువగలవిగాక సామాన్యముగా నుండి యామె యొక్క సామాన్యకుటుంబీకుల పిల్లయని చెప్పకయే చెప్పు చుండెను. ఆమె యెంత సామాన్యముగా నున్నను నెందు వలననో చూపరకు నింపుగ నాకర్షించుచుండెను. బండి పూల యంగళ్లవద్దకు వచ్చునరకుండున్న వారిరువురు నంగళ్లయొక్క శృంగారమంజూషము నొకరితో నొకరు మాట్లాడక పరిశ్రాంతమును బూనియుండిరి.

బాలిక:—అమ్మమ్మా! అన్నట్లు మరచిపోయినాను. ఎక్కడికైనా వెళ్లవలయుననియు, బండి నెక్కవల యుననియు తొందరేకాని యెక్కడికి వెడతామో నిన్నడుగనే లేదు. ఎక్కడకు వెడతామో చెప్పవు?

వృద్ధస్త్రీ:—'తినబోతూరుచి', 'అడగబోతూ లోతు' నడు గనేల? వెళ్లినతరువాత నీకే తెలుస్తుంది.

బాలిక:—పోనీ, అక్కడి పెద్దవాళ్లు మీరు, మీరు మాట్లాడుకుంటే నాకేమి తోచదు. నాతోకూడా ఆడుకొనుట కెవరైనా చిన్నపిల్ల లున్నారా?

వృద్ధస్త్రీ:—ఆ, లేకేమి! వాళ్లకొక చిన్న అబ్బాయి యున్నాడు. మేము, మేముమాట్లాడుకుంటాం టే నీవు ఆ అబ్బాయి కూడా డుకొనవచ్చును.

బాలిక:—ఆ అబ్బాయి కెన్నేళ్లుం టాయి?

వృద్ధస్త్రీ:— నీతో నాడుకొనుట కీడుగనేయుంటాడు. పది పన్నెండేళ్లుంటాయి.

బాలిక:—అబ్బా! అంతబ్బాయితో ఆడుకోటానికి నాకు సిగ్గేస్తుంది బాబు!

వృద్ధస్త్రీ:—సిగ్గెందుకు? చనువయితే సరి. అన్ని సిగ్గులు వదులుతవి. ఇక ఆ అబ్బాయిని వదలి యువతిలకు రానేరావు.

ఆమె భావగర్భితములగు మాటలు పాప మాబా లికకర్థము కాలేదు. వీరిట్లు మాట్లాడుకొనుచుండగా బండి రామారావు పేటలోనున్న యొక సంపన్నుల గృహమునొద్ద యాగెను. ఆ వృద్ధస్త్రీయు, బాలికయు బండిదిగి లోనికేగిరి. గృహము విశాలముగను, పెద్దది గను, నందముగను నుండెను. కాని గృహమునకుం దగిన జనులులేక చిన్నవోయి యుండెను. వీరు లోని కేగిరి గాని యెదుర్కొనువా రెవరును నందు వీరికి గాన్పించ లేదు.

౨

వృద్ధస్త్రీ:—లక్ష్మీదేవి వదినా, ఎక్కడున్నారు? ఎక్క డా యెవరు కనబడ లేరు?

లక్ష్మీదేవమ్మ:—నూతియొద్ద నుండివచ్చి-బాప్పమ్మ వది నా, నూతివద్దగర అబ్బాయికి వంటివీడ నీళ్లు పోయుచున్నాను. అల్లారండి. ఆ అమ్మాయి యెవరు? మనుమరాలా యేమి?

వీరిట్లు మాట్లాడుకొనుచు నూతియొద్దకు వెళ్లిరి.



ఆ నూతికిచుట్టు గృహమునకు సంబంధించి యొక తోటయున్నది. ఆతోట తీయమామిళ్లు, బత్తా యి, జామి మొదలగు ఫలవృక్షములతోడను, వారి బాలు నిచే విలాసార్థము నాటంబడి, పెంపంబడుచున్న మల్లె, మొల్ల, గులాబి మొదలగు పూలమొక్కలతోడను నలరా రుచు నాగృహమున కొకవింత యందము నొసగుచుం బూర్వపు రాచకన్నియల గృహోపవనములను జ్ఞప్తికిం దెచ్చుచుండెను. తోటలో నూతికి కొంచెము దూరమున

నొక లేడిపిల్ల గంతులు వైచుచుండెను. ఒక చూతవృక్షముపై నెమలియొకటి పురివిప్పి యాడుచుండెను. నూతి చుట్టూ చప్టా కట్టబడి నీరు ధారాళముగాఁ బోవుటకు తూములేర్పఱుప బడియుండెను. అక్కడ పైనచెప్పబడిన విధముగా లక్ష్మిదేవి తనముద్దులపట్టికి నీళ్లు పోయుచుండెను. ఆ బాలునకు పదునైదువత్సరముల వయస్సుగలదు. కొంచెము పుష్టిగనుండి పుష్టికిదగిన పొడవును, చామనచాయయు గలిగియుండెను. అంగ సౌష్ఠవమంతయు సరిగా నుండుటచేతను, ముఖమునం దొకవిధమగు నైశ్వర్యకళ యొప్పుచుండుటచేతను, నా బాలుఁడు చాయలో కొంచెము నలుపైనను నందగాండ్రలోనే నెన్నదగియుండెను. నల్లపట్టు కుచ్చులవలె నతి మృదులములై యుంగరములు తిరిగియున్న శిరజాలును, శిరజాలపైన మల్లెపూలదండచే నలంకరింపఁబడిన ముచ్చటముడియుఁగలవు. చేతులకు మురుగులు, మురిడీగొలుసులు, దండకడియములును, చెవులకు పెమ్మంట్లును; మెడలకుబంగారు మొలత్రాడును, మెడలో నంత్రహారమును, కాళ్లకు కడియములు, గొలుసులును గలిగి, బాలకృష్ణునివలె నొప్పారుచుండెను. మనోహరమగుతోటయు, నాతోటలో స్నానముచేయుచున్న నీ బాలుఁడును, బృందావనమును, నందు జలక్రీడను సలుపుచు యశోదానందనుని తలపింపజేయుచుండెను.

బాలుడొక చిన్నవస్త్రమును గట్టుకొని నీళ్లుపోసికొనుచుండుటచే క్రొత్తవారిని జూచుటతోడనే సిగ్గుపడి తలవంచుకొని వెనుకకుదిరిగెను. అక్కడకు వెళ్లుటతోడనే ప్రకృతివీక్షణకుతూహలయగు నాబాలిక యొక్క దృక్కులు తొలుదొల్త నాతోటయందలి రంగురంగుపూలు, పూలపై రొదసేయుచుఁ దిరుగుచున్న తుమ్మెదలు, పురివిప్పి యాడుచున్న నెమలి, గంతులు వేయుచున్న లేడిపిల్ల మొదలగువానిమీదికే వెళ్లెను. కాని యెందువలననో యవి వెంటనే యక్కడనుండి మరలి యారామణీయమున కంతకు నాథుడగు నా బాలునిపై బ్రసరించెను. పాపము బాలిక యేమియు నెరుగని ముగ్ధయగుటచే తనపై పితరులు చూచుచున్నారను మాట యెరుగక తనతో నాడుకొనబోవు బాలుడే తేడే కాబోలుననియో, యా బాలుఁడు తాను సాధారణముగా జూచు తక్కినబాలురవలె వస్త్రములేమియు లేక క్రాపింగుతలతో నుండక యాడుపిల్లవలె పూర్తియైన వస్త్రములతోడను, పూలుముడువబడిన జడతోడను వింతగ గన్పట్టుచుండుటచేతనో తదేకదృష్టితో నాతనివైపే చూచుచుండెను. బాలుడుమాత్ర మిప్పుడు తానున్న వేషముచే సిగ్గుపడిపోయి వంచినతల యెత్తనేలేదు. ఈ దృశ్యమును జూచుచున్న స్త్రీలిరువురును చూచి, చూచి పకపకనవ్విరి. బాలిక సిగ్గుపడి తలవంచుకొనెను.

బుచ్చెమ్మ:—వదినా, మంచిసమయమునకే వచ్చితిమి. అమ్మాయీ, ప్రభా, బాగా చూచుకొనుమమ్మా! ఆనక మళ్లీ ఆవంకుంది యీవంకుం దంటావు.

లక్ష్మీదేవి:—'మీరు చెప్పనక్కరలేదు. పిల్లలనుగూర్చి మీకేమి తెలియును? ఈ పిల్లలు నన్నుకొంటె రాయేమి! వచ్చినవారిని మంచి మాటలతోనే సాగనంపవలె మనము.' ఈమాటలతో నా బాలబాలికల కిరువురకును సిగ్గు మిక్కుటమయ్యెను. ఇరువురును వంచినతల లెత్తలేదు. లక్ష్మీదేవి బుచ్చెమ్మతో నేమేమో మాట్లాడుచునే కుమారునకు ఒళ్లుతుడిచి, బొట్టుపెట్టి, పెట్టెనుండి దుస్తులనుతెలను దీసి తొడిగి చూడుకొనఁబంపెను.

ఇంతక్రితము చిన్నబట్టతోనుండి నీళ్లుపోసికొనుచుండుటచే బాలుఁడా క్రొత్తవారిని జూచుటకు సిగ్గుపడెను. ఇప్పుడు పరిపూర్ణవేషములోనుండెను. వారిని, నందు ముఖ్యముగా నాబాలికను సరిగా చూడవలయుననియు, తన పరిపూర్ణవేషమును వారికి జూపవలయుననియు నాతనికి కుతూహలముగా నుండెను. అందువలన నాటకు వెళ్లక యేదోపనియున్నట్లు తిరుచక్కడనే మసలుచు వచ్చెను. లక్ష్మీదేవమ్మయు, బుచ్చెమ్మయు నేమేమో మాట్లాడుచుండిరి. బాలుడు కొంతతడ వక్కడనుండి పిమ్మట నాటకువెళ్లెను. ప్రభావతికి వారిమాటలలో నొకటియు నర్థమగుటలేదు. ఆమె వానిని వినిపించుకొనుటకూడ లేదు. ఆమెదృష్టియంతయు నాగృహమునందున్న బొమ్మల బీరువాలమీదను, వివిధములగు నాటవస్తువులమీదను, నాటలాడనేగిన యాబాలునిమీద నేయుండెను. ఆబాలునితో స్నేహముచేసిన నాబొమ్మలతోడను, నాటవస్తువులతోడను నాడుకొనవచ్చునుగదాయనియు, నయనములకు విందొనర్చుచు నతిమనో

ష్టముగానున్న యాయుద్యానవనవాటికయందలి పుష్పములగోయుడు, లేడిపిల్లతోపాటు గంతులువేయుడు, నెమలినృత్యములనుజూచి యానందించుడు, నా బాలునితో కలసి విహరింపవచ్చును కదా యనియు నాలోచించుచుండెను. వీరువచ్చి చాలసేపైనది. బండివాడు తొందర పెట్టుచుండెను అందువలన బుచ్చెమ్మమాటలను మాని మనుమరాలిని దీసికొని వెడలిపోయెను.

3

లక్ష్మీదేవమ్మతండ్రి చాల ప్రఖ్యాతిపురుషుండు. వారి నియోగిశాఖలో ధనమునందైతేనేమి, యోగ్యతలో నైతేనేమి, పాండిత్యము, శాస్త్రపరిచయము, హోదా మొదలగు వానిలోనైతేనేమి యాయనతో సరిసమానులెవరునులేరు. ఒకకాకినాడ పట్టణమేకాదు. ఆంధ్రదేశం డలమంతటిలోను నాయన సరిగనువారులేరు. ఆయన యోగ్యత, శాస్త్రజ్ఞానము, నన్నిటికంటె నెక్కుడగు ఆయన సాత్వికత్వము మొదలగు వానివలన ప్రజలకందఱకు నాయనయందు మిక్కుటమగు భక్తి తాత్పర్యములు గలవు. ఆయనకు సిరితోపాటు సంపదగూడ విస్తారముగనే యుండెను. ఆయన సంతానములో లక్ష్మీదేవమ్మ మొదటి పుత్రిక. ఆమెకు పదునారవయేట నొక పుత్రరత్నము జన్మించి యాబాలుడారుమాసముల వయస్సులో నుండగా భర్త గతించెను. అందువలన నామె తన చిన్నిబిడ్డతో పుట్టినింటనే యుండెను. తక్కిన విద్యతోపాటామెయొద్ద చిత్రకళా నైపుణి గూడ కొంత యుండుటచే భారత భాగవతాది యుద్గ్రంథములను జదివి వాటికి వ్యాఖ్యలు చెప్పుటతోపాటు, పూసలు, చెమికీ మొదలగు వానితో చిత్రవిచిత్రములగు పనులు చేయుచును, రకరకములగు బొమ్మలనుకొని వాని నాభరణములతోడను, వస్త్రములతోడను నలంకరించుట, దేవతా విగ్రహముల కలంకారములు చేయుట మొదలగు పనులను జేయుచు తనజీవితమును సంతోషదాయకముగా నొనర్చుకొనుచుండెను. ఆమె కలంకారములు చేయుటయందత్యంతాసక్తి. తనకు మగపిల్లవాండైనను, నాడుపిల్లయినను నాయొక్కబాలుడే. ఆ బాలుని తల్లివైపువారును, తండ్రివైపువారునుగూడ మిగుల భాగ్యవంతులగుటచేతను, నందఱు కానుకలిచ్చుటచేత నిమిత్తపండుగలచేతను వారు వీరు చేయించిన వస్తువులు విస్తారముగాగలవు. తన బొమ్మలతోపాటు తనబాలునికి గూడ గడియకొకవేషమువేసి యలంకరించుచు, నాతడాశృంగారములతో దనయెదుట నాడుకొనుచుండ జూచి యానందించుచు భర్తృవియోగజనిత దుఃఖమును కొంతవరకు బాపికొనుచుండెను. ఆబాలుడనిన నందఱకతిముద్దు. అయినను గారాబముచే బిల్లలను బాడుచేయు కొంతమంది సంపన్నులవలె గాక వీరంతయు విద్యావంతులు, జ్ఞానవంతులు నగుటచేతను, నందు ముఖ్యముగా తల్లి మిగులయోగ్యురాలగుటచేతను వానికి పాలతోడనే సద్గుణములను నూరిపోయుచుండిరి. ధనమున్నది కదా యనియు, నొక్కడే పుత్రుడనియు విద్యావిషయములో నెంతమాత్రము నశ్రద్ధచేయలేదు. ఇప్పుడాతడు జయపురసంస్థానములో జనువుచుండెను. బుచ్చెమ్మ, ప్రభావతి పెండ్లినగృహము లక్ష్మీదేవమ్మ యత్తవారిల్లు. అప్పుడామె యక్కడనే నుండెను. కొమారుడు పెద్దవాడయినను దనముచ్చట దీర కాతని నలంకరించుచుండెను.

౪

మంత్రిప్రగడ చంద్రశేఖరముగారొకసామాన్యకుటుంబికుడు. ఆయనభార్య సుశీల నిజముగా సుశీలయే. ఆమెయడకువ, పతియందలిభక్తి, బిడ్డలను బెంచుటయందలి నేర్పు, బంధుప్రీతి, గృహనిర్వాహదక్షత, నిరుపమానసహనశీలము, యతిథ్యభ్యాగతులయందలి యాదరణ యామెపేరును సార్థకపరచుచుండెను. ఇంతియేల? సుగుణములన్నియు నొకప్రోవుగాజేసి బ్రహ్మ యామెను సృజించెనాయనునట్లొప్పుచుండెను. చంద్రశేఖరముగారికి భార్యయందమితప్రీతి. ఆమెనువిడిచి ఒక్క క్షణమయిన నాయన యుండజాలరు. చిన్నవయసువారగుటచే నాయనపేరింకను పైకిరాలేదు కాని యాయనకుగల యసాధారణాత్మగౌరవము, మనస్థైర్యము, స్వాతంత్ర్యాపేక్ష, పరోపకారపారీణత, యాత్మవిశ్వాసము మున్నగునున్నతగుణములు ముందుముందాతడు ప్రఖ్యాతపురుషుడు కాగలడని సూచించుచుండెను. స్వాతంత్ర్యాపేక్షలో నాతనితోసాటి వచ్చువారెవరు లేరనియే చెప్పవచ్చును. ఇతరులకు లోబడి ఉద్యోగముచేయుట

తనకిష్టములేక స్వతంత్రముగా ధనార్జనచేసి జీవింప సాధ్యమగు వైద్యవృత్తి నవలంబించి సాధారణ జీవయాత్ర గడపుచుండెను. ఆయన వైద్యవిద్యలో నేర్పినమగు పెద్దపెద్ద పరీక్షలలో నుత్తీర్ణులు గాకున్నను, తనబుద్ధి కుశలతచేతను, నావృత్తియందు తనకుగల ప్రీతిచేతను తనపనియం దసాధారణప్రజ్ఞ గనబఱచుచు నాపట్టణమునం దంతటి ఘనవైద్యులు లేరను పేరునొందుచుండెను. ఇంచుమించుగా పట్టణమునందలి ధనికులందఱు నాయన యొద్దకే వైద్యమునకు వచ్చుచుండుటజేసి ధనము బాగా సంపాదించుచుండెను. ఆయన కిప్పటికి ముగ్గురుకొమార్తెలును, నిరువురు కొమారులునుగలరు. ప్రభావతియే మొదటిబాలిక. అందువలన తలిదండ్రుల కామెయం దమితప్రేమ. ఆమె దినదినప్రవర్ధమానయై యెదుగుచున్న కొలది దలిదండ్రుల కామె వివాహవిషయమై చింత యెక్కుడగుచుండెను. కట్నములుకానుకలిచ్చి తగినవరుని సంపాదించుటకు దగిన ధనికులుగారు. గాని, గాంధి సామాన్యులకు తమ ముద్దులపట్టి నీయ మనసొప్పదు. దూరపు సంబంధమయిన యెడల నామెను విడిచి చాల కాల ముండజాలరు. ఇదియే వారికి పట్టుకొన్న దీర్ఘవిచారము.

ప్రభావతి యచటి బాలికాపాఠశాలలో నాలవ తరగతిలో చదువుచుండెను. ఆమె కిప్పుడు పదమూడు వత్సరములప్రాయము. హిందూ బ్రాహ్మణాచారము ననుసరించి వివాహయోగ్యయై యున్నది. 'పెమ్మరాజు గోపాలరావుగారి మనుమ డున్నాడు. ఆసంబంధము చాల మంచిది. దానికొఱకై యెందుకు ప్రయత్నింపకూడ'దని యెవరో చంద్రశేఖరముగారితో జెప్పిరి. వారిఖ్యాతి చంద్రశేఖరముగారికి తెలియును. ఆవిషయమై యాలోచించుట "అందని ద్రాక్షపండ్లకాసించు" టనియు, "గగనకుసుమముల గోయ ప్రయత్నించు" టనియు, నంత గొప్పవారు సామాన్యులగు తమ బాలికను జేసికొందురాయనియు—నాబాలునకువేలకొలదిరూప్యముల గట్నమిచ్చెదమని వచ్చుచున్నారు, అట్లు తామీయఁగలమా యనియు, వారితో దులతూగ గలమా యనియు, నింతవర కావిషయమై యాయన తల పెట్టలేదు. కాని పలువు రాయన కాసచూపుచు వచ్చుట చేత పాసయెట్లుండునో చూతమని యాయన యత్తగారితో నొకరోజున వారింటికివెళ్లి యీధోరణి కొంచెము తీసికొనివచ్చి 'చూడం'డని చెప్పిరి.

ఒక దినమున ప్రభావతి సాయంకాలము నాలుగు గంటలకు బడి విడిచినతోడనే యింటికివచ్చెను. తల్లి యప్పుడేకుట్టి సిద్ధముచేసిన పరికిణీకట్టి, చొక్కాతొడిగి తగుమాత్రముగా వస్తువులనుబెట్టి కొమార్తె నలంకరించి యమ్మమ్మతోగూడ బంపెను. ప్రథమదర్శనముననే బంగారు బొమ్మవలెనున్న యాబాలికరూపు, రూపమునుమించిన యామె గుణములు లక్ష్మీదేవమ్మ నాకర్షించెను. దానిపైని యిద్దఱమ్మమ్మల చమత్కారపు సంభాషణ కొంతవఱకు పనిచేసెను. అదిమొదలామె మనస్సున నాబాలిక తన కొమారునకుం దగియున్నదనియు, చేసికొనిన బాగుండుననియు తలంపసాగెను. 'పిల్ల రూపరేఖావిలాసములు బాగున్నవి. గౌరవముగలకుటుంబములో మంచిశిక్షలో పెరిగినబాలిక. చదువుకొనుచున్నది. ఉల్లోయారు. వారు నవనాగరికులగుటచే సరదాలు బాగా తీరును. ఆమె తనకొమారునకు భార్యయైనయెడల వారిరువురు విష్ణుమూర్తి లక్ష్మీదేవులవలె నొప్పుచుందురు. ఆకొమారుని, కోడలిని పెట్టుకొని తాను భూలోకస్వర్గము ననుభవింపవచ్చు'ననియే యామెతలంపు.

౨

సంబంధమయినయెడల నిక చంద్రశేఖరముగారి యానందమునకు మితియేయుండదు. సాధారణముగా పుత్రికలతండ్రులు వరులవిషయమై యాలోచించు లక్షణములలో నొకటైన లోటులేకుండ నన్నియు నాబాలు నొప్పుచున్నవి. వయస్సా? పదునైదు సంవత్సరములు. రూపమా! కొంచెము చాయతక్కువన్నమాట తప్ప నిక నేలోటును లేదు. ధనమునకా లోటులేదు. ధనికులగుటచే విద్యలేదేమోయన్న వయస్సునకు దగినవిద్య, విద్యకుదగినయోగ్యత అన్నియు దగియున్నవి. అన్నియు బాగానేయున్నవి. దూరమేమోయనుకొన్న ఉల్లోసంబంధము. తనపుత్రిక నెడబాసియుండ నక్కరలేదు. ఆసంబంధమైనయెడల కూతులగన్న తండ్రియగు తనతో సమానముగ ధన్యు లిక నీలోకమున నుండరనియు, ప్రభావతి యదృష్టమునకు మేరయుండునాయనియు

చంద్రశేఖరముగారు తలపసాగిరి. లక్ష్మీదేవమ్మకు నామె తండ్రిగారికి బాలికమీద మోజున్నట్లును, చేసికొనుట కొడంబడుచున్నట్లే యున్నారనియు చంద్రశేఖరము గారికి దెలియుచువచ్చెను. కాని తొందరపడి మరియొకసారి యడిగినయెడల వారు కట్నమెక్కుడు ఎక్కువ తెమ్మందురోయని భయము.

ఇది యిట్లుండ శివరావునకును, ప్రభావతికిని పెండ్లిబేరములు జరుగుచున్నట్లూళ్లో అందఱకును తెలిసెను. వీరిరువురియొక్క పాఠశాలలందు గూడ తెలిసినది. ఇరువురు నొకబాటమీదుగనే వారివారి బడులకు బోవలసియుండుటచే తరుచు మార్గమధ్యమందు కలసికొనుట తటస్థించుచుండెను. నీభార్య అదిగోయని శివరావు స్నేహితులును, నీభర్త యదిగోనని ప్రభావతి స్నేహితురాండ్రును హాస్యములు సేయ మొదలిడిరి. అంతకుపూర్వము పెండ్లియననేమో, సిగ్గననేమో యెరుగని యతిముగ్ధయగు ప్రభావతి యొకవిధమగు సిగ్గుజనించి వారట్లు తన్ను హాస్యములు సేయునప్పుడెల్లను వారిమీద లేని కోపమునటించుచు నాబాలునిమాడవలయునని మనస్సునందు కోరికయున్నను సిగ్గుచే వానివైపుమాడకయే వెళ్లిపోవుచుండెను. శివరావుయొక్క యవస్థయును నిట్లే యుండెను.

వీరిగృహములయొద్ద పెండ్లిబేరములు జరుగుచుండెను. అన్నియు సరిపడినవిగాని కట్నమువద్ద తగాదాగానుండెను. చంద్రశేఖరముగారికి కట్నమిచ్చి బాలికనిచ్చుట కించుకమాత్ర మిష్టము లేకుండెను. శివరావు తాతగారికిని, తల్లికిని తక్కినవారందఱు వేలకొలది రూప్యముల గట్నములిచ్చెదమని వచ్చుచుండ వీరు స్వల్పపుకట్నమయిన నీయకున్నచో నెట్లని పట్టుదలగానుండెను. గోపాలరావుగారికి కొంచెము జ్యోతిషము కూడ తెలియును. తన మనుమని కింతచిన్నవయస్సులో వివాహముసేయుట కిష్టములేదు. పదునెనిమిది సంవత్సరములు దాటినతరువాత చేయవలయు ననియున్నది. ఆలోపు వయస్సులో వివాహము లొనర్చిన తనవంశములోని బాలు రిదివఱ కిద్దఱు మూవురు పరిణయమయిన కొలది దినములకే మృతినొందుటచే నీబాలునకు మరల నట్లుచేయుట కాయన యిష్టపడకుండెను. తమవంశమంత వృద్ధిలోనికివచ్చువంశము కాకపోవుటచేతనే, బాలిక వైపువారందఱు దీర్ఘసుమంగలు లగుటవలనను, వెతకి చూచిన నొక వితంతువైన గానరాకపోవుటచేతను, వారి వంశమున జన్మించిన యాబాలిక మాత్రము వేరువిధముగ నగునా యనియు, సర్వశుభలక్షణశోభితయగు బాలికకు నపలక్షణమెట్లు ఘటిల్లుననియు, బాలికయొక్క యదృష్టమువలననైన సత్యవంతునివలె తమపిల్లవాడు చిరాయుష్కుడు కావచ్చుననియు నింటియందలి స్త్రీలు తలంచుచుండిరి. గోపాలరావుగారు కట్నముకొఱకే యిప్పుడప్పుడే తమ మనుమనికి వివాహము చేయమను చున్నారనియే చంద్రశేఖరముగారు తలంచిరేకాని వారి మనోభావమును గనిపట్ట జాలరైరి. ఆయనగూడ నీవిషయమై యెందుచేతనో గట్టిపట్టు పట్టలేదు. ఒక సంవత్సర మీవిషయముగా నాలోచనలతోడను, బేరములతోడను గడచెను. తుదకు నాలుగువందల రూప్యములు కట్నమిచ్చునట్లొడంబడిక చేయబడెను.

౬

జ్యేష్ఠమాసములో నొక శుభముహూర్తమున మనప్రభావతీ శివరావులకు పాణిగ్రహణ మొనర్చిరి. పెండ్లికొడుకువారి కొక్కడే పిల్లవాడు; ధనికులు: పెండ్లికొమార్తెవైపువారు ధనములో వారితో దులతూగఁజాలకున్నను నిదియే ప్రథమకార్యము. జ్యేష్ఠపుత్రిక, తనుపాటిధనమున్నది. ఇరువైపులవారు సరదా మనుష్యులు. అందువలన వివాహ మతివైభవముగా జరిగెను. ఆదినములలో నేవిఘ్నమైన యశుభము జరుగలేదు. వీరి యన్యోన్యబాంధవ్య మూరివారి కందఱకు ముచ్చటగలిగించెను. ప్రభావతి దేహమంతయు నాభరణములతో నింపివేసిరి. ఇక నాబాలికనుచూచుకొని యామె తలిదండ్రులు, మేనత్తలు,తక్కిన బంధువర్గము ననుభవించిన యానంద మింతంతకాదు. 'మాప్రభావతితో సమానమగు నదృష్టవంతులు లోకమునందెచ్చటనైన గలరా' యని వారు మురిసిపోవుచుండిరి. దానికేమికొదువ? కుఱ్ఱవాడు, బుద్ధిమంతుడు, రూపవంతుడు, విద్యావంతుడు, ధనికుడునగు భర్త; అత్యంత యోగ్యురాలగు నత్తగారు; ఒంటినిండబంగారునగలు; పుట్టినింట, అత్తింట గూడ నల్లారుముద్దు; ఏనాడో బంగారుపూలు పూజచే

యుటచే నీజన్మమున నిట్టిపురుషరత్నము లభించెను' అని పలువిధముల ననుకొనుచు నానందించుచుండిరి.

శ్రావణమాసములో మంగళవారపు నోములకు ప్రభావతిచే నూరంతయు పిలిపించిరి. ప్రభావతి యెవ రింటికి వెళ్లినను నామెవస్తువులను, నామెనుచూచి ప్రతి వారును "అమ్మా,లక్ష్మీదేవమ్మకోడలివా? ఎంత యదృష్ట వంతురాలవేతల్లీ!" అని బాలికను ముద్దు పెట్టుకొనం కొచ్చిరి. శుక్రవారమునాటికి శ్రావణపట్టు పట్టుకొని లక్ష్మీదేవమ్మకొడుకు చంద్రశేఖరముగారింటికి వచ్చిరి. శ్రావణపట్టెతో వారి చావడియంతయు నిండిపోయెను. ప్రభావతి కింకను వస్తువులేమి, రకరకముల దుస్తులేమి, ఆటవస్తువులేమి— ఒకటా? ఇరుగుపొరుగమ్మలక్కలంద ఱువచ్చి శ్రావణపట్టెచూచి యాశ్చర్యపడ సాగిరి. ప్రభావతియదృష్టమును గొనియాడసాగిరి. మహావైభవ ముతో శుక్రవారపు నోములుగడచెను. కొడుకును, కోడలినిజూచుకొని లక్ష్మీదేవమ్మ యానందమును పట్ట జాలకుండెను. మంగళసూత్రధారణ మయినదిమొదలు శివరావునకు ప్రభావతిమీదను ప్రభావతికి శివరావు మీదను నెక్కుడలేని ప్రేమజనించెను. ప్రభావతితో నెవరైన 'నీమొగుడు నల్లగానుంటాడులే' అంటే యెక్కుడ లేని కోపమువచ్చి వారితో దెబ్బలాడుచుండేది. అట్లానే శివరావునకుగూడ తనభార్య నెవరేమనుటకును వల్లకాదు. వివాహమయిన కొద్దిదినములకే శివరావు తనబావమరదు లనుజూచి సిగ్గుచెంది తనవస్తువులన్నియు దీసివేసెను. మామగారనిన నెక్కుడలేనిభక్తి; చిన్నతనమైనను మామ గారినిచూచి, చూచినవెంటనే లేచి నిలువబడి నమస్కా రము చేయుచుండెడివాడు. వివాహమగువరకు నెక్కుడ లేనిమోజు,ఎక్కుడలేనిమర్యాదలు. వివాహమయిన మరు చటి దినమునుండి దెబ్బలాటలుగానుండు కొన్ని కుటుం బములవలెగాక వీరియన్యోన్యమైత్రి,యొకరియెడల నొక రికి గౌరవప్రేమలు దినదినము నభివృద్ధి చెందుచుండెను. శ్రావణమాసము గడచినవెంటనే దసరాపండుగ; ఆపండు గునకుగూడ చంద్రశేఖరముగారు వియ్యాలవారిని బిల చిరి. ఊళ్లో యూరగుటచే ఇట్టే యట్టే వచ్చుచు పోవు చుండిరి. కాని పాపము ప్రభావతికిని, శివరావునకు గూడ చిన్నతనముగుటచే వ్రాసిగ్గొకటి దాపురించి

యొకరినొకరు మనసార చూచుకొనుటకుగాని, ముచ్చట దీర నాడుకొనుటకుగాని యవకాశము నొసగలేదు. వారిప్పుడే చూచుకొనవలయునా? ఇప్పుడే మాట్లాడు కొనవలయునా? వారి యన్యోన్యముఖావలోకనముల లోను నెడతెగని దీర్ఘసంభాషణములలోను గడపవలసిన కాల మింకా యొంతేయున్నదికాదు?



తరువాతవచ్చిన దీపావళ్యమావాస్యకుకూడ నల్లుని దీసికొని రావలయునని చంద్రశేఖరముగారు వెళ్లిరి. కాని కూతనికి వారముదినములనుండి వంట్లో కొంచెము సుస్తిగానుండుటచే తీసికొనిరాలేదు. చంద్రశేఖరముగా రింటికివచ్చిభార్యతో నల్లుని వినయవిధేయతాది సద్గుణము లను, తనయందాతనికిఁగల భక్తి గౌరవములనుచెప్పుచు 'సాధారణముగా ధనికులబిడ్డలు, అందులోను గారాబము తో పెరిగినవారు పెంకివారుగను, చెడుఅలవాట్లు కల వారుగను, గర్వము, నిర్లక్ష్యము మొదలగు దుర్గుణములు గలవారుగను నుందురు. అట్టియెడ విద్యాధనములతో పాటు ఇట్టియోగ్యతలుకూడ కలిగియుండుట మనయ దృష్టముకాక వేరేమనుకొనవచ్చును? కానిప్రస్తుత మారోగ్యమేమియు బాగులేదు. ఎట్లుండునో'యని చెప్ప దొడంగిరి. ప్రభావతిధనము, అందముకన్న విద్య, సద్గు ణములనే యెక్కుడుగా ప్రేమించు స్వభావముగల బా లిక. తన భర్తనుగురించి తండ్రి యిట్లు చెప్పుచుండ తా నాటలసందడిలో నున్నను వినుచున్న ప్రభావతి

మనంబున తన కట్టియోగ్యుడగు భర్త లభించినందులకు మిగుల సుప్పొంగుచుండెను.

౨

ప్రభావతి ప్రతిదినము విడువక పాఠశాల కేగుచుండెను. కాని యెందువలననో పూర్వమువలె మార్గమధ్యమున శివరావామెకు గాన్పించుటలేదు. అతడెప్పుడైన గనుపడునేమో యని యామె ప్రతిపూట మార్గమున నలువైపుల పరికించుచుండెను. కాని జాడయేమియు లేదు. ఆమె హృదయకమలము ముకుళించుకొని పోవుచుండెను. వదనమున విన్నదనము తోచుచుండెను. తాను సాయంకాలమింటికివచ్చుసరికి తరుచు తల్లి యింటియొద్దలేక తన యత్తవారింటి కేగుచున్నట్లు తెలిసికొనుచుండెను. అవటినుండి రాగానే ఆమె ముఖమాతురతతోనున్నట్లు కనిపట్టుచుండెను. కాని కారణమేమియు నామెకు దెలియదు. తల్లినడుగలేదు. ఆమె పసిబాలిక, తనచదువేమో, చెలికత్తెలేమో, ఆటలేమో, అంతేకాని పెద్దవాళ్ల యాతురతలతోడను, మనోవ్యాకులములతోడను నామె కేమిపని?

ఒకదినమున ప్రభావతి యెప్పటియట్లు బడినుండి యింటికివచ్చెను. తల్లి కనబడలేదు. వెంటనే యామె తనస్నేహితురాండ్ర బిలమకొనివచ్చి యాడుకొనవలయునని వారి గృహములకేగెను. ఏలనో వారితల్లులు మొదలగు వారందరామెనుజూచి నిట్టూర్పులు విడువసాగిరి. ఏమేమో వారిలోవారు గుసగుస లాడుకొనసాగిరి. కన్నీరు గార్చజొచ్చిరి. వారెందు కట్లుండిరో ప్రభావతి కేమియు నర్థము కాలేదు. "వారికేదేని యాపద వచ్చియుండునా? వచ్చినచో నొకరిద్దరకు వచ్చును కాని యందఱకొకేసారి వచ్చునా? ఎందువలన వీరందఱు నన్నుజూడగానే యీవిధముగా విచారించుచున్నారు!" అని ప్రభావతి తనలో దాననుకొనెను. కాని కారణ మడుగలేదు. వారి విచారములజోలి తనకెందుకు? ఆమె యెల్లప్పుడు త్సాహముగను, సంతోషముగను, నాటలయం దత్యంత కుతూహలము గలదిగను నుండుబాలిక. ఈ విన్నబోయిన వదనములనుజూచి సహింపగలదా? తోటిబాలికలగూడి యామె ముకుళిత వదనపద్మముల మధ్యనుండి శీఘ్రముగా నవతలకు బోవలయునని ప్రయత్నించుచుండెను. ఆమె దురదృష్టమేమో కాని నాటిదినమున నామె చెలికత్తెలుగూడ నంతయుత్సాహకరముగా గన్పట్టలేదు. ప్రభావతి వారిని ప్రోత్సాహపఱచి యాటలాడ రండని బలవంతపెట్ట సాగెను. వారినందఱు గూర్చుకొని తనగృహమునకు వచ్చెను. ఆహా! ఏమిచెప్పను ఆబాలికయొక్క దురవస్థ? వారినుండి యెట్లో తప్పించుకొని బయటబడితిమిగదా యనుసరి కింటియొద్ద నొక గదిలో నొక మంచముమీద తల్లి పడుకొని యూరూట పడుచు నేడ్చుచుండెను. ప్రభావతిమీద పిడుగుపడినట్లయ్యెను. తల్లి దుఃఖమునకుఁ గారణము తెలియదు



కాని తల్లి యేడ్చుచున్నదని తానుగూడ నామెవడుమీఁద పడుకొని యేడ్వ మొదలుపెట్టెను. ప్రభావతి కాసమయమున ప్రపంచమంతయు దుఃఖసాగరమున మునిగిపోయినట్లు తోచెను. ఆదిన మెంతదుర్దినమో కాని ప్రభావతి యెక్కడకు వెళ్లినను దుఃఖాక్రాంత వదనములేగాని వికాసముతో గూడిన ముఖములెచ్చటను గన్పట్టలేదు. మనస్సున నేమో యాందోళనము బయలుదేరెను. ఇంతవఱకామె దుఃఖమన నెట్టిదో యెఱుగదు. సంతోషసాగరమున నోలలాడుచుండెను. తనభావిసౌఖ్యములను దలచుకొని యుప్పొంగుచుండెను. ఎల్లప్పుడు విలాసములలో దగుల్కొనియుండెను. ఉత్సాహమునకు నిధి. అట్టిబాలిక నేడీదుఃఖభారము నెట్లు భరింపఁగలదు? తనతో సంతోషముగా మాట్లాడువారెవరు? ఇదియే తనసంతోషములకు, సౌఖ్యములకు తోరి

కలకు, ఉత్సాహములకు అంత్యదినమేమో? పాపమామె కేమి తెలియును? నెచ్చెలులు పలుకరించిరి. పలుకుట కిష్టపడలేదు. వారుకూడ కొంతసేపక్కడ నిశ్చేష్టులై దుఃఖించుచు నిలువబడి పోయిరి. పిల్లలెప్పుడు నానందము నపేక్షింతురుగాని దుఃఖమును ప్రేమింతురా? వారెవరియిండ్లకు వారు వెళ్ళిరి.

రాత్రి అయినది. దీపములు పెట్టిరి. ఇంట్లో వంటలేదు. చంద్రశేఖరముగారు గోపాలరావుగారియింటి యొద్దనుండి యాదినము తమగృహమునకు రానేలేదు. సుశీలకేమియు దోచుటలేదు. ప్రభావతిని వెంటబెట్టుకొని విఝ్యాలవారింటికి బయలుదేరెను. రాత్రి యేడు గంటలయినది. ప్రభావతికి రానున్న కష్టమును దలచుకొని బంధువర్గము, స్నేహితబందము, ఇరుగుపొరుగు వారుమాత్రమేకాక, ప్రకృతికూడ దుఃఖించుచున్నదేమోయనునట్లు లోకసమంతయు కారుక్రమ్మి వర్షించుచుండెను. ప్రభావతీ సుశీలల మానసవీథులవలెనే యాకాకినాడ పట్టణవీథు లంధకారబంధురమై యుండెను. వారిహృదయములం దింకను బూర్తిగా నడుగంటక యించుక మొలకలెత్తుచున్న యాశాలతికలవలె నందందు లాంతరు స్తంభములయందలి దీపములు మినుకుమినుకుమని ప్రకాశించుచుండెను. చినుకుగా నుండుటచే మార్గమునందు జనసంచారములేదు. బండితీసికొని వచ్చువారెవరు ఇంటియందు లేనందున వీరిర్వురు నడచియే వెళ్లవలసి వచ్చినది. ఎట్టెటో వీరిర్వురు తమశరీరముల వారింట చేరవైచిరి. వీరు లోపలికివెళ్లిన కొంచెముసేపటికే లోనివారు గొల్లుమనిరి. అయిపోయినది ప్రభావతి యదృష్టమంతయు నెనిమిదినెలలో పరిపూర్ణత నొందినది.

౮

నాటితో చంద్రశేఖరముగారి సౌఖ్యదినములంతరించినవి. మహోన్నతపర్వతమునుండి యొక్కమారమాంతముగా క్రిందపడినట్లయినది. కొమార్తెను దీసికొని యింటికివచ్చిరి. ప్రభావతి యిక పలువురిలోనికి వచ్చుటకుగాని, నెచ్చెలులతో స్వేచ్ఛగా నాడుకొనుటకుగాని శుభకార్యములయందు నలువురిలో గూర్చుండుటకుఁగాని నోచిపుట్టలేదు. ఆమె పాఠశాలకేగిన నక్కడి యుపాధ్యాయులు, బాలికలును నామెనుజూచి దుఃఖపడసాగిరి. అందువలన నామెపాఠశాలకేగుట కిష్టగింపలేదు. ఎక్కడకువెళ్లినను నింతవర కేనోటితో నామెయదృష్టమును గొనియాడిరో వారందఱిప్పుడానోటితోనే యామెదురదృష్టమునకు నిందింప మొదలుపెట్టిరి. అందువలన పరులయిండ్లకేగుట మానెను. శుభకార్యములలో పేరటాండ్రమధ్య గూర్చుండ వారితో పాటామెకు పసుపుకుంకుమ నిచ్చుటకు వెనుదీయఁజొచ్చిరి. అది యామెకెంతయో చిన్నతనముగా దోచుటచే తానట్టి స్థలములయందుండుట కిష్టపడకుండెను. తననెచ్చెలులందఱు భర్తలుగలవారగుటచే వారి యూహలన్నియు వేరుగానుండెను. ఇంతవరకు ప్రభావతిగూడ వారితోనేకీభవించి ముచ్చటలుచెప్పుకొనుచుండెడిది. కానియిక వారితో నేకీభవింపజాలదు. తనజీవితాదర్శములు వారినుండి భిన్నములయినవి. ఇక వారితో గలసిముచ్చటించుభాగ్యము గతించినది. అందువలన వారితో గలసిమెలసియుండుట కట్టిపెట్టెను. అజ్ఞానముచే తన జీవితములోవచ్చిన ఘోరమగు మార్పుయొక్కసంగతి తెలియక పూర్వమువలెనే తలిదండ్రులయొద్ద తనకోరికలను దెల్ప వారు కంటతడివెట్టుచు నచ్చిరి. కాన కోరికల గోరుట నికచాలించెను. తలిదండ్రులు, బంధువర్గము ఈమెను జూచినప్పుడెల్ల నిట్టూర్పులు నిగిడించుచు విచారమును బొందుచుండుటచే వారిని సమీపించుటకు గూడ బెదరుచుండెను.

అయ్యో! పాపము పసిబాలిక పదేండ్లయిన నింకను బూర్తికాలేదు. అభము శుభము నెరుగదు. ఎంత సంతోషముతో, నెంత యుత్సాహముతో, నెంత హెచ్చరికతో నెంత కులాసాగా నుండవలసినదినములు? జీవితమంతలోను బాల్యమేకదా సౌఖ్యదాయకమగు, సంతోషపూరితమగు, కోరికల కాలవాలమగు, నిర్విచారకరమగుభాగము? అట్టిసౌఖ్యముల కిరవగు బాల్యావస్థనైన సుఖముగా ననుభవించుటకు ప్రభావతి పెట్టిపుట్టలేదా? ఇంత పసితనమునుండియే యామె కృశింపవలసినదేనా? ఎంతవృద్ధిలోనికి రాదగినబాలిక? ఎంతకాలము గడపవలయును? విచారమన నేమో యెరుగనియవస్థలో నింత యపారదుఃఖమా? ఆమెకేమి తెలియును? భర్తగతించిన

దుఃఖ మామెయెరుగనే యెరుగదు. సంఘములో నామెకు గలుగు నిరాదరణ కామె విచారించుచుండెను. అవమానముల సహింపలేకుండెను. "అమ్మా! ఏనాటి దేభార్యాభర్తల నెడబాపితివో ఈనా డిట్టిగతి పట్టెను. ఎంత పాపిష్ఠురాలవో బాల్యముననే వైధవ్యపుఁ వ్రాత లభించినది" యెంపలగు నిందావాక్యముల భరింపలేకుండెను. ఆమె వయస్సున బాలికయైనను పౌరుషము మెండు. ఆత్మగౌరవములో నసామాన్య. రూపరేఖావిలాసములలోనే కాదు, స్వభావములోనే కాదు, గుణములలోనేకాదు తండ్రిని పుణికిపుచ్చుకొనినది. పుట్టువులో స్త్రీయైనను పోలిక తండ్రి దగుటచే పౌరుషలక్షణము లనేకము లామెయందు గలవు. ఇతరులచే నింద మాటయైన పడుటకు సహింపదు. అందువలననే బాల్యమునుండియు నేవిధమైన తప్పుపనులు చేయక యతి జాగరూకతతో మెలగుచుండెను. ఎప్పుడయిన నేదయిన నొకానొక పొరపాటుపని తెలియక చేసినయెడల తన తప్పు వెంటనే యొప్పుకొని యికనెన్నడు చేయకుండునట్లు నిశ్చయించుకొనుచుండును. అట్టి బాలిక యిప్పు డకారణముగా నిట్టి నిందావాక్యముల సహింపగలదా? ఇందు తానొనర్చిన తప్పేమిగలదు? ఎట్లు దిద్దుకొనగలదు? ఇదియే యామె విచారమునకు గారణము.

౯

ఇక నామె బ్రతుకెట్లు? ఈవిచారముతో కృశించి చనిపోవలసినదేనా? లేదు. ఇంకను కొంతకాలము జీవించుటకామె కవకాశమున్నది. ఎంత నిరాశలో నున్నవారికైన నేదో యొక యాశను జూపించి బ్రతుకునందిచ్ఛ జనింపజేయు భగవంతు డామెపక్షమున నున్నాడు. తోడిబాలికలందఱివలె గృహిణిగా నుండి సామాన్యప్రాపంచిక భోగము లనుభవించునాశ యామెకు పూర్తిగా పోయినది. ఆసౌఖ్యములన్నియు మొదలంట నశించినవి కాని ప్రపంచములో మానవులు సేయు జీవయాత్రకు వైవాహికబంధన మొకటియేనా యాశ్రయము? వేరొకమార్గ మేదియు లేదా? లేకేమి? ఇంతకన్న ననేకమడుంగులు సౌఖ్యదాయకమగునట్టియు, నిర్విచారకరమగునట్టియు, పారమార్థికమైనట్టియు, ప్రతిబంధకము లేవియు లేనట్టియు నుత్కృష్టమార్గము వేరొండు కలదు. ప్రభావతికి తక్కిన సుగుణములతో పాటు భగవంతుఁడు విద్యయం దత్యంతాభిలాషనుగూడ నొసంగెను. ఆమె కిప్పుడదియే దిక్కు. ఇక నెవరితోను గలసియుండుట కామె కిష్టము లేదు. కనుక నెల్లప్పు డేకాంతముగా గూర్చుండి గ్రంథపఠన మొనర్చుట కారంభించెను. పుస్తకములే యామెకు నెచ్చెలులు. పత్రికలే యామె కిరుగుపొరుగువారు. శాస్త్రములే యామె బంధువులు. వానిని జదువుచు, వానియందలి విషయములను దెలిసికొని యానందించుచు కాలము గడుపుచుండెను. నీతిమతసాంఘిక రాజకీయ విషయములలో బ్రఖ్యాతిగాంచిన స్త్రీ పురుషరత్నములయొక్క చారిత్రముల జదువునప్పు డామెకు మితిలేని యుత్సాహము కలుగుచుండెను. వారివలె తానుగూడ నొక ప్రఖ్యాతస్త్రీ కావలయునని కోరుచుండెను. ఈదేశమునందు స్త్రీలకు జరుగుచున్న దురన్యాయములను దొలగింప మార్గములను వెదుక మొదలిడెను. స్వానుభవము కలుగుటచే సంఘమును నెమ్మదినెమ్మదిగా కొఱికి ముక్కలుచేసి తినివేయుచున్న యతిబాల్యవివాహఘోరపిశాచమును, వైధవ్యనామక బ్రహ్మరాక్షసిని మూలముట్టుగా నశింపజేయ యత్నించుచుండెను. తనవలెనే మూలమూలల నొదిగి దుఃఖించుచున్న బాలవితంతువుల నున్నతస్థితికి దేవలయునని యహర్నిశము లాలోచించుచుండెను. స్త్రీల స్వాతంత్ర్యముకొఱకు ఘోరయుద్ధ మొనరింప నుంకించుచుండెను. ఈకార్యముల నన్నిటిని సాధించుటకు తాను ముందు గొప్ప విద్యావతి కావలయునని పాటుపడుచుండెను. ఆమెకు వయస్సభివృద్ధినొందుకొలది మనంబునందలి కోరిక లీరికలెత్తుచుండెను. ప్రభావతి హృదయకాసారమున నుత్పన్నమగుచున్న యీ యున్నతాశయము లనుతామరలు క్రమక్రమముగా వికసించి పరిపూర్ణతనొందునో లేక మొగ్గలుగా నుండగనే యడుగంటిపోవునో యెవరికెరుక?

౧౦

రాత్రి పండ్రెండు గంటలయినది. ప్రకృతియంతయు గాఢసుషుప్తియందు నిమగ్నమై యుండెను. ఆనాడు పూర్ణిమయగుటచే చంద్రుడు షోడశకళాపరిపూర్ణుఁడై ప్రకాశించుచుండెను. ఆగృహమునందలి

భార్యాభర్తలందఱును వారివారి గదులలో సుఖముగా నిద్రించుచుండిరి. షోడశవర్షప్రాయముగలిగి యాకాసమున వెలుగు చంద్రునితో నుద్దీపితమగు వదనకాంతులు వెదచల్లు నవయౌవనవతియగు నొకబాలిక యేకతంబు



ననో యొకగదియందు నేకతంబ కూర్చుండియుండెను. ఆమె శరీరమంతయు తెల్లవారి శుష్కించియుండెను. నేత్రములనుండి యశ్రుకణములు ముత్యములకోవవలె జలజల రాలుచుండెను. ఆమె పరుండుటకు మంచముగాని, పరుపుగాని యందేదియు లేదు. ఒక చాప మాత్రము క్రింపపఱచియుండెను. ఆమె దానిమీదనే గూర్చుండి యేదియో దీర్ఘవిచారములో మునిగియున్నట్లు కన్పట్టుచుండెను. చుట్టు కొన్నిగ్రంథములును, నొకవైపున నేదియో యౌషధముతో నిండియున్న సీసాయొకటియు నుండెను. ఆమె తనలో దానిట్లు విచారించుచుండెను.

“అహా! ప్రభావతీ! ఎంతబ్రతుకు కెంతవరకువచ్చినది? ఎట్టివిలాసములతో నొప్పుచుండవలసినదానవు! కోరినవస్తువులెల్ల బెట్టుకొనుచు, చూచినబట్టలెల్ల గట్టికొనుచు, దినమున కొకయలంకారము చేసికొనుచు లక్ష్మీసరస్వతులతో దులతూగవలసినదానవేనా నీవు! ఇట్టివెన్నెల రాత్రులందు సామాన్యప్రేమాస్పదుడగు నీ ప్రియభర్తనుగూడి మీ గృహోపాంగణము నందలి యుపవనమున విహరించుచుండవలసినదానవేనా నీవు! చిత్రకళాపైపుణిగలిగి యెల్లప్పుడు నందమును ప్రేమించునీవు కురులు తీసివేయబడి, రవికలేకుండ నొకయంచులేని నైనుపంచి కట్టుకొని యలంకారవిహీనవై యొక విషమగు వికారరూపముతో జీవింపగలవా? అత్యంతోన్నతాదర్శములు కలిగి యాత్మగౌరవమునకు బ్రసిద్ధివడసిన నీవు నీతలంపులలో నొకదానినైన నెరవేర్ప వీలులేక యితరులపంచల నొదిగియుండగలవా? వితంతువుల నుద్ధరింప దీక్షవహించియున్న నీవు అందఱు వితంతువులవలెనే ముసుగువేసికొని మూలం గూర్చుండగలవా? గార్హస్థ్యాశ్రమము నవలీలవ్రుటచే పరోపకారార్థము దేశము నిమిత్తము దేహము సర్పింపవలయునని యుత్సహించుచున్న నీవు సామాన్యగృహకృత్యము లొనర్చుకొనుచు కాలము గడుపం గలవా?

తల్లిదండ్రులారా! మీముద్దుల పుత్రియందు మీకిసుమంతైన ప్రేమ లేదా? సంఘమున కంత వెరువవలయునా? సంఘములో నీవిషయమైనసంస్కారము చేయలేరా? మీ గారాబు పట్టియందు మీకిదివరకున్న ప్రేమ యేమయిపోయినది? కేవలము లక్ష్మీవలెమీ కనులముందు మెలగవలసిన బాలిక యింతటినుండి వికారరూపముతో సంచరించుచుండ జూచి భరింపగలరా? తండ్రీ! నీగర్భవాసమందు జనించినపుత్రిక, నిన్ను బోలిన పుత్రిక, నీకున్న యాత్మగౌరవపౌరుషాది మహోన్నత గుణములుగల బాలిక—యిట్టి యవమానముల సహింపం గలదా? ఆమె యేమినేరము చేసినదని యిట్టి ఘోరదండన విధించెదరు? ఇంతకాలమునుండి మీయభిమానపుత్రికయొక్క స్వభావము నెరుగలేకపోయితిరా? ఈ ఘోరావమానముల సహించుచు నామె యీతుచ్ఛప్రపంచమున జీవించుననుకొంటిరా? సంబంధము దూరమైనదో తరుచ చూచుట పడదేమో యని విచారించు మీరెల్లకాలము నిక నామె నెడ్లెడబాసియుండ గలరు? ఎట్టి నీచపుబనులనైనను, ఎటువంటి క్రూరకార్యములనైన, నెంతటి ఘోరకృత్యములనైన, నెట్టి యవినీతి కార్యమునైన సహించునుగాని సంఘము పసిబాలికలు

తామేమియు నెరుగని యవస్థలో, భర్తయన నెట్టివాడో యాతనికిఁ దనకుగల సంబంధమెట్టిదో తెలియనివేళలో, పెండ్లి యింకను బూర్తికాకుండగనే భర్తలుగతింప నస్ఖలితబ్రహ్మచర్యము నడుపుచు, నున్నతవిద్యావంతురాండ్రై ప్రజాసేవయు, దేశసేవయు నొనర్చుచు కన్యలవలెనుండి యతిపవిత్రమగు జీవయాత్ర సేయుటకు సహింపజాలదా? ఓ సంఘమా! వితంతుస్త్రీల విరూపిణులను జేయుటలో నీయుద్దేశమేమి? భర్తపోయిన దుఃఖము చాలదా వారిహృదయములను దహించివేయుటకు? ఇట్టి యసహ్యమగు నవమానములఁగూడ నొనర్చి వారిని బాధింపవలయునా? తలగొరిగించుట యెట్టి ఘోరకార్యములను చేసినవారికి విధింపవలసినదండన? ఎంతో గొప్పతప్పొనర్చిన వారికిఁగాని యట్టి నీచమగు శిక్షవిధింపరే! రుక్మిణి నెత్తుకొనిపోవుచున్న కృష్ణునెదుర్కొని యతనిని దూషించినందుకుగాను కృష్ణుడు రుక్మితల గొరిగి యవమానపఱచెను. పౌరుషశాలియగు రుక్మి యట్టియవమానిత జీవితము జీవించుటకంటె మృతినొందుట యుత్తమకార్యమని తలంచెను. తలగొరుగుటంత హైన్యముగ నవమానముగ నెంచబడుచుండ, నమాయకులు, ననాథలు, నత్యంత పవిత్ర జీవితము నడపువారునగు నబలలశిరోజములను మంగలిపాలుసేయుట ధర్మమా? స్త్రీలకు పౌరుషము, ఆత్మగౌరవము మొదలగు శూరగుణములు లేవనియా నీతలంపు? వారెట్టి యవమానములనైన సహించి పడియుండ గలరనియా నీనమ్మిక? భార్యపోయిన పురుషునకేమిశిక్ష? పదునెండవ దినమున పెండ్లికుమారుని జేయుట! వారి కక్కఱలేని మార్పువీరికేల? భర్తపోయిన పదియవనాటి స్త్రీయవస్థ దలచుకొనిన నెంతటికఠినహృదయునకైనను గుండెకరిగి నీరై పారునుగాని యో హిందూసంఘమా! నీహృదయము వజ్రకర్కశమైయుండ నోపు. లేనిచో పూజనీయులగు నీమాతలు, గౌరవనీయులగు తోబుట్టువులు, ప్రేమాస్పదలగు పుత్రికలు భర్తపోయినదినముకంటె పదియవదినమున జరుగు నవమానముల భరించుటెట్లాయని గోలపెట్టి యేడ్చుచుండజూచి భరింపగలవా? వెంటనే మార్పు తీసికొనిరావా? అది యట్లుండనిమ్ము. అత్యంత పవిత్రవంతురాండ్రగు స్త్రీలు, పరపురుషుల కన్నెత్తియైన చూడగూడని హైందవవనితలు, పరపురుషులతో సంభాషింపరాని ముగ్ధలు, అత్యంత పవిత్రవంతమగు, తమ వివాహసమయములో తమ ప్రియభర్తల చేతులతో నలంకరింపబడి పావనములైన శిరస్సుల నొక కానివాని చేతిలో బెట్టవచ్చునా? ఇదియా నీహైందవధర్మము? ఈ దురాచార మే వేదములనుండి, యే శాస్త్రములనుండి గ్రహించితివి? స్త్రీలు పౌరుషహీనలని భావింపకుము. ఎట్టియవమానములనైన భరింపఁగలరని యెంచకుము. అవయవ నిర్మాణములో స్త్రీపురుషులకు భేదమున్నను మానసిక విషయములలో నిరువురు సమానులే. చిరకాలము పరులకులోబడియున్న యొక దేశపుప్రజలు పౌరుషస్వాతంత్ర్య దేశాభిమానాద్యున్నతగుణముల మరచి బానిసవృత్తి నవలంబించి తమకదియే బాగున్నదని యెట్లు సంతృప్తి చెందియుందురో యట్లే యీస్త్రీలును చిరకాలమునుండి యీఘోరదురాచార పిశాచమునకు లోబడియుండుటచే దానికలవాటుపడి సహింప గలుగుచుండిరి. రామమోహనరాయలు సహగమనమును మాన్పించెనుగాని నాకుజూడ చావకుండ బ్రతుకకుండ జీవితకాలమంతయు నీయవమానముల నెల్ల భరించుచు జీవించియుండుటకంటె యొకక్షణములో ప్రాణముదీయు నాసహగమనమే బాగున్నది.

ఓ సంఘమా! అసమాన ప్రజ్ఞాధురీణులైయుండి పరోపకారపారీణులు, దేశసేవాపరాయణులు కావలయునని యెక్కుడాసతో నున్న మానవతుల నెందఱి నింతవరకు నీపొట్ట బెట్టుకొంటివో? ఇక నెందఱి బెట్టుకొననున్నావో? ఇదిగో యా మానవతులగు స్త్రీలలోనే నొకతెను. నామరణమైన నీహృదయమును కరగించునేమో? లెక్కకు మిక్కుటమగు వారిని మ్రింగిన నీకు నేనొక లెక్కయా? కాకపోవుగాక! ఈదురాచారభూయిష్ఠమగు నిట్టి సంఘములో జీవించియుండుటకన్న మరణమే మేలు. ఇంతవఱకు నన్నెంతో ప్రేమతో బెంచి నాసౌఖ్యముల కొఱకెంతయో పాటుపడుచు, నావిూఁదనే ప్రాణములను బెట్టుకొనియుండు నోతలిదండ్రులారా! మీకిదే కడసారి నమస్కారము. ఓగ్రంథములారా! సంఘమునందలి దురాచారముల దలచుకొని విచారమున మునిగియున్నప్పుడెల్ల ననేకనీతులను, జ్ఞానమును, బోధించుచు నూతనోత్సాహముల నొసంగుచు వచ్చిన మిమ్ముల వదలలేకున్నదానను. ఓ విషరాజమా!

ఇక నీవే నాకు శరణ్యము. అందఱు సుఖముగా నిద్రించుచున్నారు. చింతావ్యాకుల చలితమానసనగు నాకించుకయు నిద్రరాకున్నది. ఇక శాశ్వతనిద్రచెందెద.

పై విధమున ప్రభావతి కొంతసేపు దుఃఖించి, భగవంతుని కడసారి ప్రార్థించి సీసాయందలి విషమును నమృతమువలె పానముచేసి పరుండెను. చంద్రశేఖరముగారెంత నవనాగరికులైనను సంఘమునకువెరచుచుండిరి. సంఘమునకు వ్యతిరిక్తముగా నడచుటకుగాని, సంఘమునుండి విడివడుటకుగాని యాయన కెంతమాత్ర మిష్టము లేదు. సంఘమునందు తమకు వచ్చుమాటలను సహింపలేక న్యాయముగా వితంతువని చెప్పదగని బాలికకు వైధవ్యచిహ్నముల నొసంగదలంచి మానవతియు, తార్కికజ్ఞానప్రవీణయునగు తమ ముద్దులపుత్రిం గోల్పోయిరి.

సంపూర్ణము

జీవితాదర్శము

పంగనామాల రామచంద్రరావు గారు

(మూడవ సంపుటము ౮-వ సంచిక తరువాయి)

క. కవితాకన్య జనించుట, యె విశేషము, చిన్ననాఁడె హృదయోద్భూతా,
వివృతాతుర మార్గాన్వేష విలాసముఁ గఱపవలయు శ్రద్ధాయుక్తిన్.

ఉ. అంతియకాని ప్రాప్తమయినట్టి కవిత్వమహత్త్వ సంపదన్
బంతమునట్టి భావభవబాణమనోహరపాటవంబు దు
ర్దాంతవిలాసినీప్రసవరమ్యశరీరవిలాసవిభ్రమో,
దంతముఁగూర్చి వ్రాయుటకె దైవ మొసంగఁగలేదు చూడఁగన్.

శా. కైతల్ శిల్పకళాప్రదర్శన మనోజ్ఞత్వంబు సుశ్రావ్యసం,
గీతాకృష్ణత లాగమాధ్యయనముల్ గీతాదికబ్రహ్మవి
ద్యాతత్త్వంబులు తర్కశాస్త్రము సమస్తప్రజ్ఞ లెన్నన్ స్వయం
జ్యోతిర్మూర్తిని గాంచుమార్గము లటంచుంబల్కరే పూర్వికుల్.

ఉ. కాకమొ, కోడిపుంజొ, గిజిగాఁడొ, సరీసృపమో, పటోలియో
కాకరయో, కురంటకయొ, కానుగొ, తుమ్మయొ, కాకియాకయో
కాక మతేమి చూచి గిలుకన్ ఫల మింతయు లేదు ముక్తియో
పాకరుణానుభావ్యపరిచారిక లీ కవితాకుమారికల్.

క. పనిపాటలులేక దుహ్యా,హ్యా నికృష్టపదార్థవర్ణనాలోలత కూ
డనిపని సత్కవులకు; మో,క్షనిధానముకైత గమనచతురత యుడిసన్.

గీ. జనకవంశంబునకు నీతిసంపదమెయి, నతులసత్కీర్తి గడియించు నాఁడుఁబడుచు
బాల్యమునఁ ద్రిప్పకున్న సద్వంశ మేర్చు, దుహితృ సముపాత్త దుర్యశోదహనశిఖలు.

మ. కవితా కౌశల మబ్బియుండినను లోకఖ్యాతులౌ పూర్వస
త్కవులం గేరఁ మాడరాదు మదిలో గర్వింపరా దాత్మశ
త్రువులు ద్రుంచి నిరీహుఁడై వినయపూర్ణుండై మహాత్యాగ శాం
తవసుండై మితభాషియై కవి లసద్గ్రంథంబు వ్రాయన్ వలెన్.

గీ. కవితనేర్చిన యంతనెకాదు నిఖిల, విషయసంకుల భారత పృథ్వికిపుడు
వాంఛనీయ మెయ్యదో గ్రహింపంగవలయు, నేదొ రచియించి లాభంబు లేదులేదు.

శా. లోకం బీశ్వరు దివ్యరూపమయి చెల్లున్ దాని కశ్రాంత సే
వాకాంక్షన్ బయిలోడకుండ తనువున్ బ్రహ్మార్పణంబంచు న
స్తోక త్యాగమొనర్చి పండితుఁడు కాంచుం బూర్వదుర్వాసనా
నీకధ్వంసకమైనజ్ఞాన మవలన్ నిష్ఠైక్య నిర్వాణమున్.

మ. జగమున్ మిథ్యగనెంచుచున్ బృథగుపాస్య బ్రహ్మనిష్ఠా గరి
ష్ఠగతిం గొందఱు, కొంద ఱీ భరతదేశ వ్యాప్తసంతానమే
భగవన్మూర్తిగఁ జూచి కొల్చెదరు విశ్వాసంబుతో నెవ్వరె
ట్టిగతింగొల్చిన మోక్షమిచ్చి ఫలతుష్టింగూర్చు దైవం బిలన్.

గీ. కవితవ్రాసిన నీశ్వరకథలుగాని, భరత మాతృపదాబ్జసేవన విశేష
సూచకచరిత్రములుగాని చొప్పడవలె, నిరుపయోగంబె యితరంబు నిశ్చయంబు.

క. ఈరెండిటిలో సత్కవి, భీరుఁడుకాకున్నయెడల విరచింపఁదగున్
భారతమాతృచరిత్రము, భీరుని కీశ్వరచరిత్ర విరచనమె తగున్.

శా. దేశక్షామ, దరిద్ర, తామయ, మనోద్వేగ, క్షుధాబాధలున్
రాశీభూతని, తాంతకష్టములు నారంజూచుచున్ భీరుతా,
పాశాబద్ధుఁడుగాని యేకవి రచింపంబూనఁ జేయూఁడు మా,
త్రాశాగ్రంథము*గాక యన్యవిషయవ్యాలోలదుష్కావ్యముల్.

చ. ఎనిమిదికోట్లు భారతమహీజనయిత్రి గులామువిడ్డ లే,
దినమును నొక్కపూటకును దిండికిలేక తపించుచుండఁ ద
జ్జనిత విషాదవహ్ని పరితాపమునన్ గవియైనవాఁడు దా
ని నపనయించు మార్గ మెటొ నేర్చి రచింపఁడె సచ్చరిత్రముల్.

---

* మాత్రాశాగ్రంథము తల్లి బాగుపడగల యాశబుట్టించుగ్రంథము.

గీ. శాస్త్రచారిత్ర సాహిత్య సంఘవిషయములను మూలకుం బోఁద్రోయవలయు నేఁడు
కూటికిం గుడ్డకును నోచుకొన్నపిదపఁ, జూచుకొందము దీక్షావిశుద్ధబుద్ధి.

వ. శ్రీపరమేశ్వరా! వినుము. అట్లు నేను శృంగారరసాధిదేవతోపాసనంబుఁ గావించుచు నించుకేనియు నాంగ్లవిద్యాభ్యాసంబునకు లోపంబు వాటిల్లనీక కామినీజనచిత్త సమాకర్షణోద్యోగంబునం దగిలి యెవ్వరేనియుంజూచిన గర్హ్యంబగుంగాని సమాదరణీయంబు కాదనుభీతి మనంబునుండి యామంత్రణంబు సెప్పి యథేచ్ఛగా నారాయణాంశవిరాజమాన లోకబాంధవుని పండుటెండల కడానిపూఁతలచే నభిరామంబులగు దినాంతంబులందును, వలితెమ్మెరలు వీచుటచే ఘనీభూతంబయినచంద్రికారసంబుచే దట్టంబుగ నవలిప్తంబగుటకు విషయీభూతంబులయిన నిగారంపు వెండిమలామచికిలిమేడల యందంబుఁజిలుకు రాత్రులందును, బలుమారు ఉపచిత విదేశవస్త్రాద్యలంకరణముపన్నై యాయా శృంగాటకంబులందును, నాశాలతకుఁ జివురుఁగూర్చువెరవు సూపించు నిరుకు సందులందును నట్టాడుచుండ నిట్లు కొంతకాలం బతిక్రమించునప్పటికి.

మ. పరభామాముఖమండలీ భరిత సౌభాగ్యావలోక క్రియల్
దఱచై నాఁటికినాఁడు కొట్టకొన కంతంబొందె గుంటూర్పురిన్
నిరవద్యప్రియభక్తియుక్తయగు తన్వీరత్నముం బ్రక్కఁగా
పురముం జేసెడి ముద్దరాలి నొకతెన్ మోహించు యత్నంబునన్.

వ. ఆముగుద పట్టపరీక్షయం దుత్తీర్ణుఁడై మండలకరగ్రాహి కార్యస్థానంబున ముప్పదిరూప్యంబుల మాసవేతనంబున నుండి యయ్యది మహాగౌరవాపాదకోద్యోగం బనుకొనుచు శరీర మమ్ముకొని జీవించుచున్న భర్తయొక్క గృహంబునకుఁ గొలఁది మాసంబుల క్రిందటనే కాపురంబు నెఱపవచ్చె. అంతియకాక బాల్యంబాదిగ విదేశ నాగరకతా విముఖంబై నిరాడంబర జీవితవిధానంబునకు నెలవగు పల్నాటివిషయంబు నందలి యొక్కపల్లెటూరియందుఁ దల్లిదండ్రులతోఁ గాలంబుపుచ్చియుండుటచేఁ బత్తనవాసంబునంగల యాకర్షకవస్తు విచిత్రంబులకును, ననుకూలప్రవర్తనంబులకును బాహిరంబులు గలచెయ్వులుగల యా ముద్దరాలికందుఁ గ్రొత్తగాను బెఱుకుగాను నుండె. మఱియును బుట్టినింటియందు,

సీ. తోడినెచ్చెలిపిండుఁగూడి బీటికిఁబోయి, పచ్చిలేబచ్చికఁ దెచ్చియుండెఁ
బ్రొయ్యిక్రిందికి శుష్కములనేఱి తెచ్చెను, నాడాడఁ బడుచులతోడఁ గూడి
పొలముమెట్టకుఁగాపుఁ బూఁబోండ్లతోడుత, పేడబుట్టలఁదేర వెడలియుండె
నవసరంబునుబట్టి యవసథంబునగాయ,గూరలఁ గొనితెచ్చి దూరమేగి

ప్రకృతికాంత విలాససౌభాగ్యములను, దగనెఱింగి యమాయకత్వంబుతోడఁ
బెఱిగిన నెలంత వలఁబడవేసికొంటిఁ, బాపవారిధి కుత్తుకబంటి గాఁగ.

ఉ. ఆకమనీయమోహన ముఖాంబుజ సీధువు నిచ్చగించి యా
స్తోకజవంబునన్ వలపుజొబ్బిలు నాగుఱిచూఁపు దుమ్మెదల్
పైకొని మూఁగి యెంత తొలిపట్టున మోమెడనేసి నిల్చినన్
రాక వహించి ధైర్యము సరాసరి యెప్పటియట్ల క్రుమ్మరెన్.

చ. తొలుత దృఢాంగసుందరవధూమణి నాతగులంపు బాకుఁజూ
పులకుఁ జిరాకుఁ జూపఁగ నపూర్వరుచిం బదునెక్కియవ్వి యు
జ్జ్వలముఖముం ద్యజించి యనవద్యకళామధురేతరాంగముల్
చలమున దాడిసల్పు విలసద్వళి చిర్నగవూనె నంతటన్.

గీ. కెంపువాతెఱపయిని మవ్వంపు నగవు, పొటమరింపఁగఁ దెలితెప్ప మూఁతవడియె,
నోలముంగొన్న మదనుండు కేలఁబూనె, జెఱకుసింగాణితోడుతఁ గఱకు ములికి.

క. ఆముగ్ధామణి యంతట, వ్యామోహము చిమ్మిరేఁగ వలలోఁబడుచుం
గామించి నన్ను నాథుని, మోముఁగనక కాపురంబు ప్రోఁద్రోచికొనెన్.

వ. ఇట్లు నిరవధికానందంబునఁ దగుల్కొని జతవీడక కొన్ని సంవత్సరంబులు గడపితిని.

ఉ. ఆమగనాలు నిట్టులు సుఖాంబుధిలోన మునింగి పైకిరా
నేమెయిఁ జేతఁగాక యొడలింకిన రోగము లుద్గమింప ని
స్సీ! మరణించె—నేనును విశేషముగా విలపించినాఁడ నా
కామిని విస్మరింప బహుకాలము కష్టమువట్టె శ్రీహరీ!

వ. అంతట,

గీ. కతిపయదినంబులకుఁ గులకాంతవచ్చెఁ, 'బట్టభద్ర' పదంబుఁ జేపట్టి యవల
వర్షభోగ్యశితును న్యాయవాది నైతి, నుచ్చదశ మెత్తె లచ్చికే లూఁత యొసఁగ.

గీ. తాలిగట్టిన నాకులతరుణి రాఁగఁ, బూర్వదుర్బుద్ధి పోయిన పోకపోయెఁ
బాలితాత్మోద్ధరణవాంఛ బయలువడఁగఁ, బాలకనిరంకుశక్రియాపతన మట్లు.

చిత్రము ౮

చైత్యాలయము ౨. తూర్పు
నుండి కనుబడుటది.



1

చైత్యాలయములు ౪,౫.కు ఉత్తరమునందలి
గదులవరుస. ఆగ్నేయమునుండి కనుబడుటది

2



3

చైత్యాలయము ౨.లోని
'సింహాసనము' పైనుండి కనుబడుటది



4

చైత్యాలయములు ౨,౩,కు ఉత్తరమునందలి
గదులవరుస. ఆగ్నేయమునుండి కనుబడుటది

అక్షయ సం॥ శ్రావణమాసము

చిత్రము ౫

రామతీర్థమునందలి బౌద్ధావాసములలో దొరకిన కొన్ని గృహోపకరణములు, ఆయుధములు

ఆంధ్రసామ్రాజ్యము

[వెనుకటి సంచిక తరువాయి]

(క్రీ. పూ. ౩-వ శతాబ్దిమొదలు క్రీ. త. ౩-వ శతాబ్దివఱకు)

ఆండ్ర శేషగిరిరావు గారు (సారస్వత సమాజము)

తొలుతటి ఆంధ్ర రాజులు

శ్రీముఖుడు

శాతవాహన వంశరాజులలో మొదటివాడు సింధుక, శ్రీశుక, శిప్రక నామములతో కూడ వ్యవహరింపబడుచున్న శ్రీముఖు డనువాడు. ఈతడు క్రీ. పూ. ౨౨౦ మొదలు క్రీ. పూ. ౧౯౭ వఱకు ఇరువదిమూడువత్సరములు రాజ్యము చేసినట్లు కనిపించుచున్నది. ఈతడు కాణ్వరాజగు సుశర్మను చంపి మగధ రాజ్య మాక్రమించెనని పురాణములు వాకొనుచున్నవి. సుశర్మ క్రీ. పూ. ౨౭ వ సంవత్సరమున చంపబడెనని చరిత్రలు తెల్పుచున్నవి. వీరి ఉభయులకాలమును సరిపోకుండుట శ్రీముఖుడు మగధరాజ్యమాక్రమించెననుట పొసగదు. కాణ్వరాజగు సుశర్మను చంపినవాడు, ఆంధ్ర రాజులలో పండ్రెండవవాడగు కుంతలశాతకర్ణి, పదుమూడవవాడగు శాతకర్ణి, పదునాల్గవవాడగు ప్రథమ పులమాయి అను నీ మువ్వురలో ఎవ్వడో ఒక్కడై యుండునని స్మిత్తు[1] నిర్ణయించుచున్నాడు. ఇది సత్య సమీపముగ నున్నది. ఆంధ్రచరిత్రకారు డిందు కియ్యకొనక శుంగవంశముతో కాణ్వవంశము సమకాలీనమని చెప్పెడి భండార్కరు వాదమునుగ్రహించి క్రీ. పూ. ౭౩-వ సంవత్సరమున శ్రీముఖుడు మగధ రాజ్యమును ఆక్రమించుకొనెనని వ్రాసి, శ్రీముఖుని రెండు శతాబ్దములు తరువాతికీగాగికొనివచ్చెను. ఇరువదిమూడవరాజగు గోతమిపుత్రుని కాలము క్రీ. త. ౧౧౩-౧౩౮ అని శాసనాధారములవలన నిర్ణయింపబడినది. స్మిత్తువాదము ననుసరించి క్రీ. పూ. ౨౨౦ లో నున్న శ్రీముఖుని నుండి తరువాతిరాజుల కాలపరిమితి లెక్కవేసిచూడగా గోతమిపుత్రుని కాలమునకు సరిపోవుచున్నది. ఆంధ్రచరిత్రకారుని వాదము ననుసరించి ఇట్లు సరిపోవదు. ఎట్లైనను సరిపెట్టవలయుననను నూహతో ఆచరిత్రకారుడు శ్రీముఖుని తరువాత ఎందఱిరాజులనో విస్మరించి ౧, ౨, ౩, ౪, ౧౫, ౧౬, ౧౭, నెంబరుగలరాజులు ఒకరితరువాత నొకరు రాజ్యమునకు వచ్చిరని వ్రాసి తికమక చేసిరి. కావున వీరివాదము గ్రాహ్యము కాదు.

శ్రీముఖుని పేరుగల శాసనములు రెండు కానుపించుచున్నవి. 'అందొకటి రాజధానీనగరమగు ధాన్యకటకములోని స్తూపములోను (అమరావతీస్తూపము); రెండవది పశ్చిమాంధ్రదేశమందలి (మహారాష్ట్రము) నానాఘట్టములోని యొకగుహలోను గలవు.'[2]

1. Early History of India. P. 194.
2. ఆంధ్రులచరిత్ర. ప్రథమభాగము, పుట. ౧౦౬.

కృష్ణుడు

శ్రీముఖుని యనంతరము రాజ్యాధిపత్యమును వహించినవాడు అతని సోదరుడగు కృష్ణుడని విష్ణుపురాణము వాకొనుచున్నది.3

ఈతడు క్రీ.పూ. ౧౮౪ మొదలు ౧౭౬ వరకు పదునెనిమిది సంవత్సరములు రాజ్యముచేసెను. వీని పేరుపహరించిన శాసనమొకటి నాసిక్ పట్టణసమీపమున ఒక చిన్న గుహాలో చూపట్టుచున్నది. శాతవాహన వంశజుడైనకృష్ణుడను రాజుద్యోగాధికారులలో నొకనిచే ఆ గుహ త్రవ్వింపబడినట్లు అందు వ్రాయబడియుండుటచే కృష్ణుడు మహారాజనియు. ఇతడనేకరాజులను జయించి ఆంధ్రరాజ్యపు పొలిమేరను గోదావరిమూలస్థానమగు నాసికాత్ర్యంబకేశ్వరమువరకు జరిపెననియు4 మన మూహింపవచ్చును. ఈతనిరాజ్యపు పడమటి సరిహద్దు అరేబియాసముద్రము వంటిదియుండవచ్చుననియు5 విదర్భదేశము, మధ్యరాష్ట్రములు, హైదరాబాదుదేశము6 కూడ ఈతనిరాజ్యములోనివే అనియు తెలియుచున్నది.

శ్రీమల్లశాతకర్ణి

ఈతడు కృష్ణునితరువాత రాజ్యభారమువహించి క్రీ. పూ. ౧౭౬ మొదలు ౧౬౬ వరకు పదిసంవత్సరములు రాజ్యపాలనముచేసెను. క్రీ. పూ ౧౮౪ మొదలు ౧౪౮ వరకు మగధ రాజ్యపాలనముచేసిన పుష్యమిత్రునకును, ఆకాలముననే వైదిశానగరమున మగధరాజ ప్రతినిధిగానుండిన పుష్యమిత్రుని కొమారుడగు అగ్నిమిత్రునకును ఈమల్లశాతకర్ణి సమకాలికుడుగా గన్పట్టుచున్నాడు.7 ఆకాలమున విదర్భదేశమునకు యాజ్ఞసేనిని8 అనువాడు పాలకుడు. అతడు ఆంధ్రరాజులకు సామంతుడై యుండెను.9 క్రీ. పూ. ౧౭౦ ప్రాంతమున యాజ్ఞసేనికిని అగ్నిమిత్రునకును పోరుజరిగినది. అందు అగ్నిమిత్రునిచేయి మీదైనను కొలదికాలములోనే ఆంధ్రరాజులు విదర్భదేశమును తిరిగి జయించిరని ఊహింపనైయున్నది.10

ఈమల్లశాతకర్ణియే కళింగరాజగు ఖారవేలునకు కూడ సమకాలీనుడని చెప్పవచ్చును. ఖారవేలుడు ఆంధ్రరాజగు శాతకర్ణిని లెక్కచేయక కాశ్యపక్షత్రియులకు సాయముచేయుటకై పశ్చిమమునకు ఒక చతురంగబలమును తన పరిపాలనకాలమున రెండవసంవత్సరములో పంపెననియు, మఱియు నాతడు ఆంధ్రులకు సామంతులైయున్న రాష్ట్రికులను, భోజకులను తన పరిపాలనకాలమున నాల్గవసంవత్సరములో పాదాక్రాంతులుగ చేసెననియు ఖారవేలుని హాతిగుంఫా శాసనమువలన తెలియుచున్నది.11 ఇందువలన ఖారవేలుడును శాతకర్ణియు ప్రత్యర్థులై యుండవలయును గాని స్మిత్తుమొదలగు చరిత్రకారులు వ్రాసినట్లు వారిరువురును స్నేహితులైయుండి యుండరని తెలిసికొననగును. ఖారవేలుడు తనరాజ్యకాలమున పండ్రెండవ సంవత్సరములో మగధరాజగు బృహస్పతిమిత్రుని ఓడించెనని హాతిగుంఫా శాసనము చెప్పుచున్నది. అందాతడు స్మిత్తుమొదలగు చరిత్రకారులు వ్రాసినట్లు శాతకర్ణి సాహాయ్యము పొందియుండలేదని శాసనపాఠకులు గ్రహింపగలుగుదురు. ఖారవేలు

---

3. Civilisation in Ancient India. R. C. Duth. Part II. P. 39.
4. హిందూమహాయుగము. పుట, ౧౩౯.
5. This is indicated by the inscriptions at Nasik (No. 1144) and at Nanaghat, 50 Miles Northwest of Poona (No. 1114).
6. Cambridge History of India, Edited by E. J. Rapson.
7. Ibid.
8. కాళిదాసు, మాళవికాగ్నిమిత్రము.
9. Cambridge History of India.
10. Ibid.
11. Journal of the Bihar and Orissa Research Society (Jayaswal's translation of Kharavela's Hathigumpha Inscription).

నకు సమకాలీనుడైన శాతకర్ణి ఈశాతకర్ణి గాక శ్రీముఖు నకు పూర్వమే ఎప్పుడో ఒకప్పుడు ఉండెనని తాము భావించు మఱియొక శాతకర్ణియై యుండునని ఆంధ్ర చరిత్రకారుడనుచున్నాడు.[12] ఇది ఆధారము లేనిమాట.

నానాఘట్టము గుహాలోని ఆకాలమునాటి శాసనములవలన నాయనికాదేవి లేక నాగనికాదేవి ఈ శాతకర్ణి పట్టపురాణి అనియు, కుమార భాయగా, కుమారహాకుశ్రీ, కుమారసాతవాహను లీతని పుత్రులనియు తెలియుచున్నది.[13] వీరందఱి విగ్రహములు ఆ గుహాలోనున్నవి.[14] ఈ రాకుమారులముువ్వురిలో నొక రును పెద్దవారై సింహాసన మెక్కినట్లు కనుపించదు.[15] ఈ శాతకర్ణి తరువాత రాజ్యభారమును వహించినది

పూర్ణోత్సంగుడు

ఈతడు క్రీ. పూ. ౧౬౮ మొదలు ౧౫౧ వఱకు పదునెనిమిది సంవత్సరములు రాజ్యమేలెను. ఈకాలమున అనగా క్రీస్తు పూర్వము రెండవశతాబ్దిమధ్యభాగమున ఉజ్జయిని ఆంధ్రరాజులపాలనములో నుండెనని నాణెములవలన తెలియుచున్నది.[16]

ఇప్పటినుండి 17-వ రాజగు హాలుడు క్రీ. శ. ౬౬ లో గద్దె యెక్కునంతకును ఆంధ్రరాజులచరిత్ర విస్మృతిగహనము పాలైయున్నది. పురాణములందు చెప్పబడిన ఆయారాజుల పేళ్లుమాత్రము వినబడుచున్నవి గాని వారి రాజ్యకాలవిశేషము లించుకంతయు తెలియవచ్చుటలేదు. భరుకచ్ఛమునకు దక్షిణమునను్న దేశమునకు ఏలికయని పెరిప్లసుగ్రంథకర్తచే పేర్కొనబడిన సాంబానస్ (మాంబారస్) అనువాడు ఆంధ్రరాజులలో 8-వ వాడైన లంబోదరుడై యుండునని కృష్ణస్వామి అయ్యంగారు ఊహించుచున్నారు.[17] క్రీ. పూ. ౫౦-వ సంవత్సర ప్రాంతమున విదిశారాజ్యము (తూర్పుమాళవ దేశము) ఆంధ్రరాజుల పాలనలోనికి వచ్చెనని శాసనములు చెప్పుచున్నవి.[18] క్రీ. పూ. ౨౬-వ సంవత్సరమున, ఆంధ్రరాజులలో పండ్రెండవవాడగు కుంతల శాతకర్ణియో, లేక పదమూడవవాడగు శాతకర్ణియో, లేక పదునాల్గవవాడగు ప్రథమ పులమాయియో కాణ్వవంశజుడగు సుశర్మయను మగధరాజునుచంపి మగధ రాజ్యము నాక్రమించుకొనియెను.[19]

ఇట్లు ఆంధ్రరాజులు మాగధసామ్రాజ్యమును చేకొని పాలించిరని పురాణములు పేర్కొనియుండుటయు, చీనాచక్రవర్తులు చీనాదేశపు చరిత్రకారులు బౌద్ధద్వీపవాసులు యవద్వీపవాసులు వీరిని ఇండియా చక్రవర్తులని పేర్కొనియుండుటయు, పాండ్య చోళ కేరళములను పాలించినరాజులు వీరిని మగధరాజులని పేర్కొనియుండుటయు వీరు మగధరాజ్యపాలకులనుట కు నిదర్శనములు.[20] 'భిల్సా' నగరమందలి కట్టడములు (Topes at Bhilsa) కూడ ఇందులకు నిదర్శనములు.[21] ఇంతకుమించి ఈనిదర్శనములను బలపఱచుటకుతగినశాసనములుకాని, నాణెములుకాని చూపట్టుటలేదు.[22] ఈ విషయము భావిపరిశీలనమున కాని నిర్ణయించుటకు వీలుచాలదు.

క్రీస్తుశకము ప్రథమశతాబ్దిని ఆంధ్రసామ్రాజ్యపరిపాలకులలో ప్రసిద్ధికెక్కినవాడు

---

12. ఆంధ్రులచరిత్ర. భా. ౧; పు. ౧౧౫.
13. Cambridge History of India.
14. ఆంధ్రులచరిత్ర. భా. ౧. పు. ౧౧౩.
15. Cambridge History of India.
16. Rapson's Indian Coins, P. 23-24.
17 Beginnings of South Indian History. (Krishna Swamy Iyengar).
18. Cambridge History of India.
19. V. A. Smith's Early History of India.
20. ఆంధ్రులచరిత్ర.
21. Dubreuil's Deccan.
22. Early History of India- V. A. Smith P. 193.

హా లు డు

ఈతడు క్రీ. శ. ౧౯ మొదలు ౨౪ వఱకు అయిదేండ్లు రాజ్యపాలన చేసెను. ఈతడు సింహళరాజు కొమార్తెను పరిణయమాడెను.[23] ఈరాజన్యుడు విద్యాభిమాని, విద్యారసికుడు. ఇతడు విక్రమార్క, భోజ, కృష్ణరాయసదృశుడై విద్వాంసులను కవులనుఆదరించుచు తానును విద్వాంసుడును కవియునై యుండెను.[24] ఇట్లు హాలునికాలమున రాజపోషణము లభించుటచే దేశభాషలు బాగుగా నభివృద్ధిపొందెను.

ప్రాచీన మహారాష్ట్రి ప్రాకృతములో హాలుడు 'సప్తశతి' యను నీతి శృంగారపద్యకావ్యమును రచించెను. అందు మనోహరమైన అలంకారములు కలవు.[25] మచ్చునకొకటి.........'చంద్రుడను కలహంస ఈ రాత్రి భాగమున ఆకాశమను నిర్మల కాసారమునందు విడివడియున్న నక్షత్రపద్మముల నడుమ సుఖప్రవాహము కావించుచున్నది.' ....ఈ కావ్యమును శ్రీనాథుడు 'నూనూగుమీసాల నూత్నయౌవనమున' తెనిగించియుండెను. హాలుని సప్తశతిని బాణకవి తన హర్షచరిత్రమునందు పొగడియున్నాడు. 'కావ్య ప్రకాశిక' లోను, 'సరస్వతీ కంఠాభరణము'లోను, ధనికకృత'దశరూపకవ్యాఖ్యానము'లోను సప్తశతినుండి పద్యములుదహరింపబడినవి.[26]

హాలుని మంత్రి గుణాఢ్యపండితుడు పైశాచీ భాషలో (ఇది ప్రాకృత భాషలో నొక భేదము) 'బృహత్కథ'ను, 'కాతంత్రవ్యాకరణము'ను రచించెను. హాలుని ఆస్థానమున సకలవిద్యలు నెలకొని యుండెనని తెలియుచున్నది.[27] గుణాఢ్యుడు హాలుని మంత్రికాడని ఆంధ్రచరిత్రకారుని అభిప్రాయము. అందుకు వారాధారములు చూపలేదు. హాలుడు, సాలనుడు, కుంతలుడు, శాలివాహనుడు—ఈనాలుగును ఒక్కనిపేరులే యని హేమచంద్రుడు తన దేశకోశమునందు చెప్పియున్నాడు. క్రీ. శ. ౭౮-వ సంవత్సరమునుండి లెక్కింపబడుచున్న శాలివాహన శకమునకు ఈహాలశాతవాహనుడే కర్తయని కొందఱనుచున్నారు.

హాలుని అనంతరము మండలకుడు (క్రీ.శ.౨౪—౨౯), పురీంద్రసేనుడు (క్రీ. శ. ౨౯-౩౪), సుందర స్వాతికర్ణుడు (క్రీ. శ. ౩౪-౩౫), చకోరస్వాతికర్ణుడు (౬ మాసములు)ను క్రమముగా ఒకరి తరువాత ఒకరు రాజ్యమేలిరి. ఇందు చకోరస్వాతికర్ణి వాసిష్ఠీపుత్రుడు: అనగా ఇతనితల్లి వసిష్ఠగోత్రమువారి ఇంటి ఆడుబడుచు. ఈ రాజునొద్దనుండి తరువాతి రాజులందరును తమ తల్లులపేళ్లు శాసనాదులలో చెప్పుచువచ్చినందున వీరితల్లులు విఖ్యాతవంశజలనియు, లేక విద్యాదిగుణములచే విఖ్యాతలనియు మన మూహింపవలసియున్నది.[28] ఈతనిని మొదటి విలివాయకురుడని స్మిత్తు పిలుచుచున్నాడు.

ఈయాంధ్రరాజులకాలమున యవన శక పహ్లావులను విదేశీయులువచ్చి దేశముపైబడి కల్లోలము గావించిరి. ఇట్టి శకరాజులలోనివాడైన క్షహరాటానహపానుడను ఘూర్జర దేశపాలకుడు ఈకాలమున విజృంభించి మహాక్షాత్రపబిరుదమును తాల్చి ఆంధ్రరాజ్యములోనిదగు మహారాష్ట్రమును జయించి, ఆభాగమునకు ఋషభదత్తుని రాజప్రతినిధిగచేసి పరిపాలింప దొడగెను. నహపానుడు ఋషభదత్తునకు తనకుమార్తె యగు దక్షమిత్రనిచ్చి పెండ్లిచేసెను.[29] శ్రీముఖ శ్రీకృష్ణ శాతవాహనులచే జయింపబడిన ఈమహారాష్ట్ర భూభాగమిట్లు ఆంధ్రరాజుల చేజాఱిపోయినది.

చకోరస్వాతి కర్ణునితరువాత
శివస్వాతి

గద్దెనెక్కి క్రీ. శ. ౩౫ మొదలు ౧౧౩ వఱకు ఇరువదియెనిమిది వత్సరములు రాజ్యముచేసెను. పశ్చిమాంధ్రదేశమును (మహారాష్ట్రమును), నహపానుడు జయించి ఈదినములలో రాజ్యముచేయుచుండుటచే శివస్వాతి

---

23. సప్తశతి.
24. హిందూమహాయుగము, ౧౩౯ పుట.
25. History of Sanscrit Literature.
26. ఆంధ్రులచరిత్ర, భా. ౧ పు ౧౧౯
27. ప్రాచీన విద్యాపీఠములు.
28. హిందూమహాయుగము.
29. ఆంధ్రులచరిత్ర.

పూర్వాంధ్ర దేశమునుమాత్రమే పరిపాలించెనని చెప్పవలసియున్నది. ఈతడు మాధారీపుత్రుడు. ఇతనికి శకసేనుడని బిరుద ముండుటవలన[30] ఈతడు శకవంశపు రాజులను ఓడించినట్లును, పశ్చిమాంధ్రదేశమును క్షాత్రపులకు కోల్పోవుటచే శాతవాహన వంశమునకు కలిగిన అపకీర్తిని పోగొట్టుకొనుటకు ప్రయత్నించినట్టులును కానవచ్చుచున్నది. ఈతనిని శివాలకురుడని స్మిత్తు పిలుచుచున్నాడు.

౭

గౌతమీపుత్ర శాతకర్ణి

శివస్వాతిపిమ్మట ఆతనికుమారుడు గౌతమీపుత్ర శాతకర్ణి రాజ్యభారమువహించి క్రీ.శ. ౧౧౩ మొదలు ౧౩౮ వఱకు ఇరువదిఅయిదు సంవత్సరములు పరిపాలించెను. ఈతడు వీరచూడామణి; రాజనీతిధురంధరుడు. ఆంధ్రరాజులందఱిలో రాజ్యవిస్తృతినిబట్టి చూచినను, సైనికవిజయములబట్టి చూచినను గౌతమీపుత్రశాతకర్ణి మిద్దెమీది దివ్వెవలె వెలుగొందుచున్నాడు. ఈతని తండ్రి శివస్వాతి, తల్లి గౌతమీబాలశ్రీ, భార్యవాసిష్ఠి, కుమారుడు (వాసిష్ఠీపుత్ర) శ్రీపులమాయి.

నహపానుని జయించుట

గౌతమీపుత్రుడు పరాక్రమశాలి: మొక్కవోని స్వదేశాభిమాని. ఇతడు కృష్ణరాయలవలె దిగ్విజయయాత్రసల్పి తనపూర్వు లిదివరలో గోల్పోయిన పశ్చిమాంధ్రరాష్ట్రమును జయించి ప్రతిష్ఠాననగరమున తన కుమారుడును యువరాజును అయిన శ్రీపులమాయిని తనకు ప్రతినిధిగా నియమించెను. ఈతనివిజయధాటికి వెఱచి యవనశకపహ్లవు లితనితో సంధికావించుకొని ఇతనికి దోసిలియొగ్గియుండిరి. పశ్చిమాంధ్రరాష్ట్రమును జయించుటతో ఈతని దోఃకండూతి తీరినదికాదు. శాతవాహనవంశమునకు ప్రత్యర్థిగానుండిన ఖగరాటనహపానుని సంపూర్ణముగ పరాజయము నొందింపవలయునని ఆతడు సంకల్పించుకొనెను. మహాత్ములు సిద్ధసంకల్పులుగదా! తోడనే ఆతడు తనదుర్జయసైన్యముతో ధాన్యకటకనగరమునుండి బయలుదేరి ప్రతిష్ఠానమునుండి సేనాబలముతో సాహాయ్యార్థమువచ్చుచున్న పులమాయినికలసికొనిసౌరాష్ట్రదేశముపైదండెత్తిపోయి క్రీ.శ.౧౨౬-లో సౌరాష్ట్రసేనలనుచీల్చిచెండాడి నహపానునిచంపి ఖగరాట వంశమును దుంపశుద్ధిగ నిర్మూలించెను. ఆనాడు

శా. సౌరాష్ట్రేశ్వరు శేషదుర్గశిఖరాంచన్మౌళిభాగంబుపై
తరామార్గమలంకరింపబడియెన్ త్రైలింగరాజ్యధ్వజ
స్ఫారోదంచితలోహితచ్ఛటలనాసాయంసమారంభవే
ళారోచిస్సులమందవాయుమృదులీలావీచికాశ్రేణులన్.

—విశ్వనాథము సత్యనారాయణ

ఇట్లు నహపాన వంశమును నిర్మూలించి, నహపానుని నాణెములమీద తన నామమునుకూడ ముద్రించి, గౌతమీ పుత్రుడు తనకాప్రాంతమునందు చష్టనుని రాజప్రతినిధిగా నియమించెను.

చష్టనుడు

చష్టనుడు శకవంశజుడగు క్షాత్రపుడు. ఈతడు మాళవదేశములోని ఉజ్జయిని రాజధానిగా రాజ్యమేలెను. ఈతడు గౌతమీపుత్రునకు ప్రతినిధిగాక ఈఉజ్జయినియేలు స్వతంత్రుడైన క్షాత్రపరాజను వీరభద్రరావువ్రాత నిరాధారమైనది. ఏమందురా? మాళవదేశమునకు మఱియొక నామమైన అకరావంతిదేశము[31] గౌతమీపుత్రుని రాజ్యములోనిదేయని గౌతమీబాలశ్రీ శాసనము చెప్పుచున్నది[32]. అట్లగుట గౌతమీపుత్రునకు లోబడియుండిన మాళవదేశమును పాలించుచుండిన చష్టనుడు స్వతంత్ర రాజగుటెట్లు? కావున చష్టనుడు గౌతమీపుత్రునకు సామంతుడే యని గ్రహింపవలసి యున్నది. క్షహరాట నహపానుని వంశమునంత నిర్మూలముచేసిన గౌతమీపుత్ర శాతకర్ణి మరల నాసమూహములోని విదేశస్థునే పాలకునిగా చేసెననుట నమ్మదగినది కాదని వీరభద్రరావు వాదన. ప్రత్యర్థియగు పురుషోత్తమునే తాను జయించిన హైందవరాజ్యమునకు ప్రతినిధిగా నియమించి రాజ్యాంగకోవిదత్వము వెల్లడించిన అలగ్జాండరునకు

30. హిందూమహాయుగము.
31 Rapson: Indian Coins.
32. Karli Inscription (No. 47).

వలెనే గౌతమీపుత్రుడును తాను జయించిన మాళవదేశమునకు (ప్రత్యర్థిజాతికి చెందిన) చష్టనుని రాజప్రతినిధిగా నియమించుటలో నమ్మరాని దేమున్నది?

ఇతరరాజులతో మైత్రి

ఈకాలమున వంజీపురము రాజధానిగా చేరదేశమును పాలించుచుండిన 'చెంకుటువాను'నకును, సింహళద్వీపరాజగు గజబాహునకును, గౌతమీపుత్రశాతకర్ణికిని మిక్కిలి మైత్రియుండెను. ద్రమిళరాజైన చెంకుటువానునకును- ఆర్యరాజులైన విజయసేన, కనకసేనులకునుజరిగిన జాతియుద్ధములో గౌతమీపుత్రుడు పూర్వపుమైత్రినుపలక్షించి చేరరాజుపక్షమునచేరి జయమందెనని తెలియనచ్చుచున్నది. ఇల్లంకో అడికాల్ అను ద్రమిళకవి విరచితమైన శిలప్పదికారమీ విషయమును తెలుపుచున్నది. శాసనాదులీవిషయమును బలపఱచకుండుటచే ఇది ఇంకను విమర్శింపవలసియున్నది.

సర్వమతసమత్వము

గౌతమీపుత్రుడు బౌద్ధమతావలంబకుడు. అట్లయ్యు ఆతడు సర్వమతములను సమదృష్టితో చూచిన ప్రాజ్ఞుడు. ఆనాడు జైన, బౌద్ధ, శైవమతములు ప్రజాహృదయావశీకరణమునకై పెనగులాడుచుండెను. ఇట్టి సంక్షోభసమయమున పరమతసహనమును పాటించి ఆతడు మత విప్లవము కలుగకుండ దేశక్షేమంకరముగ పాలనము చేసెను. ఆతడు బౌద్ధభిక్షువుల కనేకాగ్రహారములను దానము చేసెను. ఆతడు వర్ణసంకరము కాకుండ తగు కట్టుదిట్టములను చేసి వర్ణాశ్రమధర్మములను పాటించిన సదాచారసంపన్నుడు.

రాజనీతి

గౌతమీపుత్రుడు రాజనీతికోవిదుడు. ఈతని రాజనీతికోవిదత్వమును వెల్లడించుటకు ఒక తార్కాణము చూపట్టుచున్నది. విదేశీయులైన శక యవన రాజులు దండెత్తివచ్చినప్పుడు అదివఱకేవచ్చి స్వదేశస్థులలో కలిసిపోయిన విదేశీయులు రాజద్రోహముతలచి స్వాతంత్ర్యము ప్రకటించి రాజ్యవిచ్ఛిత్తికిని రాజ్యవిప్లవమునకును గడంగకుండుటకై ఆతడు వారిపై శాస్త్రీయముగ విధించిన పన్నులనుకూడ తీసివేసెను. రాజ్యాంగ నేతృత్వమన నిట్టిదికదా!

సామ్రాజ్యవిస్తీర్ణము

గౌతమీపుత్రుని కాలమున ఆంధ్రసామ్రాజ్యము మిక్కిలి విస్తృతమయ్యెను. అసిక, అస్మిక, మూలక, సురాష్ట్ర, కుకుర, అపరాంత, అనూప, విదర్భ, అకరావంతిదేశము లీతనిరాజ్యములోనివని నాసికశాసనము తెల్పుచున్నది. ఈదేశము లెక్కడెక్కడివో తెలిసికొని ఆనాటి ఆంధ్రసామ్రాజ్యపు సరిహద్దులను ఏర్పఱచుకొందము. ప్రస్తుతము రాజపుత్రస్థానము లోని బికనీరు సంస్థానప్రాంతదేశమే పూర్వము అసికదేశమని తెలియవచ్చుచున్నది.[33] అస్మిక మూలికదేశములు దక్షిణాపథదేశములోనివని పురాణములు చెప్పుచున్నవి.[34] కత్తివాడిదేశమును గుజరాతులో నొకభాగమును కలిసిన సురాష్ట్రము.[35] కుకురదేశము రాజపుత్రస్థానములో నొకభాగము.[36] పశ్చిమకనుమలకును అరేబియాసముద్రమునకును మధ్యనున్న ఉత్తర కొంకణదేశమే అపరాంతమన బరగెను.[37] వింధ్యకుసమీపమున నర్మదకు ఎగువున

33. Marsden: Hindu Period.

34. ఆంధ్రులచరిత్ర. భాగము. ౧. పు. ౧౭౨.

35. Rapson's Ancient India (Geographical Notes).

36. ఆంధ్రులచరిత్ర. భా. ౧. పు. ౧౭౩.

37. History of Deccan (Bhandarkar) P. 17 Note 4; Rapson's Indian coins; Cunningham, however, contends (coins of Ancient India P. 102) that Aparanta is western Rajaputana.

మహిష్మతీనగరము రాజధానిగాగలదేశమే అనూప దేశము.[38] మధ్యరాష్ట్రములకు చెందియున్న నేటి బీరారు దేశమే విదర్భదేశము.[39] విదిశానగరము రాజధానిగాగల తూర్పు మాళవదేశమే అకరదేశమనియు, ఉజ్జయినీనగరము రాజధానిగాగల పశ్చిమ మాళవదేశమే అవంతిదేశమనియు తెలియుచున్నది.[40] ఈతడు మగధ రాజ్యపాలకుడై యుండినట్లు 'శిలప్పదికారము' చెప్పుచున్నది.[41] కోల్హాపురప్రాంతదేశముకూడ ఈతనిరాజ్యములోనిదేయని తెలియవచ్చుచున్నది. ఇందువలన గౌతమీపుత్రశాతకర్ణికాలమున ఆంధ్రసామ్రాజ్యము ఉత్తరమున ఆరావళీపర్వతములును గంగాతీరమును మొదలుకొని దక్షిణమున కోల్హాపురము కాంచీపురములవఱకు వ్యాపించియుండెనని విశ్వసింపవచ్చును. వింధ్యాచలము, పారియాత్రము, సహ్యము, కృష్ణగిరి, మలయము, మహేంద్రము, శ్రేష్ఠగిరి, చకోరము మొదలగుపర్వతము లీతని రాజ్యములోనివి.

రాజప్రతినిధులు

ఇంతటి వైశాల్యముగల మహాసామ్రాజ్యమును ధాన్యకటకమునుండి తానొక్కడే పరిపాలించుటకష్టముగానుండునని రాజ్యాంగవేత్త యగు గౌతమీపుత్రశాతకర్ణి తనసామ్రాజ్యములో ముఖ్యమైనస్థలములందు రాజప్రతినిధుల నియమించిన ట్లూహింపవచ్చును. ఇట్టి రాజప్రతినిధులలో శ్రీపులమాయి, చస్తనుడు, విలివాయకురుడుఅను వారి పేళ్లు వినబడుచున్నవి. ఇందు శ్రీపులమాయి(గౌతమీపుత్రునికొమారుడు, యువరాజు) ప్రతిష్ఠానపురమురాజధానిగా మహారాష్ట్రమును తండ్రిపేరపాలించెను. చస్తనుడనుప్రతినిధి ఉజ్జయినిరాజధానిగా మాళవసౌరాష్ట్రదేశములను పాలించెను. కోల్హాపురము రాజధానిగా దక్షిణదేశమును బోలియోకురోసు అని 'టోలెమి' పేర్కొనిన విలివాయకురుడను ప్రతినిధి రాజ్యమేలెను. ఈతనిని గోతమిపుత్రవిలివాయకురుడని కోల్హాపురనాణెములు కొన్ని పేర్కొనుటచే ఇతడును గౌతమీపుత్రశాతకర్ణియును ఒక్కడే యని స్మిత్తు భ్రాంతిపడి యున్నాడు. ఈముగ్గురిప్రతినిధులపేళ్లుగాక గౌతమీపుత్ర శాతకర్ణికి గోవర్ధనములో సైన్యాధికారిగానున్న విష్ణుపాలితుడనువానిపేరుకూడ నొకశాసనములో వినుపించుచున్నది.[42]

ప్రతిభాప్రాగల్భ్యములు

ఎవడు తనగర్భశుక్తి ముక్తాఫలమై జనించుటచే తాను వీరమాతనైతినని గౌతమీబాలశ్రీదేవి[43] మనసార సంతోషించెనో, ఎవడు ఖగరాడ్వంశనిర్ధూమధాముడో, ఎవడు దిగ్విజయయాత్రసల్పి సురాష్ట్ర, అనూప, అపరాంత, అకరావంతి, విదర్భదేశములను జయించి సార్వభౌమపదవిని పొందెనో, ఎవని ఆజ్ఞలను రాజన్యవరులనేకులు తులసీదళములవలె శిరసావహించిరో, ఎవడు శాతవాహనవంశగౌరవమును పునస్థాపితము గావించెనో, ఎవడు తనతరువాతి ఆంధ్రులకు కీర్తిభిక్షపెట్టి చిరస్మరణీయుడయ్యెనో ఆగౌతమీపుత్ర శాతకర్ణి శాతవాహనుని యశోగీతమును ఆంధ్రులమగు మనము దినదినము పారాయణచేయవలసియున్నది. ఈతని కీర్తిగీతమును ఆలపించు ఒకశాసనములోని[44] అంశముల నుదహరించుచు ఈతని చారిత్ర మింతతో విరమించుచున్నాను.

'గౌతమిపుత్ర శాతకర్ణి శాతవాహనుడు రాజాధిరాజు. అస్మిక, అసిక, మూలక, సురాష్ట్ర, కుకుర,

---

38. రఘువంశము.

39. Rapson's Ancient India (Geographical Notes).

40 Ibid. 'Malwa was sometimes divided into two kingdoms: Avanti or western Malwa with its capital Ujiine or Ujjain, and Akara or eastern Malwa with its capital Vidisa (Bhilsa.)

41. Tamils Eighteen Hundred years ago.

42. ఆంధ్రులచరిత్ర భా. ౧, పు. ౧౩౦.

43. See Karli Inscription (No. 47).

44. Epigraphia Indica; Page 90; No. 2 (Buhler's Translation). ఆంధ్రులచరిత్ర.

అపరాంత, అనూప, విదర్భ, ఆకరావంతి దేశములకు పాలకుడు. ఆతడు వింధ్యావతము, పారియాత్రము, సహ్యము, కృష్ణగిరి, మలయము, మహేంద్రము, శ్రేష్ఠగిరి, చకోరము మొదలగు పర్వతముల కధినాథుడు. ఆతని ఆజ్ఞలను రాజన్యవరు లనేకులు విధేయులై శిరసావహించి పాదపూజ లర్పించుచుండిరి. ఆతని సామ్రాగ్రి వాహనజంతువులు మూడు సముద్రములనుండి జలమును త్రాగుచుండినవి. శరణుజొచ్చినవారిని సంరక్షించెను. తనప్రజల సుఖదుఃఖములను తనవిగా భావించుకొనియెను. మానవప్రకృతికి ననుగుణములగు ధర్మార్థకామముల నెట్టికాలముల నెట్టిప్రదేశముల నేరీతి ననుభవింపవలయునో దానింగూర్చి చక్కగ నాలోచించెను; ఆతడు విద్యానిధి, సజ్జనులకాశ్రయుడు, కీర్తికిరవైనవాడు; సదాచారసంపన్నుడు, సద్వర్తనకు బెట్టినపేరు, అతడొక్కడే ప్రజ్ఞావంతుడు, అతడొక్కడే ధనుర్విద్యావిశారదుడు; అతడొక్కడే వీరుడు; అతడొక్కడే బ్రాహ్మణసంరక్షకుడు. అతడు బ్రాహ్మణజాతి వర్ధిల్లుటకు మార్గముకలుగచేసెను; వర్ణసంకరాభివృద్ధి నడ్డగించెను. అతనిశూరకృత్యములు రామకేశవార్జున భీమసేనాదుల శూరకృత్యములను మించియుండెను. అతని పరాక్రమము నాభాగ, నహుష, జనమేజయ, సగర, యయాతి, రామాంబరీషాదులను మించియుండెను; అసంఖ్యేయములయిన యుద్ధములలో శాత్రవసమూహంబులను నిర్మూలము చేసెను! క్షత్రియుల గర్వభంగము గావించెను; యవనశక పహ్లావుల నాశముగావించెను; ఖగరాటవంశమును కూకటివ్రేళ్లతో పెకలివేసి యూరుపేరులేకుండ ధ్వంసముచేసెను. శాతవాహన వంశముయొక్క కీర్తి పునస్థాపితము గావించెను.'

(సశేషము)

కాలపురుషున కిదె నమస్కార శతము

ప్రతివాది భయంకరం రంగాచార్యులు గారు

పవలు రాతిరియును బదయుగంబై యొన
 గూర్చు నెవ్వనికి నకుంఠితగతి
జగముచుట్టంబును జందురుఁ డెవని య
 క్షిద్వంద్వమై చు శాసింతు జగము
లెక్కవెట్టగరాని చుక్కలన్నియు నేని
 వీరభటాళియై వెలయుచుండు
ముప్వేలుపులుఁగూడ నెవ్వాని యానతిఁ
 దలఁదాల్చి పాలింపఁ దప్పకుండ
రట్టి లోకైకనాథున కఖిలకర్త
కఖిలభర్తకు హర్త కనంతునకును
నాదిరహితున కచలున కవ్యయునకుఁ
గాలపురుషున కిదె నమస్కార శతము.

అన్యులకు నేరికినిఁ దెలియంగ రాక
నలుపఁబడు కార్యములనైన సర్వసాక్షి
యగుచుఁ బరికించు పరమాత్మ కాచరింతుఁ
గాలపురుషున కిదె నమస్కార శతము.

సస్యసుశ్యామలం బగు జగతి నొక్క
క్షణములోన నెడారిఁగా నలుపు నద్భు
త ప్రభావముఁ గలయట్టి దాడిదొరకుఁ
గాలపురుషున కిదె నమస్కార శతము.

పగులఁ గొట్టంగరానట్టి బండరాళ్ళ
నిండుచోటుల మరునాఁడె దండిపైరు
పంటలను నింపఁ గల ప్రభావాధికునకుఁ
గాలపురుషున కిదె నమస్కారశతము.

గణన సేయంగరాని భోగములలోనఁ
దేలియాడుచుండెడి గొప్ప యేలికలను
జగము వెఱగంద నిరుపేదలుగ నొనర్చు
కాలపురుషున కిదె నమస్కార శతము.

ఒడల ధరియించుటకుఁ బుట్టమొకటి లేక
యెండవానలకడుఁ గూర్చు భృత్యుఁడైన
భాగ్యహీను మహారాజపదవి నుంచు
కాలపురుషున కిదె నమస్కారశతము.

పరమ సద్గుణములకు నావాస మగుచు
బాల్యమున నుండి పరగినభవ్య ఘోర
హేయదుర్వ్యసనంబులఁ ద్రోయఁజాలు
కాలపురుషున కిదె నమస్కార శతము.

వనితల నిరపరాధుల బాలకులను
నిర్దయత వధియించెడి నీచజనులఁ
బరమభాగవతోత్తమత్వమునఁ దేల్చు
కాలపురుషున కిదె నమస్కార శతము.

కనులమూసి తెఱచునంత కాలముననె
జగమునంతయును దలక్రిందుగ నొనర్పఁ
జాలు స్వేచ్ఛావిహార సంచార మతికిఁ
గాలపురుషున కిదె నమస్కార శతము.

ప్రజలెల్ల ధర్మమార్గాను వర్తనులయి
దుర్మార్గములనుండి తొలఁగునట్లు
భగవంతుఁ డరసెడుఁ బాపపుణ్యములన్న
యాస్తికసద్భావ మలరునట్లు
రాజునకును శరీరము ప్రజ యంట నే
లికలు పాటించి పాలించునట్లు
వర్షాతపాదులౌ ప్రకృతి ధర్మంబులు
యానుకూల్యము ప్రజ కబ్బునట్లు
దౌష్ట్యము సమూల నష్టమై ధరణిలోన
నెల్లయెడ సౌష్ఠవము విలసిల్లునట్లు
లుగ్రతను వీడి కరుణ ననుగ్రహింపఁ
గాలపురుషున కిదె నమస్కారశతము.

సదాశివరాయల కొల్లిపఱ శాసనము

(౧)

మూలము[1]

మొదటి రేకు - రెండవ ప్రక్క

శ్రీగణాధిపతయే నమః।[।*][2] నమస్తుంగ శిరశ్చుంబి[3] చంద్రచామరచారవే। త్రైలో

2. క్యనగరారంభ మూలస్తంభాయ శంభవే ।[।౧*॥][4] హరేర్లీలావరాహస్య దంష్ట్రాదండ[ః*] సపాతు వః [।*]

3. హేమాద్రికలశా యత్ర ధాత్రీ ఛత్రశ్రియం దధౌ ।[।౨*॥] కల్యాణాయాస్తు తద్ధామప్రత్యూహతిమిరా

4. పహం।యద్గజోప్యగజోద్భూతం హరిణాపి చ పూజ్యతే।[।౩*॥] అస్తి క్షీరమయాద్దేవై ర్మథ్యమానా

5. న్మహాంబుధేః। నవనీత మివోద్భూత మపనీత తమోపహః[5]।[।౪*॥] తస్యాసీ త్తనయ స్తపోభిర

6. తులై రన్వర్థనామా బుధః।పౌత్త్రస్తస్య పురూరవా భుజబలై ర్రాయు ర్ద్విషాం నిష్ఠురః। తస్యా

7. యు ర్నహుష స్తస్య పరుషో యుద్ధే యయాతి[ః*] క్షితౌ। ఖ్యాత స్తస్య తు తుర్వసు ర్వసునిభః

8. వర్మానీపతేః ।[।౫*॥][6] తద్వంశే దేవకీజాని ర్దీపే తింవభూపతిః। యశస్వీ తులువేంద్రేషు య [శ్రీ]దే

9. దౌ కృష్ణ ఇవాన్వయే [।౬*॥][7] తతో భూ ద్బుక్కమాజాని శ్శౌర్యశక్తిశిపాలకః। అత్రాసవమసా

10. ధంశంః[8] మారిరన్న[ం*] మహీభుజాం।[।౭*॥] నరసా దువభూ త్తస్మా న్నరసావనిపాలకః। దేవ

11. కీనందనా త్కామో దేవకీనందనా దివ।[।౮*॥] వివిధసుకృతో ద్దామే రామేశ్వరప్రము

12. ఖే ముహు ర్ముదితహృదయః స్థనే[9] స్థానే వ్యధత్త యథావిధి [।*] బుధపరివృతో నానా

13. [దానా*]ని యో భువి షోడశ త్రిభువనజనోద్గీతం[10] స్ఫీతం యశః పునరుక్తయన్।[।౯*॥][11] కావే

14. రీ మాశువధ్వా[12] బహలజలరయాం తా[ం*] విలంఘ్యైవ శత్రుం [।*] జీవగ్రాహ[ం*] గృహీత్వా[13] సమి

15. తి భుజవలా[14] త్తంచ రాజ్యం తదీయం। కృత్వా శ్రీరంగపూర్వం తదపి నిజవశే పట్టణం

16. యో బభాసే। కీర్తిస్తంభం నిశాయ[15] త్రిభువనభవన స్తూయమానాపదానః।[౧౦*॥][16] చేరం చో

17. లం చ పాండ్యం తమపి చ మధురావల్లభం మానభూషం [।*] వీర్యోదగ్రం తురుష్కం గజపతి

---

1. నాదగ్గఱనున్న రేకుల ననుసరించి. 2. [*] ఈ గుర్తుగలవి మూలములో లేనివి. [ ] ఈ గుర్తుగలవి మూలములో స్పష్టముగా కనిపించనివి. ( ) ఈ గుర్తుగలవి మూలములో ఎక్కువై అనవసరమగుటచే తీసివేయ వలసినవి. 3. 'శిరశ్చుంబి' అని చదువవలెను. 4. ౧ మొదలు ౪ వఱకు అనుష్టుప్‌శ్లోకములు. 5. 'తమోపహః' అని. 6. శార్దూలవిక్రీడితము. 7. ౬ మొదలు ౮ వఱకు అనుష్టుభులు. 8. 'గుణాభ్రంశం' అని. 9. 'స్థానే' అని. 10. 'త్రిభువనజనోద్గీతం' అని. 11. హరిణీవృత్తము. 12. 'మాశుబధ్వా' అని. 13. 'గృహీత్వా' అని. 14. 'భుజబలాం' అని. 15. 'నిఖాయ' అని. 16. ౧౦, ౧౧ లు స్రగ్ధరా వృత్తములు.

18 నృపతిం చాపి జిత్వా తదన్యాన్| ఆగంగాతీరలంకా ప్రథమచరమభూభృత్తటాంతం
19. నితాంతం [।*] ఖ్యాతం క్షోణీపతీనాం స్రజమివ శిరసాం శాసనం యో వ్యతానీత్| [।౧౧*॥] తిప్పాజీ
20. నాగలాదేవ్యోః కౌసల్యా[17] శ్రీసుమిత్రయోః| దేవ్యో రివ నృసింహేంద్రా త్తస్మా త్పుత్రౌ రథా
21. దివ|[।౧౨*॥][18] వీరౌ వినయినౌ రామలక్ష్మణా వివ నందనౌ| జాతౌ వీరనృసింహేంద్ర కృష్ణరా
22. యమహీపతీ|[।౧౩*॥] రంగక్షితీంద్రాచ్యుతదేవరాయౌ రక్షాధురీణా వివ రామకృష్ణౌ| ఓ
23. బాంబికాయాం నరసక్షితీంద్రా దుభౌ వభూతా మరగేంద్రసానౌ[19]|[।౧౪*॥][20] వీరశ్రీనారసింహః
24. స విజయనగరే రత్నసింహాసనస్థః [।*] కీర్త్యా నీత్యా నిరస్య స్నృగ నల నహుషా న
25. ప్యనన్యా మధాన్యాన్| ఆసేతో రాసుమేరో రవనిసురనుతః స్వైరమాచోదయాద్రే [।*]
26. రాపాశ్చాత్యాచలాంతా దఖిలహృదయ మావర్జ్య రాజ్యం శశాస|[।౧౫*॥][21] నానాదానా న్యకా
27. ర్షీ త్కనకసదసి యః శ్రీవిరూపాక్షదేవ [।*] స్థానే శ్రీకాలహస్తీ శితురపి
28. నగరే వేంకటాద్రౌ చ కాంచ్యాం| శ్రీశైలే శోణశైలే మహతిహరిహ రేహోబలే
29. సంగమే న| శ్రీరంగే కుంభఘోణే హతతమసి మహానందితీర్థే నివృత్తౌ|[।౧౬*॥] గో
30. కర్ణే రామసేతౌ జగతి [త*]దితరే ష్వప్యశేషేషు పుణ్య [।*] స్థానే ష్వార[బ్ధ*]నానావి

రెండవ రేకు - మొదటి ప్రక్క

31. ధబహు[ల*]మహాదానవారిప్రవాహైః| యస్యోదంచత్తురంగప్రకరఖురగర
32. జస్సమ్యగంబోధివర్గ [।*] త్సూత్కృత్ప్రకచ్ఛిదోద్యత్తరకుళిశిఖరోత్కుంఠి
33. తాకుంఠితాభూత్[22]|[।౧౭*॥] ప్రాజ్యం ప్రశాస్య నిర్విఘ్నం రాజ్యం ద్యామివ శాసితుం| తస్మి
34. న్ గుణేన విఖ్యాతే క్షితీంద్రే దివం గతే|[।౧౮*॥][23] తతో ప్యవార్యవీర్యః శ్రీకృష్ణరా
35. యమహీపతిః| బిభర్త్తి మణికేయూరనిర్విశేషం మహీం భుజే|[।౧౯*॥] కీర్త్యా య
36. స్య సమంతతః ప్రసృతయా విశ్వం రుచైక్యం వ్రజే| దిత్యాశంక్య పురా పురా
37. రిరభవ ద్ఫాలేక్షణః ప్రాయశః| పద్మాక్షోపి చతుర్భుజో జని చతుర్వ
38. క్త్రోభ్యవ[24] త్పద్మభూః| కాళీ[25]ఖడ్గమధాద్రమా చ కమలం వీణాంచ వాణీ
39. కరే|[।౨౦*॥][26] శత్రూణాం వాసమేతే పదత ఇతి రుషా కింను సప్తాంబురాసీ [।*] న్స్నానా నే
40. నాత్తురంగ[27] త్రుటితవసుమతీ ధూళికాపాలికాభిః| సంశోష్య స్వైరమే
41. త త్ప్రతినిధి జలధి శ్రేణికా[28] యోవిధత్తే| బ్రహ్మాండ స్వర్ణమేరు ప్రము
42. ఖనిజమహాదానతోయై రమేయైః|[।౨౧*॥][29] స్తుత్యోదార్యః సుధీభిః సవిజయన
43. గరే రత్నసి[ం*]హాసనస్థః [।*] క్ష్మాపాలా న్కృష్ణరాయక్షితిపతి రధరీకృత్య
44. నీత్యా న్నృగాదీన్[30]| ఆపూర్వాద్రే రథా స్తక్షితిధరకటకా దా చ హేమాచ
45. లాంతా [।*] దానైతో రర్థిసార్థే శ్రియమిహ బహుళీకృత్య కీర్త్యా బభాసే|[।౨౨*॥] కృత

17. 'కౌసల్యాం' అని. 18. ౧౨, ౧౩ లు అనుష్టుభులు. 19. 'భూతామరగేంద్ర' అని. 20. ఇంద్రవజ్ర వృత్తము. 21. ౧౫, ౧౬, ౧౭ లు స్రగ్ధరా వృత్తములు. 22. 'చ్ఛిదోద్యత్తరకులిశఖరోత్కుంఠితాకుంఠితాభూత్' అని. 23. ౧౮, ౧౯ లు అనుష్టుభులు. 24. 'చతుర్వక్త్రోభవం' అని. 25. ద్రావిడ 'ళ' కారము. దీనికిని లకారమునకును గల భేదము స్వల్పము. 'ల' వర్ణమునకు దిగువనిచ్చిన వంపుగీటు కొంచెము కదిలి పైనకు త్రిప్పిన 'ళ' వర్ణమగును. 26. శార్దూలవిక్రీడితము. 27. 'సేనాతురంగం' అని. 28. 'శ్రేణికాం' అని. 29. ఇదియు, దీనితరువాతిదియు స్రగ్ధరావృత్తములు. 30. 'నీత్యా నృగాదీన్' అని.

46. వతి సురలోకం కృష్ణరాయే నిజా[ం*]శం తదను తదనుజన్మా పుణ్యశ్లోక మచ్యు
47. తేంద్రః। అఖిలమవనిలోకం స్వాంశమే త్యాగిజేతా విలసతి వారిచేతా
48. విద్వ ద్దిష్టప్రదాతా॥[౨౩*॥][31] అంభోదేన నిపీయమానసలి లో గన్తేృన పీతో ఝ్ఝి
49. త(ః) [।*] స్తప్తో రాఘవసాయకాగ్నిశిఖయా సంతప్యమానః సదా [।*] అంతస్థై వబా
50. డబాముఖానల[32]శిఖాజాలై ర్విశుష్యన్ ధ్రువం [।*] య ద్దానాంబుఘనాంబురంబు
51. ధి రయం పూర్ణః సముద్యోతతే॥[౨౪*॥][33] సమజని నరపాలః సత్యధర్మప్రతిష్ఠో వి
52. డయనగర[34]రాజద్ర[త్న*]సింహాసనస్థః [।*] నృగ నళ నహుషాదీ న్నిజయ[35] న్రాజనీ
53. త్యా నిరుపమభుజవీర్యౌదార్యభూ రచ్యుతేంద్రః॥[౨౫*॥][36] క్షితిం ప్రతిష్ఠాపితకీర్త్యదేహే[37]
54. ప్రాప్తే పదం వైష్ణవ మచ్యుతేంద్రే। అధ్యాస్య భద్రాసన మస్య సూను ర్వీరో బభౌ వేంక
55. టదేవరాయః॥[౨౬*॥][38] ప్రశాస్య రాజ్యం ప్రసవాస్త్రరూపే విద్వన్నిధౌ వేంకటరాయభూపే।
56. అభాగధేయా దచిరా త్ప్రజానా[39] మాఖండలావాస మథాధిరూఢే॥[౨౭*॥] రంగక్ష్మా
57. పసుత స్తతః సభగినీభర్తా పవిత్రాన్వయ[40] [।*] స్సుత్రాలంకరణేన పాలితమహా
58. కనాటరాజ్యశ్రియా।[41] శౌర్యౌదార్య సుశీలతోంనతిదయాగాంభీర్య విద్యోతినా [।*]
59. రామక్ష్మాపతినా ప్యమాత్యతిలకైః క్లుప్తాభిషేకోత్సవః[42]॥[౨౮॥*][43] సంహా త్యారినికాయ[44]

రెండవ రేకు: రెండవ ప్రక్క

60. మర్థిజనతాసంత్రాణచింతామణిః [।*] సంతానద్రు రివ స్ఫురన్ సురగిరౌ[45] సాంవా
61. జ్య[46]ం సింహాసనే। ఆసేతో రపి చాహిమాద్రిరచయ న్నాజ్ఞా నిజాజ్ఞాకరా [।*] న్సర్వాం
62. పాలయతే సదాశివమహారాయ శ్చిరాయ[47] క్షమాం॥[౨౯॥*] విఖ్యాతవిక్రాంతిన యస్య
63. యస్య పట్టభిషేకే[48] నియతం ప్రజానాం। ఆనందబాష్పై రభిషిచ్యమానా దేవీ
64. పదం దర్శయతే ధరిత్రీ॥[౩౦॥*][49] గోత్రోద్ధార[50] విశారదం కువలయాపీడాపహారో
65. ద్ధురం [।*]సత్యాయత్తమతిం సమస్త(ం)సుమనస్తోమావనైకాయనం [।*] సంజాతస్మృ
66. తిభూరుచిం సవిజయం సంనందకశ్రీధరం [।*]య[ం*] శంసంతి యశోదయాంచిత
67. గుణం కృష్ణావతారం బుధాః॥[౩౧॥*][51] విఖ్యాతం బహుభోగశృంగవిభవై రుద్దామ
68. దానోద్ధురం [।*] ధర్మైకా స్స్మృతిమాత్రతోపి భువనే దక్షం ప్రజారక్షణే। ప్రా
69. ప్తాం యస్య భుజం భుజంగ మహిభృ ద్దిగ్యంతి[52] కూర్మోపమం [।*] పాతివ్రత్య పతాకికే
70. తి ధరణీం జానంతు సర్వే జనాః॥[౩౨॥*] య త్సేనాధూళిపాళీ శకమశకసముచ్ఛ్రా

---

31. మాలిని. 32. 'అంతస్థై ర్బడబాముఖానలం' అని. 33. శార్దూలవిక్రీడితము. 34. 'విజయనగరం' అని. 35. ంన్నిచయం అని. 36. మాలిని. 37. 'ప్రతిష్ఠాపిత కీర్తిదేహే' అని. 38. ౨౬, ౨౭ లు ఉపేంద్ర వజ్ర వృత్తములు. 39. ందచిరాత్ప్రజానాం అని. లేఖకుడు 'త్ప' వ్రాయుటమఱచి, ముందు 'త' వ్రాసి, దానికి పొల్లు ఇచ్చుట మఱచి దాని నంటియుండునట్లు 'ప్ర' వ్రాసినాడు. 40. ంభగినీ భర్తా పవిత్రాన్వయం అని. 41. 'కర్ణాటరాజ్యశ్రియా' అని. 42. క్లప్తాభిషేకోత్సవః' అని. 43. ౨౮, ౨౯ లు శార్దూలవిక్రీడిత వృత్తములు. 44. 'సంహృత్యారినికాయం' అని. 45. ంస్ఫురన్ సురగిరౌ' అని. 46. 'సామ్రాజ్యం' అని. 47. 'రాయశ్చిరాయక్ష్మాం' అని. 48. 'పట్టాభిషేకే' అని. 49. ఉపేంద్రవజ్రవృత్తము. 50. గోత్రోద్ధార అను దానిలోని 'గో' వర్ణమునకు లేఖకుడు ఉత్వముకూడ నిచ్చినాడు. 51. ౩౧, ౩౨ లు శార్దూలవిక్రీడితములు. 52. ంద్దిగ్ద అని.

71. టసే ధూమరేఖా। రోమాలీకీ ర్తి వధ్వా53 ఇవ భువన మిదం సర్వ మంతర్వహ[ం*]త్యా॥
72. వణీ54 నాణీయసీవ ప్రకటితవిహృతే ర్వీర(ర)లక్ష్మ్యా రణాగ్రే55 [।*]కాంత్యా56 జీమూత
73. పం క్తేః57 కిల సక[ల*]ఖలస్తోమదావానలానాం।[।౩౫॥*]58 తుంగా మేవ దయాం [ప్రవాం*]బుజరుచిం గ[ం*]గోం చ
74. కృష్ణం తనుం [।*] రక్తానీలసితాం త్రివేణి మనఘాం పీఠాంగిరం నర్మదాం। తీర్థానీ
75. తి59 సమామహ త్యవయవైః శేషాద్రివాసీవిభుః [।*] ప్రాయో యస్య విశేషభ క్తిముది
76. తః పట్టభిషేకశ్రియే60 ।[।౩౬॥*]61 ఓమధిప త్యుపమాయితగండ స్తోమ రూప జితాసన62
77. కాండః। భాషెగె 63 తప్పువ రాయరగండః షోడశ నిర్ఝర భూనవఖ[ం*]డః। [।౩౭॥*]64 రాజాధిరా
78. జబిరుదో65 రాజరాజసమాం హృతిః।66 స్వారాజరాజమానశ్రీ[ః*] సీరాజ 67 పరమేశ్వరః ।[।౩౮॥*]68 మూ
79. ఱురాయరగండాంకో మేరులంఘియశోభరః। శరణాగత మందారః పరరాజభయం
80. కరః ।[।౩౯॥*] కరదాఖిలభూపాలః పరదార(సహోదర)సహోదరః। హిందురాయసురత్రా
81. ణ సింధురాజభగీరథః69 ।[।౪౦॥*] విష్టపత్రయవిఖ్యాతో దుష్టశార్దూలమర్దనః। అరిభ
82. గండభేరుండో హరిభ క్తిసుధానిధిః ।[।౪౧॥*] వర్ధమానాపదానః శ్రీరర్ధనారీనటే
83. శ్వరః। ఇత్యాదివిరుదై70 ర్వందితత్వా నిత్య మభిష్టుతః।[।౪౨॥*] కాంభోజ71 భోజ కాళింగ కరహా
84. టాదిపార్థివైః। సేవితపల్లవపదం ప్రాప్తైః సందర్శితనృపోపదః72 ।[।౪౩॥*] సోయం నీతివిశా
85. రదః సురతరు స్పర్ధాలు విశ్రాణనః [।*] సర్వోర్వీశనతః సదాశివమహారాయ క్ష్మ
86. మానాయకః। బాహౌ వంగదనిర్విశేష మఖిలాం సర్వం సహో ముద్వహ [।*] న్విదత్తాగ్రిణా73 ప
87. రాయణో విజేయతే74 వీరప్రతాపోన్నతిః ।[।౪౪॥*]75 బాణాం గార్ణవ శీతా[ం*]శు గణితే
88. శకవత్సరే(ం)76 [।*] వత్సరే శోభకృన్నామ్ని77 మాసి భాద్రపదాహ్వయే(ం)।78 [।౪౫॥*]8 వ్యతీ

మూడవ రేకు: మొదటి ప్రక్క

89. పాతమహాయోగే రోహిణీతారకాన్వితే। కృష్ణపక్షే చ కపిల
90. షష్ఠ్యాం మంగలవాసరే (ం)79[॥౪౬॥*] తుంగభద్రానదీతీరే తులసీవనపావనే। సం
91. నిధౌ విట్ఠలేశస్య సర్వసంపద్విధాయిని ।[।౪౭*॥] నానాశాఖాభిధాగోత్రే8
92. సూత్రేభ్య శ్శాస్త్రవి త్తయా (ం)81 [।*] విఖ్యాతేభ్యో ద్విజాతిభ్యో వేదవిద్భ్యో విశేష
93. తః ।[।౪౮॥*] శ్రీకొండవీడుసీమాంత ర్వాసినం సస్యభాసినం। వెల్నాడుకే వ

53. ‘కీర్తిర్బధ్వా’ అని. 54. ‘వేణీం అని. 55. ‘విహృతే ర్వీరలక్ష్మ్యా రణాగ్రే’ అని. 56. ‘కాంత్యా’ అని. 57. ‘పఙ్క్తేః’ అని. 58. స్రగ్ధర. 59. ‘తీర్థానీతిం అని. 60. ‘పట్టాభిషేకశ్రియే’ అని. 61. శార్దూలవిక్రీడితము. 62. ‘జితాసనం అని. 63. ‘భాషెగెం అని. 64. దోధకవృత్తము. 65. ‘జబిరుదో’ అని. 66. ‘హృతిః’ అని. 67. ‘శ్రీరాజం అని. 68. ౩౮ మొదలు ౪౧ వఱకు అనుష్టుభులు. 69. ‘సింధురాజభగీరథః’ అని, 70. ‘బిరుదైం అని. 71. ‘కాంబోజం అని. 72. ‘సందర్శిత నృపోపదః’ అని. 73. ‘న్విదత్తాగ్రిణాం అని. 74. ‘విజయతే’ అని. 75. శార్దూలవిక్రీడితము. 76. ఇది పాదాంతమున నీయబడు నిలువుగీటు కావచ్చును: అనుస్వారపు చుక్కవలె వ్రాయబడినది. 77. ‘శోభకృన్నామ్ని’ అని. భకారమునకీయబడు కుడివైపు నిలువుగీటు ఈకారపుగుర్తు నిచ్చు స్థానమున నంత రెండుగువగ వ్రాయబడినది. 78. ఈ ౪౩-వ శ్లోకము మొదలు ౫౧-వ శ్లోకము వఱకు అనుష్టుభులు. 79. చూడు ౩౬-వ నోటు. 80. ‘నానాశాఖాభిధాగోత్రం అని. 81. చూడు ౭౬-వ నోటు.

94. విఖ్యాతి మధికాం సముపాశ్రితం ।[౪౭॥*] శ్రీచిన్నలూరు సీమాంత స్తంభా
95. త్ప్రాచీం దిశం శ్రితం। చిన్నాపూ పిణటిపల్ల్యాఖ్య గ్రామయో రుభయో రపి।[౪౮॥*]
96. సీమాంతకృష్ణవల్మీకా[82] దాగ్నేయీం దిశమాశ్రితం। ప్రాదా చ్చ గంగవల్ల్యాఖ్యా
97. ద్దక్షిణస్యాం దిశి స్థితం ।[౪౯॥*] కృష్ణవేణీనదీతీరా త్సంప్రాప్తం నైరృతీం దిశం [।]
98. పల్లదుబ్బ[83] స్థలస్యాపి గ్రత్సదుబ్బ స్థలస్య చ।[౫౦॥*] ప్రాచ్యా దంభః ప్రవాహా
99. త్తు పశ్చిమాయాం దిశి స్థితం। మేడిలంకా స్థలాగ్నేయ ప్రవాహా ద్వ్యగవ
100. త్తరాత్ ।[౫౧॥*] ముత్తబోయతటాకా చ్చ వాయవీందిశ మాశ్రితం। సంప్రాప్త
101. ముత్తరామాశాం కుటీ రాశ్వత్థ సంచయాత్ ।[౫౨॥*] ప్రఖ్యాతా సలవర్తిణ శ్రీ
102. పాడో రీశాన్యతాం గతం। అపి వేంపవరప్పాడు[84] గ్రామకేణ త[సీ*]
103. యసా।[౫౩॥*] వరబుద్దవరప్పాడు[85] గ్రామకే.. న సంయుతం। సదాశివమ
104. హారాయ పుర మిత్యపరాభిధం ।[౫౪॥*] గ్రామం కొల్లిపరాభిఖ్యం గృహా
105. రామోపశోభితం। సర్వమాన్యం చతుస్సీమా సంయుతం చ సమంతతః ।[౫౫॥*]
106. నిధి నిక్షేప పాషాణ సిద్ద[86] సాధ్య[87] జలాన్వితం। అక్షీ ణ్యాగామి
107. సంయుక్తం[88] గణభోగ్యం సభూరుహం।[౫౬॥*] వాపీ కూప తటాకై శ్చ కచ్ఛైరాప స
108. మన్వితం। పుత్ర పౌత్రాదిభి ర్భోగ్యం క్రమా దాచంద్రతారకం ।[౫౭॥*] దాన స్యాధమన
109. స్యాపి విక్రయస్యాపి యోచితం। ఆత్రేయగోత్రదీపస్య గాత్రేరివమనోభు
110. వః।[౫౮॥*] వరాపస్తంబసూత్రస్య వసుధామరశాఖినః। సోమవంశావతంసస్య స
111. కృతస్య మనీషిణాం ।[౫౯॥*] స్వామికార్యధురీణస్య స్వాధీన నయసంపదః। ధ
112. ర్మమర్మవృదస్తారి[89] కవర్ణితస్య విపశ్చితాం[90] ।[౬౦॥*] నిర్మలాశయపత్యస్య[91] నవర ధా
113. మ్నా జయశ్రియః। చక్రపాణిపదధ్యాన చరితార్థ[*]కృతాత్మనే ।[౬౧॥*] శరణాగ
114. తభూపాల భరణాధీనచేతసః। మందేతరాహితధ్వాంత మందేహ పరిబంధినః[92] ।[౬౨॥*]
115. శ్రీకొండరాజభూపాలసింధుబంధుసుధానిధేః। కోనేరి తింమరాజస్య
116. గుణరత్నపయోనిధేః ।[౬౩॥*] వినయాదార్యగాం[ం*]భీర్య విశ్వాసావాసవేస్మనః।[93]
117. విహితాంజలి బంధుస్య విజ్ఞప్తి మనుపాలయన్ ।[౬౪॥*] పరీతః ప్రయతైః స్నిగ్ధః[94]
118. పురోహితపురోగమైః। వివిధై ర్విబుధైః శ్రౌతపథికై రధికై ర్గిరా ।[౬౫॥*]

మూడవ రేకు : రెండవ ప్రక్క

119. సదాశివమహారాయో మాననీయో మనస్వినాం। సహిరణ్యపయోధారా[95] పూ
120. ర్వకం దత్తవాన్ముదా।[౬౬*॥] గ్రామమేకిన్న్యాక్రుతే వృత్తి శతద్వయ[96] సమన్వితే। వృత్తిమంతో [వేదవిదో*]

82. 'కృష్ణవల్మీకాం' అని. 83. 'పల్లదుబ్బ' అనునది 'రల్లదుబ్బ' అనికూడ చదువవగును. 'రల్లదుబ్బ', పాఠమేసరియైనపాఠము కానగును. 'రెల్లుదుబ్బ' అనునదియే, 'రల్లదుబ్బ' అని వ్రాయబడి యుండవచ్చును. 84. 'వరప పాడు' అని వ్రాయబడినది. 'ప' ద్విత్వము వ్రాయవలసివచ్చినప్పుడు కొన్ని కొన్నిచోట్ల లేఖకుడు ఈశాసనమున ఈ పద్ధతినే అవలంబించెను. 85. 'బుద్దవరపపాడు' అని వ్రాయబడినది. 'ద' ద్విత్వము అనగా 'ద్ద' వ్రాయవలసి వచ్చినను లేఖకుడు రెండుమారులు ద వ్రాయుచువచ్చెను. 'ద్ద' శాసనమున సిద్దే చాలచోట్ల వ్రాయబడినది. 86. 'సిద్ధం' అని. 'ద్ధ' వ్రాయవలసినచోట శాసనమున చాలచోట్ల 'ద్ద' కలదు. 87. 'సాధ్యం' అని. 88. 'సంయుక్తం' అని. 89. 'ధర్మమర్మవిదస్తారి...' అని. 90. 'విపశ్చితాం' అని. 91. 'పత్యస్య' అని. 92. 'పరిపంథినః' అని. 93. 'వేశ్మనః' అని. 94. 'స్నిగ్ధః' అని. 95. 'సహిరణ్యపయోధారాం' అని. 96. చూడుడు: కడచిన సంచిక, రాజీవ పుట్ట ౧౦-వ (ఫుట్ నోటు) విశేష సూచిక.

121. విప్రా వేదాంతపారగాః॥[౧౭*॥] వేదాద్రివాసినే ద్వైత విష్ణవ97ప్రభవిష్ణవే। విష్ణవే నర
122. సింహాయ వృత్తి రేకాత్ర కల్పితా॥[౧౮*॥] భారద్వాజాన్వయ స్సూను యల్లంభట్టస్య యాజుషః। చ
123. తస్రో[ఽ*]త్రాశ్నుతే98వృత్తీ[ః*] కృష్ణభట్టస్సతాం వరః॥[౧౯*॥] నల్లంభట్టస్య సూనుః శ్రీలోహితాన్వయసం
124. భవః। శ్రీరామలింగభట్టాఖ్యో యాజుషోత్ర త్రివృత్తికః॥[౨౦*॥] సూను[ః*] పవతభట్టస్య కుత్సగో
125. త్రసముద్భవః। వృత్తిత్రయ మవాప్నోతి లింగంభట్టోత్ర యాజుషః॥[౨౧*॥] గార్గ్యగోత్రసముద్భూతః
126. సింగాభట్టస్య నందనః సుధీ గోవిందభట్టాఖ్యో యాజుషోత్ర త్రివృత్తికః॥[౨౨*॥] గంగాధర
127. సుధీసూను భారద్వాజాన్వయోద్భవః। సింగాజ్యోతిషికో వృత్తిద్వయ మత్రైతి యాజుషః॥[౨౩*॥]
128. భారద్వాజాన్వయ స్సూరి నారసింహసుధీసుతః। వృత్తిద్వయ మవాప్నోతి నారసిం[*]హోత్ర
129. యాజుషః॥[౨౪*॥] అప్పా[వ*]ధానిన స్సూను భారద్వాజాన్వయోద్భవః। ఆపస్తంబసూత్ర
శ్శ్రీకాము
130. యోత్ర ద్వివృ[*త్తి]కః॥[౨౫[*॥] సూను లక్ష్మణభట్టస్య యాజుషో గౌతమాన్వయః। కోవిదః కొండుభ
131. ట్టాఖ్యో వృత్తిత్రయ మిహాశ్నుతే॥[౨౬*॥] పురుషోత్తమభట్టాఖ్యసుధీ లోహితగోత్రజః। కామా
132. భట్టాత్మజో త్రైకాం వృత్తి మాప్నోతి యాజుషః॥[౨౭*॥] శాలావతాన్వయోద్భూతో లింగాభట్టతనూభ
133. వః। రామావధానీ విప్రేంద్రో యాజుషో త్రైకవృత్తికః॥[౨౮*॥] సూను గోవిందభట్టస్య గార్గ్యగో
134. త్రసముద్భవః। అత్రైకా మశ్నుతే వృత్తిం యాజుష శ్శంకరః సుధీః॥[౨౯*॥] సూరే (స్తిరే) స్తిరుమ
135. లాఖ్యస్య సూను లోహితగోత్రజః। యాజుషోనంతభట్టాఖ్యో వృత్తిమేకా మిహాశ్నుతే॥[౩౦*॥]
136. సూను శృంగరిభట్టస్య శాండిల్యాన్వయసంభవః। తిప్పాభట్టో భవ త్యేకవృత్తిమా న
137. త్ర యాజుషః॥[౩౧*॥] భారద్వాజాన్వయ స్సూను వల్లంభట్టస్య యాజుషః। ధీమాం స్తిప్పావధీ
138. న్యత్ర వృత్తిమేకాం సమశ్నుతే॥[౩౨*॥] గార్గ్యగోత్రసముద్భూతో గంగాధరసుధీ సుతః। ధీమాం
139. స్తిలుంగ100యాభిఖ్యో యాజుషో త్రైకవృత్తికః॥[౩౩*॥]భారద్వాజాన్వయోద్భూతో రామాభట్టస్య నం
140. దనః। తిమ్మాభట్టో భవ త్యేకవృత్తిమా నత్ర యాజుషః॥[౩౪*॥] సుత(ః) శృంగరిభట్టస్య శాండి
141. ల్యాన్వయసంభవః। వృత్తి మేకా మిహాప్నోతి నారయో యాజుషస్సుధీః॥[౩౫*॥] కామాభట్టాత్మ
142. జో ధీమా న్కాశికాన్వయసంభవ। సవాభ ట్టాహ్వ యో త్రైకాం వృత్తి మాప్నోతి యాజు
143. షః॥[౩౬*॥] సూనుః శ్రీసూరుభట్టస్య యాజుషో గౌతమాన్వయః సూరుభట్ట స్సతాం శ్రేష్ఠో వృత్తిమేకా(ం)
144. మిహాశ్నుతే॥[౩౭*॥] సూను వైకుంఠభట్టస్య శ్రీనివాసో మహామతిః। అత్రైకాం వృత్తి మభ్యేతి
145. యాజుషో గౌతమాన్వయః॥[౩౮*॥] సుధీ శ్శంకరభట్టస్య సూనుః కాశ్యపగోత్రజః। సూరావధా
146. నీ విప్రేంద్రా101 యాజుషో త్రైకవృత్తికః॥[౩౯*॥] సూరే స్తిరుమలాఖ్యస్య సూను మల్లయకోవిదః। వృ
147. త్తి మేకా మిహాభ్యేతి యాజుషో గార్గ్యగోత్రజః॥[౪౦*॥] కుత్సగోత్రసముద్భూతః పవతాఖ్యసు
148. ధీసుతః। అత్రైకా మశ్నుతే వృత్తి మంనయో యాజుష స్సుధీః॥[౪౧*॥] గార్గ్యగోత్రభవో102 ద్ధీ
149. మా నబ్బాభ ట్టాత్మసంభవః। వృత్తి మేకా మిహాప్నోతి యల్లయో యాజుషో ద్వి
150. జః॥[౪౨*॥] లోహితాన్వయజ స్సూను వల్లంభట్టస్య యాజుషః। యఱుభట్టో103 భవ త్యే
151. కవృత్తిమా నత్రభూసురః॥[౪౩*॥] ధీమా(ం) నల్లాళభట్టస్య నందనః కుత్సగోత్రజః।

---

97. 'దైత్యజిష్ణవే' అని. 98. 'త్రస్రో[ఽ]త్రాశ్నుతే' అని. 99. 'స్తిప్పావధాం' అని. 100. 'స్తిలుఙ్గం' అని.
101. 'విప్రేంద్రో' అని. 102. 'భవో' అన్నచోట లేఖకుడు ముందువవో వ్రాసి, పిదప సమవర్ణమును భవర్ణముగా దిద్దెను. 103. 'యఱ్ఱుభట్టో' అని.

నాలుగవ రేకు: మొదటిప్రక్క

152. వృత్తిమేకా మవాప్నోతి పెద్దిభ ట్టోత్ర యాజుషః||[౯౪||*] లింగంభట్టస్య సూ
153. నుః శ్రీ లింగంభట్ట స్సబహ్వృచ[ః|*] భారద్వాజాన్వయోద్భూతో భవ త్యత్రైక
154. వృత్తిమాన్||[౯౫||*] సవాణాభట్టస్య సూనుః శ్రీవత్సగోత్రసముద్భవః| తింమాభట్టో భ
155. వ త్యేకవృత్తిమా నత్ర యాజుషః||[౯౬||*]ఆత్రేయగోత్రజ స్సూనుః పోతాభట్టస్య బహ్వృ
156. చః| అత్రైత్రికా మశ్నుతేవృత్తి మంనంభట్టో మహామతిః||[౯౭||*] తింమాభ ట్టాత్మజో ధీ
157. మా న్కాపికాన్వయసంభవః| వృత్తి మేకా [మ*]హాప్నోతి రామయో యాజుష స్సుధీ[ః*||౯౮||]
158. హారితాన్వయజో ధీమా నంనంభ ట్టాత్మసంభవః| యాజుష్ రామ యోత్రైకవృ
159. త్తికో భూసురో త్తమః||[౯౯||*]అప్పాభట్టతనూజ శ్రీ భారద్వాజాన్వయోద్భవః| రా
160. మాభట్టో భవత్యేకవృత్తిమా నత్ర యాజుషః||[౧౦౦||*] నందనో యజ్ఞుభట్ట(ట్ట)స్య యా
161. జుషః కాశ్యపాన్వయః| వృత్తి మేకా మిహాశ్నుతే సర్వాభట్ట స్సతాం వరః| [౧౦౧||*] న[ంద*]
162. నోనంతభట్టస్య భారద్వాజాన్వయోద్భవః| శ్రీగోపినాథభట్టాఖ్యో యాజు
163. షోత్రైకవృత్తికః||[౧౦౨||*] యాజుష్ మిత్రయవసగోత్రో104యల్లావధానిజః| భవ
164. త్యత్రైకవృత్తిః శ్రీహరిభట్ట స్సతాం వరః||[౧౦౩||*] ధమాణాభట్టాత్మసంభూతం105కాశ్య
165. పాన్వయసంభవః| శ్రీనారసింహభట్టాఖ్యో యాజు షోత్రైకవృత్తిమాన్||[౧౦౪||*] నం
166. దనః కొండుభట్టస్య యాజుషః కాశ్యపాన్వయః| కృతీ కేశవభట్టాఖ్యో భవ
167. త్యత్రైకవృత్తికః||[౧౦౫||*] యజ్ఞంభట్టస్య సూనుః శ్రీరామాభట్టో మహామతిః| భారద్వా
168. జాన్వయ రామోత్రైకాం వృత్తి మాప్నోతి యాజుషః||[౧౦౬||*] శ్రీవత్సగోత్రసంభూతో యాజుషో
169. వేదయాత్మజః| శ్రీనారసింహభట్టాఖ్యో వృత్తి మేకా మిహాశ్నుతే||[౧౦౭||*] గంగయా
170. ఖ్యసుధీసూను యాజుషో హారితాన్వయః| వేదయో వృత్తి మత్రైకాం విప్రవ
171. యా స్సమశ్నుతే (ం)76[||౧౦౮*||] వాధూలగోత్రసంభూతో యల్లుదీక్షిత నందనః| యాజుష[ః*]సూ
172. రపో ధీమా న్వృత్తిమేకా మిహాశ్నుతే||[౧౦౯||*] అంనంభట్ట స్సతాం శ్రేష్ఠః హరిదీక్షి
173. త నందనః| వాధూలగోత్రజో త్రైకాం వృత్తి మాప్నోతి యాజుషః||[౧౧౦||*] హరిదీక్షి
174. తనూజః శ్రీవాధూలాన్వయసంభవః| యాజుషః కొండయాభిఖ్య106స్సుధీ రత్రై
175. కవృత్తికః||[౧౧౧||*] వాధూలాన్వయజ స్సూను గోపాభట్టస్య యాజుషః| వృత్తి మేకా
176. మవాప్నోతి107శిష్టాచా రోత్ర లింగయః||[౧౧౨||*] కౌండిన్యగోత్రసంభూతో వల్లంభట్ట
177. తనూద్భవః| యాజుష స్తింమయాభిఖ్యో భవ త్యత్రైకవృత్తిమాన్||[౧౧౩||*] భారద్వాజా
178. న్వయోద్భూత స్తిప్పాభట్ట తనూద్భవః| అత్రైకా మశ్నుతే వృత్తిం గంగయో యా
179. జుష స్సుధీః||[౧౧౪||*] మాధవయ్యతనూజ శ్రీభారద్వాజాన్వయోద్భవః| యాజు షోత్రా
180. శ్నుత108వృత్తిం సూరుభట్టాహ్వయః స్సుధీః||[౧౧౫||*] తింమాభట్ట తనూజన్మా యాజుషః కౌశి
181. కాన్వయః| కృతీ కామావధా న్యత్ర వృత్తి మేకాం సమశ్నుతే||[౧౧౬||*] శ్రీనారసింహభ
182. ట్టస్య సూను శ్శాండిల్యగోత్రజః వృత్తి మేకా మిహాప్నోతి యాజుష్ లక్ష్మయః
183. సుధీః||[౧౧౭||*] యాజుష్ లక్ష్మణార్యస్య సుతో శాండిల్యగోత్రజో| గణేశ లింగయో వే

---

104. గోత్రో' అని. 105. ౦సంభూతః' అని. 106. 'కొండయాభిఖ్యో'? 107. ౦మవాప్నోతి' అని
108. ౦శ్నుతే' అని.

సదాశివరాయల కొల్లిపఱ శాసనము

మూలము



మొదటి రేకు - రెండవ ప్రక్క



రెండవ రేకు - మొదటి ప్రక్క..

సదాశివరాయల కొల్లిపఱ శాసనము



రెండవ రేకు: రెండవ ప్రక్క



మూడవ రేకు: మొదటి ప్రక్క

సదాశివరాయల కొల్లివము శాసనము



మూడవరేకు : రెండవప్రక్క



నాలుగవ రేకు: మొదటిప్రక్క

సదాశివరాయల కొల్లివలి శాసనము



నాలుగవ రేకు: రెండవ ప్రక్క



ఉయ్యూరు రేకు ! మొదటి ప్రక్క

సదాశివరాయల కొల్లివలి శాసనము



అయిదవ రేకు: రెండవ ప్రక్క



ఆఱవ రేకు: మొదటిప్రక్క

సదాశివరాయల కొల్లిపఱ శాసనము



ఆఱవ రేకు: రెండవ ప్రక్క-



పదవరేకు: మొదటిప్రక్క

నాలుగవ రేకు: రెండవ ప్రక్క

184. తా వృథా వత్త్రైకవృత్తి కా|[౧౧౮||*] భారద్వాజాన్వయ శ్రీమదనంతభట్టాత్మసంభవః|
185. యల్లంభట్టో భవ త్యేకవృత్తిమా నత్ర యాజుషః|[౧౧౯||*] హారితాన్వయ సంభూత శ్రీంగణా
186. ద్ధ్వరి నందనః| యాజుషః సూరుభట్టాఖ్యో వృత్తి మేకా మిహాశ్నుతే|[౧౨౦||*] అప్పశే109దీక్షి
187. తసుతో యాజుషో హారితాన్వయః| తిమ్మాభ ట్టాహ్వయోధీమా న్భవ త్యత్త్రైకవృత్తి మా
188. న్|[౧౨౧||*] హారితాన్వయజః సూనుః పురుషోత్తమయజ్వనః| పేరుభట్టో భవ త్యేకవృత్తిమా న
189. త్రయాజుషః|[౧౨౨||*]యజ్ఞేశ్వరాధ్వరిం110ద్రస్యనందనోహారితాన్వయః|యాజుషో వాజపేయ్యత్ర(-)111
190. వృత్తి మేకాం సమశ్నుతే|[౧౨౩||*]తిమ్మావధానినఃసూను గౌతమాన్వయ సంభవః| ఏకాం ము
191. త్రావధా న్యత్ర వృత్తిమాప్నోతి యాజుషః|112[౧౨౪||*] శ్రీ[మాన్*]త్పవతాతిభట్టస్య113నందనః కుత్స గోత్రజః|
192. యాజుషోత్రైక వృత్తిశ్శ్రీవేదయో విదుషాం వరః|[౧౨౫||*] అబ్బాభట్టతనూజః శ్రీగార్గ్య114గో
193. త్రసముద్భవః| యాజుషో యజ్ఞుభట్టాఖ్యో వృత్తిమేకాం సమశ్నుతే|[౧౨౬||*]నందనో రామకృష్ణస్య
194. రామకృష్ణోత్రయాజుషః| వృత్తి మేకా మిహాప్నోతి లోహితాన్వయసంభవః|[౧౨౭||*] సూను శ్రీ
195. రంగభట్టస్య యాజుషో గౌతమాన్వయః| అ[ం*]నంభట్టాహ్వ యోత్రైకాం వృత్తి మాప్నోతి భూసు
196. రః|[౧౨౮||*] హారితాన్వయ సంభూతో లింగంభట్టతనూద్భవః| శ్రీవిరూపాక్షభట్టోత్రవృత్తి మేకా[ం*]
197. స మశ్నుతే|[౧౨౯||*] నందనో వెంకుభట్టస్య భారద్వాజాన్వయోద్భవః| వరాపస్తంబసూత్ర శ్రీలిం
198. గయో త్రైకవృత్తికః|[౧౩౦||*]సూను నృసింహభట్టస్య బహ్వృచ115స్సోమయస్సుధీః| అత్రైకా మ
199. శ్నుతే వృత్తిం భారద్వాజాన్వయోద్భవః|[౧౩౧||*] ఇల్లంభట్టసుధీసూను యాజుషః కౌశికాన్వయః|[*]
200. యజ్ఞుభట్ట స్సతాం శ్రేష్ఠో వృత్తి మేకా(ం)మిహాశ్నుతే|[౧౩౨||*] కౌశికాన్వయసంభూత స్తిమ్మాభట్ట
201. తనూద్భవః| యాజుషోత్రైకవృత్తి శ్రీకొండయో గుణినాం వరః|[౧౩౩||*] కుత్సగోత్రోద్భవ స్సను116
202. ల్లి[ం*]గంభట్టస్య యాజుషః| ఖ్యాతః పవతాతిభట్టాఖ్యో భవ త్యత్త్రైకవృత్తికః|[౧౩౪||*] శ్రీనా
203. రాయణభట్టస్య సూనుః కాశ్యపగోత్రజః| ఏకాం నీలావధా న్యత్ర యాజుషో వృ
204. త్తి మశ్నుతే|[౧౩౫*||] భారద్వాజాన్వయోద్భూతో వేదయ స్యాత్మసంభవః| యాజుషః పోచయాభిఖ్యో
205. వృత్తి మేకా మిహాశ్నుతే|[౧౩౬*||] కౌండిన్యగోత్రసంభూతో సుధీ ద్దోతయనందనః| యజ్ఞు
206. భట్టో భవ త్యేకవృత్తిమా నత్ర యాజుషః|[౧౩౭*||] నందన శ్శింగుభట్టస్య కౌశికా
207. న్వయసంభవః| మనీషీ నారయాభిఖ్యో యాజు షోత్రైకవృత్తికః|[౧౩౮*||] కౌశికా
208. న్వయజా రామచంద్ర117పండితనందనః| అబ్బాపండితవర్యాఖ్యో యాజుషోత్రైక
209. వృత్తికః|[౧౩౯*||] గంగాధరసుధీ సూను బ[హ్*]వృచః కాశ్యపాన్వయః| వీరయో విప్ర
210. వర్యాసౌ వృత్తిద్వయ మిహాశ్నుతే|[౧౪౦*||] నందనః పోచిభట్టస్య కాశ్యపాన్వయసం
211. భవః| బహ్వృచోత్రాశ్నుతే వృత్తి మేకాం సర్వాయకోవిదః|[౧౪౧*||] సూనుః పవతాతిభట్ట
212. స్య యాజుషః కాశ్యపాన్వయః| వృత్తి మేకా మిహాప్నోతి కృష్ణః సుకృ

---

109. ఇచ్చట ఇతరస్థలములందువలె గాక 'ప' కు ద్విత్వమీయబడినది. 110. ఇచ్చట లేఖకుడుం'రింద్ర' అనుదానిలో మొదట 'ప' కాబోలు వ్రాసి పిదప దానిని 'ర'గ దిద్దెను. 111. 'వాజపేయోత్ర' అని. 112. 'యాజుషః' అని. 113. 'పవతాతిభట్టస్య' అని. 114. లేఖకుడు మొదట 'మార్గ్య'వ్రాసి పిదప దానిని 'గార్గ్య' గా దిద్దెను. 115. 'బహ్వృచం అని. 116. ంన్సూనుం అని. 117. ంన్వయజో రామచంద్రం అని. 'రామచంద్ర' అన్నచోట చెరిగియు దిద్దుబాటులు కలవు.

213. తినాం వరః।[౧౪౨*॥] కాశ్యపాన్వయసంభూతో యాజుషో రామసూనుజః। అత్రై
214. కా(ం) మస్నుతే వృత్తిం యల్లయో భూసురోత్తమః।[౧౪౩*॥] కౌశికాన్వయసంభూతో
215. మనీషీ మల్లసూనుజః। అత్రైకాం యాజుషో ధీమా నుండయో వృత్తి మస్నుతే।[౧౪౪*॥]

అయిదవరేకు: మొదటిప్రక్క

216. నందనోనంత భట్టస్య యాజుషః కాశ్యపాన్వయః। వృత్తిమేకామి
217. హాప్నోతి మూర్తి నామా మహీసురః।[౧౪౫*॥] వరాపస్తంబసూత్రశ్రీ రామయస్యాత్మ
218. సంభవః। కొండయోత్రాస్నుతే వృత్తి మేకాం లోహిత గోత్రజః।[౧౪౬॥*] సూనుశ్శ్రీసిం
219. సుభట్టస్య ఆత్రేయాన్వయసంభవః। క్రిష్ణంభట్టో భవ త్యేకవృత్తిమాన(త్ర)
220 యాజుషః।[౧౪౭॥*] శ్రీవత్సాన్వయసంభూత సింగయస్యాత్మసంభవః। సీనయోత్రై
221. కవృత్తి శ్రీవరాత్లాయన సూత్రజః।[౧౪౮॥*] నందనో వీరుభట్టస్య గౌతమాన్వ
222. యసంభవః। సవాణవధానీ చా త్రైకాం వృత్తిమాప్నోతి యాజుషః।[౧౪౯॥*]గంగాధ
223. రసుధీసూను ర్భారద్వాజాన్వయోద్భవః। యాజుషో త్రైకవృత్తి శ్రీమల్లా
224. ర్జ్యోతిషికస్సుధీః।[౧౫౦॥*] సింగయస్య118తనూజశ్శ్రీ కౌశికాన్వయ సంభవః। వ
225. రాపస్తంబసూత్రశ్శ్రీ కృష్ణయోత్రైకవృత్తికః।[౧౫౧॥*] ఉపేంద్రయసుధీసూను యాజు
226. షో హారితాన్వయః। సింగయోవృత్తిమత్రైకాం శిష్టా[చా*]ర స్సమస్నుతే।[౧౫౨॥*] హారితాన్వయ
227. సంభూతో యాజుష స్సర్వసూత్మజః। మనీషీనారసూభిఖ్యో వృత్తిమేకా మిహాస్ను
228. తే।[౧౫౩॥*] నందనశ్శ్రీనివాసస్య గౌతమాన్వయసంభవః। వృత్తిమేకామ[వా*]ప్నోతి హారిభట్టో
229. త్ర యాజుషః।[౧౫౪॥*] శ్రీవత్సాన్వయసంద్భూతో119మల్లయస్యాత్మసంభవః। యాజుషో వేదయోత్రై
230. కాం వృత్తిమాప్యేతిభూసురః।[౧౫౫॥*] తింమయస్య తనూజశ్శ్రీ కాశ్యపాన్వయసంభవః।
231. యాజుషో నారయోక్షమా న్వవత్యత్రై[క?*] వృత్తిమాన్120।[౧౫౬॥*] నందనోనంతయ(ం)స్య శ్రీపె
232. ద్దయో బహ్వృచ స్సుధీః। కౌండిన్యాన్వయ సంభూతోసార్ధవృత్తి మిహాస్నుతే। [౧౫౭*] హారితా
233. న్వయసంభూతో శ్రీనాగయ విరుప్పయా121। యాజుషౌ లక్ష్మయసుతో122ఉభావత్రైకవృ
234. త్తికా।[౧౫౮*॥] మనీషీమల్లయసుతః కాశ్యపాన్వయ సంభవః। శ్రీమానమరయాభి
235. ఖ్యోయాజుషోత్రైక వృత్తికః।[౧౫౯*॥]భార్వద్వాజాన్వయ సూనుసి[౦*]గయస్యాత్ర123 యాజుషః।
236. వృత్తి మేకా మవాప్నోతి తింమయో ధీమతాం వరః।[౧౬౦*॥] యల్లయస్యతనూజశ్శ్రీయల్లయో
237. యాజుషస్సుధీః। భారద్వాజాన్వయోద్భూతో భవ త్యత్ర ద్వివృత్తికః।[౧౬౧*॥] నందనః కా[మ]య
238. స్య శ్రీలోహితాన్వయసంభవః124। వృత్తిమేకా మిహాప్నోతి మల్లయో యాజుషస్సుధీః।[౧౬౨*॥]
239. యాజుషౌ సోమయోద్భూతౌ శ్రీమత్కొండయ యల్లయౌ। కాశ్యపాన్వయజావత్ర ప్రత్యే
240. కం చార్ధ125వృత్తికా।[౧౬౩*॥] శ్రీవత్సాన్వయసంభూత శ్శిట్టాపండితనందనః। అర్ధవృత్తి126

118. 'సింగయస్య' అన్నదానిలో 'య' ఇరికించి వ్రాయబడినది. 119. ఇచ్చట చాలదిద్దుబాటులు కలవు. మొదట 'శ్చి' యో లేక స్త్రీయో వ్రాయబడినది. మొత్తముమీద 'శ్రీవత్సాన్వయసంభూతో' అని దిద్ది చదువ దగియున్నది. 120. 'త్రై' స్పష్టముగ కనిపించుచున్నది. 'త్రై' తరువాతి యక్షరము 'క' గా కనిపించదు, 'ర్ధ' వలె కనిపించును. అది 'ర్ధ' అయినట్లయితే దానిని న్వవత్యత్రార్ధవృత్తిమాన్' అని చదువవదగును. 121. ఇచ్చట 'ప'కు ద్విత్వమీయబడినది. న్వయ సంభూతౌ శ్రీనాగ యవిరుప్పయౌ'అని. 122. 'లక్ష్మయసుతౌ' అని. 123. సింగయస్యాత్ర' అని. 124 ఇచ్చట నేదియో దిద్దుబాటులు కలవు. 125. సార్ధం' అని. శాసనము నందు చాల చోట్ల 'అర్ధ' అనివ్రాయుటకు ఇట్లే 'అర్ధ' అని వ్రాయబడినది.

241. మహాప్నోతి యాజుషః కృష్ణయసుధీః[|౧౬౪*||] ఆత్రేయగోత్రజో ధీమా న్నిట్టయస్య త
242. నూద్భవః| వరాప స్తంబసూత్ర శ్రీవేదయో త్రార్ధ127వృత్తికః[|౧౬౫*|] కాశ్యపాన్వయ[జ]
243. స్సూను స్సర్వ భట్టస్య యాజుషః| గంగయోత్రాప్నుతే చార్ధ125వృత్తిం విప్రవర[స్సు]
244. ధీః[|౧౬౬*||] తింమాభట్టా త్మ128సంభూతో గౌతమాన్వయ సంభవః| కొండయో గుణినాం
245. శ్రేష్ఠో యాజుషో త్రార్ధ127వృత్తికః[|౧౬౭*||] తి[రు*]మావధానిన స్సూను హారితాన్వయసంభ
246. వః| కోవిదః కొండయోత్రార్ధ127వృత్తి మ హ్నోతి యాజుషః[|౧౬౮*||] కుత్సగోత్రసముద్భూ
247. తో129శ్రీ గోవిందావధానికః| అత్రైకవృత్తికావేత శ్రీమత్కొండయ130వ
248. ద్దయః| [|౧౬౯*||] కామయాఖ్య సుధీసూను ర్లోహితాన్వయసంభవః| ధీమా నవాల

అయిదవ రేకు: రెండవప్రక్క

249. యాక్షఖ్యో యాజుషో త్రార్ధ 127 వృత్తికః |[|౧౭౦||*] నందనః పెద్దిభట్టస్య యా
250. జుషః కాశ్యపాన్వయః| పెద్దిభట్టో ధీవ త్యర్ధ 131 వృత్తిమా నత్ర భూసురః |[|౧౭౧||*] భా
251. రద్వాజాన్వయోద్భూత స్సక్తీరప్పయ నందనః| వరాప స్తంబసూత్ర శ్రీనర
252. యోత్రార్ధ127వృత్తికః|[|౧౭౨||*] కాశ్యపాన్వయజో ధీమా నంనంభట్ట తనూద్భవః| నాగ
253. యోత్రార్ధ127వృత్తి శ్రీవరాప స్తంబసూత్రజః|[|౧౭౩||*] భారద్వాజాన్వయో ధీమా నంనం
254. భట్టాత్మసంభవః| శ్రీమత్తెలుంగయాఖ్యో యాజుషో త్రార్ధ127వృత్తికః|[|౧౭౪||*] సోమ[యా]
255. ఖ్య సుధీసూను హారితాన్వయసంభవః| యాజుషో త్రార్ధ 127 వృత్తిః శ్రీ తిప్పయో
256. ధీమతాంవరః|[|౧౭౫||*] సవాభట్టస్యసూను శ్రీ కౌశికాన్వయసంభవః| అబ్బాభట్టో
257. భవ త్త్యేకవృత్తిమా నత్ర యాజుషః|[|౧౭౬||*] భారద్వాజాన్వయోద్భూతో వేంకయస్యాత్మ సంభవః| యా
258. జుషః శింగయాభిఖ్యో వృత్తిమేకా మహాప్నుతే|[|౧౭౭||*] భారద్వాజాన్వయోద్భూతో యాజుషః
259. కామయాత్మజః| శ్రీమా న్తింమయ నామాఖ్యో వృత్తిమేకా మహాప్నుతే|[|౧౭౮||*] వ
260. ల్లంభట్టతనూజ [౯*] శ్రీ కౌశికాన్వయసంభవః| వృత్తిమేకా మహాప్నోతి గుండయో
261. యాజుషఃసుధీః|[|౧౭౯||*] సూనుః శ్రీసూరుభట్టస్య భారద్వాజాన్వయోద్భవః| ఏకా మళ్లాల
262. భట్టాఖ్యో వృత్తి మేత్రైతి యాజుషః 132|[|౧౮౦||*] సూనూ రాఘవభట్టస్యయాజుషః కాశ్యపాన్వయః|
263. అత్రైకాంవృత్తి మభ్యేతి శింగాభట్టో ద్విజోత్తమః|[|౧౮౧||*] లక్ష్మయాఖ్యసుధీసూను స్తింమయో
264. ధీమతాంవరః| అర్ధవృత్తి మహాప్నోతి యాజుషః కుత్సగోత్రజః|[|౧౮౨||*] లోహితాన్వయసంభూ
265. తో యాజుషోప్పయ 109నందనః| అర్ధవృత్తి మవాప్నోతి గంగయోత్ర ద్విజోత్తమః |[|౧౮౩||*] నం
దనః పె
266. ద్దిభట్టస్య కౌశికాన్వయసంభవః| యాజుషోమరయాభిఖ్యస్సుధీ రత్రార్ధవృత్తికః |[|౧౮౪||*] హా
267. రితాన్వయసంభూతో యాజుషోమరయాత్మజః| అర్ధవృత్తిమహాప్నోతి కొండయోభూసురా 133
268. గ్రణీః |[||౧౮౫||*] హారితాన్వయసంభూతఃకామాభట్టాత్మసంభవః| వరాప స్తంబసూత్ర [౯*] శ్రీయత్ర
యో త్రా
269. ర్ధవృత్తికః |[|౧౮౬||*] కాశ్యపాన్వయజస్సూను రప్పయాఖ్య 109 స్యధీమతః| పురుషోత్తమ భట్టాఖ్యో
యాజు

126. 'అర్ధవృత్తిం అని. 127. ం త్రార్ధం అని. 128. 'తంమాభట్టాత్మం అని. 129. ంసముద్భూతా' అని. 130. 'శ్రీమత్కొండయ'? 131. ంత్యర్ధం అని. 132. ంవృత్తిమత్రైతియాజుషః' అని. ఇచ్చట నేవియో అక్షరముల దిద్దుబాటులు కలవు. 133. ఇచ్చట ఏవియో దిద్దుబాటులు కలవు.

270. షోత్రార్ధవృత్తికః।[।౧౮౭॥*] తింమాభట్టతనూజ[ః*] శ్రీకౌశికాన్వయసంభవః। యజ్ఞావధానివిప్రేంద్రో
271. యాజుషో త్రార్ధవృత్తిమాన్ ।[।౧౮౮॥*] కుత్సగోత్రసముద్భూతో మాదయ్యాఖ్యమనీషిజః।వరాపస్తంబసూ
272. త్ర(శ్రీ)లింగయోత్రార్ధవృత్తికః।[।౧౮౯॥*] తిప్పాభట్ట109 తనూజ[ః*] శ్రీకౌండిన్యాన్వయసంభవః। నర్స
రయో యా
273. జుషోత్రార్ధవృత్తి మాప్నోతి కోవిదః।[।౧౯౦॥*] శాలాంతాన్వయోద్భూతో యాజుషః కృష్ణసూత్ర
274. జః। అన్నవాతే త్రిపాద్వృత్తి ముక్తాంగామయ వేదయా।[।౧౯౧॥*] పోచసూత్యసముద్భూతః కౌ
275. శికాన్వయసంభవః। అర్ధవృత్తిమిహాప్నోతి యాజుషో గోపయస్సుధీః।[।౧౯౨॥*] కౌండి
276. న్యగోత్రసంభూతో మల్లయాఖ్యమనీషిజః। యాజుషో నాగయోధీమా నర్ధవృ
277. త్తిమిహాస్నుతే ।[।౧౯౩॥*] కౌండిన్యగోత్రసంభూత స్తిప్పాభట్ట 109 తనూద్భవః। నాగాభ
278. ట్టోభవ త్యర్ధవృత్తిమా నత్ర యాజుషః। [।౧౯౪॥*] నందనో యజ్ఞభట్టస్య యాజుషో లోహి
279. తాన్వయః। భవత్యేత్రార్ధ వృత్తి శ్రీగంగయాఖ్యో ద్విజోత్తమః। [।౧౯౫॥*] శ్రీగంగా
280. రభట్టస్య సూనుః సర్వయకోవిదః। భారద్వాజాన్వయోద్భూతో యాజుషోత్రార్ధవృత్తికః ।[।౧౯౬॥*]

ఆరవ రేకు : మొదటి ప్రక్క

281. వరాపస్తంబసూత్ర శ్రీవాసయస్యాత్మసంభవః। నర్ధవృత్తి 134 మిహాప్నోతి
282. పినయో హరితాన్వయః।[।౧౯౭॥*] నందనః కృష్ణభట్టస్య గౌతమాన్వయసంభవః। స
283. ర్వజ్ఞస్సర్వయాభిఖ్యో యాజుషో త్రార్ధ 127 వృత్తిః ।[।౧౯౮॥*] సోమయాఖ్యసుధీసూను శ్రీ
284. పరాశరగోత్రజః। అత్రార్ధ 127 వృత్తి మాప్నోతి 135 యాజుషః శింగయస్సుధీః।[।౧౯౯॥*] గా
285. ర్గ్యగోత్రసముద్భూతో గంగయాఖ్యసుధీసుతః। అత్రశింగపనామార్ధ 136
286. వృత్తిమశ్నుతే యాజుషః।[।౨౦౦॥*] భారద్వాజాన్వయోద్భూతో [సు*]ధీ నామయ 137 నందనః।
287. కృష్ణభట్టో భవత్యర్ధ 131 వృత్తిమా నత్ర యాజుషః। [।౨౦౧॥*] శాలావతాన్వయోద్భూత శ్చక్ర
288. యో యాజుషస్సుధీః। వరాపస్తంబసూత్రో ర్ధ 138 వృత్తికో రామసూత్మజః। [।౨౦౨॥*] హరితాన్వ
289. యసంభూతో వరాపస్తంబసూత్రజః। అర్ధవృత్తి మిహాప్నోతి నాగయః కామయా
290. త్మజః।[।౨౦౩*] అ[ం*]న(ం)యస్య తనూజ(శ్రీ) కౌశికాన్వయ సంభవః। యాజుషః కృష్ణయోత్రార్ధ 127
291. వృత్తికో భూసురోత్తమః। [।౨౦౪॥*] రామయాఖ్యసుధీసూను ర్యాజుషః కౌశికాన్వయః। అ
292. త్రార్ధవృత్తిమాప్నోతి లక్ష్మయో విదుషాం వరః [।౨౦౫॥*] సూనుశ్శంకరభట్టస్య కాశ్యపాన్వ
293. యసంభవః। అక్కయో యాజుషోధీమా నర్ధవృత్తి139 మిహాస్నుతే। [।౨౦౬॥*] నందనో మల్లుభ
294. ట్టస్య గార్గ్యగోత్ర సముద్భవః। అబ్బాభట్టో భవ త్యర్ధ 131 వృత్తిమా నత్ర యాజుషః।[।౨౦౭॥*]
295. గౌతమాన్వయసంభూతో మల్లయో నాదయాత్మజః। అర్ధవృత్తి 126 మిహాప్నోతి వరా
296. పస్తంబసూత్రజః।[।౨౦౮॥*]మనీషీ రామయాభిఖ్యో లోహితాన్వయసంభవః। యాజుషో
297. త్రార్ధ 127 వృత్తి శ్రీ నారయస్యాత్మసంభవః।[।౨౦౯॥*] కౌండిన్యగోత్రజో ధీమా నంనంభట్ట
298. స్యనందనః। యాజుషోత్రార్ధ127 వృత్తి శ్రీకొండయో పణినాంవరః।[।౨౧౦॥*] హరితాన్వయ
299 సంభూతో యాజుషోప్పయ 109 నందనః। అత్రార్ధ 127 వృత్తి మాప్నోతి తింమయో ధీమతాం
300. వరః।[।౨౧౧॥*] నందనః కృష్ణభట్టస్య యాజుషః కాశ్యపాన్వయః। యల్లం భట్టోభవత్యర్ధ 131

134. 'సార్ధవృత్తి' అని. 135. ంమశ్నుతి' అని. 136. ంనామార్ధం అని. 137. 'సుధీనామయం' అని. 138. ంసూత్రార్ధం అని. 139. ంనర్ధవృత్తిం అని.

301. వృత్తిమానత్ర భూసురః।[।౨౧౨॥*] లోహితాన్వయసంభూతో యల్లనో యాజుషః సుధీః। తిం
302. మాభట్టతనూజార్ధ[140] వృత్తిమత్రసమశ్నుతే।[।౨౧౩॥*] తింమాభట్టతనూజశ్శ్రీకాశికాన్వయసం
303. భవః। యాజుషో తైరవాభిఖ్యోభవత్క్షేత్రార్ధ[127] వృత్తిమాన్।[।౨౧౪॥*] రామయాఖ్యసుధీ
304. సూనురాత్రేయాన్వయ సంభవః అర్ధవృత్తి[126] మిహాప్నోతి యాజుషో లక్ష్మయ సుధీః।[।౨౧౫॥*]
305. యాజుషః కసవాభట్టసూను శ్శాలావతాన్వయః। రామావధానీ విప్రేంద్రో భ
306. వత్క్షేత్రార్ధ[127] వృత్తిమాన్।[।౨౧౬॥*] హారీతాన్వయసంభూతో వరాశ్వలాయనసూత్రజః। నా
307. గమో క్షేత్రార్ధ[127] వృత్తి క్రియజ్ఞపస్యాత్మసంభవః।[।౨౧౭॥*]న[ం*]దనః పెద్దిభట్టస్య కాశ్య
308. పాన్వయసంభవః। గోపాభట్టో భవ త్క్షేత్ర[131] వృత్తిమానత్ర యాజుషః।[।౨౧౮॥*] వరాప
309. స్తంబసూత్ర శ్రీనల్లంభట్టసూనుక్కవః। భారద్వాజాన్వయో క్షేత్రార్ధ[127] వృత్తిరక్కయ
310. నామకః।[।౨౧౯॥*] నం..నో నాగయాజ్ఞికస్య సూరేః కౌండిన్యగోత్రజః కోవిదః
311. కొండయాభిఖ్యో యాజుషః క్షేత్రార్ధ[127]వృత్తికః।[।౨౨౦॥*] నందనో మల్లుభట్టస్య భారద్వా
312. జాన్వయోద్భవః।సర్వశాస్త్ర(భ?)ట్టో భవత్క్షేత్ర[131]వృత్తిమానత్ర[యాజుషః॥౨౨౧॥*]యాజుషో తిప్పయసు
313. తో కాశ్యపాన్వయసంభవః। అత్ర క్షేత్రార్ధ[127]వృత్తికా వేతా పుత్రో రామయ గంగ

ఆఱవరేకు : రెండవప్రక్క

314. యో।[।౨౨౨॥*] కాశ్యపాన్వయసంభూతో యల్లుభట్టస్యనందనః। అంనంభట్ట
315. ప్నాయోధీమా[న్*] యాజుషక్షేత్రార్ధ[127]వృత్తికః।[।౨౨౩॥*] కాశ్యపాన్వయజస్సూను స్తి
316. [109]ప్పాభట్టస్య యాజుషః। బుద్ధేంద్రః పోతయాఖ్యోభవ త్క్షేత్రార్ధ[127]వృత్తి
317. మాన్।[।౨౨౪॥*] కాశ్యపాన్వయసంభూతో నాగాభట్టస్య నందనః। వివేకీ వేదయోక్షేత్రా
318. ర్ధవృత్తి[127] మాప్నోతి యాజుషః।[।౨౨౫॥*] నాగాభట్టస్యసూనుః శ్రీకాశ్యపాన్వయ సంభవః।
319. యాజుషః కృష్ణభట్టాఖ్యో భవ త్క్షేత్రార్ధ[127]వృత్తికః।[।౨౨౬॥*] కాండి(ం)న్య గోత్రసంభూతః కొం
320. డయస్యాత్మసంభవః। వరాప స్తంబసూత్ర[ః*] శ్రీతింమయా[141]క్షేత్రార్ధ[127]వృత్తికః।[।౨౨౭॥*] శ్రీ
321. నారసింహభట్టస్య సూనుశ్శాండిల్యగోత్రజః। అర్ధవృత్తి[126] మిహాప్నోతి వేద
322. యో యాజుషస్సుధీః।[।౨౨౮॥*] అబ్బాభట్టాత్మసంభూతో వేదయో విదుషాం వరః। కా
323. శ్యపాన్వయజో క్షేత్రార్ధ[127]వృత్తి మాప్నోతి యాజుషః।[।౨౨౯॥*] నందనో మల్లుభట్టస్య యాజుషః
324. కుత్సగోత్రజః। అర్ధవృత్తి మిహాప్నోతి లింగాభట్టో ద్విజోత్తమః।[।౨౩౦॥*] సూరిస్తిరుమలా
325. భిఖ్యో రాఘునః ప్రన్వయస్సుధీః। సూరావధానీ విప్రేంద్ర స్తింమయో వేదవుః
326. కృతీ।[।౨౩౧॥*] శింగయ స్సూరయోనంతభట్టో హనుమయో ద్విజః। లక్ష్మయ స్తింమయో ధీ
327. మా న్నవార్ధభట్టశ్చ తింమయః।[।౨౩౨॥*] అబ్బయ శ్శింగయో ధీమా నబ్బాభట్టశ్చ యల్లయః। కొం
328. డనో నాగయసుధీః రామాభట్టో మహామతిః।[।౨౩౩॥*] నాగయ స్సూరయశ్చైవ నానాగో
329. త్రసముద్భవాః। ఏతే సర్వత్ర విప్రేంద్రా ప్రత్యేకం పాదవృత్తికాః।[।౨౩౪॥*] కౌండిన్యా
330. న్వయసంభూతో వల్లంభట్టస్యనందనః। వరాప స్తంబసూత్రశ్శ్రీ మల్లయో క్షేత్రార్ధవృత్తికః।[।౨౩౫॥*]
331. యాజుషోచ్యుతవిప్రేంద్ర స్తిప్పా[109]భట్టస్యనందనః। భారద్వాజాన్వయోధీమా నర్ధవృత్తి
332. మిహాశ్నుతే।[।౨౩౬॥*] లఖయో బసవభట్టపా[142] సూను[ః*] శ్రీనరసింహజః। తల్లయస్తావుభా
333. వత్రప్రత్యేకం పాదవృత్తికః।[।౨౩౭॥*] పద్మనాభోవల్లభాయార్య స్తింమయో గోపయస్తథా। ఏ
334. కైకవృత్తికాశ్శాత్రే[143] యాజుషాః కాశ్యపాన్వయాః।[।౨౩౮॥*] పెద్దయో రంగయ శ్రీమత్కృష్ణయః శో

140. ౦తినూజార్ధ' అని. 141. ౦తింప యో' అని, 142. ౦బసవభట్టస్య' అని. 143. ౦వృత్తికాశ్చైవతే అని.

335. నయస్సుధీః। శ్రీవత్సగోత్రజాశ్చైతే పృథగేకైకవృత్తికాః।[|౨౩౯||*] భార్గవాన్వయసంభూ
386. తో144పురుషోత్తమ తిమ్మయౌ। ఏకైకవృత్తికావత్ర ప్రత్యేకం యాజుషోద్విజౌ145।[|౨౪౦||*] శ్రీ
337. సోమనాథభట్టస్య నందనో హరితాన్వయః। శ్రీనారసింహభట్టాఖ్యో యాజుష
388. త్రైకవృత్తికః।[|౨౪౧||*] శ్రీవత్సగోత్రసంభూతః సుధీ శింగయనందనః। వీరయో బహ్వృ
339. చో త్ర్యర్ధవృత్తి మాప్నోతి భూసురః।[|౨౪౨||*] గంగాయస్య146 తనూజ[ః*]శ్రీవత్సగోత్రసముద్భ
340. వః। సర్వయో యాజుషో ధీమా నర్ధవృత్తి మిహాశ్నుతే।[|౨౪౩||*] అబ్బయో దీక్షితో ధీమా
841. న్వేద యోనంతయో మహాన్। నానాగోత్రైత్రిశ్చైతే147 ప్రత్యేకం పాదవృత్తికాః।[|౨౪౪||*] శా
342. లావతాన్వయోద్భూతో యాజుష స్తాతయాత్మజః। తి[o*]మయో భూసురశ్రేష్ఠో ఏకవృత్తి మి
343. హాశ్నుతే।[|౨౪౫||*] లోహితాన్వయసంభూతో రామాభట్టస్య నందనః। యాజుషో యల్లయో ధీమా
344. న్భవత్యైకవృత్తికః।[|౨౪౬||*] సుధీ శేశ్వరిభట్టాఖ్యో కసవ్వభట్టస్య148నందనః। భారద్వా
345. జో యాజుషశ్చ వృత్తిద్వయమిహాశ్నుతే।[|౨౪౭||] రామయో దేవయో ధీమా న్మల్లయశ్చ వర స్స
346. తాం। నానాగోత్రోద్భవాశ్చైతే పృథగ్ర్యర్ధవృత్తికాః।[|౨౪౮||*] మానేపల్లి పండిపాటు ప్రతిము
347. యోత్ర్యర్ధ149వృత్తికః। అర్ధవృత్తిమిహాప్నోతి కొండుభట్టో గుణోన్నతిః।[|౨౪౯||*] నల్సయః కస

ఏడవ రేకు: మొదటి ప్రక్క

348. వాభట్టః కొండయః కృష్ణయస్సుధీః। శింగయ శ్శింగయ[ః*] శ్రీమతో నిమయో గంగయాహ్వయః।[|౨౫౦||*]
349. నాగయ[ః*]కొండయశ్చైతే150కొండయో గోపయాహ్వయః। పేరయ[ః*]సకలాశ్చైతే151ప్రత్యేకం పాదవృ
350. త్తికః।152[|౨౫౧||*] భాగవతులు153 రామయను వృత్తి ౧।
351. సరససదాశివరాయ క్షితిపతివర్యస్య కీర్తిధుర్యస్య। శాసనమిదం శరాసన154
352. దశరథ రమిత హేమదానరతే।[|౨౫౨||*]155నృపపద మితి తామ్రశాసనాక్షరం మహితసదాశివరాయ
353. శాసనేన। అభిదనుగుణం నగో మహిమ్నా శరసతరే 156సభాపతి[ః*]స్వయంభూః।[|౨౫౩||*]157సదాశివ
354. మహారాయశాసనా ద్వీరణాత్మజః। త్వష్టా శ్రీవీరణాచార్యో వ్యలిఖ త్తామ్రశాసనం।[|౨౫౪||*]158
155. దానపాలనయోర్మధ్యే దానాచ్ఛ్రేయోనుపాలనం। దానా త్స్వర్గ మవాప్నోతి పాలనా దచ్యు
356. తం పదం।[|౨౫౫*] స్వదత్తా[త్*]ద్విగుణం పుణ్యం (పుణ్యం) పరదత్తానుపాలనం। పరదత్తాపహా(పహా)రే
357. ణ స్వదత్తం నిష్ఫలంభవేత్।[|౨౫౬||*] స్వదత్తాం పరదత్తాం వా యో హరేత వసుంధరాం। షష్టిర్వ
358. ర్షసహస్రాణి159 విష్టాయాం160జాయతే క్రిమిః।[|౨౫౭||*]ఏకైవ భగినీలోకే సర్వేషామేవ భూభుజాం।న
359. భోజ్యా నకరగ్రాహ్యా విప్రదత్తా వసుంధరా।[|౨౫౮||*] సామాన్యోయంధర్మసేతుర్నృ[ణా*]పాణాం[|*]కాలే
కాలేపా

360. లనీయో భవద్భిః [|*] సర్వా నేతా న్భావినః పార్థివేంద్రా [|*] న్భూయో భూయో యాచతే రామ
చంద్రః।[|౨౫౯||*] 161

శ్రీ విరూపాక్ష

—[మల్లంపల్లి సోమశేఖరశర్మ]

---

144. ౦సంభూతౌ' అని. 145. 'యాజుషౌద్విజౌ' అని. 146. 'గంగయస్య' అని. 147. 'నానాగోత్రోద్భవాశ్చైతే' అని. 148. ౦భట్టస్య' అన్నచోట 'భ'కు బదులుగా 'మ' వ్రాయబడినది. దానినే లేఖకుడు 'భ' వర్ణముగ దిద్దుటకు ప్రయత్నించెను. 149. ౦త్ర్యర్ధ౦ అని. 150. 'కొండయశ్చైతే' అని. 151. 'సకలాశ్చైతే' అని. 152. ౦వృత్తికాః' అని. 153. 'భాగవతుల' అని. 154. ౦శరాసన౦ అని. 155. ఆర్యాగీతి. 156. ౦సరసతరేణ౦ అని. 157. పుష్పితాగ్రవృత్తము. 158. ౨౫౪ మొదలు ౨౫౮ వఱకు అనుష్టుభులు. 159. 'షష్టింవర్షసహస్రాణి' అని. 160. 'విష్ఠాయాం' అని. 161. శాలినీ 'వృత్తము.

కర్ణుఁడు—గాంధారీనిర్వేదనము

సోమంచి వాసుదేవరావు గారు

దానము సత్యపాలన ముదంచితధర్మపథప్రవృత్తియున్,
మానితరాజభక్తియు నమానుషశౌర్యము శత్రుసూదనం,
బానతవైరిరక్షణము నార్తజనావనముం గలట్టి క
ర్ణా! నరబాణఖండితశిరస్కుఁడ వైతివె దైవయుక్తిచేన్?

చ. హరిహరధాతృసన్నిభుఁ డహస్కరుఁ డాగమమూర్తి తండ్రి, వి
స్ఫురదురుసద్గుణస్థిరవిభూషణ యప్పృథ తల్లి, క్షీరసా
గరజుఁడు వంశకర్త, పరఖండనభాసికరాసి, దానబం
ధురము చరిత్ర మీదృశు నినుం గననేరద వైన మర్కజా!

ఉ. ద్రోణుఁడు సాక్షికుండగు గురుండఁట, శ్రీహరి భక్తలోకసం
త్రాణుఁడు సూతుఁడంట, వరదాత శివుండట, యగ్ని దేవుఁడున్
బాణము నిచ్చెనంట, బలభంజనుఁడుం దనతండ్రియంట, క
ర్ణా! నరుఁ డిట్టిఁడయ్యు నిను నాజి నడంచెనె ధర్మమార్గుఁడై.

సీ. హరిఁ బోరింబోరి నాజి నడఁచిన యలజరాసంధు నోర్చితిగదా శౌర్యనిలయ!
కడు భరంబయ్యు నాఖండలునకుఁ గవచాదు లిచ్చితివి యశోధనుండ!
హరి యున్న నేమి యన్నరుని జంపెదను రా, రాజ! నమ్ముమటంటి ప్రకటధైర్య!
బ్రహ్మాదిదేవతావరులు మెచ్చెదునట్లు, పోరొనర్చితిగదా పురుషరత్న!
యర్జునునిగర్వ మడఁచితే యతులతేజ! శౌర్యము కొలందిఁ జాటితే సూర్యపుత్ర!
సమరభూమిని గూలితే దమితరిపుఁడ! విమలకీర్తుల నించితే యమితపుణ్య!

సీ. ఇసుమంత తీపు నీ యసువులయందున్నఁ, గవచ మిచ్చెదవె యాఖండలునకు?
సార్వభౌమపదంబు నిర్వహించెడు నాస, గలిగియున్నను బాండవులఁ గలియవె?
కులముతక్కువఁ బాపికో నాసయున్న జన్మరహస్యము జగంబునకుఁ దెలుపవె?
సౌందర్యనిలయ! పాంచాలీసమాభోగ, భోగాశగలిగినఁ బొగులువె యిటు?
కీర్తి నెంచితి రాజభక్తిని నలరితి, శౌర్యమున్ జూపఁగోరి తనహ్యాకాల
కూటమున్ బోలి యపకీర్తిఁ గుందవైతి, చూడ లేదుర నినువంటి శూరుఁ గర్ణ!

సీ. విమలకీర్తికి శరీరము నప్పనముచేసి, తనరిన నీతతదాన గరిమ
విమలకీర్తికి శరీరము నప్పనముచేసి, పరఁగిన నీరాజభక్తిపెంపు
విమలకీర్తికి శరీరము నప్పనముచేసి, వెలసిన నీబాహువిక్రమంబు
విమలకీర్తికి శరీరము నప్పనముచేసి, వఱలిన నీధర్మపాలనంబు
నాసుధాకరతారార్క మతిశయించు, విమలకీర్తిచంద్రికలచే వెలయఁగాత
కాయమునఁ గీర్తికాయంబుఁ గలుగఁజేయు, టెకద తలంప మట్టెఁ బుట్టిన ఫలంబు.

గురుభక్తకొండ, దుర్గకొండలు: బౌద్ధాలయములు

కె. నరసింహాచార్యులు గారు

రామతీర్థము విశాఖపట్టణముజిల్లాలో విజయనగరమునకు 8 మైళ్లదూరమున ఈశాన్యమున నుండు ఒక గ్రామము. ఈగ్రామమునకు ఉత్తరమున పెద్దగండశిలలు నిండిన కొండలవరుస కలదు. ఈ కొండలలో గురుభక్తకొండ, దుర్గకొండ లనునవి బౌద్ధస్తూపములకును ఆలయములకును ప్రసిద్ధి చెందియున్నవి.

పూర్వము శ్రీరాముడు వనవాసము చేయుకాలమున రామతీర్థగ్రామమునకు వచ్చియుండెనట. గురుభక్తకొండపై శ్రీరాముడు త్రవ్వించినట్లు భావించుకొనబడు తటాకము ఒకటి కలదు. దీనిసమీపమున శ్రీరామాలయముకూడ కలదు.

గురుభక్తకొండ (చిత్రము ౧)

గురుభక్తకొండయందు భూమట్టమునకు అయిదువందల యడుగులఎత్తున బౌద్ధుల మతములయొక్క శిథిలములు అనేకము లున్నవి. కొండయడుగుననుండి ఆలయములకు పోవుట కుండినమార్గముయొక్క చిహ్నము లచ్చటచ్చట కానవచ్చుచున్నవి. ఆలయములన్నియు తూర్పుపడమరలుగా వ్యాపించియున్నవి. స్థలవసతిని బట్టి కొన్ని ఉన్నతప్రదేశములందును కొన్ని పల్లములందును కట్టబడి సోపానమార్గములచే ఒకదానికొకటి సంబంధము కలిగియున్నవి. ఇందు కొండయొక్క పడమటికొనయందుండునది యొక గొప్పస్తూపము.

పశ్చిమస్తూపము (చిత్రము ౧)

స్తూపమునుమట్టి యొకప్రాకార మున్నది. ప్రాకారమునకు లోపల ఉత్సవాదులయందు ప్రదక్షిణముగా వచ్చుటకు మార్గము కలదు. మార్గమునకు లోపైపున స్తూపమును చుట్టి వేరియొక గోడ కలదు. దీనిమందము 8½ అడుగులు. ఉత్సవమార్గమున కిరుప్రక్కలను గోడలకు లోవైపున పెద్దపెద్దగండ్రాళ్లు అమర్చబడియున్నవి. స్తూపముమాత్రము 42 అడుగులవ్యాసము కలది. ఈ స్తూపములో నంతియును కొండయొక్క పడమటికొనకు చుట్టును పర్వతభాగ మికనేదియు లేక, అగాధమగు పల్లమున్నందున, శిథిలావస్థకుపూర్వ మీ స్తూపము చుట్టుప్రక్కల నెన్నియో యోజనముల వరకును బౌద్ధసామ్రాజ్యపతాకమువలె భాసిల్లుచుండియుండును. ఈప్రదేశమున కొండయొక్కవెడల్పు ఉత్తరదక్షిణములుగా 146 అడుగులు. దక్షిణపార్శ్వమున 120 అడుగులఎత్తుగల బ్రహ్మాండమగు ఏకశిలాశిఖర మున్నది. శిఖరమునకును, స్తూపమునకు మధ్య స్తూపము నానుకొని యొకతటాక మున్నది. దీనివెడల్పు 65 అ. కొండపైబడు వర్షజలము తటాకమునకు వచ్చునట్లు కాలువలు కట్టబడియున్నవి. ఇచ్చట కొన్నియూటలుగూడ కలవు.

చైత్యాలయము ౧. (చిత్రము ౧)

స్తూపము నానుకొని తూర్పున నొక తిప్ప యున్నది. దీనిపరిమితి తూర్పుపడమరలుగా 240 అ ఉన్నతి 20 అ. తిప్పయందు పూర్వార్థము చదరము కావింపబడి అందొక చైత్యాలయము కట్టబడియున్నది (పటము ౧, చూడుడు.) ఆలయముయొక్క లోపలి వైశాల్యము 40 అ. × 11అ ద్వారము తూర్పున కలదు కుడ్యములమందము 4½ అడుగులు. ఆలయమున పశ్చిమభాగమున గర్భగృహము కలదు. ఇచ్చట అడ్డగోడ మందము 2 అ. 8 అం. గర్భగృహమునకు ముందు శాల (Hall) యొక్కనిడివి 26 అ. 4 అం. గర్భగృహము



దుర్గకొండపైనిగల
దేవాలయము.

చిత్రము ౬

పశ్చాత్తాపము

కోలాహలము సీతారామరాజు గారు

ధర్మరాజు

జ్ఞాతి వధంబునన్ జయము గైకొనినట్టి కతంబుచేత నా
చేతమునందునన్ మిగులఁ జింత జనించుచునుండె, నయ్యయో!
తాత, గురుండు నాదిగలదాయలు చచ్చిరి లోకమెల్ల దు
ర్నీతులు పాండవేయులని నింద యొనర్చు నికేమి చేయుదున్.

ఉ. అన్నిటికేమిగాని భువనైకవదాన్యుఁడు కర్ణుఁ డెన్న మా
యన్నయటంచు విన్నది తదాదిగ నామనంబు దుఃఖసం
ఛన్నత నొంది రాజ్యసుఖసంపద లొల్లక యుండె జ్ఞాతిర
క్తాన్నము భోజ్యమే యెవరికైనను తాపసవంశచంద్రమా?

గీ. తల్లి కర్ణునిజననంబు దాచఁబట్టి, అలజడి జనించెఁ గానరహస్యరక్ష
ప్రాకటంబుగ నింక సతీలోకమునకు, లేకయుండెడుఁగాక యేలోకమునను.

భీముడు

చ. అని యొనరించునట్టి సమయంబున నే నొకమారు చేయిచి
క్కినను వధింపకుంటఁ బరికింపఁగ సోదరుఁ డంచెఱింగియే
కనికరముంచి యుండు నటుగానియెడన్ చెయిచిక్కినట్టి వా
నిని సమయింపకుండఁ గరుణించెదరే! పెరవార లైనచోన్.

అర్జునుడు

మ. సమరక్ష్మాతలమందు ద్రౌణికృపభీష్మ ద్రోణశల్యాది దు
ర్దమయోధాగ్రణులందు నెవ్వని బలౌద్ధత్యంబు విద్వాట్సమూ
హములన్ జెందెనో? యట్టిబాహుబలు మా యన్నయ్య నన్యాయయు
ద్ధమునన్ జంపితి నాదుదుష్కృతి చిరస్థాయిత్వముం జెందఁగన్.

నకులుడు

గీ. రాజ్యసర్వస్వమును గురురాజు కిడుట, యీప్సిత మటన్న శిరసావహించి యొసఁగి
యగ్రజాజ్ఞానువర్తులమై తదీయ, సేవఁ జేయమె? ధన్యత చేకుఱంగ.

సహదేవుడు

గీ. కనుబొమలు, మోము, నేత్రయుగ్మంబుఁ జూడ, నచ్చముగఁ గుంతిపోలిక లగపడఁగనె
కర్ణునం దిదియేమని కలఁతఁ జెంది, కొన కిది యసంభవం బనుకొనుచు నుందు.

క. కనియుఁ దటాలున మ్రొక్కఁగ, మనసయ్యెడు చిత్త మంతమార్చుకొనెడు వాఁ
డను దెలియం దత్కారణ,మును దెలియుట మిగుల వగలఁ బొగలఁగ వలసెన్.

నొకరాతిగోడ కలదు (Dagoba). దీనివ్యాసము 5 అ. ప్రస్తుతపుఎత్తు 7 అ. దీనియందు అస్థినిధానము (Relic Casket) ఒకటిదొరకెను; గాని దానియం దస్థు లేవియు లేవు. డగోబాపై నొకశిలామయఛత్ర ముండెను. ప్రస్తుత మీఛత్రము శిథిలితమయి క్రింపబడి యున్నది. ఆలయమున నేల కంకరవేసినది. ముందరి కూటమునందు, ఉత్తరపుగోడ నానుకొని 8 అ. 6 అం. పొడవును, 3 అ. 6 అం వెడల్పును, 4అ. 9అం. ఎత్తును గల సింహాసనమున్నది. (చిత్రము ౨, 3, చూడుడు). దానికి రెండుమూలలందును స్తంభములున్నవి. ఒక్కొక్క స్తంభపాదమునను మూడు సింహవిగ్రహములు పాలగారతో చేసినవి కలవు. ఇవికాక సింహాసనముయొక్క ఎదుటిభాగమునగూడ రెండు సింహవిగ్రహములు ఎదురెదురుగా నున్నవి. ఆలయద్వారపువెడల్పు 4 అ. ద్వారమునద్ద కొన్ని సోపానములున్నవి. ఇందు కడపటిసోపానము అర్ధచంద్రాకృతి కలది.

ఆలయపురోభాగమున విశాలమగు సమప్రదేశము కలదు. దక్షిణభాగమునందలి సమప్రదేశముయొక్క వెడల్పు 15 అ. ఇచ్చట నొకస్తూపము 12 అ. వ్యాసము కలదియుండినట్లు చిహ్నములు కలవు.

విహారము (చిత్రము ౧)

ప్రథమచైత్యమునకు తూర్పున 20 అడుగుల క్రిందిమట్టమున నొకవిశాలమగు సమప్రదేశమున్నది. ఇం దనేక స్తంభములు పడియున్నవి. ఇచ్చట నొకవిహారముండెను.

(చిత్రము ౨, ౪.)

విహారమునకు ఉత్తరమున 120 అ. ఎత్తగు నిట్రపురాయియు, దక్షిణమున నొక ఆధారకుడ్యమును కలవు. ఈకుడ్యమునకు దక్షిణమున నుండునది 170 అ. లోతుగల యగాధమగు చరియ. విహారముండు సమప్రదేశము మాత్రము ఉత్తరదక్షిణములుగా 81 అ. తూర్పు పడమరలుగా 66 అడుగులు. ఇచ్చటి స్తంభములు 11అ. 3అం. పొడవై పాదమునందు 3 అ. 5 అం. పర్యంతము నాలుగు ప్రక్కలును, అటుపైని ఎనిమిదిప్రక్కలును కలిగి యున్నవి. ప్రతి స్తంభమునకును, శిరమున 10 అంగుళము వెడల్పును మూడంగుళములలోతునుగల కోతలు దూలము లుంచుటకు చెక్కబడియున్నవి.

చైత్యాలయము 2.

విహారము నానుకొని తూర్పున 4 అ. 8 అం. ఎత్తుగుసమప్రదేశమున మరియొక చైత్యమున్నది. దీని వైశాల్యము 26 అ. 9 అం. × 11 అ.4 అం. కుడ్యముల మందము 2 అ. 4 అం.

(చిత్రము ౧, ౪ [౧])

ద్వారపు వెడల్పు 4 అ. 5 అం. ఆలయ మూలస్థానమున నొక డగోబా 9 అ. వ్యాసముకలది ఉన్నది. ప్రథమచైత్యాలయమునందువలె ఇందు మధ్య అడ్డగోడ లేనందున ఆలయమంతయు నొకే కూటముగా నున్నది. నేలయందు స్ఫటికశిలలు పఱుపబడియున్నవి. మొదటి చైత్యమునందువలె దీనియందును ఉత్తరపుగోడకు ఆనుకొని సింహాసన మున్నది. దీనిపొడవు 6 అ. 2 అం. వెడల్పు 2 అ. 3 అం. (చిత్రము ౪, 3 చూడుడు). ఈ చైత్యాలయ పురోభాగమున తలయు, కుడిచేయియు లేని బుద్ధవిగ్రహము దొరకెను. (చిత్రము 3, ౧ చూడుడు). ఆలయముచుట్టును 10 అడుగుల మార్గ మున్నది. ఆగ్నేయమున క్రిందికి పోవుటకు ఎనిమిది సోపానము లున్నవి. వీటిప్రక్క జొడ్డుగోడయున్నది.

చైత్యాలయము 3 (చిత్రము ౧)

రెండవచైత్యమునకు ఆగ్నేయమున మఱియొక చైత్య మున్నది. ఇది మొదటి రెండు ఆలయములకన్న కొంచెము పెద్దది. ఆలయమును జుట్టి యొక మార్గమును దానిచుట్టి మరియొకగోడయును కలవు. మార్గమువెడల్పు 3 అ. 6 అం. ఈ ఆలయపురోభాగము ఉన్నతమయి క్రమముగా ప్రథమచైత్యాలయమట్టమును చెందుచున్నది. ఈయున్నత ప్రదేశమున కొన్నిగదుల చిహ్నము లున్నవి.

చైత్యాలయము ౪ (చిత్రము ౧)

నాలుగవచైత్యాలయము మూడవదానికన్న యున్నతప్రదేశమున నున్నది. దీనివైశాల్యము 33 అ. 5 అం. × 11 అ. 6 అం. కుడ్యములమందము 4 అ. 9 అం.

బహిర్ద్వారమునకు సమీపమున లోనైపున నొక శల్య నిధానము (Relic Casket) దొరకెను (చిత్రము 3, ల చూడుడు). ఉత్తరమున నుండు పర్వతభాగము విరిగి పడినందున ఆలయపు ఉత్తరగోడ యంతయు ముందునకు కూలియున్నది. మూడవచైత్యమునుండి ఇచ్చటికి వచ్చుటకు నైరృతి, వాయవ్యభాగములందు రెండుసోపానమార్గములున్నవి ఇందు వాయవ్యమార్గము 20 మెట్లు కలిగి 24 అ. 8 అం. పొడవై యున్నది.

చైత్యాలయము ౫ (చిత్రము ౧)

అయిదవచైత్యము పై ఆలయమునకు తూర్పున కొండయొక్క తూర్పుచివరయం దున్నది. కొండయం దంతయు ఈయాలయ ముండు సమప్రదేశమే ఉన్నతతమమైనది. ఆలయవైశాల్యము 30అ. × 13½ అం. గోడలమందము 3½ అడుగులు. అంతర్భాగమంతయు గండశిలలచే నిండియున్నది. ఈశిలలు పరిసరపర్వతభాగము నుండి పడి ఆలయనాశమునకు కారణమయినవి. ఇందు గూడ నొకశల్యసంపుటము (Relic Casket) దొరకెను (చిత్రము 3, గ చూ). చైత్యమునకు తూర్పున నుండునేల పడలి వదులుగానున్నందున 31అడుగులగోడ యొక్కటి ఆలయరక్షణార్థము కట్టబడియున్నది.

పై చైత్యమునకు తూర్పున నొకగుహ కలదు. దానియందు శిలావిగ్రహమొకటి యున్నది. (చిత్రము 3, అ చూడుడు.) విగ్రహము రెండుగా పగిలియున్నను ఏభాగమును లోపించక పూర్తిగానున్నది. పీఠమున నొక మకరము చెక్కబడియున్నది. మకరచిహ్నము శ్వేతాంబరజైనులసిద్ధాంతరీతిగా తొమ్మిదవ తీర్థంకరుడగు సువిధినాథునిది కాన నీ విగ్రహము జైనమనియు సువిధినాథునిదనియు పోల్చుకొనబడినది.

ఇతర కట్టడములు

పైని వర్ణించబడిన అయిదు చైత్యాలయములు కాక బౌద్ధసన్న్యాసులకు నివేశనములుకూడ కొండపై గలవు. ఇందు ఇరువదినాలుగు గదులు వరుసగా అయిదవచైత్యమునకు ఉత్తరమున ప్రారంభించి పశ్చిమముగా నాలుగవచైత్యము వెనుకభాగమువఱకును వ్యాపించి యున్నవి. ఈవరుసకు మటికొనయందు క్రిందిమెట్టమునుండు మూడవఆలయమునకు పోవుట కనుకూలముగ సోపానమార్గము కలదు. నాలుగవచైత్యముయొక్క వాయవ్యమున నుండినట్లు వర్ణించబడిన 20 సోపానముల మార్గము ఇదియే. గదులవరుసకుముందు 6 అ. 11 అం. వెడల్పుగు అరుగున్నది. ఒక్కొక్కగదియు 8 అ. × 6 అ. పరిమాణము కలది. గదులమధ్య గోడలమందము ఒక అడుగు.

పైనిచెప్పిన సోపానములను దిగినయెడల మరియొకగదులవరుస ప్రారంభమయి రెండవచైత్యాలయపు వెనుకవఱకును వ్యాపించియున్నది. ఇందు గదులసంఖ్య 18. గది పరిమాణము 9½ అ. × 8½ అ. గదులకు ముందు వసార కలదు. దానివెడల్పు 3 అ.—3 అం. ఈగదులవరుసకు పడమటికొనయందు మఱిరెండు పెద్ద గదులును వాటిమధ్య నొకవిహారోపాయము నున్నవి.

ప్రథమమున వర్ణించబడిన పెద్ద స్తూపమునకు ముందు అనగా తూర్పున, ఉత్తర దక్షిణపార్శ్వము లందు కూడ కొన్ని గదులవరుసలు కలవు. ఇందు దక్షిణ పార్శ్వమునందలి వరుసయందు ఏడుగదు లున్నవి. గది పరిమాణము 8 అ. × 6½ అ. ఈవరుస నానుకొని తూర్పుకొనయందొకస్తూప మున్నది. దీనివ్యాసము 14 అ. దీనిగర్భమున నొకగది 7 అ. × 7 అ. వైశాల్యముకలది యున్నది.

ఉత్తరపార్శ్వమున రెండువరుసలు సమాంతరముగా నొకదాని నొకటి ఆనుకొనియున్నవి. లోపరుస (దక్షిణపంక్తి)యందు యెనిమిదిగదులును వెలుపలివరుస (ఉత్తరపంక్తి)యందు పదిగదులును ఉన్నవి. ఒక్కొకగదిపరిమాణము 7¾ అం. × 7 అ. ఇచ్చటగూడ లోపరుస నానుకొని తూర్పుకొనయందు 16¾ అ. వ్యాసము కల స్తూప మున్నది. ఈస్తూపమునుండి పల్లముననుండు కట్టడములకు పోవుటకు నూటతొంబదియడుగుల పొడవైన సోపానమార్గము సర్పాకారముగా క్రిందికి పోయి యున్నది.

పల్లముననుండు కట్టడములు

పశ్చిమ స్తూపమునకును, ప్రథమ చైత్యమునకును మధ్యనుండు ప్రదేశమునకు ఉత్తరమున నూరడుగుల

లోతుగు లోయ యున్నది. లోయ కుత్తరమున నొక పీఠభూమి యున్నది. ఈసమప్రదేశము తూర్పు పడమరలుగా 175 అడుగులును, ఉత్తర దక్షిణములుగా 94 అడుగులును వ్యాపించియున్నది. ఇచ్చట నొక గొప్పవిహార మున్నది. విహారపు వైశాల్యము 91 అ. × 39½ అ. గోడలమందము 3½ అ. దీనికి ద్వారము తూర్పుననున్నది. దానివెడల్పు యేడడుగులు.

విహారమునకు తూర్పున నొక చిన్న ఆలయమున్నది. ఆలయమునకు తూర్పున క్రిందకి పోవుటకు సోపానము లున్నవి. ఉత్తరమున రెండు గండశిలలు ఒకదాని నొకటి యొరసికొనుచు నిలచియున్నందున వాటిమధ్య సందుద్వారము ననుసరించు స్వాభావికమార్గ మేర్పడి యున్నది.

పీఠభూమికి ఉత్తరమున నేబదియాడుగుల క్రింద మట్టమున ఏభవనముల జాడయు లేకున్నను వివిధములగు మృత్పాత్రలశకలములును, కత్తులు, బల్లెములు, గొడ్డండ్లు మొదలగునవిహారముమ విశేషముగా దొరకినవి. (చిత్రము 5 చూడుడు). పాత్రలపై పుష్పములయొక్కయు పత్రములయొక్కయు చిత్రములు కలవు. ఇట్టి గృహోపకరణము లుండుటవల్ల పూర్వ మీప్రదేశము జనావాసమై యుండినట్లు తోచుచున్నది.

జనావాసమునకు కొంచెముదూరమున నొకచెరియ తటాకముగా నేర్పడియున్నది. దానిపొడవు 208 అ. వెడల్పు 10 అ. లోతు 9 అ. జనావాసమున కొన్ని ముద్రలుకూడ దొరకినవి. అందొకదానియందు "శిరిశివమక విజయరాజ—శైలసఘస"యని కలదు. శిరిశివమకవిజయరాజుఅమరావతిలోని యొకశాసనమునగూడ జేర్కొనబడియున్నాడు. దీనినిబట్టి ఈపర్వతముపైన నుండినది శిరిశివమకవిజయరాజపోషితమగు శైలసంఘ (బౌద్ధ సంఘము) మని యూహింపవచ్చును.

దుర్గకొండ (చిత్రము 6)

గురుభక్త కొండకు వాయవ్యమున నున్నది. అది యున్నతమై ఒక గనిమమూలమున గురుభక్త కొండతో జేరియున్నది. దానియందొకగుహలోనిదుర్గావిగ్రహమువల్ల నది దుర్గయన బరగుచున్నది. గురుభక్త కొండయు, దుర్గకొండయు తొలుత బౌద్ధక్షేత్రములైయుండి పిదప జైనులయొక్కయు హిందువులయొక్కయు ఆధిపత్యమునకు వచ్చినవి.

కొండయొక్క దక్షిణసానువున నే శిథిలము లన్నియు కలవు. నాలుగు గొప్పగుహలు 340 అడుగులవఱకు వ్యాపించియున్నవి. వాటి పురోభాగమున 565 అడుగుల పొడవగు అరుగున్నది. ఒక గుహ కెదురుగా గోడయందు శాసనమున్నది. ఇచ్చట ననేకజైనవిగ్రహములు దొరకినవి. కొండశిఖరమున పడమటిగుహలకుపైన నొక స్తూపము 30 అడుగులవ్యాసము కలదియు, ఒకచైత్యము 60 అ. × 13 అ. వైశాల్యముకలదియు నున్నవి. ఆలయము దక్షిణముఖమైనది. గురుభక్తకొండయందలి శిథిలములకు పాతికమైలుదూరమున నీకొండయందలిశిథిలము లున్నందున నిచ్చట ప్రత్యేకసంఘారామ ముండియుండవలెను.

సంపూర్ణము

రాధప్రార్థన

కొణతాలపల్లి సత్యనారాయణ గారు

శారద రాత్రి యియ్యది; నిసర్గమనోహరచంద్రికా సుధా
ధారలచే సుధాకరుఁడు దన్పుచునుండె జగంబు; నెల్లచోఁ
గైరవగంధబంధురనికాయముగా నలిగాడ్పు వీచెఁ గృ
ష్ణా, రసికాగ్రణీ! మురళినాదము మాకు ననుగ్రహింపుమీ.

అర్థశాస్త్రము

గండికోట సత్యనారాయణమూర్తి గారు, యం. ఏ.

(వెనుకటిసంచిక తరువాయి)

వినిమయకాండము

10-వ ప్రకరణము

వినిమయము

ఉత్పత్తికాండమునందు అర్థోత్పాదక సాధనములం గూర్చి గడా వివరించితిమి. ఉత్పాదితంబగు అర్థము ఏవిధముగా ప్రజలవద్దకు చేరుచున్నది? ఏసాధనములంజేసి ఒకవస్తువున కింకొకవస్తువు మార్పుచేయబడుచున్నది? వస్తువులవెలలు ఎట్టిన్యాయములను ధర్మములను అనుసరించి ఏర్పడుచున్నవి? అనే విషయములగురించి ఈకాండములో విచారించవలసి యున్నది.

1. ఒకవస్తువున కింకొకవస్తువు మార్పుచేయుట అనగానేమి?

పసిపిల్లలు, ఏమియు నెరుగని స్త్రీవారు, ఇతరుల వద్ద సేవకులుగు దాస్యముచేయ నొల్లక ఇతరులతో నెట్టి వ్యాపారములు కలుగజేసుకొనక తమయొద్దనున్న భాగ్యమును వినియోగించుకొనియే ఆయుఃపర్యంతము తమపొట్టలను పోషించుకొను సుఖవాసులు,అనే ఈమూడుజాతులవారుతప్ప ప్రపంచమందుండు ఇతరులందరు కొంచెముగనో హెచ్చుగనో భాగ్యవృద్ధికి తోడ్పడుచున్నారని చెప్పవచ్చును. కొందఱు తమప్రాణములను సంరక్షించుకొనుటకు వలయు వస్తువులనుమాత్రము తయారుచేసుకొనుచున్నారు. అరణ్యవాసులు దుంపలను కాయలనుతిని బ్రతుకుచూ తమచేతులతోనే చిన్నచిన్న గుడిసెలను కట్టుకొని వాటిలో నివసించుచూ కాలక్షేపము చేయుచున్నారు. ఒకానొకకాలమందట్టిస్థితిలోనే ప్రతిదేశపువారిలో కొంద ఱుండియుండిరని దేశచరిత్రలు చెప్పుచున్నవి. అనేకులు తమకు కావలసినదానికన్న ఎక్కువ భాగ్యమును కలుగజేసుకొని స్వానుభవమున కవశ్యమగు అర్థమునుంచుకొని శేషించిన వస్తుసముదాయమును అమ్మకముచేసి అనుభవయోగ్యములగు ఇతరవస్తువులను సంపాదించుకొనుచున్నారు. భూస్వాములు తమకు కావలసిన ధాన్యమును వేరుగానుంచుకొని మిగిలిన ధాన్యమునమ్మి ఆరాబడిసాహాయ్యమున తమకువలయువస్త్రములు ఆభరణములు మొదలగు అనుభవయోగ్యపదార్థములను సేకరించుకొనుచున్నారు. కొందఱు వస్తునిర్మాతలు తమ ఉపయోగమున కనావశ్యకమగు వస్తువులనే విస్తారముగా తయారుచేయుచున్నను వాటినన్నిటిని ఇతరులకు అమ్మకముచేసి తమకవసరమగు వస్తువులను పొందుచున్నారు. హిందూదేశపుస్త్రీలు ధరించుటకు వస్త్రములున్ను చీరలున్ను ఆంగ్లేయులు తమదేశములో తయారుచేసి మనకు పంపుటలేదా? అన్యదేశీయులు మనదేశపువారివద్ద కొనదగు తేయాకు, కాఫీవిత్తులు, గోధుమలు, ప్రత్తి, వేరుశనగలు మొదలగువస్తువులను మనవారన్యదేశీయులకు పంపుచుండలేదా! ప్రపంచమందలి జనులు పలువిధముల శ్రమపడి వస్తువులను తయారుచేసి వారిలోవారు మారుదలచేసుకొని తమకోరికలను నెరవేర్చుకొనుచున్నారు. ఈ విధముగా వస్తువులను మార్పుచేసుకొనుటయే వ్యాపారమనబడును. దీనినే 'వినిమయము' అనెదరు.

2. వినిమయమేల చేయవలెను?

వ్యాపారమనునది వస్తువు నమ్మినవానికి కొనినవానికి లాభకరముగా నుండుననుసంగతి అందరకును

తెలిసినదే. మనము అమ్మకముచేసే సరకుకన్న అందులకు ప్రతిఫలముగా పుచ్చుకొనుధనమో లేక ఇంకొక వస్తువో అధిక లాభదాయకమని యోచించుకొనుచుండుటవలననే వస్తువులు వినిమయమొందుచున్నవి. ఆసరకు అధికోపయోగముగా నుండుటవలననే లోకమందంతటను వ్యాపార మేర్పడినది. వినిమయము లాభకరముగా నుండుటకనేక కారణము లున్నవి; వాటిలో ముఖ్యమగున వీదిగువ సూచింపబడినవి:—

(1) వేర్వేరు తెగలలోను జాతులలోను చేరిన మనుష్యుల ప్రవర్తనములు, వేషములు, భావనలు, అభ్యాసములు, అభిరుచులు వేరువేరుగా నుండుటకారణమున వస్తువులకు అవి యుండుస్థలములకు తగిన విధమున మదింపు ఏర్పడుచున్నది మన కధికముగా నుపయోగించని వేరుసెనగలు, మేకతోలు, ఎద్దుతోలు పాశ్చాత్యదేశములలో బహువిధములగు పరిశ్రమల కుపయోగపడి మంచిమంచి సామానులుగా తయారుచేయబడుచున్నవి. ఒకని కక్కరలేనివస్తువు లింకొకనికి అనుభవయోగ్యము లగుచున్నవి.

(2) పలువిధములగు నైసర్గికపదార్థములు అనేకదేశములలో దొరకుచున్నవి. అవి అన్నియును ఒకేదేశమందు దొరకనందుననే మనము నేలబొగ్గు, ఇనుము, సీసము మొదలగు వస్తువులను ఇతరదేశములనుండి తెప్పించుకొనుచున్నాము. ప్రత్తి, జనుపనార, గోధుమలు, బియ్యము మొదలగు సామానులు మన మన్యదేశములకు పంపుచున్నాము. ఒకేదేశమందు కొన్ని భాగములలో దొరకువస్తువులు మరికొన్ని భాగములలో దొరకుట దుర్లభము. మన హిందూదేశములో ఏయేభాగములందేయే వస్తువులు విశేషముగా దొరకుచున్నవో వాటిని సూచించెడు హిందూదేశపుపటము నొకసారి చూచినచో ఈ సంగతి విశదమగును. వ్యాపారమనునది లేనియెడల ఎవరెవరికి కావలయువస్తువులు వారివారికి సమకూడవు.

(3) స్వభావమునంజేసియు ఆచారవ్యవహారములంజేసియు కొందరుమనుజులు కొన్ని పరిశ్రమలకున్ను మరికొందరు మతికొన్ని పరిశ్రమలకున్ను తగినవారుగా నున్నారు. కొందరు కుమ్మరపనికిన్ని కొందరు చెప్పులుకుట్టు పనికిన్ని, కొందరు నగిషీపనికిన్ని, కొందరు చిత్తరువులు వ్రాసేపనికిన్ని, మరికొందరు వ్యవసాయపుపనికిన్ని తగినవారుగా నున్నారు. కావున ఆయా పరిశ్రమలను తెలివితేటలతో జేసి వారు ఉత్పాదించువెలగల పదార్థములనుఅమ్మి తమకుపలయు ఇతరపదార్థములను సంపాదించుకొనుచున్నారు. ఈ ప్రకారము కొందరుదేశస్థులు వ్యవసాయవృత్తియందును మరికొందరు యంత్రోపకరణ సహాయ్యమున కర్మాగారములలో వస్తు నిర్మాణముచేయుటయందును నేర్పుకలవారగుచున్నారు. ఇందువలననే ప్రత్తి, గోధుమలు, జనపనార మొదలగు సరకులను మనము పాశ్చాత్యదేశములకుపంపి ఆదేశములందు యంత్రసహాయమున ఫ్యాక్టరీలలో నుత్పాదింపబడిన వస్తువులను బదలీగాపుచ్చుకొనుచున్నాము.

3. మదింపు (విలువ) అనగానేమి ?

ఒక వస్తువునిచ్చి ఇంకొకవస్తువును తీసికొనుటయే వినిమయమని చెప్పియుంటిమి. సుమారొకపలము బరువుగల వస్తువునిచ్చి నాల్గుమణుగుల బరువుగల ఇంకొక వస్తువును మన మేకారణమున పుచ్చుకొనుచున్నాము? ఒకచిన్న మాణిక్యమునిచ్చి విస్తారముగా ధాన్యము పుచ్చుకొనుట కేమికారణము? అనగా అర్థరాశిలో చేరినవస్తువుల మదింపులను లేక విలువలను ఏవిధముగా నిర్ణయించునది? ఏవస్తువైన అరుదుగా నుండినచో (అనగా దాని సరఫరా లెక్కువగా నున్నచో) దానిమదింపు లేక విలువ హెచ్చుగా నుండుననే న్యాయము ఎల్లరకు విశదమే. మరకతమణి మదింపు హెచ్చుగా నుండుటకును మసిబొగ్గుమదింపు అతిస్వల్పముగా నుండుటకును కారణమే మన మొదట పేర్కొనబడిన మరకతమణి కష్టసాధ్యముగాను అరుదుగాను ఉండుటయే. అరుదుగానున్న వస్తువుయొక్క సరఫరా జాస్తీ అయినకొలది దానిమదింపు క్రమముగా తగ్గుచునే యుండును. మేకలకన్న ఎద్దులు అరుదుగా నుండుటంజేసి ఎద్దులమదింపు జాస్తీగా నుండును. వస్తువుల ఉపయోగములను బట్టికూడ వాటిమదింపు ఏర్పడుచుండు ననెడుసంగతి మనము మరువకూడదు. ఒక ఎద్దునిచ్చి నాలుగు మేకలను కొనగల్గినచో ఒకఎద్దు మదింపు నాలుగు మేకలని చెప్పుచున్నాము. మేకలవలన ఉపయోగమే లేనిచో ఎద్దునిచ్చి పదిమేకలైనల

కొనుటకెవరు యత్నించును? మదింపును ధనమూలమున గణించుటయే వెల యనబడును. వస్తువుల సరఫరాను బట్టియు వాటిఉపయోగమునంజేసియు మదింపు ఏర్పడుచున్నది.

వస్తువులవిలువ వాటిసరఫరానుబట్టిగాని లేక వాటి ఉపయోగమునుబట్టిగాని నిర్ణయింపబడుచున్న దనెడు సమస్య విచారణీయము. అర్థశాస్త్రవేత్తలీవిషయముంగూర్చి విపులముగా వర్ణించెదరుగాని వాస్తవముగా ఆ రెండింటియొక్క సంయోగమునుబట్టియే వస్తువునకు మదింపులేక విలువ ఏర్పడుచున్నదని మనము సులభముగా తెలిసికొనవచ్చును. సరఫరా కాబడు వస్తురాసుల మూలమునను వాటి ఉపయోగమునను వస్తువుల విలువ ఏర్పడుచున్నది. నిరుపయోగముగా నున్న వస్తువుల మొత్తమెంత పోగిరించినను, తగ్గినను వాటికి విలువయే ఉండదు; ఉన్నను అతిస్వల్పము. వస్తురాసుల హెచ్చుతక్కువలనుబట్టియే విలువ ఏర్పడునని చెప్పవలెను; ఏమన వాటి ఉపయోగమునుకూడ గమనింపవలసియుండును. మనుజుడు నడుచుటకు కుడికాలు ముఖ్యమా? ఎడమకాలు ముఖ్యమా? కంచుగంటవలన శబ్దము కలుగుచున్నదా? లేకదానినికర్రతో కొట్టుటవలన శబ్దముకలుగుచున్నదా? కత్తిరించుటకుకత్తిరికోలుమీదిభాగముముఖ్యమా లేక క్రిందిభాగము ముఖ్యమా? ఈ ప్రశ్నలవలెనే విలువనుగూర్చి మీదపేర్కొనబడిన సమస్య ఉన్నది. నడుచుటకు రెండుకాళ్ళున్ను, శబ్దము కలుగుటకు కంచుగంటయు కర్రయున్ను, కత్తిరించుటకు కత్తిరికోలునకుండు మీది భాగమున్ను క్రిందిభాగమున్ను ఎట్లు ముఖ్యమో అదే విధమున మదింపులేక విలువ ఏర్పడుటకు వస్తువుల సరఫరాయున్ను ఉపయోగమున్ను ముఖ్యములని చదువరులు జ్ఞప్తియందుంచుకొనవలెను.

4. వెలల హెచ్చుతక్కువలు

వెలలు ఒకప్పుడు హెచ్చుగాను ఇంకొకప్పుడు తక్కువగాను ఉండుట అందరకు తెలిసినవిషయమే. ఇందులకు కారణమేమి? అమ్మబడికివచ్చినసరుకు జాస్తిగా నుండుటయున్ను, ఆసరకు గిరాకిగానుండుటయున్ను బజారులో బియ్యము నమ్ముట కనేకవర్తకులున్ను కొనుట కనేకులు జనులున్ను వచ్చుచుందురు. ఏవస్తువునైన అమ్మదలచిన వ్యాపారి ఒకానొకవెలకు వస్తువు నమ్ముటకు తయారుగా నుండును; కొనదలచినవాడావస్తువు నింకొకవెలకు కొనుటకు తయారుగానుండును. ఉభయులకు వ్యవహారము లాభకరముగా నున్నట్లు తోచినప్పుడే ఆవస్తువు అమ్మబడుటయు కొనబడుటయు తటస్థించుచున్నది. ఈసాధారణప్రసంగతులు మనసునందుంచుకొని ఒకబియ్యపుబస్తావెల ఈదిగువ సూచింపబడిన విధమున ఏర్పడునవచ్చును.

కొనదలచినవారు ఇచ్చుటకు తయారుగా నున్న వెలలు (రూపాయిలలో) 10, 9, 8, 7, 6, 5.

అమ్మదలచినవారు కోరుచుండెడు వెలలు (రూపాయలలో) 11, 10, 8, 7, 5.

వెలరూపాయలలో	ఆవెలకు వస్తువును కొనుటకు తయారుగానున్నవారి సంఖ్య	ఆవెలకు వస్తువును అమ్ముటకు తయారుగా నున్నవారి సంఖ్య
11	0	6
10	1	5
9	2	4
8	3	4
7	4	3
6	5	2
5	6	0

బియ్యపుబస్తా బేరపుసారాంశము లీమీదిపట్టీలో వివరించిన విధముగ ఉండుననుకొందము. మీదిపట్టీలో నున్న విషయములను బాగుగ పరిశీలించినచో అమ్మినవారికి కొనినవారికి సాటిగానున్నపుడు తుదకు సుమారు 8 లేక 7 రూపాయలకు బియ్యపుబస్తావెల నిర్ణయింపబడవలసియుండునని తోచకమానదు. 7½ రూపాయలకు వెల ఖాయమైనప్పుడు కొనుటకు నల్గురున్ను అమ్ముటకు నల్గురున్ను తయారుగా నుందురు. ఇటిస్థితిలో ఇంక 5 గురు వర్తకులు జాస్తిబియ్యపు బస్తాలనుపోటీగా అమ్ముటకు బజారునకు తీసుకవచ్చినచో బియ్యం బస్తావెల తగ్గిపోవచ్చును. కాబట్టియే సరుకు జాస్తిగా నున్నప్పుడు వెలతగ్గుననియు సరకు గిరాకిగా నున్నప్పుడు వెల హెచ్చుననియు మనకొకసామాన్యసూత్రము నేర్పరుపవచ్చును.

5. కొన్ని వస్తువులు అరుదుగానుండుటకు కారణములు:

(1) వస్తువు లరుదుగానుండుటకు కారణము లనేకములు. కొన్ని వస్తువులసంఖ్య జాస్తీగానుండుటకు వీలు లేదు. ఇట్టివస్తువు లరుదుగానుండుట నిస్సందేహము. రవివర్మగారిచే వ్రాయబడిన చిత్తరువులు బహు అరుదు. అట్టిదుర్లభ పదార్థము లెన్నటికైన ఒకప్పుడు అమ్మకమునకు వచ్చినచో అమ్మువాడు కోరినవెలను కొనువాడిచ్చినగాని అవి లభించవు. అట్టివి సాధారణపు వ్యాపారమునకు రావు.

(2) కొన్నివస్తువులను తయారుచేయుటకు కొందరువ్యాపారులుమాత్రమే అధికారమును పొందుటచే ఆ వస్తువులమదింపు జాస్తీ కానవచ్చును. స్వతంత్రవ్యాపారమునంజేసికూడ వస్తువులుదొరకుట అరుదుకావచ్చును. ఒకవర్తకుడే బజారులో నెయ్యి అమ్ముటకు అధికారము పొందినప్పుడు వారుకోరినవెలను నెయ్యికొనువారలు వారు ఇయ్యవలసియుందురు. స్వాభావికముగా కొన్ని వస్తువులు కొన్నిస్థలములందుమాత్రము దొరకుచున్నవి. ఆ స్థలములకు స్వంతదార్లు స్వతంత్రవ్యాపారులను బోలియుందురు. బంగారము లభించెడు గనిభూమియందు గనుపడినచో ఆపొలమునుగలవారికలాభము వానికే యేర్పడుచున్నది. కొన్నివస్తువులంగూర్చి ఇట్టి స్వతంత్రవర్తకమున కనుమతింప కొన్ని దేశములలో ఆదేశముల నేలెడు దొరతనమువారే సర్వహక్కులను ఉంచుకొనుచున్నారు. మనదేశమందు నల్లమందువ్యాపారము, ఉప్పువ్యాపారము పన్నులనువేయుటకొరకై గవర్నమెంటువారే తమ వశమందుంచుకొన్నారు. ఇట్టి ఏకస్వతంత్ర వ్యాపార విషయములలో వర్తకులు తమకుతోచిన జాస్తీవెలలనే నిర్ణయింతురని చెప్పలేము. ఏమనగా వెలలుజాస్తీచేసినచో అమ్మకముతగ్గిపోయి లాభము నానాటికి క్షీణించును. వెలలు తగ్గినకొలది మొత్తముమీద అమ్మబడి జాస్తియయి లాభము అధికరించును. వెలలెంతవరకు తగ్గించినచో ఎంతమట్టుకు లాభము హెచ్చునో అట్టి వ్యాపారస్థులు తమస్వానుభవమున తెలిసికొనగలవారు కావున నుత్తమలాభమున కిబ్బందిరాకుండ వెలలనువీలైనంత తగ్గుదలలోనే ఉంచెదరు.

(3) ఏవస్తువునైన ఉత్పాదించుటకు కొద్దిగనో హెచ్చుగనో కర్చగును. ఉత్పత్తికివలయు మూలధనము లేక పెట్టుబడిసామానులు, పనులు నడిపించుటకువలయు కార్మికుల కివ్వవలసినకూలీ మొదలగు విషయముల ననుసరించియే ఉత్పాదింపబడు వస్తువుయొక్క వెల ఏర్పడును. ఏవ్యాపారికూడ సరకు తయారుచేయుటకయ్యేకర్చునకు మించినవెలకు ఆ సరకును తుదకు అమ్ముట జరుగదు. ఉత్పాదకులకు అయ్యేకర్చులే వెలలగునని సిద్ధాంతము చేయుట మా అభిప్రాయముకాదు. జాస్తీవెల కావస్తువును అమ్మినచో ఇతర వ్యాపారులుకూడ లాభమున కాశించి ఆదేమార్గముత్రొక్కి పోటీవర్తక మారంభించి వెలను తగ్గించి తగ్గించి తుదకాసరకు తయారుచేయుటకయ్యేకర్చు మొత్తమునకు సమీపముగా వెల యున్నటుల చేసెదరు. పెట్టుబడి కర్చుకూడ కిట్టనియెడల ఆవస్తువును తయారుచేయుటయే ఉత్పాదకులు వదలెదరు. అట్టి వస్తువులు అరుదుగానుండునుగదా! ఏవస్తువునకైన వెల వ్యాపారుల ఇష్టానుసారము నిర్ణయింపబడు చున్నదని తలచుటతప్పు. వస్తువు లరుదగుచున్న కొలది వెల హెచ్చుచుండును. కాబట్టియే కరువుకాలములో ధాన్యము వెల హెచ్చగుచున్నది.

6. పోటీకి విరోధమగుఅంశములు:

1. పైనజెప్పినవిధమున వ్యాపారస్థులు,వర్తకులు ఒకరితోనొకరు పోటీచేయుటవలననే సరియైనవెల ఏర్పడునని తోచుచున్నది. ఎవడైనను ధనలాభమున కాశించి తనచేతనైనంతమట్టుకు లాభకరముగానుండే వ్యాపారమును లాభకరముగానుండే మార్కెట్టునుగాని సంతనుగాని వెదుకుచూ పనిచేసినయెడల మీదిపేరాలో వివరించిన విధముననే తటస్థించును. అయినను అనేకకారణములంజేసి ఈపోటీ సూత్రముయొక్క బలము తగ్గుచున్నది. వాటిలో కొన్నిటి నీ దిగున వివరించెదము:

వర్తకవ్యాపార మార్గములందును భాగ్యవృద్ధియందును బహుఉత్సాహముకల ఆంగ్లేయులును వారినిబోలెడు ఇతరదేశీయులును ఆచారముయొక్కయు లేక మామూలుయొక్కయు కట్టుబాట్లకు లొంగేవారుకారు. లాభకరములగు మార్గములనే సులభముగా నన్వేషించి పనిచేసెదరు. మనహిందూదేశీయులో మామూళ్ళనే

కట్టుబాట్లకులోంగి వ్యవహరించు గుణముగలవారు. కావుననే నూతన పారిశ్రామిక మార్గములను వాణిజ్య పద్ధతులను సులువుగా నవలంబింపరు. కావుననే పాశ్చాత్య దేశీయులవలె స్పర్థతో పనిచేసెడు సామర్థ్యము మనదేశపువారి కంతగా లేదనియే చెప్పవచ్చును. సరకులను తయారుచేయు మార్గములున్ను వాటి వెలలున్ను సులభముగా మారుదల నొందకయున్నవి. అయినను తుట్టతుదకు స్పర్థాసూత్రము ననుసరించియే వెలల హెచ్చుతగ్గులేర్పడుచుండును.

(2) సరకులు సరియైనవెలలకు లభింపవలెనన కార్మికులు శ్రమపడి స్పర్థతో పనిచేయవలెను. ఇట్లు పోటీవేయుటకై లాభమునకాశించి ఒకస్థలమునుండి ఇంకొకస్థలమునకు వెళ్లుటకు కర్మకరులు సంసిద్ధులై యుండవలెను. ఆంగ్లేయు లిట్టి స్పర్థావివేకము కలవారనుట కనేక నిదర్శనములున్నవి, తమ స్వదేశమునుండి ఎంతో దూరముగా నుండు దేశములకు సైతము వలసలుపోయి అచ్చటి వారిధనమునే కర్చుచేసి పరిశ్రమలను వ్యాపారములను ఐరోపాదేశస్థులు నడిపించుచుండుటయే గొప్ప నిదర్శనము. మనదేశపువారుస్వదేశమును వదలి పైదేశముపోయి వ్యాపారముచేయుటమాట యటుండగా తాము నివసించెడుగ్రామమునుండి గ్రామాంతరమునకు వెళ్లినచో ఎక్కువ కూలిసంపాదించుటకు వీలుఉన్నను అట్లుచేయుటకే వెనుకంజవేసెదరు. ఇట్టి స్వస్థలాభిమానము, వ్యవహార జ్ఞానములేకుండుట ఇంకొక క్రొత్తదేశమునకుగాని స్థలమునకుగాని వెళ్లినచో నష్టమనియే దుర్భ్రమ పెద్ద అభ్యంతరములుగానున్నవి. అయితేయిప్పటి నాగరికతాధర్మమునంజేసి తంతి, తపాలు, రైలుబండ్లు ప్రబలి చిన్న చిన్న గ్రామములందు పూర్వపుపరిశ్రమలు వృత్తులుక్షీణించుటవలన అనేకులు ఏదైన ఉద్యోగము నపేక్షించిదూరస్థమగు ప్రదేశములకుపోయి లాభకరములగు మార్గములో ప్రవేశించుచున్నారు. కావుననే స్పర్థాబుద్ధికూడ నానాటికిఅధికరించుచున్నది. అయినను ఈదేశమందనేక భాగములలో అనేకభాషలు ప్రబలియుండుటవలన ఒక పరగణానుండి ఇంకొకపరగణాకు ప్రజలు ఉద్యోగము కొరకుగాని కూలులకైగాని తరుచుగా వెళ్లుచుండుట లేదు.

(3) కొన్నిసరకులపై దొరతనమువారు పన్నులు విధించుచున్నారని అందరకు తెలిసినవిషయమే. పన్నులు విధింపబడిన వస్తువులు పన్నులు విధింపబడని సరకుల కన్న ఎక్కువవెలకు విక్రయింపబడునుగదా! అంతేకాక ఒకేవిధముగుపన్ను అన్నివస్తువులమీదను గవర్నమెంటువారు విధించుచుండుటలేదు. కాబట్టి సరకుల మాదింపులున్ను వెలలున్ను ఆయావస్తువులపై విధింపబడు హెచ్చుతక్కువపన్నుల ననుసరించియుండును. మనగవర్నమెంటువారు ఉప్పుపన్ను మణుగు 1-కి ఒకరూపాయిచొప్పున విధించుటంజేసి ఉప్పును తయారుచేయుటకగు కర్చుకన్న ఉప్పుబజారులో అమ్మబడిఅయ్యే వెలమొత్తమునకున్న భేదమేర్పడి తుదకు వేర్వేరుగానబడిన మొత్తమే జాస్తిగానుండుట తటస్థించుచున్నది. కావున వస్తువును తయారుచేయుటకయ్యే కర్చునకున్ను ఆవస్తువు అమ్మబడి అయ్యే మొత్తమునకున్ను విశేషభేద ముండకూడదనే న్యాయమునకు విరోధమేర్పడుచున్నది.

(4) ఇప్పటి నాగరికయుగమందు ఒకదేశమునకున్ను దానికిచాలదూరముగ నుండు అన్యదేశములతోడను వర్తకవ్యాపారములు జరుగుచున్నవి. ఆంగ్లేయులు మనదేశస్థులకనేకసరకులను పంపుచున్నారు. మనముకూడ వారికి అనేకసరకులను పంపుచున్నాము. కాబట్టి ఒకానొకప్పుడు హిందువులు ఆంగ్లేయుల యొక్కయు, ఆంగ్లేయులు హిందువుల యొక్కయు ఆవశ్యకములను గమనించియే వస్తునిర్మాణముచేయుట తటస్థించవచ్చును. ఇంతేకాదు; యంత్రసహాయము లేర్పడినపిదప సుమారుగా యింతవెలలేక ఇంత బరువుగల సామానులనే తయారుచేయవలెనని భీష్మించుట ఒకప్పుడు నష్టమునకు హేతువగును. కొన్నిసమయములందు యంత్రోపకరణసాహాయ్యమున అత్యుత్పత్తి చేయుటవలన నష్టమువచ్చినను రావచ్చును; ఏమన ఉత్పాదితంబగు సామగ్రి అంతయు చెల్లుబడి కాకపోవచ్చును; డిమాండు తగ్గగానే వెలలు దిగబడును. ఉత్పాదకుని కయ్యే కర్చులుకూడ కిట్టకపోవచ్చును.

(5) నూనెనుగూర్చి గానుగాడుటవలన తెలకపిండియున్ను, ధాన్యముదంపుటవలన ఊకయున్ను తవుడున్ను, భూములను సాగుబడిచేయుటవలన గడ్డియున్ను, ప్రత్తి

౧౨. యదునాథ సర్కారుగారు

[illegible] చారిత్రకపరిశోధకులు, కలకత్తావిశ్వవిద్యాలయ నూతనోపాధ్యక్షులు.

౧3. యస్. ఆర్. దాసుగారు

ఇండియా ప్రభుత్వపు లా మెంబరు.

౧౧. ఫ్రాన్సులో జరిగిన అంతర్జాతీయ మహిళాసభకు హిందూదేశమునుండి ప్రతినిధులుగపోయిన స్త్రీలు

ఎడమనుండి కుడివైపుకు : 1. మానెలుసతి, 2. డాక్టరు ముత్తులక్ష్మమ్మ, 3. స్వామినాధను సతి, 4. ఆచంట రుక్మిణి అమ్మ, 5. సేన్‌సతి, 6. బారిసతిగార్లు

తయారుచేయుటవలన ప్రత్తిగింజలున్న అముఖ్యపదార్థములుగ లభించుచున్నవి. ముఖ్యపదార్థములగు నూలు, బియ్యము, ధాన్యము, దూది వీటికి గిరాకి యేర్పడినచో ఆయాసరకులను జాస్తీగా తయారుచేయుచున్నారు. అవి తయారైనప్పుడు మీదచెప్పిన అముఖ్యపదార్థములు కూడ తయారుకావలసినదేకదా! తెలకపిండి మొదలగు అముఖ్యపదార్థముల సర్వరా జాస్తీ అగును; అప్పుడు ఎంతైన కొంతవెలకవి అమ్మబడి అయిన చాలునని తోచుటంజేసి వాటివెలలు తగ్గవచ్చును. ఇదేవిధమున ఇంగ్లాండులో నేల బొగ్గుపనులలో చాలా అముఖ్యపదార్థము లేర్పడుచున్నవి. ఆవస్తువులనుండి నానావిధములైన నూనెలు, రంగులు అధికశ్రమలేకుండ ముఖ్యపదార్థములతో పాటు ఉత్పన్నమగుచున్నవి. ఈకారణమువలననే ఉపయుక్తమగు అముఖ్యపదార్థములు చాల చౌకగా మనదేశమున కెగుమతి చేయబడుచున్నవి.

7. వస్తువుల వెలలెట్లు ఏర్పడుచున్నవి?

కాలవ్యత్యాసముచేసి వస్తువులవెలల హెచ్చుతక్కువలు ఏర్పడుచుండును. చేపలబజారులో సాధారణముగా చేపలవెలలు దినదినము మారుచునే యుండును. అమ్మువారును కొనువారును పోటీవేసుకొని లాభముండుటకు యత్నించుచుందురు; పైపేరాలలో వివరించిన విధమున బేరమతితీవ్రముగా జరిగినపిదపయే వెల నిర్ణీతమగును. చిన్నమార్కెట్టులో వస్తువుయొక్క గిరాకినిబట్టియు కొనువాని భాగ్యమునుబట్టియు వెల యేర్పడును. వస్తువునమ్ము వర్తకు డొక్కడునివున్నను పలువురు కొనదలచినవారు వచ్చినప్పుడు వారిలో ద్రవ్యవంతుడైనవాడే ఎక్కువవెల నివ్వగలడు; వాడే వెలను నిర్ణయించువాడగును. బీదవానికన్న భాగ్యవంతునికి రూపాయియొక్క అంత్యోపయుక్తి మిక్కిలి తక్కువగా నుండునుగదా! వస్తువుల సరఫరా తక్కువగా నున్నపుడు ముఖ్యముగా ప్రజల డిమాండునకు తగినవిధమున సరకు సరఫరా అగుటకు తగినంత వ్యవధిలేనప్పుడు, కొనువానికి ధనమునందు ఉండు అంత్యోపయుక్తియే వెలను నిర్ణయించును. యానసౌకర్యములు ప్రబలినకొలది అంగడి లేక మార్కెట్టుయొక్క పరిమితి విస్తరించుచున్నది. తామపేక్షించు వస్తువులు కొంతకాలవిలంబమైనపిదప తయారైనను మనదేశమందలి వినియోజకులు వేచియుండగలిగినచో అన్యదేశవాసులగు ఉత్పాదకులు తమవద్ద సిద్ధముగానున్న సరకుతో సంతృప్తినొందక నూతనోత్పాదకవిధానముల నవలంబించి సరకుల సరఫరా జాస్తీచేయుటకవకాశముండును. వస్తువుల ఉత్పత్తి అధికవృద్ధిన్యాయము ననుసరించినచో మొత్తముమీద తక్కువపెట్టుబడికే వస్తువులు ఉత్పన్నమగును. కావున అవి మునుపటికన్న చౌకధరలకు విక్రయింపబడుటకవకాశముకల్గును; పోటీయున్నను వస్తువినిమయమునకు వాస్తవముగా ఎంతసొమ్ము వెచ్చింపబడునో ఇంచుమించుగా ఆ మొత్తము ననుసరించియే వస్తువుయొక్క వెల యేర్పడుట తటస్థించును. కాని ఆర్థికాభివృద్ధి సూచకంబగు పరిస్థితులు ప్రబలియున్నపుడు ఉత్పాదకున కగుకర్చుమొత్తము ఆవస్తువు విక్రయింపబడువెలకన్న కొంచెమైన తగ్గియుండును. ఏదిఎటులైనను కాలవ్యవధి అధికముగా నున్నపుడు వస్తువుల బజారువెలలు ఉత్పాదకుని కర్చులమొత్తపు దిక్కునకే జారుచుండుననుట నిశ్చయము. వస్తువుయొక్క బజారుధర, దానిని తయారుచేయుటకు ఉత్పాదకుని కగుకర్చు, ఈ రెండుమొత్తములు సమానముగా నుండకపోవుటకు కారణమేమన లాభముండకపోవుటయే. ఒకానొకప్పుడు పదార్థోత్పత్తికగుకర్చు బజారుధరకన్న అధికరించియుండుటకు కారణములుకలవు. వినియోజకుల అభిరుచులు మారిపోయి ఒకానొకవస్తువునకు పూర్వమందుండెడు 'డిమాండు' సన్నగిల్లినందున పూర్వపుధరల కావస్తువును కొనుటకు వినియోజకు లిష్టపడకపోవచ్చును; వినియోజకుల నడవడికలు, అభ్యాసములు, అభిరుచులు ఒకేతీరున ఉండుననియు, పూర్వపుమాదిరి వస్తువులనే కొందురనియు ఉద్దేశించి విస్తారోత్పత్తిచేయు ఉత్పాదకులకు నష్టమునకైన లోబడి తక్కువధరల కావస్తువులను విక్రయించుటకన్న వేరేగతిలేకపోవచ్చును. ఇంతేకాదు. కారుచౌకధరలకు మొదట వస్తువిక్రయము జరిగినగాని వినియోజకుల 'డిమాండు' నాకర్షించుట (అనగా వారికి వస్తువులయందు అభిలాష పొడమునట్లుచేయుట) పొసగదని ఇతర ఉత్పాదకుల నొకానొక మార్కెట్టునుండి పారద్రోలి తామే ఆ మార్కెట్టును అందలి వినియోజకులను లోబరచుకొనుట తటస్థించవని కొందరు

ఉత్పాదకులు మొదట నష్టమునకైన ఒప్పుకొని అతి తక్కువధరలకు సరకును విక్రయింపవచ్చును. ఒకానొక వస్తు విక్రయమందు మీదచెప్పినవిధమున ఉత్పాదకులు తక్కువధరల కొడంబడినను ఇంకొక వస్తు విక్రయమున ఆ నష్టమును భర్తీచేయగలలాభము తీయవచ్చును; లేదా, పోటీచేయగల్గిన ఇతర ఉత్పాదకులు ఆమార్కెట్టును వదలి వేయుటయేకాక ఆ వస్తువులను తయారుచేయు టయే మానివేసుకొనినపిదప, మొదట చౌకధరలకు విక్రయించి నష్టపడియున్న ఉత్పాదకులు సహజముది ముగా వెలలను హెచ్చించి విశేషముగ లాభమును పొందవచ్చు ను. ఇంతేకాదు; కొన్ని దేశములనే లెక్కదొరతనములు విదే శపరిశ్రమల నభివృద్ధి చేయుటకై దేశీయావస్తువుల లక్ష్య దేశముల కనుమతి చేయు కొన్నిసరకుల విషయమున "డాంపింగ్" అనబడు బహుమానముల నిచ్చును; అప్పుడు ఆయుత్పాదకులు తమకు వాస్తవముగా వస్తువునకైన మూల కగు కర్చుకన్న వెలలను తగ్గించినను వారికి నిజముగా నష్టముండదు; డాంపింగ్ వలన లభించెడి ద్రవ్యము ఆ నష్టమును భర్తీచేయును.

8. మన హిందూదేశపు బట్టల మార్కెట్టు విషయములు

వీటి నింతకు జాగ్రతగా గమనించినచో మన పేర్కొనబడిన ఆర్థికతత్త్వము చాలవరకు విస్పష్టమగు ను. పూర్వము మనదేశపు కృషికుడు తనకు బట్టలు కావలసినప్పుడు తనగ్రామమందున్న సాలెవానికి ప్రతి పంటకాలమందు కొంచెము ధాన్యాదులనిచ్చి వలయు బట్టలను కొనుచుండెను; సాలెవాడు తనచేతులతో నేయ గల్గినట్టియు వానివద్ద హాజరుగా నుండెడు బట్టలకన్న వేరుబట్టలు మనకృషికుడు కట్ట నెరుగడు. వాటి వెలలు హాజరుగానున్న మోటుబట్టల సరఫరానుబట్టియు కృషి కున కుండు ఆవశ్యకతనుబట్టియు నిర్ణయింపబడుచూ వచ్చినవి. ఇప్పుడో వ్యవహారచక్రమంతయు మారినది. మనకృషికుడు సాలెవర్గములసహాయ్యమున స్వదేశము లో నేయబడిన మోటుబట్టలనుగాని సన్నని పాట్నాలు బట్టలనుగాని కొంచెము ఎక్కువవెలలను చెల్లించి కొన వచ్చును; లేదా ఇంగ్లాండు లేక జపాను దేశములలో యంత్ర సాహాయ్యమున ఫ్యాక్టరీలలో విస్తారోత్పత్తి సూత్రానుసారము తయారుకాబడు సన్నని నాజూకు బట్టలను తక్కువవెలలకు కొనవచ్చును. అధికవృద్ధి వ్యాపారానుసారము 'మాంచెస్టరు' లేక 'జపాను' మిల్లు లలో ఉత్పాదితంబగు విదేశవస్త్రములు స్వదేశవస్త్ర ములకన్న సన్నని నూలుతో నేయబడి నాజూకుగా నుండుటయేకాక చాలచౌకధరలకు కూడా లభించు చున్నవి. గడచిన ముప్పదిసంవత్సరముల నుండియు మన దేశపుమిల్లులలో యంత్రసహాయమున నేయబడు బట్టలుకూడా సాలెవారి చేతబట్టలతో పోటీ వేయు చున్నవి. యంత్రికశాలల ద్వారా చేరిన విదేశవస్తువుల ప్రాబల్యమునంజేసియే మనదేశపు సాలెవారి హస్తకళలు విదేశపు పోటీయొక్క ధాటికోర్వజాలక గత 19-వ శతాబ్దమందే క్షీణించినవి. అయితే 1914-వ సం॥న ప్రారంభమైన పరోపామహాసంగ్రామము సంజేసి మదాని ఆర్థికఫలితములందు స్వదేశీయ విదేశవస్త్ర ప్రాబల్యమున కకస్మాత్తుగా అడ్డంకులేర్పడినవి. మహాసంగ్రామ కాలమందు అమెరికాదేశపు ప్రత్తివెల అధికరించుటవలనను, కార్మికుల వేతనములు విశేషముగా నివ్వవలసినకారణ మునను, ఉత్పాదకులకును ఇతరఖర్చులు ఎక్కువగుటల నను, ఓడలమీద సరకునెక్కించి ఎగుమతిదిగుమతులొనర్చుటకు కివ్వబడు కేవు కూలీలు లధికరించుటంజేసియు, ఇన్సూరెన్సుచార్జీలు జాస్తీఅగుటచేతను(అనగా నావ కింపోయన యుద్ధ, సబ్ మెరీనులవంటివానికి అపాయ మువచ్చినప్పుడు వెల నాటివెల అంతయుకొంపెనీవారు అచ్చు కొనునట్లు ఒడంబడికచేసుకొనుటకు కర్చు జాస్తీఅగుట చేతను—సంగ్రామకాలమందు సముద్రయానము ఎగు మతి దిగుమతులు తరుచుగా అపాయములపాలగుటవలన ఇన్సూరెన్సుకంపెనీలు అభయపుచీట్లనిచ్చుటకు జాస్తీ రుసుములు పుచ్చుకొనుచుండిరి) మనదేశమునకు దిగుమతి చేయబడు విదేశవస్త్రములవెలలు మిగుల హెచ్చింపబడి నవి. అదేకాలమందు యుద్ధపువ్యవహారములకై అకస్మా త్తుగా నమితముగు బంగారము వెండి కావలసినందున ప్రశస్తలోహముల పూర్వపువెలలు తారుమారై చాల దూరము హెచ్చింపబడినవి; అధికఫలాపేక్షచేత వర్త కులు సాహసవ్యాపారము చేయదొడంగిరి. మనదేశములో సీమబట్టల వెలలు పెరిగినవి; విదేశవస్త్రములను దిగుమతి చేయుటనే ముఖ్యవ్యాపారముగ స్వీకరించిన కొందరు

మార్వాడీ వర్తకులు అమితమగు లాభములను పొందుచుండిరి. హిందూదేశములో చాలభాగములందు బట్టలకు కరువు కలిగెను. మాంచెస్టరు మొదలగు విదేశస్థలములందు యంత్రశాలలు క్రిందుపడినందున సీమబట్టల వెలలు మిక్కిలి [illegible] అయినవి. 1703 వ సంవత్సరాన ఒకానొకప్పుడు 8 రూపాయలకు దొరకుచుండినవి మహాసంగ్రామ కాలమందు రూ 24 వరకు హెచ్చింపబడెను. 1702 వ సంవత్సరాన, ఇతర నాటుసీమబట్టలుకూడ సామాన్యపు కుటుంబస్థులుగల వారు కొనలేనంత ప్రియములయినవి. బట్టల డిమాండు ననుసరించి మన దేశపు సాలెమగ్గములు పనిచేయలేకపోయినవి. సంజీవివలె మనదేశమును పునరుద్ధరించిన సహాయనిరాకరణోద్యమమును స్వీకరించిన కాంగ్రెసు మహాసభవారు విదేశవస్త్రములను బహిష్కరించి ఖద్దరుబట్టలను [illegible] ఎంతో యుక్తియుక్తముగా ప్రజలను బోధించినను దేశాభిమాన వర్గమువారిలో కొందరు మాత్రమే ఖద్దరు ధారణము నవలంబించిరిగాని ముఖ్యముమీద దేశమునకు కాంగ్రెసు సందేశము రుచించినట్లు [illegible] ప్రజల [illegible] లేపడినట్లు.

ఖద్దరు బట్టలను ధరించువారి సంఖ్య అతిస్వల్పముగా నుండెను. సన్నని వస్త్రములను నాజూకుగా కట్టుకొనుట కలవాటుపడినవారగుటచేత లట్టి దేశపు బట్టలకు కరువుకన్నను ఎక్కువవెలల నిచ్చి వాటినే కొనుచుండిరి. దేశాభిమానపుమాట లోకసంగమందుండి [illegible] అర్థికవిషయమున [illegible] ఏమన: మామూలు వెలలకన్న సీమబట్టలవెల లధికరించియుండినను ఖద్దరుబట్టల వెలలకన్న తక్కువగా నుండుటవలన చాలమంది జనులు ఖద్దరు నామోదింపలేదు; ఖద్దరుబట్టలు గట్టిగా నుండుటయేకాక కట్టువిడుపుల కోర్చునంతవిగా నున్నను పాశ్చాత్యవ్యామోహము ప్రజలను విడనాడనందున చాలమంది ఖద్దరుకట్టుటలేదు. అంతేకాదు దేశపుప్రజలకంతకు చాలునంత ఖద్దరుబట్టలను నేయగల్గిన సాధన సామగ్రి ఆయత్తపరచుట కష్టముగానుండెను! ఇంకొకరహస్యమేమన రాజకీయ కారణములంజేసి అనేకులు ఖద్దరుబట్టలను కట్టుటకు భయపడి సీమబట్టలను అమ్మువారికే ఎక్కువవెలలు సమర్పించుచు నచ్చిరి. బొంబాయి మిల్లులలో తయారుకాబడు బట్టలుకూడ డిమాండునకు తగినన్ని మార్కెట్లకు వచ్చుటలేదు; కారణమేమన బొంబాయిమిల్లు ప్రొప్రైటర్లు విస్తారోత్పత్తిమాత్ర మవలంబించి దేశమంతటి బట్టలడిమాండును సంతృప్తి పరచగల్గినంత బట్టలసరఫరా చేయుట కెంత ప్రయాసపడినను కావలసిన యంత్రోపకరణములు మహాసంగ్రామాంబుధిలో మునిగియున్న పాశ్చాత్యదేశములనుండి తెప్పించుకొనలేకపోయిరి. అదేకాలమందు నూలుఅమ్ముపర్తకులు ఖరీదులను పెంచుటయేకాక తమవద్దనున్న సరకులను అమ్ముకొల్లక అధికలాభముల నపేక్షించినవారై నూలుబస్తాలను కొట్లలో దాచిపెట్టుకొనిరి. పైన చెప్పబడిన కారణములంతేగాక బట్టలమార్కెట్టు పరిమితి తగ్గిపోవుటయేకాక, బట్టలకుండు గిరాకినిబట్టియు, కొనువారి అభిరుచులు, శక్తి వీటినిబట్టియు బట్టలవెలలు నిర్ణయింపబడజొచ్చినవి. అదేకాలమందు హిందూదేశపు అపక్వపదార్థములను విశేషముగా పాశ్చాత్యుల కమ్ముటవలన లభించెడు ద్రవ్యముతో బట్టలు మొదలగువాటిని కొనుచుండెడు కృషీకులపాలిటికి పెనుఘాతముంబోలిన ఐరోపా మహాసంగ్రామమునందే పాశ్చాత్యులీదేశపు అపక్వపదార్థములను పూర్వమువలె ఎక్కువగా కొనలేకపోయిరి. కొంత కాలమునకు పిదప ఈ దేశపు అపక్వపదార్థములను పాశ్చాత్యులు కొనుట కారంభించినను బట్టలవెలల ననుసరించిన ఎక్కువధరలు అపక్వపదార్థములకు రాలేదనియే చెప్పవచ్చును. వ్యవహారచక్రమిక మీదట ఎట్లు పరిక్రమించునో నిర్ణయించుట విషయాంతరము.

మీదచెప్పబడిన సంగతులు సాధారణసంభవములు. వస్తువుల వెలలను నిర్ణయించుటకు సరఫరా డిమాండుల సామాన్యసూత్రమేకాక కాలభేదములను కాలప్రభావములను జనుల అభిరుచులనుకూడ గమనించవలసియుండునని చదువరులు తెలుసుకొనవలెను.

9. మనదేశపు ఆహారపదార్థముల ధరలు

18-వ శతాబ్దారంభమందు మనదేశములో ధాన్యాదులతి చౌకగానుండెనట. 1813-1816 సంవత్సరములలో ఇంగ్లాండునందు ధాన్యాదులతిప్రియముగానున్నపుడు ఈ దేశమందెంతయో చౌకగానున్నట్లు తెలియవచ్చుచున్నది. ఆకాలమందు యానసౌకర్యములంతగా

లేనందున గోధుమలు మొదలగు ధాన్యాదులు యిరోపా దేశముల కెగుమతి అగుచుండలేదు. 1850-వ సంవత్సరమునకు పూర్వము ధరలకు నిలుకడలేక హెచ్చుచూతగ్గ మావచ్చినవని విమర్శకుల అభిప్రాయము. 1850-వ సంవత్సరమునకుపిమ్మట చాంచల్యమును విడనాడి వెలలొక విధమైన స్థిరగుణమును పొందినవి. 1860 సంవత్సరాంత ము మొదలుకొని క్షామకాలము లేకయు, క్షామములం జేసియు, పరదేశయాత్రికులవలనను ఆహారాదులవెలలు హెచ్చుగానే యున్నవి. గత పదిసంవత్సరములలో (1915–1925) వెలలు జాస్తీగానున్న సంగతి అందరకు తెలిసినవిషయమే. ధరలు జాస్తీఅగుటకొక కారణము ధాన్యాదుల మార్కెటు పరిమితివృద్ధినొందుట. పూర్వమునతె కాక మన హిందూదేశపు ధాన్యాదుల నిప్పుడు పశ్చిమఖండవాసులుకూడా కొనుచున్నారు. ఇప్పుడు మనదేశపుపల్లెటూళ్లలో పంటలుసమృద్ధిగా పండినప్పుడు పంటలకాలపుధరలు సాధారణపు వెలలకన్న చాలతక్కువగా నుండుట తటస్థించుచున్నది; ఒక ముఖ్యకారణమేమన ఉత్పత్తిస్థానములందుండి ధాన్యాదులంపుటను సరిగాసరఫరాచేయబడుటకు వలయు యానసౌకర్యములు మనదేశములో సరిగాలేవు. లోకమందలి జనసంఖ్యావృద్ధిఅయినందునఅనేక దేశములవారు హిందూదేశపు ధాన్యాదుల వాంఛించుచున్నారు. ఆంగ్లేయులు మొదలగు విదేశీయులు ఫ్యాక్టరీలలో నుపయోగించు అపక్వపదార్థములను ఎక్కువగా పండించి వారికి ఎగుమతిచేసినచో లాభములు పొందవచ్చునని ఎంచి మనవారనేకులు కొన్ని కొన్ని ప్రాంతములలో ధాన్యాదులకు బదులు ప్రత్తి మొదలగు వాటిని పండించుచున్నారు. ఉత్పత్తికాండములో వివరించినట్లు ఈదేశములో జనసంఖ్యాభివృద్ధికి తగినంత ఆహారపదార్థాభివృద్ధిలేదు. సాగుబడిభూముల వైశాల్యము తగినంత అభివృద్ధి నొందుచుండలేదు. అందువలననే ఆహారపదార్థముల వెలలు అధికరించి యున్నవి. మన వ్యవసాయపరిశ్రమను సంస్కరించు మార్గముల నన్వేషించుటకొరకు నూతనముగా (1926) ఒక "రాయల్కమీషన్" ఏర్పడినది. వారి పంచాయితీ తీర్మానములు ఆర్థికస్థితిగతుల నెట్లు సంస్కరించునో, ఆహారపదార్థములవెలల పోతరమున కేమైన విమోచనము రానున్నదో లేదో చదువరులు జాగ్రతగా గమనించెదరుగాక.

(సశేషము)

పొలములో పచ్చగా వలపె తలలెత్తె

అధికార్ల సూర్యనారాయణరావు గారు, బి. ఏ., బి.యల్.

పొలములో పచ్చగా వలపె తలలెత్తె
జలధిలో నీలమై వలపె పొరలాడె
తెలుపుగా చంద్రులో వలపె వెల్గొందె
భానులో నరుణమై వలపె దీపించె
లలితమై పూవులో వలపె వాసించె
పవనులో పాటమై వలపెచలియించె
బహుళమై నింగిపై వలపె వ్యాపించె
వసుధలో దైవమై వలపె నమ్మించె
జానకీ! సీతేతమేనెల్ల నిండి
ప్రాణమై హాయిగా వలపె ప్రవహించె.

మృత్యుస్వరూపము-అమృతత్వప్రాప్తి యోగసిద్ధి

ముక్తినూతులపాటి గోపాలకృష్ణయ్య గారు

అఖండభూమండలాధిపతులగు చక్రవర్తులును, వివిధైశ్వర్యభోగసంపన్నులగు రాజన్యులును, నిర్వక్రపరాక్రమశోభితులగు శూరాగ్రేసరులును, బుద్ధిజితబృహస్పతులగు మంత్రిపుంగవులును, మహారాజసంస్థానాస్థానపండితమండలిని జయించిన పండితేంద్రులును, గ్రంథకర్తలును, శాస్త్రజ్ఞులును, సకలజనుల నానందాబ్ధి నోలలాడింపఁగలిగిన వాక్చమత్కృతి గల మహోపన్యాసకులును, శిల్పకళాధురీణులును, దేహబలాఢ్యులును, ధనబలంబునఁ గుబేరునైన తిరస్కరింపఁ గల కోటీశ్వరులును, యోగశక్తిసంపన్నులగువారు ఎంతో కాలము జీవించిన, నెప్పుడో నొకకాలంబున, మృత్యువక్త్రంబుఁ బ్రవేశింపవలసినవారలై యున్నవారు. ఇహలోకంబున నెంతసమర్థులయ్యు, మృత్యువును జయింపఁగలిగిన సామర్థ్యము లేమింజేసి మృత్యువువచ్చునన్న మాత్రమున భీతులై చేయునదిలేక మృత్యువునకు వశవర్తులగుచున్నవారలు. మృత్యుస్వరూపమును దెలిసికొని, జయించిన ధీరుఁడే జ్ఞానియు, శాస్త్రజ్ఞుఁడును, మానవజన్మసాఫల్యముఁ జెందినవాఁడును నగు. మృత్యువును జయింపలేక, యెన్నిశాస్త్రములు జదివినను, నెంతి భోగైశ్వర్యమనుభవించినను, ఎంతకీర్తిఁ జెందినను నుపయోగ మేమని యాధ్యాత్మికశాస్త్రజ్ఞులు నుడువుచున్నారు. ప్రాచీనులగు చక్రవర్తులు, రాజులు, ధనసంపన్నులు లోనగువారలు మృత్యుస్వరూపమును దెలిసికొని కడతేరవలెనని తమకుఁ గలిగినవాని నన్నింటిని విడిచి యరణ్యములలోని యాశ్రమములకుఁజని, యచ్చట జ్ఞానసంపన్నులగు మహర్షుల నాశ్రయించి వారి యనుగ్రహమ్మున యోగాభ్యాసముఁ గావించి లబ్ధసమ్యజ్జ్ఞాన నిష్ఠులై యవిద్యాస్వరూపమగు మృత్యువును జయించి జీవన్ముక్తులగుచుండిరి. జీవన్ముక్తిదశ నొసంగు బ్రహ్మవిద్యాప్రాప్తికై యెంతటి యైశ్వర్యమును, సుఖమును, భోగమును త్యజించువారగుచుండినట్లు కన్పట్టుచున్నది.

"శ్లో. మృత్యుర్జన్మవతాం వీర!
దేహేన సహ జాయతే,
అద్యవాఽబ్దశతాంతేవా
మృత్యుర్వై ప్రాణినాం ధ్రువః."
శ్రీభాగ. ౧౦, స్కం. ౧ అ.

జన్మించినవారలకు, మృత్యువు దేహముతోడనే కలుగుచున్నది. ఇప్పుడుగాని, నూఱుసంవత్సరములకుఁ బిమ్మటఁగాని, శరీరధారులకు మృత్యువు తప్పక ప్రాప్తించుననని, శ్రీశుకులు వారి శ్రీభాగవతమునఁ జెప్పిరి.

ఈయర్థమునే శ్రీకృష్ణ భగవానులు భగవద్గీతా శాస్త్రమున వాక్రుచ్చిరి.

"శ్లో. జాతస్య హి ధ్రువో మృత్యు
ర్ధ్రువం జన్మ మృతస్యచ,
తస్మాదపరిహార్యేఽర్థే
నత్వం శోచితు మర్హసి."

జన్మించినవానికి మృత్యువును, మృతిఁజెందినవానికి జన్మమును తప్పక కలుగును. ఆకారణమువలన, నియతమైన విషయమందు దుఃఖింపఁ దగదనియు, అయ్యది స్వభావధర్మమనియు నుపదేశించిరి.

కాఁబట్టి జననమరణములు ప్రాణులకుఁ దప్పక కలుగుచుండునుగనుక, ఈ జననమరణప్రవాహమునుండి తప్పించుకొనుటయే బుద్ధిమంతుని లక్షణము. మృత్యువు, అనగా, వినాశము, క్షయము, అంతము. ఉత్పత్తియైన పదార్థమునకు వినాశముకలుగుట స్వభావధర్మము. వినాశముఁ జెందినపదార్థము, బీజరూపముగనుండి యుత్పత్తి యగుచుండును. షడ్భావవికారములు కలుగుచుండు మృత్యువు వ్యాధిమూలముగను, క్రూరజంతుమూలముగను, ఇంక ననేకవిధములుగ, కర్మానుగుణ్యముగ కాలము

సమీపించినపుడు ప్రాప్తించుననియు, ఎల్లప్పుడు ఛాయారూపముగ శరీరి నాశ్రయించి యుండుననియు బుధులు చెప్పుదురు. ఛాయాపురుషలక్షణముల ననుసరించియు, స్వప్న నిదర్శనములఁబట్టియు, ప్రాప్తించు స్థితిగతులఁబట్టియు, నింతకాలమునకు మృత్యువుగలుగునని, యనుభవజ్ఞులగు శాకునికులు నుడువుదురు. దీనింబట్టిమృత్యువు తనపరివారములగు, దుష్టరోగములద్వారా ప్రాప్తించునని తెలియుచున్నది. కొందఱు ఆధ్యాత్మికశాస్త్రజ్ఞులు, మృత్యువులేదనియు, నదియొక వ్యాఘ్రమువలెఁ జైకొనదనియు, అజ్ఞానము (మోహము) వలనఁ గలుగుననియుఁ జెప్పుదురు. మృత్యువు కలదా, లేదా, యనువిషయము ఈక్రింద విషయములనఁ జూపుచున్నాను:

"శ్లో. ప్రమాదో బ్రహ్మనిష్ఠాసుం
న కర్తవ్యః కదాచన,
ప్రమాదో మృత్యురిత్యాహు
ర్విద్యాయాం బ్రహ్మవేదినః ."
"అధ్యాత్మోపనిషత్"

బ్రహ్మనిష్ఠయందు అజాగ్రతగలిగియుండఁగూడదు. అట్టి అజాగ్రత మృత్యువువలె, వినాశకరమని బ్రహ్మవేత్తలు నుడివిరి. మహాభారతసనత్సుజాతపర్వమునందు, సనత్సుజాతుఁడు ధృతరాష్ట్రునకుపదేశించునపుడు, 'మృత్యువు కలదని కొందఱును, మృత్యువే లేదని మఱికొందఱును జెప్పుదురు. అజ్ఞానులును, విషయాసక్తులును, మృత్యువుకలదనియు, అట్టి మృత్యువును కర్మాచరణముచేఁ దప్పించుకొనవచ్చు ననియు, జ్ఞాననిష్ఠులు మృత్యువే లేదనియు, అజ్ఞానముచే నున్నట్లు కన్పించుననియు నుడివెద'రని చెప్పిరి. ఇట్టిసందర్భములోఁ దమయభిప్రాయమును ఈక్రిందిశ్లోకముచే విశదీకరించిరి:

"ఉభే సత్యే క్షత్రియాద్య ప్రవృత్తే
మోహో మృత్యు స్సమ్మతో ఽయం కవీనామ్;
ప్రమాదం వై మృత్యుమహం బ్రవీమి
తథాఽప్రమాద మమృతత్వం బ్రవీమి."
మహాభారత—సనత్సుజాతపర్వము.

ఓ ధృతరాష్ట్రమహారాజా? సృష్ట్యాదినుండి జగమునందున్న యీ రెండుపక్షములును సత్యములు. మోహమే (మిథ్యాజ్ఞానము) మృత్యువని బుద్ధిమంతుల యభిప్రాయము. బ్రహ్మనిష్ఠనుండి ప్రమాదముఁ జెందుట యనగా, అజాగ్రతగనుండుటయే మృత్యువనియు, బ్రహ్మనిష్ఠనుండి తొలఁగక జాగ్రతగనుండుటయే అమృతత్వమని (మోక్షము) నాయభిప్రాయమని సనత్సుజాతులు నుడివిరి. వికారముఁజెందు శరీరాదులకు, మృత్యువు కలుగుఁగాని, నిర్వికారియగు నాత్మకు మృత్యువుగాని, జననముగాని కలుగదని శ్రీకృష్ణభగవానులీక్రిందిశ్లోకములచే శ్రీభగవద్గీతా శాస్త్రమున వ్రాసియుండిరి.

"శ్లో. న జాయతే మ్రియతే వా కదాచిత్
నాయం భూత్వా భవితా వా న భూయః,
అజో నిత్య శ్శాశ్వతో ఽయం పురాణో
న హన్యతే హన్యమానే శరీరే."
భగవద్గీత ౨ అ., ౨౦ శ్లో కము.

ఈ యాత్మ పుట్టువాఁడును, మృతిఁ జెందువాఁడును గాఁడు; ఒకప్పుడుండియు, ఒకప్పుడు లేకుండఁబోవువాఁడునుగాఁడు. పుట్టుకలేనివాఁడును, నాశరహితుఁడును, ఎల్లపుడు నుండువాఁడును, పురాతనుఁడునునగు నీయాత్మ శరీరము చంపఁబడ్డప్పటికిని చంపఁబడఁడు.

"శ్లో. వేదాఽవినాశినం నిత్యం
య ఏన మజ మవ్యయమ్."

ఈ యాత్మను, నాశము, పుట్టుక, క్షయము లేనివానిగఁ దెలిసికొనుము.

"శ్లో. దేహినోఽస్మిన్ యథా దేహే
కౌమారం యౌవనం జరా,
తథా దేహాన్తరప్రాప్తి
ర్ధీర స్తత్ర న ముహ్యతి."
భగవద్గీతా ౨. అ. ౧౩. శ్లో

ఈదేహమునందు, ఆత్మకు, బాల్యము, యౌవనము, ముసలితనము ఎట్లుకలుగుచున్నవో, అట్లు దేహాంతరప్రాప్తి కలుగుచున్నను, బుద్ధిమంతుఁడు మోహమును జెందఁడు. ఒకయవస్థపోయి, మఱియొకయవస్థ కలుగునపుడు, ఆత్మ స్థిరుఁడను జ్ఞానముండుటచేత, ఆత్మ నశించెననుకొని శోకముఁజెందడో, అటులే ఒకదేహమునుండి, మఱియొకదేహమును జెందుచున్నపుడును, జ్ఞాని దుఃఖముఁజెందఁడని భావము. ఇట్టులు ద్వితీయాధ్యాయము ౧౧-వ శ్లోకముమొదలు 30-వ శ్లోకము పర్యంతము

ఆత్మకు మృతిలేదనియు, శరీరమునకు షడ్భావవికారములు మృతియుఁ గలవనియు ఆత్మానాత్మ విచారము చేసి, జ్ఞాని చింతింపఁడనియు నుపదేశించిరి.

నశించెడు దేహాదులయందు, తాననెడి దృఢాభిమానముచే, నజ్ఞానులు, దేహమునకు వినాశము (మృత్యువు) కలుగనపుడు, తనకుఁ గలుగుచున్నదని మోహముచే దుఃఖింతురు. జ్ఞానులన్నను, 'దేహాదులు నశించు స్వభావము గలవి; ఆత్మ అవ్యయుఁడు, అజుఁడు, పురాతనుఁ'డని స్వానుభవముచేఁ దెలిసికొని దుఃఖింపరు. జడములగు దేహాదులతోడి తాదాత్మ్యజ్ఞానమే మోహము. ఈ అవిద్య సర్వానర్థములకు మూలకారణము. ఇది నాదేహము; ఇది నాక్షేత్రము; ఇది నాగృహము అని వ్యవహరించునప్పుడెల్లను; తాను వేఱనియు, దేహము వేఱనియు, క్షేత్రము వేఱనియుఁ దెలియవచ్చును. [illegible]మోహనముచేతను అనేకజన్మాంతరములనుండి కలిగిన సంస్కారముచేతను, దేహము నశించుచుండఁగఁ దాను నశించుచున్నానని యజ్ఞుఁడు దుఃఖించును. ఈ దేహాత్మభావన తాదాత్మ్యజ్ఞానము క్లేశమునకుఁ గారణము. వివేకవంతులు, నిత్యానిత్యవస్తువివేకముచేతను, ఆత్మానాత్మపరిజ్ఞానముచేతను, ఆత్మస్వరూపముఁ దెలిసికొని, జడపదార్థములగు దేహాదులు వికారముఁ జెందుచున్నను (నశించుచున్నను) నిర్వికారులుగ నుందురు. అవిద్యచే మృత్యువును, విద్యచే నమృతత్వము గలుగునని యుపనిషత్తులయందుఁ జెప్పఁబడెను. అవిద్యాస్వరూపము నీ క్రింది సూత్రములచే, పాతంజలయోగశాస్త్రమునఁ జెప్పఁబడెను.

"సూ. అనిత్యాఽశుచిదుఃఖానాత్మసు,
నిత్యశుచిసుఖాత్మఖ్యాతి రవిద్యా."

౨ పాదము, ౫ సూత్రము.

అనిత్యములయిన వస్తువులయందు నిత్యత్వమును, అపరిశుద్ధములైన దేహాదులయందు శుచిత్వమును దుఃఖాదులైన ప్రపంచవిషయములందు సుఖత్వమును, ఆత్మకాని శరీరమునందు ఆత్మతత్త్వమును భావించుట అవిద్యయనబడు.

మఱియు అవిద్యయనఁగా లేనియంశమును ఉన్నట్లు కనఁబడునట్టి యొకవిధమైన బుద్ధి. ఇది అనాదిగా ఆత్మనుపట్టియుండు మత్తత. దీనిని బరాకుగానుండుమదగళ (ప్రమాదము) అనవచ్చును.

"సూ. దృగ్దర్శనశక్త్యో రేకాత్మతైవాఽస్మితా."

౨ పా. ౬ సూ.

చిన్మాత్రుఁడైన సాక్షిపురుషుఁడు, రజస్తమోగుణములులేని శుద్ధసాత్త్వికపరిణామరూపమైన అంతఃకరణము, ఈరెంటియొక్క ఐక్యము అస్మిత యనెడు క్లేశ మనఁబడును.

పురుషుఁడు అజడము, అంతఃకరణము జడము; పురుషుఁడు భోక్త; అంతఃకరణము భోగ్యము, ఇట్లు పరస్పరము భిన్నరూపములైనను, వీనిభేదము తెలియక యుగళి జ్ఞానముచేఁ గలుగు నేననెడు అభిమానము అస్మిత యనంబడును. జడమగు అంతఃకరణమునకును, అజడమగు పురుషునకును పరస్పరభేదము కలిగియుండఁగా, అభేదాధ్యాసమువలన, నేననెడి దృఢాభిమానము, అస్మితయనఁబడు. ఈ యస్మితాక్లేశమునకు అవిద్యయే కారణము. ఈ యనాద్యవిద్యారూపమగు మోహము (మిథ్యాజ్ఞానము) వలన మృత్యువు ప్రాప్తించుచున్నది. అవిద్యానాశమువలన మోక్షము కలుగుచుండును.

ఒక పురుషుఁడు, బాల్యదశమొదలు, వార్ధకదశవఱకు నేఁటిసంవత్సరముల కొకపర్యాయము (Photo) ప్రతిబింబపటములఁ దీయించి, గోడకుఁ దగిలించి చూచుచుండ, నెల్లదశలయందుఁ దానొకఁడే, దేహావస్థ మాఱుచున్నను, ఉన్నాననెడి జ్ఞానము కలిగినట్లు; అనేకజన్మములు కలుగుచున్నను (దేహములు) మాఱుచున్నను తాను యాత్రచేయునట్లు తలఁచునుగాని, తానుమృతిఁ జెందునట్లు (నశించునట్లు) తలంపఁడు.

"శ్లో. వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి;
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ."

౨. అ. ౨౨. శ్లోక.

నరుఁడు, శిథిలములయిన వస్త్రములను, యేప్రకారముగ విడిచి, క్రొత్తవస్త్రములను ధరించుచున్నాఁడో, అట్టులు ఆత్మ శిథిలములయిన శరీరములనువిడిచి, నూతనశరీరములను బొందుచున్నాఁడనియు, ఆత్మ మాఱుట లేదనియు శ్రీకృష్ణభగవానులు చెప్పియున్నారు.

మనము బాల్యమందొక చొక్కాయినిధరించిన పిమ్మట, పెఱుఁగగా నా చొక్కాయి బిగిలిపోవును,

పిమ్మట మఱియొక చొక్కాయిని ధరింతుము. వృద్ధిఁ బొందుచుండఁగ నా చొక్కాయియును చినిగిపోవును. మఱియొకటి ధరింతుము. అటుల జీవుఁడు కర్మానుష్ఠానముచే, జ్ఞాన మభివృద్ధిఁ జేసికొను కొలఁదిని, శరీరములు మాఱిపోయి శిథిలములగుచుండును. జ్ఞానశక్తి, యోగశక్తి అభివృద్ధియగుకొలదిని ఈదేహములు సరిపడక యోగశక్తి భరింపఁదగినట్టి దృఢకాయములు కలుగుచుండు. కొందఱికి యోగబలముచే జలాగ్ని వాయువులచే బాధఁ జెందని శరీరములు లభించును. కొందఱికి వైహాయసత్వ మధికము గల సూక్ష్మశరీరములును, కొందఱికి తేజస్తత్త్వ మధికముగల దివ్యశరీరములును లభించుచుండును. ఇట్లెన్ని శరీరములు మాఱుచున్నను, ఆత్మవికారము జెందువాఁడుకాఁడు. తపశ్శక్తి యోగశక్తి, అభివృద్ధియగు కొలఁదిని, జీవు లాయాశక్తుల కనుగుణమగు పాంచభౌతిక దృఢశరీరములను, దివ్యశరీరములను బొందుచుందురు. కొందరు కల్పములచేతను దివ్యౌషధీరసాయనములచేతను దివ్యశరీరముల బొంది తపస్సుఁగావించుచుందురు. తపోయోగజ్ఞాన సంపన్నులు వారుకోరినట్టి శరీరములఁ బొందుచుందురు. అనవసరమైనచో శరీరముల విడుచుచుందురు. జ్ఞానసంపన్నులగుటంబట్టి, దేహాత్మాభిమానము లేక, జడమగు శరీరమును తమకన్న భిన్నముగఁ జూచుకొనుచు శరీరేంద్రియ వర్గమునకు లోఁబడక, దానిని వశ్యముఁ గావించుకొని, సాధనముగ నుంచుకొందురు. వీరలలోఁ గొందఱు విదేహముక్తులుగను, కొందఱు జీవన్ముక్తులుగను నుందురు. అజ్ఞానులును విషయాసక్తులును, పచ్చిచింతకాయవలె నపక్వచిత్తులగుచు, ఈనెలచేఁ జింతకాయ బంధింపఁబడినట్లు ఆశాపాశబద్ధులై విషయముల విడువఁజాలక దేహమునకు నాశము గలిగినపుడు, తమకుఁ గలుగుచున్నదని మోహమును, శోకమును జెందుదురు. పండిన చింతకాయలో ఈనెలు వీడి బెరడువేఱుగను, పండు వేఱుగను, విత్తనము వేఱుగను గన్పట్టుచుండు. పచ్చిచింతకాయ యీనెలచే దృఢముగ బంధింపఁబడినందున, బెరడు, పండు, ఈనెలు, విత్తనము, వేఱుపఱప వీలుచాలక యభేదముగ నుండునటులు దేహాత్మాధ్యాసము, విషయాసక్తులగు నజ్ఞానులకు దృఢముగ నుండును. పరిపక్వ చిత్తులగు జ్ఞానులు, స్థూల సూక్ష్మకారణ శరీరములువీడి, వీనితో నభేదముఁ జెందక సాక్షిభూతులుగ నుందురు. పండిన చింతకాయపై బెరడు స్థూలశరీరము; లోపలిపండు, ఈనెలు సూక్ష్మము. విత్తనమును, కారణశరీరముగఁ బోల్చుకొనవచ్చును. సమ్యగ్ జ్ఞాననిష్ఠులకు మృత్యువులేకున్నను, అజ్ఞానులకు మృత్యువు ఉండునుగదా! అట్టిమృత్యువునెట్లు తప్పించుకొనవలయుననిన: మృత్యుంజయారాధనమువలనను, అపమృత్యు స్తోత్రమువలనను, జపమువలనను, నారాయణ కవచపఠనము వలనను, భగవదాశ్రయమువలనను, అందువలనఁ గలుగు భీతి తొలఁగును. మృత్యువునకన్న మృత్యువిధి కొలఁదికాలములోఁ బ్రాప్తింపనున్న భీతిని శేషముగ బాధించుచుండును. విరాట్ పురుషునియొక్క గుదము మృత్యుస్థానము; ఆగుదస్థానమునకు మృత్యు వధిదేవతయనిభావము. గుదస్థానమునుండి మలము స్వాభావికముగా వెడలునపుడు దేహమునకు నైర్మల్యము, ఆరోగ్యము గలుగును. మలము వెడలక నిరోధింపఁబడినపుడు, సకలవ్యాధులు జనించి మృత్యువుప్రాప్తించునని ఆయుర్వేద రహస్యజ్ఞులు కనిపెట్టియున్నారు. మృత్యువు ప్రాప్తించుటకుమున్నే, ముఖ్యమగు మలస్థానము నాశ్రయించి, నిరోధించి, యెల్లవ్యాధులు జనింపఁజేయు ఈ మృత్యువెట్లు జనించినదనగా:

"శ్లో. హింసా భార్యా త్వ ధర్మస్య
తయో ర్జజ్ఞే తథానృతమ్,
కన్యాచ నికృతి స్తాభ్యాం
భయం నరక మేవచ.
మాయాచ వేదనాచైవ
మిథునం త్విద మేతయోః,
భయా జ్జజ్ఞేఽథ వై మాయా
మృత్యుం భూతాఽపహారిణమ్.
వేదనాచ సుతం చాపి
దుఃఖం జజ్ఞేఽథ రౌరవాత్."

శ్రీవిష్ణుపురాణమ్, ప్రథమాంశః.

అధర్మునికి, హింస యను భార్యకలదు. వారలను, అనృతపుత్రుఁడును, నికృతి కన్యయు గలిగెను. వారలకు భయము, నరకము, అను పుత్రులుజనించిరి. భయము అనువానికి మాయవలన సకలభూతముల నాశముచేయు మృత్యువు కలిగెను. నరకము అనువానికి వేదనవలన దుఃఖమను పుత్రుఁడు జనించెను. కాఁబట్టి,

భయమువలన మాయ మృత్యువును జనింపఁజేసినట్లు తెలియుచున్నది. ఈ మాయవలనఁ గలిగిన మృత్యువును జయించుటకై బ్రహ్మవేత్తలు బ్రహ్మవిద్యోపాసనఁ గావించి, మోహమును నాశముఁజేసి, అమృతత్వమును జెందిరి. అవిద్యవలన మృత్యువును, విద్యవలన అమృతత్వమును గలుగును గావున, అమృతత్వప్రాప్తికి సాధనమగు యోగమును, జ్ఞానమును సాధింపవలసి యున్నది. యోగాభ్యాస విషయము పాతంజల యోగశాస్త్రమునందును, యోగోపనిషత్తులయందును యోగవాసిష్ఠ ఘేరండ సంహితాదులయందునుఁ జక్కగాఁ బ్రతిపాదింపఁబడియున్నది. యోగమనఁగాఁ జిత్తవృత్తులు నిరోధించుట.

ప్రమాణవృత్తి, విపర్యయవృత్తి, వికల్పవృత్తి, నిద్రావృత్తి, స్మృతివృత్తియని, వృత్తు లయిదువిధములు. వృత్తినిరోధమువలన, స్వస్వరూప స్థితికలుగును. ఇదియ సమాధియనఁబడు. బంధమోక్షములకుఁ గారణము, మనస్సును నిగ్రహించుట దుస్సాధమనియు, వాయువును మూటఁగట్టుటవలె నుండుననియు, అర్జునుఁడు శ్రీకృష్ణభగవానులను బ్రశ్నించినపుడు:

"శ్లో. అసంశయం మహాబాహో!
మనో దుర్నిగ్రహం చలమ్;
అభ్యాసేన న కౌంతేయ
వైరాగ్యేణ చ గృహ్యతే."

ఓ యర్జునా! మనస్సు చంచలమయినదియు, నిగ్రహించుటకు సాధ్యముకానిదియు ననుటకు సందియము లేదు. అయితే, అభ్యాసముచేతను, వైరాగ్యముచేతను నిగ్రహింపఁ బడుచున్నదని యానతిచ్చిరి. ఇవ్విషయం బునే పాతంజల యోగశాస్త్రమునందుఁ జెప్పిరి.

సూ. అభ్యాస వైరాగ్యాభ్యాం తన్నిరోధః.

అభ్యాసవైరాగ్యములచేత నతిచంచలమగు మనస్సు నిగ్రహింపఁ బడుచుండెడిని. వైరాగ్యము లేక, కేవలాభ్యాసమున్నచో నభ్యసించుకాలమున శాంతముగ నుండి పిమ్మట విషయాసక్తమగును. వైరాగ్యముండి అభ్యాసములేనిచో, భావనామాత్రము గలిగి, స్వాభావిక ప్రవృత్తిచే విషయాసక్తమగును. కాఁబట్టి పక్షికి రెండురెక్కలవలె మనోనిగ్రహమునకు అభ్యాస వైరాగ్యము లత్యంతావశ్యకములు. చిరకాలము విషయారణ్యమందు సంచరించు మనోమత్తేభమును, నిగ్రహించుట కడుదుర్లభమనియు, ఉపాయముచే వశ్యముచేసికొనవలెననియు, శ్రీభాగవతాది గ్రంథములయందుఁ జెప్పఁబడెను

"శ్లో. ధార్యమాణం మనో యర్హి
భ్రామ్యదాశ్వనవస్థితం,
అతంద్రితోఽనురోధేన
మార్గేణాత్మవశం నయేత్."

అభ్యాసమునకు మొదట మనస్సు నిశ్చలముగ నిలుపుటకుఁగాఁబట్టి, అతివేగముగ, పరిభ్రమించుచున్న మనస్సును, నిర్బంధింపక దాని యిష్టప్రకారము కొంతదూరము పోనిచ్చి, త్వరపడక మెల్లగ మఱలించి స్వాధీనముఁ జేసికొనవలయును. దుష్టపశువును దానియిచ్చగఁ గొంత దూరము పోనిచ్చి, పచ్చికఁజూపి మెల్లగ స్వాధీనపఱచుకొని కట్టివేయవలెను. అటు లేనిచో, కొమ్ములతోఁ బొడిచి, త్రిప్పి బాధించునుగదా?

"శ్లో. మనోగతిం నవిసృజే
జ్జితప్రాణో జితేంద్రియః,
సత్వసంపన్నయా బుద్ధ్యా
మన ఆత్మవశం నయేత్.
ఏషవై పరమో యోగో
మనసస్సంగ్రహస్స్మృతః,
హృదయజ్ఞత్వ మన్విచ్ఛ
న్దమ్యస్యార్వతో యథా."

ఇంద్రియములను, ప్రాణమును జయించినవాఁడై మనోగతిని స్వేచ్ఛగా విడువక, ధైర్యయుక్తమయినబుద్ధిచే మనస్సును స్వాధీనపఱచుకొనవలయును. అలవార్చని, గుఱ్ఱమును దానియిష్టమును గనిపెట్టి కొంతదూరము పోనిచ్చి మెల్లగ మఱలించుకొనినట్లు మనస్సును మఱలించుకొనవలయు. ఇది యోగోపాయ సంగ్రహము.

ఇట్లు, కొలఁదికొలఁదిగ వశపఱచుకొనిన మనస్సునకత్యంత నిశ్చలభావముఁ గలుగుట కుపాయమచ్చటనే చెప్పఁబడెను.

"శ్లో. సాంఖ్యేన సర్వభావానాం
ప్రతిలోమానులోమతః,
భవాప్యయౌ వను ధ్యాయే
న్మనో యావత్ప్రసీదతి."

తత్త్వ వివేచనచే మహదాది దేహపర్యంతము ప్రతిలోమ, అనులోమములచే ననుధ్యానము చేయవలయును. అనఁగా, మనస్సు నిర్మలమై ప్రసన్నతఁ జెందువఱకు ప్రకృతిమొదలు క్రమముగ ఉత్పత్తిని, పృథివిమొదలు క్రమముగ లయమును ధ్యానించుచుండవలయును.

ఉపాయసహస్రముచేతనయినను, మనస్సు విషయాకారతను విడువకున్న నేమి సేయవలయునని ప్రశ్నింపగా:

"శ్లో. నిర్విణ్ణస్య విరక్తస్య పురుషస్యోక్త వేదినః,
మనస్త్యజతి దౌరాత్మ్యం చింతితస్యానుచింతయా."

గురూపదిష్ట విషయమునే, మాటిమాటికి నాలోచించి యనుసంధానము చేయువానికిని, విషయములందు విసుఁగుఁజెంది విరక్తి నొందినవానికిని, మనస్సు దుష్టస్వభావమును వదలి వశవర్తియగుచున్నది. దేహాది విషయాభిమానమువదలినవానికి శీఘ్రముగామనస్సుస్వాధీనమగును. యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులను, నీ యెనిమిది యోగాంగములనఁబడును. మొదటి యైదును యోగమునకు బాహ్యాంగములు; కడపటి మూఁడును అంతరంగములు. ఈవిషయము సంపూర్ణముగా పాతంజలాది యోగశాస్త్రములవలనను, గురూపదిష్టమార్గమువలనను దెలియఁదగినవిగనుక విస్తరించివ్రాయ ననువుపడదు. రేచక, పూరక, కుంభకములను ప్రాణాయామముచేఁ జిత్తముయొక్క సాత్త్వికభాగమును జుట్టుకొనియుండు మలినము (పాపము) నశించుటచే శుద్ధియై వశ్యమగును. అంతఃకరణ శుద్ధికి, నాహారనియమమావశ్యకము. రాజస, తామసములగు, కట్వామ్లలవణాదుల విసర్జించి, సాత్త్వికాహారమును సేవించుటచే, నాడీవికాసము కలిగి యోగము నభ్యసించుటకు సులభముగా నుండును.

"శ్లో. నాఽత్యశ్నతస్తు యోగోఽస్తి
నచైకాంత మనశ్నతః;
నచాఽతి స్వప్నశీలస్య
జాగ్రతో నైవచార్జున.
యుక్తాహార విహారస్య
యుక్తచేష్టస్య కర్మసు;
యుక్త స్వప్నావబోధస్య
యోగో భవతి దుఃఖహా"

—భగవద్గీతా, ౬ అ., ౧౬-౧౭ శ్లో.

మితిమీఱి తినువానికిని, బొత్తిగాఁ దినకుండువానికిని, మిక్కిలి నిద్రించు స్వభావము గలవానికిని, బొత్తిగా మేలుకొనువానికిని యోగము లభింపదు. తగిన ఆహారంబును, సంచారంబును గలవాఁడును, కర్మలయందు, తగిన వ్యాపారముకలవాఁడును, తగిననిద్రయు మెలఁకువ గలవాఁడును, దుఃఖమును బోఁగొట్టునట్టి యోగమును బొందుచున్నాఁడు. అన్నింటియందు మితి గలిగియుండవలయునుగాని, అతి కూడదని భావము.

రాజస, తామసాహారములనువిడిచి, సాత్త్వికాహారములను సేవించుకొలఁదిని, లాఘవంబును, మేధాప్రజ్ఞాదిశక్తులకుజ్జ్వలనంబును, అంతఃకరణ వికసనంబును, నాడీసముదయవశ్యంబును గలుగును. ఇప్పటి ప్రకృతిశాస్త్రజ్ఞులు, ఔషధరసాయనాదులు లేకయే ప్రకృతి సిద్ధాహారాదులచే, కందమూలాదులచే వ్యాధులరానీయక సంపూర్ణారోగ్యము గలవారగుచుండిరి. ఆరోగ్యము మహాభాగ్యము. వ్యాధివలన, యోగవిక్షేపము కలుగునని, పాతంజలయోగశాస్త్రమందుఁ గలదు. వ్యాధిలేకుండ నారోగ్యవంతమగు శరీరముఁగావించుటకు ఆహారాదినియమ ముండవలయు. ప్రతివానికిని, గృహమం దేకాంతముగ ధ్యానమందిర ముండవలయు. ఆ మందిరము, నిర్మలముగను, వాయువు, వెలుతురు ప్రసరించునదిగను, భక్తిజ్ఞాన వైరాగ్యసంపన్నుల చిత్రపటము లందుండుటంజేసి, వానింజూచినంతమాత్రమున, మనోనైర్మల్యము, విషయవైముఖ్యత, మనశ్శాంతికలిగించునదిగను, మానసోత్సాహకరముగను నుండవలయు అచ్చట సుఖాసనాసీనుఁడై యేకాంతముగనుండి ధ్యానముఁ గావింపవలయు. ధ్యానమునకుఁ బ్రారంభించినపుడు మనసు పలుపలువిధములుగఁ బరుగెత్తును. స్వాధీనములో నుండదు. చిక్కువెట్టుచున్నను విసుఁగుఁజెందక, గురూపదిష్టమార్గ

మున మెల్లమెల్లగ స్వాధీనపఱచుకొనవలయును. విక్షేపముఁగలచిత్తము, స్థైర్యముఁ జెందుటకు, పాతంజయోగశాస్త్రమునందుఁ గొన్నియుపాయములు చెప్పఁబడినవి.

" సూ. వీతరాగవిషయంచిత్తంవా. ౧ పా. ౩౭.
స్వప్ననిద్రాజ్ఞానాలంబనంవా. ౧ పా. ౩౮.
యథాభిమత ధ్యానాద్వా. ౧ పా. ౩౯.

లోకవ్యాపారమం దాశయును, ఆవ్యాపారముల (భావనయును) జ్ఞాపకమును, లేనిచిత్తము స్థైర్యమును జెందును. లౌకికవిషయకజ్ఞాపకము చిత్తమునకు రానీయక మఱపించుచుండవలయును. చిత్తైకాగ్రత కలుగును. స్వప్నజ్ఞానమునుగాని, సుషుప్తి జ్ఞానమునుగాని, భావనచేసెడి చిత్త మేకాగ్రతఁ జెందును. రమ్యమయిన స్వప్నము గలిగినపుడు దానిని జ్ఞప్తిచేసికొనుచు దానియందు భావము నుంచుకొలదిని ఏకాగ్రతగనుండును. తనకిష్టమగు రామకృష్ణాది రూపములఁగాని, బాహ్య పదార్థములగు చంద్రాదులఁగాని, ఆంతరములగు షట్చక్రనాడీ విశేషములఁగాని భావనసేయుటవలన చిత్తైకాగ్రత కలుగును.

ఏకాగ్రతఁజెందిన చిత్తముచే ధారణాధ్యానసమాధులు సాధింపఁబడును. ధారణయనఁగా, నాభిచక్రాది ప్రదేశములయందు చిత్తమునుఁజలింపకనిలుపుట ధారణ యనఁబడును. ప్రథమమున అభ్యాసము నిమిత్తమై ఏవస్తువునందుఁగాని ఏస్థలమునందుఁగాని చిత్తమును నిలిపినచో చిత్తమునకు చలనము కలుగదు. అట్టిస్థితి ధారణయనఁబడును. ధ్యానమనఁగా:ధారణాస్థలమునఁ దానుధ్యానించు వస్తువునకంటె, వ్యతిరిక్తమయినదానిని రానీయక, ధ్యానించువస్తువుమాత్రమే భావించుట ధ్యానమనఁబడును. అనఁగా, ధారణయందు బుద్ధినునిచి, మఱవకుండుటయని భావము.

సమాధియనఁగా, ముందుఁజెప్పిన ధ్యానము. ధ్యానించువస్తువుయొక్క స్వరూపముగఁ బరిణమించి ధ్యానించుచున్నాననుటను, మఱచిపోవుటయే. సమాధి యనఁబడుచున్నది. ఒకేవిషయమునందు,ధారణా,ధ్యాన సమాధులు మూఁడునుగూడియుండుటసంయమమనఁబడును. ఈ సంయమ మేవిషయమునుగూర్చి కావించినఁ దద్విషయికజ్ఞానము కలుగును. సూర్యునియందుఁ గావించినచో భూర్భువరాది చతుర్దశలోకముల జ్ఞానము కలుగును. చంద్రునియందుఁ గావించినచో నక్షత్రసమూహజ్ఞానము కలుగును. ఇటులు భూతభవిష్యజ్జ్ఞానమును,పూర్వజన్మ జ్ఞానమును, దేశాంతరజ్ఞానమును గలుగునని పాతంజల యోగశాస్త్రవిభూతిపాదమున విస్తరించి వివరింపఁబడినది.

ఇట్లు సమాధి సిద్ధించుటచే యోగిబలమును, తన్మూలక జ్ఞాననిష్ఠయుఁ గలిగి మృత్యువును జయించి అమృతత్వమును జెందు మహనీయుఁడు, పూజనీయుఁడు. "శ్లో. యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాఽఽత్మ శుద్ధయే." అను గీతావాక్యప్రకారము కొందఱు కర్మనిష్ఠులు అంతఃకరణ శుద్ధికొఱకు ఫలాసక్తిని విడచి కర్మల నొనరించెదరు.

"శ్లో. తావత్కర్మాణి కుర్వీత ననిర్విద్యేత యావతా,
మత్కథాశ్రవణాదౌవా శ్రద్ధాయావన్న జాయతే."

ఎంతకాలము-- విషయములనుండి విముఖుఁడు (విరక్తుఁడు) కాఁడో, భగవంతుఁడగు నాకథను వినుటయందును, శ్రవణకీర్తనాదులయందును శ్రద్ధ కలుగదో, అంతవఱకు కర్మల ననుష్ఠించుచుండవలయునని శ్రీకృష్ణభగవానులు నుడివియున్నారు. సత్కర్మానుష్ఠానము వలనఁగాని, జన్మాంతరార్జిత పాపవాసనాచయము క్షయించి అంతఃకరణ శుద్ధికలుగదు. అంతఃకరణ శుద్ధికలిగినఁగాని, యోగము సాధించుటకు వలనుపడదు. దీనివలన సత్కర్మానుష్ఠానము, అంతఃకరణ శుద్ధికిఁ గారణముగనున్నది. అదియునుంగాక, ఉపాసన (భక్తి) వలనను అంతఃకరణశుద్ధి కలుగుచున్నది. కాఁబట్టి, కర్మ, భక్తి, జ్ఞానయోగములు మూఁడును, అమృతత్వ(మోక్ష)మునకు కారణములగుచున్నవి. హఠయోగ, రాజయోగ, మంత్రయోగ, లయయోగములను నీ చతుర్విధయోగములు అంతఃకరణశుద్ధికిఁ గారణములు.

యోగరహస్యములు, మనశ్శాంతికరసాధనోపాయములు లోనగునవి మత్కృత మానసిక శాస్త్రము నందు విపులముగ విశదీకరింపఁబడినవి; గనుక, ఇచట సంగ్రహముగఁ జెప్పఁబడినవి. దానంజూడనగు.

శ్లో. లబ్ధ్వా సుదుర్లభ మిదం బహుసంభవాంతే
మానుష్య మర్థద మనిత్య మపీహ ధీరః;
తూర్ణం యతేత నపతే దనుమృత్యు యావత్
నిశ్శ్రేయసాయ విషయఃఖలు సర్వతః స్స్యాత్"
శ్రీభాగవతే, ౧౧ స్కంధే.

అనేక జన్మములకుఁ బిమ్మట పుణ్యవిశేషముచే శ్రేష్ఠమగు మానవజన్మనొంది యే ధీరుఁడు మృత్యువు ప్రాప్తించులోపల అమృతత్వము (మోక్షము) కొఱకుఁ బ్రయత్నింపఁడో వానిజన్మమువ్యర్థము. విషయసుఖము, పశుపక్ష్యాదులకు నంతటఁగలదు. కాఁబట్టి దుర్లభమగు మానవజన్మ నొందినవారు, అంతఃకరణశుద్ధిని బడసి, శ్రీజగదీశ్వరు ననుగ్రహమ్మున అమృతత్వమును బడయు దురుగాతయని కోరుచు, నాపరమేశ్వరుఁడు, యోగీశ్వరుఁడు యోగసిద్ధినిఁ బ్రసాదించుఁగాతయని ప్రార్థించుచున్నాఁడ.

సంపూర్ణము

అతఁడు ముందు!

పెనుమర్తి వెంకటరత్నము [యువకవిమండలి]

ప్రశ్న

ఇరులలముకొన్న విపినబంధురపథాల
నొంటరిగ నెచ్చటకుఁ బోవుచుంటివోయి?
చూడ్కి హరియించు నీతమస్సున జ్వాలన్మ
ణీనవీన మాధుర్య మేదేనిఁ గలదె?
అతిభయంకర వ్యాఘ్రసంతతుల గర్జ
లవె వినంబడు హృదయశల్యములు తాఁకి
గుండె లవియించు నీకొండ కోనలెట్లు
దాఁటెదవొ యేమొ?-ప్రాణాల బైటపడెదొ!

నేను

నేనొకండన కాదు, మణికిరీట
ధారి, యాపుణ్యమూర్తి పథంబుముందు!
ఆయనంత తేజోరాశిననుగమింతు
దుర్నిరీక్ష్యరోచి స్సంతతుల వెనుబడి.

అతఁడు ముందు! నే నాతని ననుసరింతు
ఛాయవోలె చంద్రుని వెంట శర్వరివలె
అతని మురళీరవోద్గతగతులలోన
నాదు కంఠస్వరంబు వెన్నాడియుండు!
అతని పదమంటి నాపద మరుగుచుండు
అతని దీప్తులు నీకాంతి కుతుక మొందు
అతఁడు ముందు నేనాతని ననుసరింతు
ఛాయవోలె చంద్రుని వెంట శర్వరివలె!

సంస్కృతభాష సైతము పాశ్చాత్యభాషయగు ...థూని యుక్ భాషనుండి యుద్భవించినట్లు వ్రాసియుండిరి. కాని వారిలో గొందరు నిష్పక్షపాతబుద్ధితో సంస్కృతమునకు సకలభాషాజననీత్వము నొసంగకపోలేదు. అట్టి వారల సదభిప్రాయములను సేకరించియు శైలాలక్షి శాస్త్రానుసారముగాను గ్రంథకర్తలు ...కిగల మాతృపీఠమును సువ్యక్తముచర్చిరి.

ఈసిద్ధాంతములవలనను హిందూదేశే (సప్తసింధుప్రాంతము) ఆర్యులకు జన్మభూమియనియు, వా రన్యదేశములనుండి యిక్కటికి వచ్చినవారు కారనియు దస్యులు, కిరాతులు, ద్రావిడులు మొదలగువారితో చరిత్రగ్రంథముల నిర్మాణబడినవారు నైన ఆర్యసంతతులవారేయనియు తేలుచున్నది.

ఆంగ్లులంపలును ఆర్యసంతతి చరిత్రముయొక్క యథార్థస్థితిని దెలియుటకీగ్రంథపఠనము తోడ్పడునని విశ్వసించెదను. వెల 2-0-0. రెకోప్లైండు రు. 2-8-0. గ్రంథములభించు స్థలము:

మేనేజరు, 'స్వధర్మప్రకాశిని'
బృందావనము, ..., ...

మం. వెం. పు.

* * *

నీతినిధి

ఆంధ్రగ్రంథమాలలోని అయిదవసంపుటముగ నిది యొక అపూర్వమైన నీతిబోధక గ్రంథము. ఇప్పటికి రెండువేల సంవత్సరములకు పూర్వము భారతీయుడైన బ్రాహ్మణుడెవ్వడో దీనిని సంస్కృతమున రచియించెను. ఆగ్రంథమెట్లో మాతృదేశమునుండి టిబెట్టుదేశమునకుపోయి, యచ్చట ఆదేశభాషలో క్రీస్తుశకము కడపటి శతాబ్దివరకు తనజీవము నిల్పికొన్నది. పిదప గుణగ్రహణపారీణులైన విబుధుల విజ్ఞానసంపాదనాకాంక్షవలన ఇది చీనాభాషలోనికిని, పిదప ఇంగ్లీషు భాషలోనికిని పరివర్తితమైనది. ఇంగ్లీషుభాషలోనుండి యిప్పుడది తెనిగింపబడినది. తెనిగించినవారు ఆంధ్రలోకమునకు సుపరిచితులైన బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు;

సృష్టియంతయు నియమబద్ధము. పిపీలికాది బ్రహ్మపర్యంతముగల సృష్టిలో నియమనిబంధనములకు లోపడని దేదియు లేదు. అందువలన మానవుడును నియమనిబంధనాబద్ధుడు. హద్దుమీరి ప్రవర్తించెనా, అతడు బహువిధములగు కష్టములకు లోనై యాతని జీవితము విధ్వస్తము కావలసినదే. మానవుని కుత్తమలోక ప్రాప్తికి నియామకమైన యైహిక జీవితము ఒకటిక్కడ, సాధన ...మగును. సాధనక్రమమును నిరూపించునవి జీవితనిబంధనసూత్రములు. బహుకాలసంచితానుభవజ్ఞానసంపన్నులైన విజ్ఞులు కాని అట్టి సూత్రములను చేయజాలరు. అట్టి దివ్యసూత్రములప్రోవే యీ 'నీతినిధి'.

పంక్తిపంక్తికి నీతినిబోధించునది, తల్లివలె ప్రీతితో మంచిచెడ్డ తెలియజెప్పునది, గురునివలె నుత్తమధర్మముల నుపదేశించునది, స్నేహితునివలె హితము చెప్పునది మానవజన్మమును సార్థకపఱచుకొనుటకే యీ 'నీతినిధి' యొక్క పరమోద్దేశము.

అనువాదకులు 'ఆంగ్లభాష నేరని వా' రయినను, 'తీర్చిదిద్ది' చేటు తెనుగున నీరచనము చేసిరి. 'ఆంగ్లభాష నేరని' లోపమును యమకాలంకార శోభితమైనవారి మనురచన తీర్చినది. రచనమునందలి యందములైన వాక్యములచేతను, ... తేటతెనుగుపదములచేతను గ్రంథము చదువుటకింపుగను, మనోహరముగనున్నది. కాని గంభీరార్థభావములు సంకుచితములై యున్న చిన్నవాక్యములలో నిండి నిగూఢములగుటచేతను, తెలియనంతటి పలుతెఱంగులగు పాఠకులకేతను, రచనమునందలి వివిధములైన రీతులచేతను కొన్నికొన్నిపట్టుల విపులమైన వ్యాఖ్యానములేనిదే సుబోధకముకాదు. కావున నీగ్రంథమునకు విపులమైన వివరణమున్నచో నమితప్రయోజనకారి యగును.

గ్రంథము రెండువేలయేండ్లక్రిందటనే రచియింపబడినదైనను కొన్నికొన్నివిషయములనుగుఱించి యిందలి సూక్తిరత్నము లిరువదవ శతాబ్దిలో ప్రబలియున్న యభిప్రాయములనే తెలుపుచుండుట గొప్పవిశేషము.

ప్రాతదైనను గ్రంథము క్రొత్తది. అర్థముతెలిసికొని పారాయణముచేయవలసిన గ్రంథము; ఆంధ్రభాష కలంకారప్రాయమైనది. వెల రు. ౧-౮-౦

ఆంధ్రగ్రంథమాల; తపాలుపెట్టె నెం. 212, చెన్నపురి.

ను. సో. శర్మ.

గ్రంథస్వీకారము

ఈదిగువ బేర్కొనిన గ్రంథములను
వందనములతో నందుకొంటిమి.

౧. భూతగృహము (భాగము ౨) డిటెక్టివు నవల: గ్రంథకర్త: శ్రీ. సి. సుబ్రహ్మణ్యశర్మగారు; ప్రకాశకులు, శ్రీ వేంకట పార్వతీశ్వరకవులు, ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము, పిఠాపురము.

౨. దీక్షారామాయణము: గ్రంథకర్త: శ్రీ. భాగవతుల లక్ష్మీపతిశాస్త్రిగారు, రామచంద్రపురం.
వెల రు ౦-౧౨-౦

౩. జీవధనరక్షిణి: గ్రంథకర్త: శ్రీ. జి. రంగయ్య నాయుడుగారు; వెల రు ౧-౪-౦. పుస్తకము వలయువారు 'జీవధనరక్షిణి' ఆఫీసు, గూడూరు కని వ్రాసిన బడయగలరు.

౪. మతోద్ధారకుడు: శైవమతోద్ధారకుడగు బసవేశ్వరునిచరిత్ర మీపద్యగ్రంథమున సరసముగవర్ణింపబడినది. గ్రంథకర్త: గంటి జోగిసోమయాజిగారు, బి. ఏ., యల్. టి, ఆదోని. వెల రు ౦-౧౨-౦

౫. అమల, ఒక ఆంధ్రస్త్రీరత్నముచే సరసముగ రచియింపబడిన నవల: ప్రకాశకులు: గౌరాంగసోదరులు, పిఠాపురము. వెల రు ౦-౧౨-౦

౬. శ్రీ ప్రసన్నమార్కండేయము, ఆరంకముల నాటకము: శ్రీ తిరుక్కోవిలూర్ మహాస్వామి శ్రీకుమార ఆదివరాహాచార్యులుగారు రచించినది. వెల రు ౧-౦-౦

౭. చంద్రకళ: అయిదంకముల సాంఘిక నాటకము. గ్రంథకర్త, శ్రీ వల్లూరి శ్రీ పద్మనాభరాజు గారు, బి. ఎ., డి. ఒ., కాకినాడ. వెల రు ౧-౦-౦

౮. ప్రాచీనసాహిత్యము: శ్రీ రవీంద్రనాథ టాగూరు గారి వంగభాషాగ్రంథమున కనువాదము; అనువాదకులు. వి. వి. సుబ్బారావు, టి. రామశర్మగార్లు; (వెల లేదు)

౯. దృష్టాంతశతకము: శ్రీకుసుమదేవ విరచితము. గోవిందరాజు హరిశ్చంద్రరావుగారు వ్రాసిన ఆంధ్రతాత్పర్యమును గలదు. వీరిపేర కాకినాడకు వ్రాసిన పుస్తకము లభించును. వెల ౦-౩-౦

౧౦. రామప్రభుశతకము, ప్రథమభాగము: శ్రీ చిల్లరిగె యోగానందయ్య పంతులుగారు. వలయువారు గ్రంథకర్తగారిపేర రాజోలునకు వ్రాసిన బడయగలరు. (వెల లేదు)

౧౧. కాళికాశతకము: గ్రంథకర్త: శ్రీ గార్లంక వీర వేంకటసత్యనారాయణగారు, బి. ఎ., యల్. టి., (వెల లేదు.)

౧౨. ఖిలాపతుచరిత్ర: గ్రంథకర్త: సన్నిధీను సత్యకేశవరావుగారు. వెల రు ౦-౬-౦-

౧౩. పాటలరత్నావళి: గ్రంథకర్త: కీ. శే. అక్కిపెద్ది లక్ష్మీనారాయణప్పగారు. ప్రకాశకులు: గుంటూరి రామమ్మగారు, నరసాపురము. వెల రు ౧-౧౨-౦

౧౪. కేథరిన్: గ్రంథకర్త: శగణు రామస్వామి చౌదరిగారు, అమృతలూరు; స్వాతంత్ర్య సేవాగ్రంథమండలి ప్రథమకుసుమము. వెల రు ౦-౬-౦

౧౫. శారదాంబాశతకము. గ్రంథకర్త: సత్తెనపల్లి హనుమంతరావుగారు, దుగ్గిరాల. వెల రు ౦-౪-౦

౧౬. శ్రీ మిత్రశతకము. గ్రంథకర్త: ఏనుగు తమ్మిరాజుగారు, తాపేశ్వరము. (అర్ధణాబిళ్ల పంపిన వారికి ఉచితము)

౧౭. రాఘవశతకము. గ్రంథకర్త: జనమంచి సీతారామస్వామిగారు, అనకాపల్లి. వెల రు ౦-౨-౦

౧౮. చతుర్ముఖీ కందపద్యరామాయణము. గ్రంథకర్త: నాదెళ్ల పురుషోత్తమ కవిగారు. (బందరు)
వెల రు ౦-౪-౦

దుర్వ్వరక్తి విరక్తియే, దోసకారి!

గున్నేపల్లి అప్పయలింగము గారు

కఠిన హృదయుఁడా! నీ వెంత కపట మతివి
నీదు గాఢానురాగమ్ము నిత్యమంచు
నెంచితినిగాని తుదకిట్టు లెన్నరాని
దుస్సహ విచారవార్నిధిఁ ద్రోచివైతు
నంచునించుకేని నెఱుంగనైతి నకట!
పూర్వ్వకృతపుణ్యపరిపాకమునను నీదు
పొందు లభియించెనని హృదయమందుఁ దలఁచి
గారవించితి; నంతియకాని నిన్నుఁ
గనలి యెఱుఁగను బరిహాసమునకు నైన
నన్ను వేధింప నింతయు న్యాయ మగునె!

మున్ను గావించు వాగ్దానమును గణించి
తేటపఱచితి నీపరాధీన స్థితి
యక్రమమటంచుఁ దప్పునె? యంతమాత్రఁ
గనుకలంక వానిమెడ నీపకళిక వోలె
నద్దిరా! నీకు నపరాధ నైతిఁ గాని
దలఁప నాయెడ దోసమ్ము గలదె? చెపుమ!

నన్ను వంచించుటయె ప్రధానముగ నెంచి
పరవధూటీకటాక్షకింకరుఁడ వగుచు
సంచరించుట సుంతయు నైనఁ లేక
మనసుపడి నాఁటిరేయి నీ కనిపియున్న
వలపుజాబైన నీప్రాపుఁ బడయఁజేసి
సౌఖ్య మిదమంచు నెంచితి; నంతెకాని
యదియె నీవిరక్తికి హేతువగుచు నిట్లు
దుర్భరవిషాదవహ్నిలోఁ ద్రోయు ననుచు
స్వప్నమందేని నెఱుఁగ నీపాదమాన!

నీపవిత్రహస్తముఁ బాటించి నిలుపలేదో ?
నీవిహిత కృత్యములయందు నెనసి లేనో?
నీమనోభావములఁ గాంచు నేర్పు లేదో?
నీ నయోపాయముల మెచ్చి నెమ్మి గననో?
నీ యెడల నేను గావించు నేరమేమొ?

ఎట్లు దుఃఖాబ్ధిఁ ద్రోయ నూహించినావో?
మానసోన్మాదము నను నీ వంపినట్టి
కుటిల సందేశమునఁ గల్గు కొందలమును
మఱవ నేర్తునె? మున్ను జన్మములకైన?

సోదరీభావమునఁ జూచి సమాదరింప
నిచ్చగించితి; వౌర! నోరెట్టులాడెఁ
దొల్లిటి ఋణమ్ము చెల్లినఁ జెల్లుగాక!
అనుఁగుఁ జెల్లెలినౌదునే? యక్కటకట!

విమలమతులై గురూపదేశమున నలరు
తత్త్వవేత్తలకేని సాధ్యమ్ము కాదు
చెనఁటివై యెట్లు సంతరించితో విరక్తి?
దుర్వారక్తి విరక్తియే, దోసకారి!

సాభిప్రాయ విశేషములు

తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం

శ్లో. యదాయదాహి ధర్మస్య గ్లాని ర్భవతి భారత!
అభ్యుత్థాన మధర్మస్య తదాఽఽత్మానం సృజామ్యహమ్.

వరుస సంఖ్య 013
తే 15-10-1984

భారతజాతీయ స్వాతంత్ర్యమున కిహలోకమునం దష్టకష్టములు ననుభవించినను అమరత్వమును బడసిన లోకమాన్య బాలగంగాధరతిలకు పరమపదమును బొంది నూరేండ్లు గతించినవి. లోకమాన్యుని షష్టసాంవత్సరికారాధనము ఆషాఢబహుళ అష్టమీ భానువారమున దేశబాంధవులు సలిపి ధర్మపర్వహణమును జేసిరి. ఆరాధనదినమునందు వక్తలు చేసిన యుపన్యాసములు లోకమాన్యుని మహత్త్వమును సంస్మరింప జేయుటకు దోడ్పడుచున్నను లోకమాన్యుని జీవితసందేశము మృతప్రాయముగ నున్నది. బాలగంగాధరుడు దేశముకొరకు, ధర్మముకొరకు, దైవముకొరకు, ప్రాణమానధనములను త్రికరణశుద్ధిగ సమర్పించి లోకమాన్యపదము నధిష్ఠించెను. తిలకుమహానుభావుడు ధర్మారాధనమునందు జూపిన భక్తిశ్రద్ధలలో శతాంశమునైనను పదవులమీదను సంపదలమీదను, నుద్యోగములమీదను నిలిపి యుండిన ప్రభుత్వకృపాకటాక్షమునకు పాత్రుడై యుండును. తిలకు మహాశయుడు భారతీయులకు లోకమాన్యుడైనను ప్రభుత్వమునకు నింద్యుడుగ నుండెను. సర్. వేలెంటైనుషిరోలు 'లోకమాన్యుడు బ్రిటీషు ప్రభుత్వమునకు పరమశత్రువు' అనివర్ణించెను. భారతమాతకు ప్రియపుత్రులు నిరంకుశప్రభుత్వమునకు పరమశత్రువులుగ నుండుట సహజముగదా! లోకమాన్యుడు పొందిన సత్కారమునే దేశబంధుదాసు, ఆలీసోదరులు, దేశభక్త వేంకటప్పయ్య, గాంధిమహాత్ముడు మొదలగు దేశభక్తులు పొంది భారతీయులకు పూజాపాత్రులయిరి. నిష్కాములైన దేశభక్తిపరాయణులు ప్రజలకు పూజాపాత్రులగుటయును, ప్రభుత్వమునకు దండనార్హులగుటయును ధర్మవిపర్యస్తమని ప్రపంచేతిహాసములు విశదము చేయుచున్నను మానవులకు జ్ఞానోదయము గలుగకున్నది. దేశోద్ధారకులైన మాజ్జిని గారిబాల్డి బ్రూసుహాంప్డను వాషింగ్టను, మొదలగు మహానుభావులు రాజద్రోహదండనములకు గురియైనను మానవహృదయమునందు శాశ్వతప్రతిష్ఠను బడసిరి.

మాతృభూమిసేవకై లోకమాన్యు డనుభవించిన దండనములు భారతభూమి నావరించిన ధర్మగ్లానికి నిదర్శనములుగ నున్నవి. లోకమాన్యుని హృదయమునందు ప్రజ్వరిల్లిన త్యాగాగ్ని వారిశిష్యప్రశిష్యుల హృదయములందు సన్నగిలి సంశయపరంపరలను